


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 140 శుక్రవారం 9 జనవరి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు26:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్



# టూరిజమే గేమ్ ఛేంజర్

## కేబినెట్ కీలక నిర్ణయాలు

కృష్ణా నది ఒడ్డున మెరీనా ప్రాజెక్టుకు ఏపీ కేబినెట్ ఆమోదం

రూ.19,391 కోట్ల విలువైన పెట్టుబడులకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్

రాష్ట్రంలో 11,753 కొత్త ఉద్యోగాలు కల్పించేలా నిర్ణయం

ఏపీ లాజిస్టిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు అంగీకారం

పర్యాటకమే అసలైన గేమ్ ఛేంజర్ అన్న సీఎం చంద్రబాబు

**అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు వేదికైంది. అమరావతిలోని కృష్ణా నది తీరంలో ప్రతిష్ఠాత్మక మెరీనా ప్రాజెక్టు ఏర్పాటుతో పాటు, రాష్ట్రానికి రూ. 19,391 కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పర్యాటక రంగాన్ని రాష్ట్ర

మిగతా 2 లో

## పొదుపు సంఘాలకు నేరుగా రుణ సదుపాయం

రాష్ట్ర మహిళలు అద్భుతంగా పనిచేస్తున్నారు

సరస్ మేళాలో సీఎం చంద్రబాబు



ఎంత మంది ఎంత బాధపడినా అమరావతిని

## బెస్ట్ సిటీగా తీర్చిదిద్దుతా

విజయవాడలో 'అమరావతి-ఆవకాయ' ఫెస్టివల్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

అమరావతి బెస్ట్ సిటీగా ఎదుగుతుందని, ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేసిన సీఎం

గత ఐదేళ్లలో పండుగలు లేక ప్రజల్లో నవ్వులు కరువయ్యాయని విమర్శ

తెలుగు సినిమా, సంస్కృతి, రుచుల వైభవాన్ని చాటిచెప్పడమే ఉత్సవాల లక్ష్యం

విశాఖను ఏఐ హబ్‌గా, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీని ఏర్పాటు చేస్తామని ప్రకటన

ఎత్తిపోతలపై కూటమి ప్రభుత్వం

# దుష్ప్రచారం

రాయలసీమకు ద్రోహం చేస్తున్న చంద్రబాబు



తెలంగాణకు దాసోహమన్న సీఎం చంద్రబాబు

ఏపీ ప్రయోజనాలు తాకట్టు పెట్టిన బాబు

రేవంత్ రెడ్డితో బాబు రహస్య ఒప్పందం

ఎస్ఎల్‌బిసితో 45 టీఎంసీలు తరలించేలా పనులు

మీడియా సమావేశంలో జగన్ ఘాటు విమర్శలు

**అమరావతి :** రాయలసీమ ఎత్తిపోతలపై కూటమి ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కరువు కోరల్లో చిక్కుకున్న ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలనుకున్నామని అన్నారు. రాయలసీమకు తాము తలపెట్టిన ఎత్తిపోతల.. సంజీవని లాంటిదని చెప్పుకొచ్చారు. నెల్లూరు, రాయలసీమ ప్రజలు చంద్రబాబును విలన్‌లా చూస్తున్నారని ఆరోపించారు. సీఎం సీట్లో

మిగతా 2 లో

## నదీగర్భంలో రాజధాని ఎలా నిర్మిస్తారు

రాజధానికి రాజ్యాంగంలో నిర్వచనం లేదు

సిఎం, మంత్రులు ఎక్కడుంటే అదే రాజధాని

రివర్ బేసిన్‌లో భవనాలు ఎలా నిర్మిస్తారు

కనీస సౌకర్యాలు లేని చోట రాజధానిపై హడావిడి

అమరావతిపై మరోమారు జగన్ సంచలన వ్యాఖ్యలు



## పరకామణి కేసులో చట్ట ప్రకారం ముందుకెళ్ళండి

సుప్రీం ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవాలి

బాధ్యులైన అధికారుపై శాఖాపరమైన చర్యలు

ఏసీబీ డీజీ, సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశం

.. వివరాలు 2లో



## నకిలీ ప్రభుత్వ ఉద్యోగాలతో మోసం

ఆరు రాష్ట్రాల్లో ఏకకాలంలో ఈడి దాడులు

దాడులపై మండిపడ్డ బెంగాల్ సీఎం మమత

.. వివరాలు 3లో




జనగణనకు కేంద్ర ప్రభుత్వం

# గ్రీన్ సిగ్నల్

కేంద్ర హోం శాఖ నోటిఫికేషన్ విడుదల

ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30వరకు గణన పక్రియ

3

దేశవ్యాప్తంగా జనగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జనగణన తొలి దశగా ఇళ్ల గణన పక్రియను చేపట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమై.. సెప్టెంబర్ 30వ తేదీతో ఈ పక్రియ ముగియనుంది.

## అమరావతిపై జగన్ అసత్య ప్రచారాలు

రివర్‌కు, రివర్ బెడ్‌కు తేడా తెలియకుండా వ్యాఖ్యలు

జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి నారాయణ




**అమరావతి :** జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా రాజధాని అమరావతి నిర్మాణం ఆగదని పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. అమరావతిపై అవగాహన లేకుండా జగన్ మాట్లాడుతున్నారని మండి పడ్డారు. రాజధాని అమరావతిపై జగన్ చేసిన ఆరోపణలను మంత్రి నారాయణ ఖండించారు. నదీ

మిగతా 2 లో



## భారత్‌పై పేలనున్న మరో బాంబ్

ఏకంగా 500 శాతం సుంకాల విధింపునకు రెడీ

03

బిల్లును సిద్ధం చేసిన అమెరికా



వైసీపీలా రప్పారప్పా విధానం

## మనది కాదు

ప్రజల తీర్పునకు అనుగుణంగా సేవలు అందించాలి

సమస్యలను పరిష్కరిస్తూనే.. విమర్శలను తిప్పికొట్టాలి

మంత్రులతో లోకేశ్ వెల్లడి

అమరావతి : వైసీపీలా రప్పారప్పా విధానం తమది కాదని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. దౌర్జన్యాలు, బెదిరించడం మన పార్టీ సంస్కృతి కాదని చెప్పారు. క్యాబినెట్ భేటీకి ముందు పలువురు మంత్రులతో ఆయన మాట్లాడారు. ప్రజల తీర్పును గౌరవిస్తూ ఎంత సేవ చేశామన్నదే మన అజెండా కావాలి. అభివృద్ధి-సంక్షేమం సమన్వయంతో ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలి. వైకాపా కుట్రలను పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా నేతలు సమర్థంగా తిప్పికొట్టాలి. అందరూ ఏకతాటిపైకి వచ్చి అసత్య ప్రచారాలకు దీటుగా బదులివ్వాలి. ప్రజావేదికలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి మంత్రులు బాధ్యత

మిగతా 2 లో

# టూరిజమే గేమ్ చేంజర్

మొదటి పేజీ తరువాయి

ఆర్థిక వ్యవస్థకు 'గేమ్ ఛేంజర్'గా మార్చి, యువతకు భారీగా ఉపాధి కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలతో పరిశ్రమలు, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన రంగాల్లో మొత్తం 14 కొత్త సంస్థలు ఏర్పాటవుతాయి. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 11,753 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. సమావేశంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా కృష్ణా నది తీరంలో మెరీనా ప్రాజెక్టుకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. దీంతో పాటు, రాష్ట్రంలో సరకు రవాణా రంగాన్ని వ్యవస్థీకృతం చేసేందుకు 'ఏపీ లాజిస్టిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్' ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇతర ముఖ్యమైన నిర్ణయాలలో, రాష్ట్రవ్యాప్తంగా 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు స్కూల్ కిట్ల పంపిణీ కోసం రూ.944.53 కోట్లకు పరిపాలనా అనుమతులు ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో కొత్తగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు, జల్ జీవన్ మిషన్ కింద రూ.5,000 కోట్ల



రుణానికి ప్రభుత్వ గ్యారెంటీ ఇచ్చేందుకు కూడా కేబినెట్ అంగీకరించింది. ఎక్సైజ్ విధానంలో భాగంగా బార్లపై ఉన్న అదనపు రిటైల్ ఎక్సైజ్ పన్నును ఉపసంహరించుకోవాలని, కార్పొరేషన్ల పరిధిలో మైక్రో బ్రూవరీల ఏర్పాటుకు అనుమతించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా మంత్రులందరూ పాల్గొన్నారు. తాజా నిర్ణయాలు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, ఉపాధి కల్పనకు మరింత ఊతమిస్తాయని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.

## ఎంత మంది ఎంత బాధపడినా అమరావతిని బెస్ట్ సిటీగా తీర్చిదిద్దుతా



**అమరావతి :** తెలుగు సంస్కృతి, సినిమా, సాహిత్యం, కళలు, రుచుల సమ్మేళనంగా విజయవాడలో 'అమరావతి-ఆవకాయ ఫెస్టివల్ 2026' అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. పున్నమిఘాట్‌లోని ప్రధాన వేదికపై మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలను ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణా నదిలో నూతనంగా ఏర్పాటు చేసిన హౌస్ బోట్లను కూడా ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, అమరావతి దేవతల రాజధాని అని, వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. ఎంతమంది ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎవరు ఎంత బాధపడినా అమరావతిని దేశంలోనే బెస్ట్ సిటీగా, డైనమిక్ సిటీగా తీర్చిదిద్ది తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. విజయవాడను అత్యంత పరిశుభ్రమైన నగరంగా (క్లీనెస్ట్ సిటీ), అమరావతిని పచ్చని నగరంగా (గ్రీన్ సిటీ) మారుస్తామని హామీ ఇచ్చారు. కృష్ణా నది ఒడ్డున గంట సేపు గడిపితే ఎలాంటి ధ్యానం అవసరం లేదని, అంతటి ప్రశాంతత ఇక్కడ ఉందని ఆయన పేర్కొన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో పండుగలు, సంబరాలు కనుమరుగై ప్రజల ముఖాల్లో నవ్వులు కరవయ్యాయని చంద్రబాబు విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విజయవాడలో విజయ ఉత్సవ్, దసరా వేడుకలను ప్రపంచస్థాయిలో నిర్వహించామని గుర్తుచేశారు. ఒకప్పుడు దసరా అంటే మైసూరు, కలకత్తా గుర్తుకొచ్చేవని, ఇప్పుడు విజయవాడ పేరు వినిపించేలా చేశామని అన్నారు. ఆవకాయ అనగానే ప్రపంచవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ గుర్తుకొస్తుందని, భారతదేశంలో ఫుడ్ అంటే ఆంధ్రప్రదేశ్ అనే స్థాయికి మన వంటకాల ఖ్యాతి ఉందని కొనియాడారు. తెలుగు సినిమా వైభవాన్ని ప్రస్తావిస్తూ, 'భక్త ప్రహ్లాద' నుంచి 'బాహుబలి' వరకు తెలుగు చిత్రసీమ ఎన్నో శిఖరాలను అధిరోహించిందని అన్నారు. ఎన్టీఆర్, ఏఎన్ఆర్, శోభన్‌బాబు వంటి మహానటులు కృష్ణా జిల్లా నుంచే వచ్చి చిత్రసీమకు దిక్సూచిగా నిలిచారని, నేడు పవన్ కల్యాణ్, బాలకృష్ణ వంటి వారు దాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. సంపద సృష్టిలో, వ్యాపార చతురతలో కృష్ణా జిల్లా ప్రజలు ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూ, విశాఖపట్నాన్ని ఏఐ హబ్‌గా తీర్చిదిద్దుతామని, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ద్వారా ఇళ్లలోనే గ్యాస్ తయారుచేసుకునే సాంకేతికతను అందుబాటులోకి తెస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఏఐ వల్ల ఉద్యోగాలు పోవని, పర్యాటకం, సాంకేతికతతో మరిన్ని ఉద్యోగాలు సృష్టిస్తామని భరోసా ఇచ్చారు. ఈ ఉత్సవాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత విజయవాడ ప్రజలదేనని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు సంఘాలకు నేరుగా రుణసదుపాయం



**గుంటూరు :** ఆన్‌లైన్‌లోనే పొదుపు సంఘాలు రుణాలు తీసుకునే సదుపాయం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మహిళా సంఘాలను సమర్థవంతంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అన్నారు. గుంటూరు నగర శివారులో ఏర్పాటు చేసిన సరస్ మేళాలో సీఎం మాట్లాడారు. పొదుపు సంఘాలు రూ.26వేల కోట్ల నిధిని ఏర్పాటు చేశాయి. 1.13 కోట్ల మంది సభ్యులు ఉన్నారు. రూ.5,200 కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నారు. పొదుపు సంఘాలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం. నా మాట విన్న కుటుంబాలు ఇప్పుడు బాగుపడ్డాయి. ఎక్కువ తలసరి ఆదాయం పొందేది మన తెలుగువారి కుటుంబాలే. దేశంలోని బెస్ట్ ప్రాక్టీసెస్‌ను ఇక్కడికి తీసుకురావాలి. మహిళల శక్తి నాకు తెలుసు. మన రాష్ట్రంలోని మహిళలు.. ఉత్తర భారతదేశంలోని మహిళలకు శిక్షణ ఇచ్చారు. మహిళా సంఘాలను సమర్థవంతంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. మహిళలు ఫ్రీగా బస్సులో తిరిగే అవకాశం కూటమి ప్రభుత్వం కల్పించింది' అని సీఎం వివరించారు. అంతకు ముందు సరస్ మేళాలో పొదుపు సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం వీక్షించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

### డ్వాక్రా బజార్‌లో హల్వా రుచి చూసిన బాబు

గుంటూరు నగర శివారులో సరస్ ప్రదర్శన - అఖిల భారత డ్వాక్రా బజార్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం పరిశీలించారు. ప్రదర్శనలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం స్వయంగా పరిశీలించారు. ఒక స్టాల్‌లో ఏర్పాటు చేసిన మాడుగుల హల్వా రుచి చూసి.. టేస్ట్ బాగుందని నిర్వాహకులను అభినందించారు. అనంతరం స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను సీఎం ఆసక్తిగా తిలకించారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే మాధవి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొన్నారు.

## పరకామణి కేసులో చట్ట ప్రకారం ముందుకెళ్ళండి

**అమరావతి :** పరకామణి కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుని.. చట్టప్రకారం ముందుకెళ్లాలని ఏసీబీ డీజీ, సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశించింది. అలాగే బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని టీటీడీ, పోలీసు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు హైకోర్టు స్పష్టం చేసింది. టీటీడీ పరకామణి కేసు విచారణ సందర్భంగా గురువారం నాడు ఏపీ హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. అలాగే నిందితుడు రవికుమార్‌తో కుమ్మక్కై పరకామణి కేసును.. టీటీడీ, పోలీసులు బలహీన పరిచారని పేర్కొంది. నిందితుడు రవికుమార్‌తోపాటు అతడి కుటుంబ సభ్యులకు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని.. సీఐడీ, ఏసీబీ నివేదికలు పరిశీలిస్తే స్పష్టమవుతుందని తెలిపింది. నిందితుడు రవికుమార్ ఆస్తులు స్వీకరించే క్రమంలో టీటీడీ అధికారులు, బోర్డు సభ్యులు, పోలీసులు చట్ట ప్రకారం నిబంధనలను అనుసరించలేదని ఏపీ హైకోర్టు వెల్లడించింది. ఇక మాజీ ఏవీఎస్‌వో సతీష్ కుమార్ మృతిపై దర్యాప్తు వేగవంతం చేయాలని సీఐడీని ఆదేశించింది. కేసు తీవ్రత దృష్ట్యా ఛార్జ్‌షీట్ దాఖలు వరకూ దర్యాప్తును పర్యవేక్షిస్తామని స్పష్టం చేసింది. పరకామణిలో సంస్కరణలపై టీటీడీ సమర్పించిన నివేదికపై హైకోర్టు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసింది. దేవుడికి సమర్పించిన కానుకల లెక్కింపు విధానం మెరుగు పరిచేందుకు.. అత్యుత్తమ ఆలోచనలతో రావాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌కు హైకోర్టు స్పష్టంగా ఆదేశించింది. తిరుమల శ్రీవారి పరకామణిలో చేపట్టాల్సిన సంస్కరణలపై నివేదికను ఇటీవల ఏపీ హైకోర్టుకు టీటీడీ సమర్పించింది. ఈ నివేదికను పరిశీలించిన ఉత్తర్వులు జారీ చేస్తామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. పరకామణిలో వెంటనే చేపట్టాల్సిన సంస్కరణలపై ఏపీ హైకోర్టుకు టీటీడీ సోమవారం అంటే.. జనవరి 5వ తేదీన నివేదిక అందజేసింది. ఈ నివేదికను పరిశీలించిన ఏపీ హైకోర్టు గురువారంపై విధంగా స్పందించింది

## వైసీపీలా రప్పా రప్పా విధానం మనది కాదు

మొదటి పేజీ తరువాయి

తీసుకోవాలి. తమ శాఖలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి మంత్రులు చొరవ చూపాలి. పార్టీ బలోపేతం, క్యాడర్‌ను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఇన్‌ఛార్జ్ మంత్రులు పనిచేయాలని లోకేశ్ అన్నారు. గురువారం ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో టీడీపీ మంత్రులతో మంత్రి లోకేష్ అల్పాహార విందు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పలు కీలక సూచనలు చేశారు. జగన్‌లా ప్రజల్ని భయపెట్టడం, బెదిరించడం, దౌర్జన్యాలకు పాల్పడటం వంటివి టీడీపీ సంస్కృతి కాదని స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ఎంత మేర సేవ చేశామన్నదే మన అజెండా కావాలని తెలిపారు. అభివృద్ధి - సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజలకు ఎంత ప్రయోజనం చేకూర్చామన్నదే కూటమి ప్రభుత్వ విధానమని తేల్చిచెప్పారు. వైసీపీ కుట్రలను పార్లమెంట్ వారీగా నేతలు సమర్థంగా తిప్పికొట్టాలని, పార్లమెంట్ కేంద్రాల్లో నేతలు ఏకతాటిపైకి వచ్చి వైసీపీ అసత్య ప్రచారాలకు ధీటుగా బదులివ్వాలని మంత్రి సూచించారు. మంత్రులు ప్రజావేదికలో తమకు వచ్చే ఫిర్యాదులు పరిష్కారమయ్యేలా బాధ్యత తీసుకోవాలని చెప్పారు. తమ తమ శాఖలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి మంత్రులు చొరవ చూపాలని ఆదేశించారు. పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా క్యాడర్‌ను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఇన్‌ఛార్జి మంత్రులు పనిచేయాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

## అమరావతిలో ఎన్టీఆర్ భారీ విగ్రహం

### డిజైన్లనలు పరిశీలించిన కేబినేట్ సబ్ కమిటీ

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నందమూరి తారక రామారావు ఎన్టీఆర్ భారీ విగ్రహం, స్మృతివనం ఏర్పాటుకు సంబంధించిన కేబినెట్ సబ్ కమిటీ గురువారం సచివాలయంలో సమావేశమైంది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి సంబంధించి ఏర్పాటు చేసిన వివిధ నమూనా డిజైన్లను మంత్రులు పరిశీలించారు. విగ్రహంతో పాటు స్మృతివనం ఇతర డిజైన్లన్నూ ÷నైలైజ్ చేసేందుకు ఈ సబ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామంలో కొండపై భారీ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విగ్రహం సుమారు 3500 టన్నుల కంచుతో తయారు చేయనున్నారు. విగ్రహాలకు సంబంధించి ప్రాజెక్టు నివేదిక, ప్రాజెక్టు పరిధిని మంత్రి వర్గ ఉపసంఘం సమీక్షించింది. నమూనా విగ్రహం కొలతలు, భంగిమతో సహా విగ్రహ వివరాలపై తుది నిర్ధారణ చేయనున్నట్లు తెలుస్తోంది. విగ్రహం ఏర్పాటును పర్యవేక్షించే బాధ్యతలను అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ కు సర్కార్ అప్పగించింది. సబ్ కమిటీ సమావేశంలో డిజైన్లు, స్థలం, నిర్మాణ ప్రణాళికలపై వివరంగా చర్చించినట్లు తెలుస్తోంది. సమావేశానికి మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్ హాజరయ్యారు. త్వరలోనే డిజైన్లు ఖరారు చేసి పనులు ప్రారంభించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## ఎత్తిపోతలపై కూటమి ప్రభుత్వం దుష్ప్రచారం



కూర్చుని చంద్రబాబు ఏపీ ప్రయోజనాలను తాకట్టుపెట్టారని విమర్శించారు. గురువారం తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ మోహన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. 'సొంత రాష్ట్రాన్ని తన స్వార్థ ప్రయోజనాలకు తాకట్టుపెట్టారు. రాయలసీమ ఎత్తిపోతలపై రేవంత్ వ్యాఖ్యలే సాక్ష్యం. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో చంద్రబాబు రహస్య ఒప్పందానికి అధికార ముద్ర వేశారు. రాయలసీమ లిఫ్ట్ అవసరం లేదని మంత్రులు మాట్లాడుతున్నారు. రాయలసీమ లిఫ్ట్ వెనుక గొప్ప ఉద్దేశ్యం ఉంది. రాయలసీమ ఎత్తిపోతల ఆపమని కోరినట్లు సీఎం రేవంత్ ప్రకటించారు. రేవంత్ వ్యాఖ్యలు చూస్తే చంద్రబాబు ఏపీని అమ్మకానికి పెట్టారని చెప్పడానికి నిదర్శనం. శ్రీశైలంలో 881 అడుగులు ఉంటేనే పోతిరెడ్డిపాడుకు నీళ్లు వస్తాయి.. పోతిరెడ్డిపాడు నుంచి 101 టీఎంసీల కేటాయింపులు ఉన్నాయి. ఇరవై ఏళ్లలో మూడు, నాలుగుసార్లే అన్ని నీళ్లు తెచ్చుకోగలిగాం' అని అని వైఎస్ జగన్ తెలిపారు. 800 అడుగుల్లోపే 2 టీఎంసీల నీళ్లు తీసుకునేందుకు.. తెలంగాణలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు చేపట్టారు. ఎస్ఎల్‌బిసితో 45 టీఎంసీలు తరలించేలా పనులు జరుగుతున్నాయి. 777 అడుగుల నుంచే లెఫ్ట్ పవర్‌హౌస్ ద్వారా..4 టీఎంసీల నీళ్లు తెలంగాణ ఖాళీ చేస్తున్న పరిస్థితి. మనకు నీళ్లు లేకుండా ఇబ్బందులు పడుతున్నాం. తెలంగాణలో పవర్‌హౌస్ ద్వారా ఇష్టారీతిన నీళ్లు తీసుకుంటున్నారు. తెలంగాణలో లిఫ్ట్‌లు, పవర్‌హౌస్‌తో రోజుకు 8 టీఎంసీలు తీసుకుంటున్నారు. శ్రీశైలం, సాగర్, పులిచింతల పవర్‌హౌస్‌లు తెలంగాణెళి ఆపరేట్ చేస్తోంది. ఓటుకు నోటు కేసులో ఆడియో, వీడియోలతో అడ్డంగా దొరికారు. అందుకే చంద్రబాబు నోరు మెదపలేని పరిస్థితి ఉందని జగన్ ఎద్దేవా చేశారు. మేం వచ్చే నాటికే తెలంగాణలో లిఫ్ట్‌ల పనులు జోరుగా సాగుతున్నాయి. తెలంగాణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు లేవని వైఎస్ జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు దగ్గరుండి రాయలసీమ లిఫ్ట్ ను ఖూనీ చేశారన్నారు. చంద్రబాబు, ఆయన మంత్రి కలిసి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ అక్కర్లేదని మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. స్టెబిలైజింగ్ రిజర్వాయర్లు కట్టకపోతే కుప్పానికే కాదు చిత్తూరు జిల్లాకు తాగునీళ్లు ఉండవని జగన్ తెలిపారు. విద్యుత్ ఛార్జీలు పెంచను అని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు బాదుడే బాదుడుతో ప్రజలపై మోయలేని భారం మోపుతున్నారని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చి రెండు ఏళ్ళు గడవక ముందే రాష్ట్రం రూ. 3 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసారని తెలిపారు. సంపద సృష్టిస్తానని చెప్పి రాష్ట్రాన్ని అప్పుల దిశగా నడిపిస్తున్న చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయాలని కోరారు. మెడికల్ కాలేజీల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుంది.. కానీ లాభాలు మాత్రం ప్రైవేటు వాళ్లకే. ఇది స్కాం కాక మరేమిటని ప్రశ్నించారు. చంద్రబాబు స్కాంలకు కాదేది అనర్హమని అన్నారు. ఇసుక.. లిక్కర్.. ఆఖరికి రేషన్ బియ్యంలోనూ స్కాంలేనని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను 19 నెలల్లోనే స్కామాంధ్రప్రదేశ్‌గా మార్చేశారని తెలిపారు. ప్రజల నుంచి దోచుకోవడానికి దొడ్డిదారులు వెతుకుతున్నారని, చార్జీలు, టోల్‌లు, సెస్‌ల పేరుతో ఇష్టమొచ్చినట్లు జనాలపై ఆర్థిక భారం మోపుతున్నారని తెలిపారు. బాదుడుతో సంపద సృష్టిస్తున్నారా అని ప్రశ్నించారు. గతంలో రాయలసీమలో ఉన్న ఏ ప్రాజెక్టునూ పూర్తిగా వాడుకోలేని పరిస్థితులు ఉండేవని, 40ఏళ్ల అనుభవం అని చెప్పుకునే చంద్రబాబు రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులకు పూర్తి స్థాయిలో నీళ్లు నింపలేకపోయారని తెలిపారు. ఎన్జీటి అభ్యంతరాల తర్వాత కేంద్రం నుంచి ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ మూడుసార్లు సమావేశమైతే రాష్ట్రం తరపున చంద్రబాబు కనీసం నోరు మెదపలేదని జగన్ తెలిపారు.

## నదీగర్భంలో రాజధాని ఎలా నిర్మిస్తారు

### అమరావతిపై మరోమారు జగన్ సంచలన వ్యాఖ్యలు

**అమరావతి :** రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లు పెడుతున్న సమయంలో వైఎస్ జగన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. గురువారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలోజగన్ విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా నదీగర్భంగా రాజధాని అమరావతి నిర్మాణం చేపడుతున్నారని జగన్ ఆరోపించారు. దీనిని సుప్రీంకోర్టు పరిగణలోకి తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాజధాని అనే పదమే లేదని.. సీఎం ఎక్కడ కూర్చొంటే అదే రాజధాని అంటు ఆయన పునరుద్ఘాటించారు. నదీ గర్భంలో భవన నిర్మాణాలకి అనుమతులివ్వరని.. అలాంటింది రాజధాని నిర్మాణం చేపడుతున్నారంటూ సీఎం చంద్రబాబుపై పరోక్షంగా వ్యాఖ్యానించారు. రహదారులు, నీరు, విద్యుత్ సరఫరా లేని ప్రాంతంలో రాజధాని నిర్మాణం అంటూ వైఎస్ జగన్ వ్యంగ్యంగా అన్నారు. సో కాల్డ్ క్యాపిటల్ అంటూ అమరావతిని ఆయన అభివర్ణించారు. అమరావతి రాజధానిగా ఉండడం వల్ల తమకేమీ అభ్యంతరం లేదని ఇటీవల వైసీపీ అధినేత వైఎస్ జగన్ రాజకీయ కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత తాజాగా వైఎస్ జగన్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. ఇకపోతే రాజధాని అనే పదానికి రాజ్యాంగంలో ప్రత్యేక నిర్వచనం లేదని, భారత రాజ్యాంగంలో 'రాజధాని' అనే పదం ఎక్కడా ప్రస్తావించలేదని ఆయన స్పష్టం చేశారు. 'ప్రభుత్వం ఎక్కడి నుంచి పని చేస్తే.. అదే ఆ రాష్ట్ర రాజధాని' అని పేర్కొన్న జగన్.. శాసనసభ, మంత్రులు, అధికారులు అందరూ అక్కడి నుంచే పాలన సాగిస్తారని, పాలనా వ్యవస్థ మొత్తం అక్కడి నుంచే నడుస్తుందన్నదే రాజధాని అసలైన అర్థం అని వివరించారు. అమరావతి భౌగోళికంగా, మౌలికంగా రాజధానికి అనువైన ప్రాంతం కాదని అన్నారు వైఎస్ జగన్.. విజయవాడ, గుంటూరు నగరాలకు దాదాపు 40 కిలోమీటర్ల దూరంలో అమరావతి ఉందని, విద్యుత్, నీరు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు లేని ప్రాంతమని, రోడ్లు, పవర్, వాటర్ కనీస అవసరాలే లేని చోట రాజధాని నిర్మాణం ఎలా సాధ్యం..? అని ప్రశ్నించారు. ఇక, 'రివర్ బేసిన్‌లో భవనాల నిర్మాణానికే అనుమతులు ఉండవు.. అలాంటిది నగరం నిర్మిసామనడం సరికాదు' అంటూ జగన్ ప్రభుత్వ నిర్ణయంపై తన అభిప్రాయాన్ని మరోసారి స్పష్టంగా వెల్లడించారు. రాష్ట్ర ప్రజల సౌకర్యం, భద్రత, అభివృద్ధి అవకాశాలను దృష్టిలో పెట్టుకుని రాజధాని నిర్ణయం ఉండాలని, పాలనా కేంద్రం ఎక్కడి నుంచి సమర్థంగా పనిచేస్తుందో అదే రాజధానిగా గుర్తించబడుతుందని పేర్కొన్నారు.

## అమరావతిపై జగన్ అసత్య ప్రచారాలు

మొదటి పేజీ తరువాయి

గర్భంలో నిర్మాణాలు చేస్తున్నామని అసత్య ప్రచారం చేస్తున్నారు. కోర్టుల్లో కేసులు వేయిస్తున్నారు. అక్కడ ఎలాంటి పరిస్థితుల్లో కూడా నిర్మాణాలు జరగవు. నేతలు పూర్తిగా అవగాహన చేసుకుని మాట్లాడాలని సూచించారు. అమరావతి మాస్టర్ ప్లాన్‌ను జగన్ అర్థం చేసుకుని స్పందించాలి. మిడి మిడి జ్ఞానంతో మాట్లాడం తప్పన్నారు. రివర్‌బెడ్, రివర్ బేసిన్‌కు తేడా తెలుసుకోవాలి. వాస్తవాలు తెలియకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడం తగదుని మంత్రి హితవు పలికారు. రెండో విడత భూ సమీకరణకు రైతులు ముందుకు వస్తున్నారు. గంటల వ్యవధిలో వందల ఎకరాలు ప్రభుత్వానికి ఇచ్చారు. ఇది చూసి ఓర్వలేకే జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. అమరావతి ముందుకెళ్లిపోతోందన్న అసూయతోనే అవాస్తవాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇలాగే వ్యవహరిస్తే.. ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడితే జగన్‌కు ప్రస్తుతం ఉన్న 11 సీట్లు సున్నాకు చేరుకుంటాయని హెచ్చరించారు. ఏ రాష్ట్రానికైనా ఒక రాజధాని ఉంటుంది. ప్రతి జిల్లాకు హెడ్ క్వార్టర్, కలెక్టర్ కార్యాలయం ఉంటాయి. రాజధానిలో మంత్రులు, కార్యదర్శులు, అధికారులు అందరూ ఉండి.. ప్రజల సమస్యలను పరిష్కరిస్తారు. వచ్చే ఏడాదిన్నరలో రాజధానిలో ట్రంక్ రోడ్లు పూర్తి చేస్తాం. రెండున్నరేళ్లలో లేఔట్ రోడ్లు పూర్తి చేస్తాం. మూడేళ్లలో ఐకానిక్ భవంతుల నిర్మాణం పూర్తవుతుందని నారాయణ తెలిపారు.

# జనగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

## కేంద్ర హోం శాఖ నోటిఫికేషన్ విడుదల

## ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30వరకు గణన పక్రియ

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా జనగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జనగణన తొలి దశగా ఇళ్ల గణన పక్రియను చేపట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమై.. సెప్టెంబర్ 30వ తేదీతో ఈ పక్రియ ముగియనుంది. దేశంలోని ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతంలో కనీసం 30 రోజులపాటు ఈ పక్రియను నిర్వహించనుంది. హౌస్ లిస్టింగ్‌లో భాగంగా అన్ని రకాల ఇళ్లు, నివాసాలు, భవనాలు, నిర్మాణాల వివరాలను సేకరించనున్నారు. దేశంలో ప్రతి పదేళ్లకు ఒకసారి జనగణన నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. 2021లో ఈ జనగణన పక్రియను నిర్వహించాల్సి ఉంది. కానీ కొవిడ్ కారణంగా.. ఈ పక్రియను వాయిదా వేశారు. తాజాగా ఈ జనన గణన పక్రియను నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. అయితే ఈ పక్రియను రెండు దశల్లో నిర్వహించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది. తొలి దశలో ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు జరగనుంది. ఇక రెండో దశలో జనాభా లెక్కల సేకరణ వచ్చే ఏడాది అంటే.. 2027 ఫిబ్రవరి నుంచి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ జనాభా లెక్కలు పూర్తిగా డిజిటల్ రూపంలో చేయనుంది. ఈ జనగణనతో-పాటే కులగణనను సైతం చేపట్టాలని ఇప్పటికే కేంద్రం నిర్ణయించింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రంలో కులగణన పక్రియను చేపట్టి.. పూర్తి చేసింది. దీనిని ఆధారంగా చేసుకుని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేపడుతుందంటూ మోదీ ప్రభుత్వంపై ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ విమర్శలు సంధిస్తున్న సంగతి తెలిసిందే.

# బిచ్చగాడి మృతి.. 4.5 లక్షల నగదు లభ్యం

## డబ్బాల్లో దాచుకున్న నగదు గుర్తించిన పోలీసులు

**తిరువనంతపురం :** కేరళలో ఓ బిచ్చగాడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. అయితే అతని వద్ద ఉన్న కంటేనర్‌లో సుమారు నాలుగున్న లక్షల నగదును సీజ్ చేశారు. అలప్పుజాలో ఈ ఘటన జరిగింది. వాస్తవానికి ఆ ప్రాంత ప్రజలకు ఆ యాచకుడు సుపరిచితం. రోజూ అతను ఆ ఏరియాలోనే అడుక్కుంటూ తిరుగుతుంటాడు. అయితే సోమవారం రాత్రి ఆ బిచ్చగాడు ప్రమాదానికి గురయ్యాడు. తీవ్ర గాయాలు అయ్యాయి. అతన్ని సమీప ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆస్పత్రిలో అతని పేరును అనిల్ కిశోర్‌గా నమోదు చేశారు. చికిత్స అనంతరం అతడు ఎవరికీ చెప్పకుండా అక్కడినుంచి వెళ్లిపోయాడు. తన పేరు అనిల్ కిశోర్ అని ఆస్పత్రి అధికారులతో పేర్కొన్నట్లు తెలుస్తోంది. మంగళవారం ఉదయం ఆ యాచకుడి మృతదేహం ఓ దుకాణం ముందు ఉండటాన్ని మున్సిపల్ అధికారులు గుర్తించి పోస్ట్‌మార్టం కోసం ఆ మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. యాచకుడి మృతదేహం సమీపంలో ఓ ప్లాస్టిక్ డబ్బా దొరికింది. తనిఖీ కోసం దాన్ని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు పంపించారు. అది తెరిచి చూసిన అక్కడి అధికారులు ఒక్కసారిగా షాక్‌కి గురయ్యారు. దానినిండా డబ్బు ఉందని, అది రూ. 4.5 లక్షలకు పైగా ఉంటుందని పోలీసులు తెలిపారు. స్థానిక పంచాయతీ సభ్యుడు ఫిలిప్ ఉమ్మన్ సమక్షంలో ఆ బిచ్చగాడి కంటేనర్‌ను ఓపెన్ చేశారు. దాంట్లో నగదును గుర్తించారు. ఆ మొత్తం విలువ సుమారు 4.5 లక్షలు ఉన్నట్లు తేల్చారు. సీజ్ చేసిన నగదులో రద్దు అయిన రెండు వేల రూపాయల నోట్లు ఉన్నాయి. ఇంకా విదేశీ కరెన్సీ కూడా ఉన్నది. ప్లాస్టిక్ టిన్నుల్లో నగదును స్టోర్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. తిండి కోసం కిశోర్ డబ్బులు యాచించేవాడు అని స్థానికులు చెప్పారు. కానీ అతని వద్ద అంత డబ్బు ఉన్న విషయం ఎవరికీ తెలియదన్నారు. అందరూ షాక్‌కు గురైనట్లు చెప్పారు. స్వాధీనం చేసుకున్న డబ్బును కోర్టులో జమ చేయనున్నట్లు పోలీసులు చెప్పారు.

# అవినీతి కేసుల్లో సుప్రీంకోర్టు కీలక తీర్పు

## హైకోర్టు ఇచ్చిన తీర్పు రద్దు

**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్‌లో 2016-2020 మధ్య కాలంలో ప్రభుత్వ ఉద్యోగులపై నమోదైన ఆదాయానికి మించిన ఆస్తుల అవినీతి కేసుల్లో సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. అవినీతి నిరోధక చట్టం కింద నమోదైన 13 ఎఫ్ఐఆర్‌లను రద్దు చేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఏపీ విభజన తర్వాత విజయవాడలోని ఏసీబీ సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్‌ను ప్రత్యేక పోలీస్ స్టేషన్‌గా అధికారికంగా నోట్గి÷ చేయలేదన్న టెక్నికల్ కారణంతో హైకోర్టు ఆ ఎఫ్ఐఆర్‌లను కొట్టివేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన కేసులో హైకోర్టు ఆదేశాన్ని సుప్రీంకోర్టు రద్దు చేస్తూ, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. కేసులో ఆంధప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్దార్థ లూథ్రా, సిద్దార్థ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. ఇలాంటి టెక్నికల్ కారణాలతో దేశవ్యాప్తంగా అనేక అవినీతి కేసులు హైకోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో ఈ తీర్పు మైలురాయిగా నిలుస్తుంది.

# నిలకడగా సోనియాగాంధీ ఆరోగ్యం

**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీ ఛైర్‌పర్సన్, సీనియర్ నేత సోనియాగాంధీ ఆరోగ్యం నిలకడగా ఉందని సర్ గంగారామ్ ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ అజరు స్వరూప్ గురువారం వెల్లడించారు. సోనియాగాంధీ ఢిల్లీలో గాలికాలుష్యం వల్ల శ్వాసకోశ సమస్యలతో బాధపడుతూ చికిత్స కోసం సోమవారం రాత్రి సర్ గంగారామ్ ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆమె చికిత్సకు స్పందిస్తున్నారని, కోలుకుంటున్నారని అజరు స్వరూప్ ఆమె ఆరోగ్యానికి సంబంధించిన సమాచారాన్ని వెల్లడించారు.

# ఇంకా మండుతూనే ఉన్న బ్లో ఔట్

## అదుపులోకి రాని మంటలు

**కోనసీమ :** ఇరుసుమండ వద్ద ఓఎన్‌జీసీ బావిలోసంభవించిన బ్లోఅవుట్ ఇంకా అదుపులోకి రాలేదు. వరుసగా నాలుగో రోజూ అగ్నికీలలు ఎగసిపడుతూనే ఉన్నాయి. ఈ నెల 5న బ్లోఅవుట్ జరిగినప్పుడు భారీ మంటలు రాగా.. ప్రస్తుతం ఉధృతి తగ్గింది. ప్రమాద స్థలానికి 10 మీటర్ల దగ్గరకు వెళ్లి సిబ్బంది నియంత్రణ చర్యలు చేపడుతున్నారన్నారు. మంటల్ని అదుపు చేసేందుకు నీటిని విరజిమ్మే పక్రియ నిరంతరం కొనసాగుతోంది. మంటలు పూర్తిగా ఆర్పేందుకు మరికొన్ని రోజుల సమయం పట్టే అవకాశం ఉంది.

# భారత్‌పై పేలనున్న మరో బాంబ్

- ఏకంగా 500 శాతం సుంకాల వింధింపునకు రెడీ
- బిల్లును సిద్ధం చేసిన అమెరికా



**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరో బాంబు వేసేందుకు రెడీ అవుతున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో భారత్‌పై ఏకంగా 500 శాతం సుంకాలు విధించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ విషయంపై రిపబ్లికన్ సెనెటర్ లిన్స్ గ్రాహం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ట్రంప్‌తో జరిగిన భేటీలో పలు కీలక విషయాల గురించి చర్చలు జరిపినట్టు తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనుందని వెల్లడించారు. ఉక్రెయిన్‌లో పుతిన్ చేస్తున్న దారుణాలకు రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు పరోక్షంగా మద్దతు ఇస్తున్నాయని గ్రాహం ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజా బిల్లు ప్రకారం ఆయా దేశాలపై 500 శాతం సుంకాలు విధించే అధికారం అమెరికాకు ఉంటుందని గ్రాహం తెలిపారు బిల్లు ఆమోదం పొందితే రష్యా నుంచి ఇతర దేశాలు చమురు కొనడం తగ్గుతుందని లిన్స్ గ్రాహం ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొంటున్న దేశాల్లో ప్రస్తుతం చైనా మొదటి స్థానంలోనూ, భారత్ రెండో స్థానంలోనూ ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనడాన్ని ఆపించడానికి ట్రంప్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగానే భారత ఉత్పత్తులపై 50 శాతం సంకాలు విధించారు. అయినా భారత్ మాత్రం రష్యా నుంచి చవకగా వస్తున్న చమురును కొనుగోలు చేస్తూనే ఉంది. అందుకే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యాపై బెదిరింపులకు దిగారు. రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై టారిఫ్‌లను విధించేందుకు సిద్ధమయ్యారు. ద్వైపాక్షిక రష్యా ఆంక్షల బిల్లుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు రిపబ్లికన్ సెనెటర్ లిండ్సే గ్రాహం పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోలు చేసినందుకు వాణిజ్య భాగస్వాములైన భారత్, చైనా, బ్రెజిల్‌లపై జరిమానా విధించేందుకు ఈ బిల్లును వినియోగించనున్నారు. గ్రాహం-బ్లూమెంటల్ బిల్లు ఆమోదం పొందితే, రష్యా చమురు లేదా యురేనియంను కొనుగోలు చేస్తున్న దేశాలపై 500శాతం వరకు సుంకాలు విధించడానికి అధ్యక్షుడికి అనుమతి లభిస్తుంది. బుధవారం వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశమయ్యానని గ్రాహం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ నెలల తరబడి చర్చిస్తున్న బిల్లుకు తన మద్దతు తెలిపారని అన్నారు. వైట్‌హౌస్ సీనియర్ అధికారి ఒకరు మీడియాతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ధృవీకరించారు. వచ్చే వారం ప్రారంభంలో ఓటింగ్ జరగవచ్చని గ్రాహం అన్నారు. ఈ బిల్లుని హౌస్ ఆమోదిస్తే, ప్రస్తుతం పరిశీలిస్తున్న స్కేల్-బ్యాక్డ్ ప్రభుత్వ నిధుల ప్యాకేజీని వచ్చే వారం సెనెట్ చేపట్టనుంది. అంటే రష్యాపై ఆర్థికంగా ఒత్తిడి విధించేందుకు రూపొందించింది. గతంలో ఈ బిల్లులో కొన్ని సవరణలు చేపట్టాలని వైట్‌హౌస్ సూచించింది.

# మా యుద్ధ విమానాలకు పెరిగిన గిరాకీ

- ఇక మాకు ఐఎంఎఫ్ రుణం కూడా అక్కర్లేదు
- పాక్ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ప్రగల్భాలు



**ఇస్లామాబాద్ :** ఆపరేషన్ సిందూర్‌తో చావుదెబ్బతిన్నా..పాక్ మాత్రం మేకపోతు గాంభీర్యం ప్ర దర్శిస్తూనే ఉంది. ప్రగల్భాలతో ప్రపంచాన్ని బురిడీ కొట్టిం చాలని చూస్తోంది. తాజాగా పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ.. భారత్‌తో యుద్ధం తర్వాత తమ యుద్ధ విమానాలకు ఎక్కడలేని గిరాకీ వచ్చిందని, అవి హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయ న్నారు. ఇకపై తమ ఆర్థిక కష్టాలు తీర్చేందుకు ఐఎంఎఫ్ రుణం కూడా అవసరం ఉండకపోవచ్చని పగటి కలలు కంటున్నారు. గతేడాది మే నెలలో భారత్‌తో 4రోజుల పాటు జరిగిన యుద్ధం తర్వాత పాకిస్థాన్‌కు రక్షణ ఆర్డ ర్లు పెరిగాయి. అవి ఏ స్థాయిలో అంటే.. ఆరు నెలల తర్వాత మాకు అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి రుణాల అవసరం ఉండకపోవచ్చని, పాక్ మిలిటరీ సామర్థ్యాలు ప్రపంచం దృష్టిలో పడ్డాయని ఖవాజా వ్యాఖ్యలు చేశారు. ఖవాజా మాటలకు, పాక్ ప్రభుత్వ చర్యలకు ఏమాత్రం పొంతన లేదు. కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు ఐఎంఎఫ్ నుంచి కొన్నేళ్లుగా పాకిస్థాన్ నిధులు అర్థిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ నిధులు పొందేందుకు గాను ఐఎంఎఫ్ సూచించిన సంస్కరణల్లో భాగంగా పాక్‌కు చెందిన అంతర్జాతీయ విమానయాన సంస్థను అమ్మేందుకు అక్కడి ప్రభుత్వం సిద్ధమైంది. ఇక, 2026-2027 బ్జడెట్‌లో కొన్ని సడలింపులు, సబ్సిడీలు ఇవ్వాలని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అందుకోసం రుణషరతులపై మినహాయింపులు ఇవ్వాలని ఐఎంఎఫ్‌ను కోరుతోందని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ఖవాజా చెప్పినట్టుగా పాకిస్థాన్ యుద్ధవిమానాలు జేఎఫ్-17, జే-10కు దొరికిన బయ్యర్లు అజర్‌బైజాన్, లిబియాలు మాత్రమే. బంగ్లాదేశ్ ఇంకా చర్చలు జరుపుతోంది. అయితే, జేఎఫ్-17కు రష్యా, చైనా, ఇటలీ, తుర్కియే, యూకేకు చెందిన పరికరాలను దాయాది అమర్చుతోంది. ఇంజిన్ రష్యాది కాగా.. దాని డిజైనర్, తయారీదారు చైనా. అందులో పాక్ తయారీ పరికరాలు పరిమితంగానే వాడుతున్నారు. దాంతో వాటి అమ్మకాల నుంచి వచ్చే ఆదాయంలో తమ వాటాను ఇతర దేశాలు తీసుకోగా.. షరీఫ్ ప్రభుత్వానికి వచ్చేది అంతంతమాత్రంగానే ఉంటుందని పాక్ రాజకీయ విశ్లేషకులు వెల్లడించారు. ఒకవేళ జేఎఫ్-17ను 15 మిలియన్ డాలర్లు, జే-10ను 40 మిలియన్ డాలర్లకు విక్రయించినా.. 2026 ప్రారంభం వరకు ఉన్న 300 బిలియన్ డాలర్ల అప్పులకుప్పను తొలగించుకోగలదా..? అని ప్రశ్నిస్తున్నారు.

# నకిలీ ప్రభుత్వ ఉద్యోగాలతో మోసం

- ఆరు రాష్ట్రాల్లో ఏకకాలంలో ఈడీ దాడులు
- ఈడీ దాడులపై మండిపడ్డ బెంగాల్ సీఎం మమత




**న్యూఢిల్లీ :** ఒక వ్యవస్థీకృత ముఠా నిర్వహిస్తున్న నకిలీ ప్రభుత్వ ఉద్యోగాల కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం ఆరు రాష్ట్రాల్లో సోదాలు జరిపింది. బీహార్‌లోని ముజఫర్‌పూర్, మొతిహరి, పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతా, కేరళలోని ఎర్నాకులం, పండలం, అడూర్ మరియు కోడూర్, తమిళనాడులోని చెన్నై, గుజరాత్‌లోని రాజ్‌కోట్, ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్, ప్రయాగ్‌రాజ్, లక్నోలోని 15 ప్రదేశాల్లో సోదాలు కొనసాగుతున్నట్లు ఈడీ అధికారులు తెలిపారు. భారతీయ రైల్వేలో మొదట ఈ కుంభకోణాన్ని గుర్తించినప్పటికీ, అటవీ, పోస్ట్, ఐటి, హైకోర్టు, ప్రజా ప్రనుల శాఖ, బీహార్ ప్రభుత్వం, ఢిల్లీ అభివృద్ధి అథారిటీ, రాజస్థాన్ సెక్రటేరియట్, ఇతర ప్రభుత్వ సంస్థలు సహా 40కి పైగా విభాగాల్లో ఈ స్కామ్ జరిగినట్లు దర్యాప్తులో తేలిందని అన్నారు. ఈ ముఠా ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లను అనుకరిస్తూ నకిలీ ఇమెయిల్ ఖాతాలను వినియోగించి మోసపూరిత జాయినింగ్ లెటర్స్ పంపిందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులుగా నమ్మించేందుకు రైల్వేలు, ఇతర సంస్థల్లో నియమించిన కొంతమంది బాధితులకు ఈముఠా రెండు నుండి 3నెలల వరకు జీతాల చెల్లింపులు కూడా చేశాయని అన్నారు. కోల్‌కతాలో కొనసాగుతున్న ఈడీ దాడులపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులు రాజకీయ ప్రేరేపితమని, రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఐ-ప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంలో జరిగిన సోదాల్లో ఈడీ అధికారులు టిఎంసి హార్డ్ డిస్క్‌లు, అంతర్గత పత్రాలు, రహస్య డేటాను స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారని అన్నారు. జైన్ నేతృత్వంలోని కన్‌స్టలెన్సీ సంస్థ ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ కార్యాలయంలో కూడా సోదాలు కొనసాగుతున్నాయి. తృణమూల్ కాంగ్రెస్‌కి చెందిన ఐటి సెల్‌ను కూడా ఐ-ప్యాక్ నిర్వహిస్తోంది. అధికార పార్టీ అంతర్గత వ్యూహం, అభ్యర్థుల జాబితాలు, గోప్యమైన డిజిటల్ మెటీరియల్‌ను ఈడీ యాక్సెస్ చేసేందుకు యత్నిస్తోందని, ఆ సమాచారానికి, ఆర్థిక దర్యాప్తుతో సంబంధం లేదని అన్నారు. తమ పార్టీ వ్యూహం, ప్రణాళికలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌ను తీసుకునేందుకు యత్నిస్తున్నారని అన్నారు. రాజకీయ పార్టీల అంతర్గత పత్రాలను సేకరించడం ఈడీ పనా అని కేంద్రాన్ని నిలదీశారు. ఈ ప్రక్రియ బెదిరింపుగా అభివర్ణించారు. రాజకీయ ప్రతీకారమని అన్నారు. హోంమంత్రి దేశాన్ని రక్షించే వ్యక్తిలా కాకుండా అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

# ప్రఖ్యాత పర్యావేరణవేత్త మాధవ్ గాడ్గిల్ కన్నుమూత

## సంతాపం ప్రకటించిన జైరామ్ రమేశ్

**పూనె :** ప్రఖ్యాత పర్యావేరణవేత్త మాధవ్ గాడ్గిల్ (82) కన్నుమూశారు. ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతూ పూనెలోని తన నివాసంలో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమారుడు సిద్దార్థ్ గాడ్గిల్ గురువారం వెల్లడించారు. మాధవ్ గాడ్గిల్ పశ్చిమ కనుమల పర్యావరణ ప్రాముఖ్యతకు ఆయన విశేష కృషి చేశారు. ప్రపంచ జీవవైవిధ్య హాట్‌స్పాట్ అయిన పశ్చిమ కనుమలలో ఆయన చేసిన కృషికి గాను 2024లో ఐక్యరాజ్యసమితి అత్యున్నత పర్యావరణ గౌరవమైన వార్షిక ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్ అవార్డును బహూకరించింది. ఉూగా, ఆయన పర్యావరణానికి సంబంధించి విలువైన సిఫార్సులను అందించారు. అత్యంత సున్నితమైన ప్రాంతాల్లో పర్యావరణానికి నష్టం చేకూర్చకుండా కఠినమైన ఆంక్షలను తన నివేదికలో సిఫార్సు చేశారు. వాటిల్లో కొత్త రోడ్లు లేదా భవన నిర్మాణాల కట్టడాలకు అనుమతించరాదని, నిటారుగా ఉన్న వాలులో అభివృద్ధి చేయరాదని, రాతి తవ్వకాలపై నిషేధం విధించాలని ఆయన సిఫార్సు చేశారు. మాధవ్ గాడ్గిల్ మృతికి మాజీ పర్యావరణశాఖా మంత్రి, కాంగ్రెస సీనియర్ నేత జైరాం రమేశ్ సంతాపం తెలిపారు. 'మాధవ్ గాడ్గిల్ ఒక అత్యున్నతస్థాయి విద్యావేత్త, అవిశ్రాంత క్షేత్ర పరిశోధకుడు, మార్గదర్శక సంస్థ నిర్మాత, గొప్ప సంభాషణకర్త, ప్రజల నెట్‌వర్క్‌లు, ఉద్యమాలను దృఢంగా నమ్మిన వ్యక్తి, ఐదు దశాబ్దాలకు పైగా చాలామందికి స్నేహితుడు, తత్వవేత్త, మార్గదర్శి, గురువు. ఆధునిక శాస్త్రంలో అత్యుత్తమ విశ్వవిద్యాలయాలలో శిక్షణ పొందిన ఆయన జీవవైవిధ్య పరిరక్షణలో ఛాంపియన్‌గా నిలిచారు' అని జైరాం రమేష్ తన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. అలాగే మాధవ్ స్ఫూర్తిదాయక వ్యక్తిగా నిలిచిపోతారని జైరాం రమేష్ అన్నారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




సంపాదకీయం

# డాలర్, ఆయిల్‌పై ఆధిపత్య ధోరణి!

ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో మార్పు వస్తోంది. డాలర్ ఆధిపత్యానికి గండికొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. చమురుపై పెత్తనాలను సహించడం లేదు. చైనా యెన్, రష్యా రూబుల్స్, భారత్ రూపాయిల్లో వ్యాపారాలకు సమాయత్తం అవుతున్నాయి. మారుతున్న కాలానుగుణంగా వస్తుమార్పిడి పద్ధతిలో వ్యాపారాలకు తెరదీస్తున్నారు. ఆయా దేశాలు ఈ రకమైన ఒప్పందాలకు ముందుకు కదులుతున్న వేళ ఇవన్నీ కూడా అగ్రరాజ్యం అమెరికాకు కంటకింపుగా మారాయి. ఇవన్నీ జరిగితే డాలర్ పతనం అవుతుంది. చమురుపై ఆధిపత్యం పోతుంది. అందుకే అమెరికా పావులు కదిపింది. ప్రపంచ దేశాలను గుప్పిట పెట్టుకునే ప్రయత్నంలో భాగంగా వెనుజులాపై దాడికి తెగించింది. ఆ దేశ అధ్యక్షుడు ముదురోను కిడ్నాప్ చేసి బందీగా తీసుకెళ్లింది. అయితే ఈ ఘటనపై వెనిజులాలో ఎక్కడా వ్యతిరేకత రాలేదు. ఎందుకంటే అక్కడ నిరుద్యోగం తాండవిస్తోంది. వలసలు పెరిగాయి. ఆయిల్ నిల్వలు ఉన్నా ఎదగడానికి లేకుండ ఆపోయింది. చావెజ్ కాలంలో చమురుశుద్ధి రంగంలోకి దిగిన అమెరిక్ ఆయిల్ కంపెనీలను తన్ని తగలేశారు. ఈ కారణంగా అక్కడ తినడానికే తిండి లేకుండా పోయింది. సంచుల్లో కరెన్సీ పట్టుకెళితు సంచెడు కూరగాయులు కూడా దొరకని పరిస్థితి దాపురించింది. అందుకే అమెరికా దాడిని ప్రజలు స్వాగతించారు. ఇకపోతే వెనెజులాతో చైనా వ్యాపారం జోరుగా సాగుతోంది. చైనా యెన్‌లో వ్యాపారం సాగిస్తోంది. ఇది అమెరికాకు గిట్టడం లేదు. చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెంటనే రంగంలోకి దగడం వెనక ఇదే కారణమని అంతర్జాతీయ పరిణామాలు చెబుతున్నాయి. ప్రపంచంలో ఆర్థికంగా ఎదిగిపోతున్న చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెనిజులాను ఎరగా చేసుకుందన్న వాదన ఉంది. అందులో భాగంగానే వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోపై నార్కో టెర్రరిస్టు అనే అభియోగం మోపి అమెరికా కిడ్నాప్ చేసింది. అమెరికా వెనిజులాలో లభించే చమురు, ఖనిజ నిక్షేపాలను తన ఆధీనంలోకి తీసుకునేందుకు మాత్రమే ఈ దురాక్రమణకు పాల్పడలేదు. గత రెండు దశాబ్దాలుగా లాటిన్ అమెరికాపై చైనా పట్టు పెంచుకుంటోంది. లాటిన్ అమెరికా దేశాలకు చైనా ఆర్థిక సహాయమందిస్తోంది. దక్షిణ అమెరికాపై చైనా పట్టును సడలించడానికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇలాంటి బెదిరింపులకు దిగుతున్నారు. ఆర్థిక కోణంలో పరిశీలిస్తే.. వెనిజులాలో లభించే క్రూడాయిల్ ఎక్కువశాతం చైనాకు ఎగుమతి అవుతుంది. ఇదే కాకుండా బొగ్గు, బంగారం, బాక్సైట్, ఐరన్ ఎగుమతులు కూడా రెండు దశాబ్దాల్లో చైనాకు విపరీతంగా వియత్నాం ఎగువంతుల్ని పెంచుకుంది. 2000 సంవత్సరంలో ఒక శాతం కన్నా తక్కువగా ఉన్న ఖనిజ ఎగుమతులు అధికారిక లెక్కల ప్రకారం 2018 నాటికి 28 శాతం మేర వియత్నాం ఎగుమతులు పెరిగాయి. రెండు దశాబ్దాల కాలంలోనే.. లాటిన్ అమెరికా దేశాలకు చైనా రుణాలు ఇవ్వడం కూడా పెరిగింది. 1990ల మధ్యలో వెనిజులా దిగుమతులలో అమెరికా వాటా చాలా సంవత్సరాలు స్థిరంగా 40 శాతం మార్కును దాటింది. 2023లో వెనిజులా దిగుమతుల్లో అమెరికా వాటా కేవలం నాలుగో వంతు మాత్రమే. అయితే అదే కాలలో చైనా వాటా మూడింట ఒకవంతుగా ఉంది. గత రెండు దశాబ్దాలలో చైనా వాటా పెరిగింది. అమెరికా నుంచి దిగుమతుల వాటా దాదాపు సగానికి తగ్గింది. ఇదే క్రమంలో డాలర్ల నుంచి చైనా యెన్‌ల రూపంలో మారకం సాగుతోంది. వెనిజులాపై ఆంక్షల నేపథ్యంలో ఈ పద్ధతిని చైనా ఎంచుకుంది. ఇది కూడా అమెరికా ఆగ్రహానికి కారణమయ్యింది. చైనా 2001-2023 మధ్యకాలంలో లాటిన్ అమెరికా దేశాలకు చైనా నుంచి పెట్టుబడుల పరంగానూ, సహాయంగానూ, రుణాలు, గ్రాంట్ల రూపంలో మొత్తం 300 బిలియన్ డాలర్లకు పైగా అందించింది. అందులో మూడింట ఒకవంతు కంటే ఎక్కువ సుమారు 106 బిలియన్ డాలర్లను వెనిజులాలో చైనా పెట్టుబడి పెట్టింది. లాటిన్ అమెరికాలోనే కాకుండా.. వెనిజులా ప్రపంచవ్యాప్తంగా చైనా నుంచి సహాయం పొందుతున్న నాల్గవ అతిపెద్ద దేశం అని ఎయిడ్ డేటా అనే పరిశోధనా ప్రయోగశాల గణాంకాలు చెబుతున్నాయి. వెనిజులా దిగుమతులతో.. చైనా 170కి పైగా ప్రాజెక్టులను నిర్మించుకుంది. వెనిజులాలో చైనా 26 శాతం కంటే ఎక్కువ విద్యుత్, మైనింగ్ ఇతర సంబంధిత పరిశ్రమల వంటి కీలక రంగాల్లో పెట్టుబడి పెట్టినట్లు ఈ గణాంకాలు తెలిపాయి. లాటిన్ అమెరికాలో చైనా ప్రభావాన్ని తగ్గించడానికి, ఓ రకంగా చైనాకు కౌంటర్ ఇవ్వడానికే వెనిజులా అధ్యక్షుడు మదురోని కిడ్నాప్ చేసినట్లు ఈ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే రష్యా, చైనా, ఇతర ఐరోపా దేశాలు డాలర్ ప్రభావం నుండి బయటపడే ప్రయత్నంలో ఉన్నాయి. ఇవన్ఈన గమనించిన ట్రంప త్వరగా చర్య తీసుకోకపోతే మొదటికే ముప్పు వస్తుందని గుర్తించారు. డారల్‌పైనా, ఆయిల్‌పైనా పట్టు కొనసాగించాలంటే అడ్డుకట్ట వేయాలని నిర్ణయించుకున్నారు. దాని పర్యవసానమే వెనిజులాపై దాడి అని గుర్తించాలి. అలాగే చైనా, భారత్, మెక్సికో తదితర దేశాలపైనా ఆంక్షలు, టారిఫ్‌లు విధిస్తున్నారు. బెదిరిస్తున్నారు. ముఖ్యంగా భారత్ ఆధిపత్యానికి గండి కొట్టేందుకు ర కరకాలుగా ప్రయత్నిస్తున్నారు. అక్కడి ఉద్యోగులపైనా ఆంక్షలు విధిస్తున్నారు. ఇవన్నీ కూడ అమెరికా పెత్తనం కొనసాగించేందుకే అని ప్రపంచం గుర్తిస్తోంది.



కంచర్ల అచ్యుత్ రావు
ఎడిటర్

# ఫ్లెమింగో ఫెస్టివల్‌కు స్వాగతం




**తిరుపతి:** పక్షుల పండుగకు స్వాగతం పలుకుతూ ఈ నెల 10, 11 తేదీల్లో సూళ్లూరుపేటలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌ను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. పులికాట్ సరస్సు తీరంలో జరిగే ఈ వేడుకలు పర్యాటకాభివృద్ధికి దోహదపడేలా ఉంటాయని పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక ఎస్.వి.యూనివర్సిటీ తారకరామ మైదానం నుంచి నాలుగు కాళ్ల మండపం వరకు నిర్వహించిన ఫ్లెమింగో ఫెస్టివల్ అవగాహన ర్యాలీని ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ ఆర్డీ రమణ ప్రసాద్, రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ అధినేత రమేష్ నాద్ లింగుంట్ల, జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్. కుమార్, సమగ్ర శిక్ష సిఎంఓ సురేష్, ఎంఈఓ బాలాజీతో పాటు విద్యార్థినీ-విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత ఏడాది మూడు రోజులపాటు నిర్వహించిన ఫ్లెమింగో పండుగకు 3 నుంచి 4 లక్షల మంది సందర్శకులు హాజరయ్యారని గుర్తు చేశారు. ఈ ఏడాది అంతకన్నా పెద్ద ఎత్తున పండుగను నిర్వహిస్తూ నేలపట్టు, అటకానితిప్ప, బీవీ పాలెం బోటింగ్, సూళ్లూరుపేటలో వివిధ స్టాల్స్, ఆటల పోటీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఫ్లెమింగోతో పాటు పులికాట్ ప్రాంతానికి వచ్చే అనేక వలస పక్షుల జాతులను ప్రజలకు దగ్గర చేసేలా కార్యక్రమాలు రూపొందించామని చెప్పారు.




పిల్లలకు ఫ్లెమింగో ఫెస్టివల్ సందర్శనకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని, సందర్శకుల కోసం కొన్ని ప్రాంతాలకు ఉచిత రవాణా సదుపాయాలు అందుబాటులో ఉంచుతున్నామని వెల్లడించారు. పక్షి, జంతు ప్రేమికుల కోసం శ్రీసిటీ సహకారంతో రెండు రోజుల వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా పరిశ్రమల స్టాల్స్, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. భద్రతా చర్యల్లో భాగంగా సీసీ కెమెరాలు, డ్రోన్ల సహాయంతో క్రౌడ్ కంట్రోల్, ట్రాఫిక్ నియంత్రణ చేపడతామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతర నిఘా ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. బీవీ పాలెంలో బోటింగ్ కోసం కనీస రుసుములు నిర్ణయించి, వచ్చిన మొత్తాన్ని మత్స్యకారుల సంఘాలకు అందజేస్తామని తెలిపారు. ఈ ఫ్లెమింగో ఫెస్టివల్‌కు జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని చెప్పారు. పులికాట్ సరస్సును సందర్శించి పక్షులను వీక్షిస్తూ పర్యాటకాభివృద్ధికి సహకరించాలని ప్రజలకు కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని ఆయన భరోసా ఇచ్చారు.

## ఐవీఎం ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

విద్యార్థులకు చెక్కులు, ల్యాప్టాప్, నిరుపేదకు నగదు సాయం అందచేత



**చల్లపల్లి:** క్రీస్తును ఆరాధించటమొక్కటే కాకుండా క్రీస్తు బోధనలను అనురించి ఆచరణలో చూపుతున్న సేవామూర్తి ఐవీఎం సురేష్ అని ఏపీ అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే డా.మండలి బుద్ధప్రసాద్ అన్నారు. పురిటిగడ్డ ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం గురువారం ఐవీఎం హోమ్ లో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, అవనిగడ్డ నియోజకవర్గంలో ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ దయార్ద్ర హృదయంతో స్పందించే ఏకైక సేవాసంస్థ వేములపల్లి సురేష్ నిర్వహిస్తున్న ఐవీఎం అన్నారు. మహిళల ఉపాధికోసం కుట్టుమిషన్లు ఇవ్వటం సంతోషమనీ, మహిళలు సద్వినియోగం చేసుకుని వృద్ధిలోకి రావాలని కోరారు. ఐవీఎం డైరెక్టర్ వేములపల్లి సురేష్ మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధికి ప్రాధాన్యత ఇచ్చి సేవలు అందిస్తున్నామనీ, ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ ప్రజలకు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. వక్కలగడ్డ కమలానెహ్రూ మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి శిక్షణ ఇవ్వగా, శిక్షణ పూర్తిచేసుకున్న 30మంది మహిళలకు ఐవీఎం ద్వారా కుట్టుమిషన్లు పంపిణీ చేసు న్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఎన్నారై మండవ శేషగిరి, టీడీపీ నేతలు మమ్మనేని నాని, యార్లగడ్డ శ్రీనివాసరావు, సీపీఐ నేత హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, మహిళా మండలి అధ్యక్షురాలు హనుమానుల రాణికుమారి, ఐవీఎం ప్రతినిధులు వేములపల్లి రోజా, విజయ, సోపి తదితరులు పాల్గొన్నారు. ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు ఫీజుల నిమితం రూ.1.45 లక్షలు, మరో విద్యార్థినికి రూ.40వేల విలువైన ల్యాప్టాప్ను అందించారు. కోడూరులో శ్వాస సంబంధిత సమస్యతో బాధపడుతున్న వ్యక్తి ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ ఉపయోగించుకునేందుకు జనరేటర్ కొనుగోలు కోసం రూ.50వేలను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చేతులమీదుగా అందచేశారు.

## పాయకరావుపేట ఎస్ఐగా రమణ నియామకం



**పాయకరావుపేట:** నూతన ఎస్ఐగా కొల్లి రమణను నియమించారు. దీంతో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు రమణ గురువారం బాధ్యతలు చేపట్టారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా, పెదబయలు పోలీస్ స్టేషన్ నుంచి రమణ బదిలీపై వచ్చారు. కాగా ఇప్పటికే పాయకరావుపేట పోలీస్ స్టేషన్లో ఎస్ఐలుగా మహమ్మద్ ఆలీ, పురురుషోత్తం, సన్యాసిరావు (అడిషనల్ ఎస్ఐ)లు విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమణ మాట్లాడుతూ.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు.

## గ్రామీణ ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి శంఖుస్థాపన



**చల్లపల్లి:** నియోజకవర్గంలో పెద్దసంఖ్యలో గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు నిర్మిస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గురువారం చల్లపల్లి మండలం పాగోలులోని ఇందిరమ్మ కాలనీలో నూతన గ్రామీణ ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.36 లక్షలతో ఈ నిర్మాణం చేపట్టనున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే భూమిపూజ చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ ఆరోగ్య మిషన్, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్, 15వ ఫైనాన్స్ కమీషన్ నిధులతో గ్రామాల్లో నూతన ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, అసంపూర్తి భవనాల పనులు పూర్తిచేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోట విజయరాధిక, ఎంపీటీసీ మేకా బంగారుబాబు, మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ గుత్తికొండ వంశీకృష్ణ, ముమ్మనేని నాని, మల్లంపల్లి శివరామకృష్ణ, గంగిశెట్టి బాబూరాజేంద్ర, డీఈ పగడాల సురేష్ బాబు, ఏఈ బొప్పన శ్రీనివాసరావు, పీహెచ్సీ వైద్యాధికారులు డాక్టర్ విజయరావు, డాక్టర్ శివరామకృష్ణ, ఎంఎల్ హెచ్ పి మౌనిషా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలికల వసతిగృహంలో స్టడీ టేబుల్స్ పంపిణీ



**చల్లపల్లి:** విద్యార్థినిలు పట్టుదల, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని చల్లపల్లి తహసీల్దార్ డి.వనజాక్ష, ఎంపీడీవో ఆనందకుమారిలు సూచిం చారు. చల్లపల్లి దళితవాడలోని ఎస్సీ బాలికల వసతిగృహంలో విద్యార్థినిలకు స్టడీ టేబుల్స గురువారం సాయంత్రం పంపిణీ చేశారు, సంకల్పం పేరుతో జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ నూతన సం వత్సరం సందర్భంగా కేక్ లు, పుష్పగుచ్ఛాలు, స్వీట్లు, పండ్లు కాకుండా వసతిగృహంలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఉపయోగపడేలా జిల్లా అధికారులు సహకారంతో స్టడీ టేబుల్స్ను సమకూర్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా చల్లపల్లి ఎస్సీ బాలికల ప్రత్యేక వసతిగృహంలో వాటిని పంపిణీ చేశారు. తహసీల్దార్, ఎంపీడీవోలు మాట్లాడుతూ, విద్యార్థినిలు చిన్నవయసులోనే క్రమశిక్షణ, పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత అలవరచుకోవాలనీ, నేర్చుకునే సామర్థ్యం, ఆరోగ్యం కలిగి ఉండాలనీ, పాజిటివ్ దృక్పథంతో మెలగటం, సెల్ఫోన్కు దూరంగా ఉండి విద్యపైనే దృష్టికేంద్రీకరించాలని సూచిం చారు. కార్యక్రమంలో ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, వసతిగృహ సంక్షమ అధికారిణి కె.లక్ష్మ, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
శుక్రవారం 9 జనవరి 2026


సంక్రాంతి సంబరాలు కష్టమేనా..

# దూసుకొస్తున్న తుఫాన్ !

కొత్తఏడాది వేడుకలు పూర్తి అయ్యి సంక్రాంతి సెలబ్రేషన్స్ కోసం ప్రజలు రెడీ అవుతున్న తరుణంలో వాతావరణ శాఖ కీల అలర్ట్ జారీ చేసింది. పండుగ వేళ దక్షిణాది రాష్ట్రాలపై వాయుగుండం ముప్పు పొంచి ఉందని ప్రకటించింది. వాతావరణ పరిస్థితులు మరింత అనుకూలిస్తే ఈ వాయుగుండం తుపానుగా మారే అవకాశం ఉందని హెచ్చరించింది. దీంతో పండుగ రోజుల్లో వర్షాలు, ఈదురు గాలులు, సముద్రం అలజడి వంటి పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందనని స్పష్టం చేసింది. దీంతో ఈ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది.

ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండం..

కాగా భూమధ్యరేఖ సమీపంలోని ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం బుధవారం నాడు వాయుగుండంగా బలపడగా.. సాయంత్రానికి శ్రీలంకలోని పొట్టువిల్‌కు సుమారు 570 కిలోమీటర్లు, బట్టికోలాకు 620 కిలోమీటర్లు.. తమిళనాడులోని కరైకల్‌కు 990 కిలోమీటర్లు, చెన్నైకి సుమారు 1,140 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

భారత వాతావరణ విభాగం అంచనాల ప్రకారం నేడు ( జనవరి 8, 2026 ) ఈ వాయుగుండం తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని చెబుతున్నారు. అనంతరం తదుపరి 48 గంటల్లో ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతుందని తెలిపింది. వాయుగుండం తీవ్రత పెరిగితే తుపానుగా మారే ఛాన్స్ ఉందన్నారు. దాంతో శుక్రవారం నుంచి ఆదివారం వరకు శ్రీలంకతో పాటు తమిళనాడులోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా తీరప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో నీటమునిగే ప్రమాదం ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి.

జివిఎంసి అనకాపల్లి జోనల్ లో

# శాటిలైట్ టవర్ లా అభివృద్ధి పనులు

## అనకాపల్లి జోనల్ అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్షా సమావేశంముఖ్య అతిథిలుగా హాజరైన అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ,జివిఎంసి ప్రధాన కమిషనర్ కేతన్ గార్గె




**అనకాపల్లి, జనవరి 8 (మనసు లో మాట):** అనకాపల్లి పట్టణం గుండాల జంక్షన్ సమీపంలో ఎస్ ఆర్ శంకరన్ మీటింగ్ హాల్ లో గురువారం జివిఎంసి అనకాపల్లి జోనల్ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం జరిగింది. ముఖ్య అతిధులు గా మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, జీవీఎంసీ ప్రధాన కమిషనర్ కేతన్ గార్గె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ జిల్లా కు ప్రధాన కేంద్రమైన అనకాపల్లి లో పరిశ్రమలు ఎక్కువ రాబోతున్నాయ న్నారు. భవిష్యత్తు లో రెసిడెన్షియల్ గా కమర్షియల్ గా ఎక్కువ అభివృద్ధి చెందే అవకాశం ఉన్నందున సాటిలైట్ టవర్ లా అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా మెరుగైన డ్రింకింగ్ వాటర్ సప్లై కోసం అభివృద్ధి పరచాలన్నారు. అలాగే నూకాంబిక అమ్మవారి దేవాలయ సమీపాన మెయిన్ రోడ్డు విస్తరణ చేపట్టవలసి ఉందన్నారు. విశాఖపట్నం తో పోలిస్తే బ్యూటిఫికేషన్ విషయంలో అనకాపల్లి వెనుకబడి ఉందని, దీనిపైన కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో ఉన్న ఢంపింగ్ యార్డ్ ని పండగలోపు అక్కడి నుంచి తరలించ వలసిన అవసరం ఉందన్నారు. ఇప్పుడు ఉన్న మున్సిపల్ కార్యాలయ భవనం పూర్తిగా శిధిలావస్థ కు చేరుకుందన్నారు. ఆ ప్లేస్ లో మంచి కమర్షియల్ కాంప్లెక్స్, కార్యాలయ భవనం ఏర్పాటు చేస్తే రెవెన్యూ జనరేట్ అవుతుందన్నారు. ఇదిలావుంటే జీవీఎంసీ అనకాపల్లి జోనల్ పరిధిలో ఉద్యోగాలు ఎక్కువ ఖాళీగా ఉన్నాయని, వాటిని కూడా త్వరలోనే ఉద్యోగ నియామకం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కాగా 22 ఎ కింద చాలామంది ఇబ్బంది పడుతున్నారని, అనకాపల్లి బ్యూటిఫికేషన్ కు సంబంధించి వైజాగ్ వెళ్లే రోడ్, హైవే రింగ్ వద్ద, ఏఎంఏఎల్ కాలేజీ జంక్షన్ తదితర సుమారు ఆరు ప్రధాన కూడలి లలో అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందన్నారు. అలాగే ఎన్టీఆర్ స్టేడియం ను అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందన్నారు. దీంతో పాటు జిమ్స్ కూడా ఏర్పాటు చేయాలని, ఆర్ఓ ఆఫీస్ లో వెనుక ఉన్న గెస్ట్ హౌస్ వర్క్ నిలిచిపోయి ఉన్నాయని, వాటిని పూర్తిచేస్తే అనకాపల్లి కి ప్రభుత్వ గెస్ట్ హౌస్ ఉంటుందన్నారు. వీటన్నిటి తోపాటు అనకాపల్లి మెయిన్ రోడ్డు లో ఇబ్బందిపడుతున్న దృష్ట్యా రింగ్ రోడ్డు విస్తరణ చేసి బ్యూటిఫికేషన్ చేయవలసిన అవసరం ఉందన్నారు. అనకాపల్లి లో రెండు ఆర్ఓబి లు ఉన్నాయి, వాటిలో ఒకటి రైల్వే స్టేషన్ వద్ద, రెండవది రాజుపాలెం వల్లూరు వెళ్లే రోడ్ లో ఉందన్నారు. రాజుపాలెం వద్ద ఇండస్ట్రియల్ పార్కు వస్తుందని, ల్యాండ్ పూలింగ్ సంబంధించి, రైతు బజారు కు సంబంధించి, చిరు వ్యాపారస్తుల కు ప్రత్యేక ప్రదేశం కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఇవన్నీ అభివృద్ధి పరచాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గె దృష్టి కి ఎమ్మెల్యే రామకృష్ణ తీసువచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ చక్రవర్తి, ఇతర ఉన్నత అధికారులు, జీవీఎంసీ కార్పొరేటర్లు మందపాటి సునీత జానకి రామరాజు, కొణతాల నీలిమా భాస్కర్, మాదంశెట్టి చినతల్లి నీలబాబు, జాజుల ప్రసన్నలక్ష్మీ, అనకాపల్లి జోన్ ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.



## సంక్రాంతి వేళ అప్రమత్తత అవసరం

### దొంగతనాల నివారణకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ సూచనలు

**అనకాపల్లి టౌన్, జనవరి 8:** మనసులో మాట సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం మీడియా తో ఆయన మాట్లాడుతూ పండుగ సెలవుల్లో సొంత ఊర్లకు వెళ్లే వారు తమ విలువైన సొత్తు, నివాసాల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు.

ఊర్లకు వెళ్లే వారు తమ ఇంట్లోని బంగారు ఆభరణాలు, నగదు ఇతర విలువైన సామాగ్రిని ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలి అని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం శ్రేయస్కరం అన్నారు. ఇది పగలు, రాత్రి సమయాల్లో జరిగే అవాంఛనీయ సంఘటనలను గుర్తించడంలో పోలీసులకు ఎంతో దోహదపడుతుంది అని తెలిపారు.పండుగకు ఊర్లకు వెళ్లే వారు తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలి అన్నారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ ను సంప్రదిస్తే లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవడం ద్వారా మీ ఇంటి భద్రతను స్థానిక పోలీసులు పర్యవేక్షిస్తారు. దీనివల్ల ఆయా ప్రాంతాల్లో రాత్రి గస్తీ ముమ్మరం చేసేందుకు వీలవుతుంది అన్నారు.

ఇంటికి తాళం వేసినట్లు బయట వ్యక్తులకు స్పష్టంగా తెలియకుండా జాగ్రత్త పడాలి. నమ్మకస్తులైన పొరుగువారికి సమాచారం ఇచ్చి వెళ్లాలి అన్నారు. మీ పరిసరాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుంటే వెంటనే డయల్ 100/112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి అని తెలిపారు.

ప్రస్తుతం జిల్లాలో ప్రజల దృష్టి మళ్లించి దొంగతనాలకు పాల్పడే అటెన్షన్ డైవర్షన్‘ ముఠాలు తిరుగుతున్నట్లు సమాచారం ఉంది. ముఖ్యంగా వారపు సంతలు, బ్యాంకులు, గ్రామ ఉత్సవాలు మరియు రద్దీగా ఉండే బహిరంగ ప్రదేశాల్లో ఈ ముఠాలు చురుగ్గా ఉండే అవకాశం ఉంది.

ప్రయాణాల్లో గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే ఆహారం, పానీయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదు. బ్యాంకుల వద్ద లేదా రద్దీ ప్రదేశాల్లో ఎవరైనా మీ దుస్తులపై మురికి పడిందని చెప్పినా, డబ్బులు కింద పడ్డాయని చెప్పినా అప్రమత్తంగా ఉండాలి.

“ప్రజల రక్షణే మా ప్రాధాన్యత. పోలీసు యంత్రాంగం నిరంతరం నిఘా ఉంచుతుంది. ప్రజలు పోలీసులతో సహకరించి, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పండుగను సురక్షితంగా జరుపుకోవాలి.“ ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్., తెలిపారు.

అనకాపల్లి పట్టణంలో ఘనంగా

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

### - అవగాహన కల్పించిన డీఎస్పీ ఎం.శ్రావణి



**అనకాపల్లి టౌన్ జనవరి 8: మనసులో మాట..** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు, జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా గురువారం అనకాపల్లి పట్టణంలో భారీ అవగాహన కార్యక్రమం, ఆటో ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి ఎన్టీఆర్ స్టేడియం వద్ద వాహనదారులతో ముఖాముఖి మాట్లాడి రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ , సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని సూచించారు. రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి పట్టణంలోని ప్రధాన కూడళ్ల గుండా ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని , అతివేగం ప్రమాదకారి అని హెచ్చరించారు. జిల్లా రవాణా శాఖ అధికారి ( డిటి ఓ) మనోహర్, ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ వెంకటనారాయణ , జిల్లా రవాణా శాఖ అధికారులు, ట్రాఫిక్ ఎస్సై శేఖరం , సిబ్బంది పెద్ద సంఖ్యలో వాహనదారులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ కేజీబీవీ లో

## రోజు రోజు 20 కిలోల బియ్యం కోత..

### తీరు మార్చుకోకపోతే చర్యలు - రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కృష్ణ కిరణ్...



**డుంబ్రిగుడ, జనవరి 08, (మనసులో మాట ):** గిరిజన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భోజనం మెనూ అమలు పరచడంలో యాజమాన్యం తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పదని మెనూ అమలు తీరుపై సమస్యలు తెలిపిన విద్యార్థులకు యాజమాన్యం బెదిరిస్తే సహించేది లేదని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కృష్ణ కిరణ్ హెచ్చరించారు. మండలంలో విస్తృత పర్యటన చేసిన ఆయన కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. రోజువారి మెనూ అమలులో నిత్యవసర సరుకుల భద్రత గదులతోపాటు రికార్డులను పరిశీలించారు. కేజీబీవీ లో విద్యార్థినిలకు కల్పించే భోజనం మెనులో రోజురోజు 20 కేజీల బియ్యం కోత ఉండడం పై ప్రిన్సిపాల్ భవానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉల్లిపాయలు, కూరగాయల నాణ్యతను పరిశీలించి నాణ్యత లేకపోవడంపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. టెండర్ దారులు సక్రమంగా సరపర చేయడం లేదని సిబ్బంది తెలుపగా టెండర్దారునిపై నివేదిక అందించాలని ప్రిన్సిపల్ ని ఆదేశించారు. అనంతరం విద్యార్థినీలతో ముఖాముఖితో మమేకమైన ఆయన నాణ్యత మైన విద్యా బోధనతో పాటు భోజనం మెనుపై రాతపూర్వకంగా విద్యార్థినిల నుంచి ఆయన తీసుకున్నారు. 90 శాతం మంది విద్యార్థినిలు భోజనం మెనూ అమలు తీరుపపై అసంతృప్తి వ్యక్తం చేయడం గ్రహించిన ఆయన సిబ్బందిపై అసహనం వ్యక్తం చేసి శోకజ్లు జారీ చేస్తామని హెచ్చరించారు. డుంబ్రిగుడ, కించుమండ గిరిజన ఆశ్రమ పాఠశాలలో సందర్శించిన ఆయన నిత్యవసర సరుకుల గదితో పాటు విద్యార్థులతో రాతపూర్వక సమస్యలను తెలుసుకున్నారు. భోజనం మెనూ అమలులో ప్రధానోపాధ్యాయులు, వార్డెన్ పై ఉందని, సక్రమంగా అమలు కానీ పక్షంలో ఉపేక్షించబోమని హెచ్చరించారు. 6 నెలల్లో మన్యం పర్యటన చేస్తానని అప్పటికి తీరు మార్చుకోకపోతే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఇన్చార్జి డిఎం మోహన్, ఏటిడబ్ల్యుఓ వెంకటరమణ, సిడిపిఓ ఎస్తేరు రాణి తదితరులు పాల్గొన్నారు.




ప్రపంచ శాంతి కోసం మోటార్ సైకిళ్ల పై

## విదేశీయుల యాత్ర

### అనకాపల్లి లో ఘన స్వాగతం పలికిన రోటరీ క్లబ్ ప్రతినిధులు

**అనకాపల్లి, జనవరి 8 (మనసులో మాట):** అంతర్జాతీయ అవగాహన, స్నేహభావం ప్రపంచ శాంతి ని కాంక్షిస్తూ కెనడా, జర్మనీ, నెదర్లాండ్స్, స్వీడన్, రొమేనియా, నార్వే, బెల్జియం, పోలాండ్, ఆస్ట్రియా, డెన్మార్క్ దేశాలకు చెందిన 21 మంది రోటరీ సభ్యుల బృందం మోటార్ సైకిళ్లపై యాత్ర చేపట్టారు. ‘రైడ్ ఫర్ రోటరీ‘ బైక్ ర్యాలీ గురువారం అనకాపల్లి జాతీయ రహదారి కి చేరుకోవడంతో ఆ బృందానికి అనకాపల్లి రోటరీ క్లబ్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. విదేశీ రైడర్లు తో కలిసి అనకాపల్లి రోటరీ క్లబ్ సభ్యులు ప్రధాన రహదారి మీదుగా ప్రదర్శనగా వెళ్ళడం జరిగింది. అనకాపల్లి లో ప్రసిద్ధి చెందిన సేంద్రియ చెరకు రసాన్ని విదేశీ రైడర్లు కు రోటరీ క్లబ్ సభ్యులు అందించారు. చెరకు రసాన్ని అస్వాదించిన విదేశీయులు ఎంతో ఆనందాన్ని వ్యక్తపరిచారు. వివిధ దేశాల మధ్య సత్సంబంధాలను పెంపొందించ డంతో పాటు ప్రపంచశాంతి కోసం కృషి చేయడమే ఈ రైడ్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కాగా విశాఖపట్నం నుంచి మైసూర్ వరకు ఈ యాత్ర లో రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి కూడా పాల్గొంటున్నారు. విదేశీయుల యాత్ర విజయవంతం కావాలని అనకాపల్లి రోటరీ క్లబ్ సభ్యులు అకాంక్షించారు. రాజేశ్వర ప్రసాద్ సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమం లో అనకాపల్లి రోటరీ క్లబ్ ప్రతినిధులు ఎలక్ట్ సోమసుందరం, ప్రకాష్ రావు, బుద్ధ రమణాజీ, సతీష్, సానా త్రినాథ్, కె.ఎల్.ఎన్. కుమార్, కె. వి గౌరీపతి, పి. జె నాయుడు, శ్యామ్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## పాసుపుస్తకాలు పంపిణీ చేసిన జెసి సేధు మాధవన్



**విజయనగరం.. మనసులోమాట), జనవరి 08..** డెంకాడ మండలంలోని అమకాం గ్రామంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలను ప్రభుత్వం అందజేస్తోందని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న రెవెన్యూ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జెసి సూచించారు. అనంతరం తాహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఐవిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ సర్వేపై ఆరా తీశారు. రెవెన్యూ క్లినిక్ అర్జీలను పరిశీలించారు. అర్జీదారులు శతశాతం సంతృప్తి చెందే విధంగా సేవలను అందించాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. తాహసీల్దార్ ఎం.రాజారావు, ఆర్ఎస్‌డిటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మహిళా మోర్చా నూతన కార్యవర్గం

## ప్రకటించిన ఓరుగంటి



**అనకాపల్లి రూరల్, జనవరి 8 (మనసులో మాట):** భారతీయ జనతా పార్టీ మహిళ మోర్చా అనకాపల్లి జిల్లా కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షురాలు ఓరుగంటి నాగమణి ప్రకటించారు. అనకాపల్లి పట్టణం చదువులవారి వీధి లో ఉన్న పార్టీ కార్యాలయంలో మహిళా మోర్చా సమావేశం గురువారం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షురాలు నిషిత రాజు ఆదేశాల మేరకు జిల్లా ప్రెసిడెంట్ ద్వారపు రెడ్డి పరమేశ్వరావు ఆధ్వర్యంలో మహిళామోర్చా అధ్యక్షురాలు నాగమణి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అనకాపల్లి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలుగా చుక్క అనురాధ, బుద్ధ నాగమణి, మునబర్తి సంతోషి కుమారి, ప్రధాన కార్యదర్శులుగా బొడ్డు వెంకట లక్ష్మి, కాంద్రేగుల తేజస్వి, కార్య దర్శులుగా ఉప్పాడ అంజు, మారిశెట్టి ధనలక్ష్మి, రొట్ట లక్ష్మి, కొఠారు దల్లమ్మ దేవి, దాడి వెంకటలక్ష్మి, కోశాధికారి వుడా అనిత, కార్యవర్గ సభ్యులతో పాటు మీడియా ఇన్చార్జిగా ధన్యమురాజు అశ్వని నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ద్వారపరెడ్డి పరమేశ్వరరావు, ఓరుగంటి నాగమణి నూతన కమిటీని ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను విస్తృతంగా అమలు చేస్తున్నాయని, ఆ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి అవగాహన కల్పించాలని వారు కోరారు.వీ బీ జీరాంజి గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని, వ్యక్తి, అభివృద్ధి అనే మూడు అంశాలకు ప్రాధాన్యతను ఇస్తూ అవినీతి లేకుండా పారదర్శకంగా రూపుదిద్ది కొత్త వరబడికి శ్రీకారం చుట్టారన్నారు. అలాగే ప్రధానమంత్రి ఆవాజ్ యోజన, ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ నిధి, ఆయుష్మాన్ భారత్, పిఎం వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన, వాత్సల్య, పీఎం ముద్ర యోజన వంటి పథకాలు దేశ దిశ దశను మార్చిన పథకాలను విరివిగా ప్రచారం చేసి ఎక్కువమంది లబ్ధి పొందేటట్టు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



## వానపల్లి లోవరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం

**మాకవరపాలెం జనవరి 8 (మనసులో మాట)..** మాకవరపాలెం మండలం బూరుగుపాలెం గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వానపల్లి లోవరాజు కుటుంబ సభ్యులకు గ్రామంలోని హనుమాన్ సేవా సంఘం తరఫున సంఘ సభ్యులు రూ.15వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడమే తమ సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. హనుమాన్ సేవా సంఘం ఇప్పటివరకు వివిధ సందర్భాల్లో మొత్తం 8 మంది నిరుపేదలు, బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సహాయం అందించినందుకు వానపల్లి లోవరాజు కుటుంబ సభ్యులు హనుమాన్ సేవా సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హనుమాన్ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఎపిఎన్‌జీజీఓ అల్లూరి జిల్లా బ్రాంచ్ ఎన్నికలు జనవరి 30న



**పాడేరు రూరల్, జనవరి 8(మనసులో మాట)..** ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ మరియు గెజిటెడ్ అధికారుల సంఘం (ఎపిఎన్‌జీజీఓ) అల్లూరి సీతారామరాజు జిల్లా బ్రాంచ్ ఎన్నికలు 30-01-2026 తేదీన నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి జి.వి.ఆర్.ఎస్. కిషోర్ తెలిపారు.ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా జి.వి.ఆర్.ఎస్. కిషోర్ (అధ్యక్షులు, ఎపిఎన్‌జీజీఓ అసోసియేషన్ పార్వతీపురం మన్యం జిల్లా) వ్యవహరించనుండగా, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా కె. రంగాచారి (జిల్లా కార్యదర్శి, ఎపిఎన్‌జీజీఓ పార్వతీపురం మన్యం జిల్లా) నియమితులయ్యారు. ఎన్నికల పరిశీలకుడిగా ఎన్. భారతీప్రసాద్ (రాష్ట్ర కోశాధికారి, ఎపిఎన్‌జీజీఓ అమరావతి) వ్యవహరిస్తారని తెలిపారు.అల్లూరి సీతారామరాజు జిల్లా బ్రాంచ్‌కు సంబంధించి సుమారు 2200 మంది ఉద్యోగులు సభ్యులుగా ఉండగా, 109 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి, కోశాధికారి, అసోసియేట్ ప్రెసిడెంట్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, వైస్ ప్రెసిడెంట్లు, జాయింట్ సెక్రటరీలు, మహిళా వైస్ ప్రెసిడెంట్, మహిళా జాయింట్ సెక్రటరీ తదితరంగా మొత్తం 17 పోస్టులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.నామినేషన్ల స్వీకరణ 09-01-2026 తేదీన ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ అంతా ఎపిఎన్‌జీజీఓ హోం, పాడేరు నందు నిర్వహించనున్నట్లు తెలిపారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అన్ని తాలూకాల నుంచి ఎన్నికైన ఆఫీస్ బేరర్లు, ఈసీ, డీఈసీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్నికలను విజయవంతం చేయాలని ఎన్నికల అధికారి కోరారు.

## 15 రోజుల్లో సంపద కేంద్రాలు పూర్తి



**కోటవురట్ల (మనసులో మాట) జనవరి 8:** మండల కేంద్రమైన కోటవురట్లతో పాటు సుంకపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న సంపద కేంద్రాలను 15 రోజుల్లోగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. గురువారం నిర్మాణంలో ఉన్న స్థానిక సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 19 సచివాలయాలు ఉండగా 13 సచివాలయాల్లో సంపద కేంద్రాలు ఉన్నాయన్నారు. 6 సచివాలయాల్లో సంపద కేంద్రాలు నిర్మించాల్సి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం సంపద కేంద్రాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్యం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా వీటి నిర్మాణాలను వేగవంతం చేసినట్లు పేర్కొన్నారు. సంపద కేంద్రాల ద్వారా పంచాయతీలకు ఆదాయం వస్తుందన్నారు. తడి చెత్త పొడి చెత్త సేకరణపై గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎంపీడీవో వెంట ఉపాధి హామీ పథకం ఏపీఓ నాగరాజు ఉన్నారు.

# ప్రభుత్వ లోగో తో రైతులకు పాస్ పుస్తకాలు

### - టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్ అందజేత



**అనకాపల్లి, జనవరి 8 (మనసులో మాట):** అనకాపల్లి మండలం కూండ్రం గ్రామంలో రైతులకు కొత్త పాస్ పుస్తకాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ అందజేశారు. ఈ సందర్భంగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భూ సర్వే పేరుతో అనేక అక్రమాల చోటుచేసుకున్నాయని, వాటికి చట్టబద్ధత లేకుండా పోయిందన్నారు. కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాస్ పుస్తకాలకు చట్టబద్ధత కల్పిస్తూ అధికారికంగా ప్రభుత్వం యొక్క లోగో తో పాస్ పుస్తకాలు అందించడం జరిగిందని, వీటిపై రైతులకు సర్వహక్కులు కలిగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పచ్చికూర రాము, సర్పంచ్ నందవరపు సూరిబాబు లక్ష్మి , ఎంపీటీసీ జెట్టి అప్పారావు, సత్యవతి, గనిశెట్టి అప్పలనాయుడు, బొడ్డపాటి చిన్నరాజా, ఇంటి త్రినాథ్, వి. మరిడి నాయుడు, సేనాపతి ముసిలినాయుడు, సోమిరెడ్డి శ్రీను, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# భార్యపై అనుమానంతో హత్య చేసిన భర్తకి జీవిత ఖైదు, జరిమాన

విజయనగరం (మనసులోమాట): జిల్లాలోని ఎస్.కోట పోలీసు స్టేషన్ పరిధిలో 2024 సం.లో నమోదైన హత్య కేసులో నిందితుడు ఎస్.కోట మండలం, కొత్త మరుపల్లి గ్రామానికి చెందిన చేమల చినకనకారావు (32 సం.లు)కు జీవిత ఖైదు, రూ.3,000/-లు జరిమాన విధిస్తూ విజయనగరం 5వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీమతి ఎన్.పద్మావతి గారు తీర్పు వెల్లడించినట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.వివరాల్లోకి వెళ్ళితే.. ఎస్.కోట మండలం, కొత్త మరుపల్లి గ్రామానికి చెందిన చేమల చినకనకారావు (32 సం.లు) తన భార్య జి.దారప్పకు వేరొకరితో అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో .26-05-2024 న ఒక మామిడి తోటలో తన భార్యను హత్య చేశాడన్నారు. ఈ విషయమై మృతురాలి తల్లి జి.కృష్ణమ్మ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్.కోట ఎస్ఐ సి.హెచ్.గంగరాజు కేసు నమోదు చేయగా, అప్పటి ఎస్.కోట సిఐ వై.మురళిరావు దర్యాప్తు చేపట్టి, నిందితుడును అరెస్టు చేసి, రిమాండుకి తరలించారన్నారు. అనంతరం ఇప్పటి ఎస్.కోట సిఐ వి.నారాయణమూర్తి న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు.ఈ కేసు విచారణలో నిందితుడు చేమల చినకనకారావు (32 సం.లు)పై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం 5వ ఎడిజె ఎన్.పద్మావతి నిందితుడికి జీవిత ఖైదు మరియు రూ.3,000/-లు జరిమాన విధిస్తూ జనవరి 7న తీర్పు వెల్లడించినట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపీఎస్ గారు తెలిపారు. ఈ కేసులో నిందితుడు శిక్షింపబడే విధంగా సాక్షులకు బ్రీఫ్ చేసి, సాక్ష్యం చెప్పే విధంగా ఎస్.కోట కోర్టు కానిస్టేబులు సూర్య, సి.ఎం.ఎస్. ఎఎస్ఐ పి.మల్లేశ్వరరావు సమర్ధవంతంగా పని చేసారన్నారు. పోలీసు వారి తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటరు జి.సత్యం వాదనలు వినిపించగా, ఎస్.కోట పోలీసు స్టేషన్ సిఐ వి.నారాయణమూర్తి ప్రాసిక్యూషను జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించారన్నారు. నిందితుడు శిక్షింపబడే విధంగా చర్యలు చేపట్టిన పిపి, పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అభినందించారు.

# రైల్వే జోన్ గెజిట్ విడుదలపై కేంద్రం వివక్ష - భీశెట్టి



ప్రధాన మంత్రి శంకుస్థాపన చేసి నేటికి సంవత్సరం!! విజయనగరం:(మనసులోమాట) జనవరి 8 : విశాఖపట్నం కేంద్రంగా ఏర్పడ్డ దక్షిణ కోస్తా (సౌత్ కోస్ట్)రైల్వే జోన్ కి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత ఏడాది జనవరి 8 న శంకుస్థాపన చేసి నేటికి 12 నెలలు పూర్తి కావచ్చినా నేటికీ కేంద్ర రైల్వే శాఖ గెజిట్ విడుదల చేయకపోవడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందని ఏపీ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు కేంద్ర ప్రభుత్వం తీరుని నిరసిస్తూ గురువారం జీవిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా భీశెట్టి బాబ్జి మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి లో కేంద్ర ప్రభుత్వం దక్షిణ కోస్తా(సౌత్ కోస్ట్)రైల్వే జోన్ ఏర్పాటు చేసిందని 2020 లో 170 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయింపులు చేసారని 2025 జనవరి లో డిపిఆర్ ఆమోదిస్తూ జనవరి 8 న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశాఖపట్నం జోన్ కార్యాలయంకి శంకుస్థాపన కూడా చేసారని 2025 జూన్ 5 న జోన్ జిఎం గా సందీప్ మాథుర్ ని నియమించారని,విఎంఆర్డీఏ నిర్మించిన డెక్ బిల్డింగ్ లో 6,7, అంతస్థుల భవనాలు తీసుకొని సిద్ధంచేసారని,ఇన్ని చేసి కూడా నేటికీ రైల్వే జోన్ గెజిట్ విడుదల చెయ్యలేదని గెజిట్ విడుదల చెయ్యకపోతే ఉద్యోగుల సర్దుబాటు, జోన్ హద్దులు, పరిపాలనా వ్యవహారాలు ఎలా సాగుతాయని భీశెట్టి ప్రశ్నించారు విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు రైల్వే డివిజన్లు ఇప్పటికే వెనకపడ్డాయని కేంద్ర మంత్రులు, మన రాష్ట్ర ఎంపిలు,గెజిట్ విడుదలకు కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తేవడంలో విఫలమైయ్యారని ఆరోపించారు, విశాఖపట్నం రైల్వే జోన్ రాజు లేని రాజ్యంలా ఉందని,రాష్ట్ర విభజన చట్టం షెడ్యూల్ 8 లో జోన్ అంశం స్పష్టంగా ఉండికూడా 12 సంవత్సరాల్లో పూర్తి చేసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తంచేశారు, ఈ సమావేశంలో లోక్ సత్తా నగర అధ్యక్షుడు ఎం. ఎస్.ఎన్.మూర్తి, గొట్టాపు సుధీర్ ఐ.అనంతలక్ష్మి,రాజేశ్వరి, మోహంతి, తాత్రాజు రాజారావు,బోర రమేశ్, నాగరాజు, తుమ్మగంటి రామ్మోహన్ రావు, సూరప్పడు అకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సాగిన ఉత్తరాంధ్ర ఫుట్ బాల్ టోర్నమెంట్

### - విజేతలకు బహుమతులు అందజేసిన సిరమ్మ




**విజయనగరం, (మనసులోమాట) జనవరి 08:** నగరంలోని రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్న ఉత్తరాంధ్ర ఫుట్ బాల్ టోర్నమెంట్ బుధవారంతో ఘనంగా ముగిసింది. డాక్టర్ చిట్టివైష్ణవ ట్రస్ట్ ఆధ్వర్యంలో, డాక్టర్ చిట్టి రమణరావు ప్రోత్సాహంతో, మాజీ క్రీడాకారుడు బుర్లి రామారావు స్మారకార్థం నిర్వహించిన ఈ పోటీల ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిథిగా సిరమ్మ. (చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు) హాజరయ్యారు. బూర్లి రవీంద్ర ఆహ్వానం మేరకు ఆమె ఈ కార్యక్రమంలో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.క్రీడలతోనే మానసిక ఉల్లాసంఈ సందర్భంగా సిరమ్మ మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఫుట్ బాల్ క్రీడ వల్ల దేహదారుఢ్యం పెరుగుతుందని, అంతర్జాతీయ స్థాయిలో ఈ ఆటకు భారతదేశానికి మంచి గుర్తింపు ఉందన్నారు. భవిష్యత్తులో మరింత మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు పుట్టుకురావాలని, ఫుట్ బాల్ క్రీడను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆమె పిలుపునిచ్చారు.విజేతల ప్రకటన - బహుమతుల ప్రదానంముగింపు వేడుకల్లో భాగంగా ఫైనల్ మ్యాచ్‌లో విన్నర్ గా ఎస్.కె.ఎం.ఎ ల్, రన్నర్ గా శబరి టీమ్ లకు సిరమ్మ బహుమతులు అందజేశారు. క్రీడాకారులు ప్రదర్శించిన నైపుణ్యాన్ని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డి. ఎఫ్. ఎ. ప్రెసిడెంట్ డి. వి. రజినీ కుమార్, జి . సన్యాసయ్య, బూర్లి రవీంద్ర, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ఫుట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## అనకాపల్లి నూకాంబిక అమ్మవారి

# హుండీ లెక్కింపు ముడుపులు

### మొక్కుబడులుగా 92 రోజులలో వచ్చినవి నగదు 37,24,747 రూపాయలు, బంగారం గ్రాములు 05.500 మిల్లీగ్రాములు, వెండి 1 కేజీ, 246 గ్రాములు.





**అనకాపల్లి, జనవరి 8 (మనసు లో మాట):** ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి హుండీ లెక్కింపు జరిగింది. గత ఏడాది అక్టోబర్ 8 నుంచి ఈనెల 8 (92 రోజులు) వరకుభక్తులు ద్వారా సమర్పించిన ముడుపులు, మొక్కుబడులను గురువారం శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థాన ఉత్సవ మండప ప్రాంగణంలో హుండీ లెక్కింపు జరిగింది. సదరు లెక్కింపు లో నగదు 37, 24, 747 రూపాయలు, బంగారం గ్రాములు 05.500 మిల్లీగ్రాములు, వెండి 1 కేజీ 246 గ్రాములు వచ్చింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యళ్ళ శ్రీధర్, జిల్లా సహాయ కమిషనర్ కే.ఎల్ సుధారాణి, దేవాలయ శాఖ ఇన్స్పెక్టర్ వసంత కుమార్,ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్,దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, యర్రవరపు సంతోష్ కుమారి, దేవస్థాన సిబ్బంది, పూజారులు, వీఆర్వో, శ్రీ వారిసేవ సభ్యులు, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవరపాలెం బ్రాంచ్ సిబ్బంది, అనకాపల్లి టౌన్ పోలీసులు, భక్తులు పాల్గొన్నారు.



## నాతవరం జనసేన కార్యాలయంలో జనవాణి

**నాతవరం, జనవరి 8, (మనసులో మాట) :** నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బిసి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 9 వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ, ఈరోజు నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో భూసమస్యలు, పింఛన్లు, ఇళ్ల పట్టాలు వంటి వాటిపై ఫిర్యాదులు అందాయన్నారు. వచ్చిన ప్రతి వినతిని పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. జనసేన పార్టీ ప్రజల నుంచి పుట్టిన పార్టీ, ప్రజలే మా బలమని, వారి సమస్యలు వినడమే కాకుండా, వాటిని పరిష్కరించేందుకు నిరంతరం పోరాటం చేయడమే మా ధ్యేయమని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయ ఆశయ సాధనకు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మేమంతా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ, గుడివాడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జడ్ గంగవరం గ్రామంలో కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ



**మాకవరపాలెం జనవరి 8 (మనసులో మాట)..** మాకవరపాలెం మండలం జెడ్.గంగవరం పంచాయతీలో గ్రామ సర్పంచ్ దుంగల వెంకటరమణ ఆధ్వర్యంలో కొత్త పాస్ పుస్తకాలను రైతులకు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భూహక్కుల భద్రత కల్పించడంలో ప్రభుత్వం రాజముద్ర కలిగిన పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తుందని తెలిపారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షుడు కచ్చాల అప్పలనాయుడు, టిడిపి పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వానపల్లి లోవరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం



**మాకవరపాలెం జనవరి 8 (మనసులో మాట)..** మాకవరపాలెం మండలం బూరుగుపాలెం గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వానపల్లి లోవరాజు కుటుంబ సభ్యులకు గ్రామంలోని హనుమాన్ సేవా సంఘం తరఫున సంఘ సభ్యులు రూ.15వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడమే తమ సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. హనుమాన్ సేవా సంఘం ఇప్పటివరకు వివిధ సందర్భాల్లో మొత్తం 8 మంది నిరుపేదలు, బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సహాయం అందించినందుకు వానపల్లి లోవరాజు కుటుంబ సభ్యులు హనుమాన్ సేవా సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హనుమాన్ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి కమిటీలను మొదటి స్థానంలో నిలిపిన గణేష్ అభినందించిన నాయకులు



**నర్సీపట్నం రూరల్, జనవరి 8, (మనసులో మాట):** నర్సీపట్నం నియోజకవర్గం పెద్ద బొడ్డేపల్లి వైఎస్ఆర్సిపి క్యాంపు కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ను మాకవరపాలెం మండల పార్టీ నాయకులు గురువారం అభినందించారు. గ్రామ కమిటీలు, మండల కమిటీ లు 11,700, డిజిటలైజేషన్ పూర్తయిన సందర్భంగా నర్సీపట్నం నియోజకవర్గం కమిటీలు పూర్తి చేయడంలో రాష్ట్రంలో మొదటి స్థానం లో నిలిచిన మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారు అభినందనలు తెలిపారు.

### సిసి రోడ్లు, కనెక్టివిటీ రోడ్లు

# మంజూరు చేయాలి

### ప్రోటోకాల్ ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి

### అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

**పాడేరు రూరల్, జనవరి 8(మనసులో మాట)..** అరకు నియోజకవర్గంలో నూతనంగా సిసి రోడ్లు, కనెక్టివిటీ రోడ్లు మంజూరు చేయాలని అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను కోరారు.అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సిసి రోడ్లు, కనెక్టివిటీ రోడ్లు అత్యంత అవసరమని పేర్కొన్నారు.ప్రభుత్వ నిధులతో చేపట్టే అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల గురించి ప్రజాప్రతినిధులకు కనీస సమాచారం కూడా ఇవ్వకుండా కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ పాటించని అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను డిమాండ్ చేశారు.దీనికి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సానుకూలంగా స్పందించి, అరకు నియోజకవర్గంలో త్వరితగతిన సిసి రోడ్లు, కనెక్టివిటీ రోడ్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ప్రోటోకాల్ ఉల్లంఘించిన అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## రబీ పంటలకు రైతులకు అందుబాటులో యూరియా

**చిడికాడ, జనవరి8, (మనసులో మాట)..** ఈ రబీ సీజన్ కు కావలసిన యూరియాను రైతు సేవ కేంద్రాల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిని కృష్ణవేణి తెలిపారు ఆమె గురువారం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో కండివరం రైతు సేవా కేంద్రంలో 12 టన్నులు దండి సురవరం పిఎసిఎస్ లో 12 టన్నుల యూరియాను ఉంచడం జరిగింది అన్నారు. అర్జునగిరి రైతు సేవా కేంద్రంలో మరొక 12 టన్నుల యూరియా ఇండెంట్ పెట్టడం జరిగింది. తెలిపారు యూరియా కావలసిన రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రాలలో ఉన్నటువంటి గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి, రైతు యొక్క భూమి పాసుపుస్తకం వివరాలు ఆధార్ కార్డును తీసుకెళ్లి డి బి టి విధానంలో బయోమెట్రిక్ విధానంలో యూరియాను తీసుకోవచ్చు. అన్నారు మిగతా రైతు సేవ కేంద్రాలలో కూడా అవసరాన్ని బట్టి రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయుటకు సిద్ధంగా ఉండడం జరిగింది. అన్నారురైతులు అధిక యూరియా వినియోగాన్ని తగ్గిస్తూ పంటలకు సిఫారసు చేసినటువంటి మోతాదు మాత్రమే వినియోగించుకోవాలని కోరారు

## మత్స్యకార జెఏసి కార్యదర్శిగా అమ్మోరయ్య ఎస్



**రాయవరం, జనవరి 8,(మనసులోమాట):** ఆంధ్ర మత్స్యకార జేఏసీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కార్యదర్శిగా మైలపల్లి అమ్మోరయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు కంబాల అమ్మోరయ్య, ప్రధాన కార్యదర్శి పిక్కి కోదండరావులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నియమాకపు పత్రాన్ని అమ్మోరయ్యకు అందచేసారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మత్స్యకార జెఏసి సమావేశంలో మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ కు మాజీ మంత్రి నడకుదిటి నరసింహారావు పేరుపట్టడంపట్ల హర్షం వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో జెఏసి సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జిలను తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

### రాష్ట్ర గవర కార్పోరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు



మునగపాక, జనవరి 8, మనసులో మాటగత వైసిపి పాలనలోకమిషన్ల కోసం అధిక ధరలకు విద్యుత్ ను కొనుగోలు చేసి వేలాది కోట్ల ప్రజాధనాన్ని జగన్ రెడ్డి లూటి చేశారని రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బీమర్శెట్టి శ్రీనివాసరావు ఆరోపించారు.నారా చంద్రబాబు నాయుడు విజనరి పాలనతో పవర్ కట్ లు లేని రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్వైకాపా, జగన్ రెడ్డి పాలనలో 9సార్లు విద్యుత్ ఛార్జిలను పెంచి 32వేల కోట్లను పేదలపై భారం మోపాడు.విద్యుత్ ట్రూ అప్ ఛార్జిలను పేదలపై పడకుండా ప్రభుత్వంమే భరిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వందే.మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో ఒక యూనిట్ విద్యుత్ ను 5.19 రూపాయిలకు కొనుగులు చచేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక యూనిట్ విద్యుత్ ను 4.70 రూపాయిలకు కొనుగోలు చేసి తద్వారా ప్రజాధనాన్ని కాపాడరని అన్నారు.అంతేకాకుండా గడిచిన 5ఏళ్లలో జగన్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు అష్టకష్టాలు పడ్డారాని, 9సార్లు కరెంటు చార్జీలు పెంచి పేదల నడ్డి విరిచాడని ఇప్పుడు కూటమి ప్రభుత్వం రాగానే నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు విద్యుత్ ఛార్జిలను తగ్గించారాని అన్నారు.జగన్ రెడ్డి నాడు కమిషన్లకు కక్కుర్తి పడి అధిక ధరలకు విద్యుత్ ను కొనుగోలు చేసి ఆ భారాన్ని పేదలపై రుద్దె వాడని ఆరోపించారు.ఎన్నికల నారా చంద్రబాబు నాయుడు విద్యుత్ ఛార్జిలను పెంచాబొమని హామీ ఇచ్చారని ఇప్పుడు ఏకంగా ఛార్జిలనే తగ్గిస్తున్నారని అన్నారు.2019-2024 కాలానికి సంబంధించి సుమారు 4,494 కోట్ల ట్రూ అప్ చార్జీలు వసూలు చేసేందుకు ఏపీఈఆర్సి కూటమి ప్రభుత్వానికి లేఖ రాసిందని కానీ చంద్రబాబు నాయుడు ఆ చార్జీలు మొత్తం ప్రభుత్వమే భరిస్తుంది అని ఒక చరిత్రత్మాకమైన నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, భారత్ ప్రధాని నరేంద్ర మోడీకు శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లావ్యాప్తంగా రైతులకు సరిపడా యూరియా ఎరువులు అందుబాటులో ఉంచాం

### - జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆశాదేవి





**మునగపాక, జనవరి 8, మనసులో మాట..** జిల్లావ్యాప్తంగా రైతులు కు సరిపడా యూరియాను సిద్ధంగా ఉంచమని, రైతులెవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారిని ఆశాదేవి రైతులకు భరోసా కల్పా రు. గురువా రం మునగ పాక ప్రాథ మిక వ్యవసాయ న హా కా ర సంఘంలో నందు జరుగుతున్న యూరియా పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆశా దేవి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఆశా దేవి రైతులతో మాట్లాడుతూ రైతులకు యూరియా అవసరమేరా అందుబాటులో ఉంచడం జరుగుతుందని మరియు రైతులు గడ్డికి యూరియా అవసరమైన మోతాదులో వెయ్యాలి కానీ ఎక్కువగా వేయకూడదు అని సూచించడం జరిగింది. ఈ పంట నమోదు కార్యక్రమాన్ని నాగులపల్లి లో జిల్లా వ్యవసాయ అధికారి వారు తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో ఆమె ముచ్చ డించారు. మోతాదు మించి గడ్డికి ఎరువు ఉపయోగించడం వల్ల ప్రజలకు అనారోగ్యం సంభవించే అవకాశం కూడా ఉందని, దీని దృష్టిలో పెట్టుకొని ఎరువును వాడాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు వారు మరియు మునగపాక మండల వ్యవసాయ అధికారి సిహెచ్ జోస్నకుమారి పాల్గొనడం జరిగింది.

## వెలంకాయలపాలెం గ్రామంలో చెరువు ఆక్రమణతో రైతుల ఆవేదన



**రోలుగుంట మనసులో మాట, జనవరి 08..** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం వెలంకాయలపాలెం గ్రామంలో చెరువు ఆక్రమణతో రైతుల ఆవేదన గ్రామ అభివృద్ధి అడ్డుకునే ఆక్రమణలు అధికారులు స్పందించాలంటూ విజ్ఞప్తి కొండపాలెం పంచాయతీకి చెందిన వెలంకాయలపాలెం గ్రామ రైతులు, గ్రామ ప్రజలు చెరువు ఆక్రమణ సమస్యతో చాల ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ ప్రజల చెబుతున్న వివరాలు ప్రకారం, వారి గ్రామానికి సమీపంలోని సర్వే నెంబర్ 91 (ఎల్ పి నెంబర్: 1788)లో విస్తారంగా 7.87 ఎకరాల పరిమాణంలో ఉన్న చెరువు ఇప్పుడు సుమారు 4 ఎకరాలకే పరిమితమైపోయింది. ఇది ఎంతో ఆందోళనకరమైన విషయం అని వారు భావిస్తున్నారు. రైతులు బేజవాడ వాసు, శ్రీను, మణికంఠ, ప్రసాద్, సూర్యచంద్ర, సత్తిరాజు, పెంటయ్య, నాగేశ్వరరావు, చిరంజీవి మరియు ఇతర గ్రామ ప్రజలు చెబుతున్న దాని ప్రకారం చెరువు మా గ్రామానికి జీవనాధారం. పంట కాలంలో ఈ నీరే మా పొలాలకు ఉపయోగపడుతోంది. కానీ ఇప్పుడు చెరువుకు ఆనుకొని ఉన్న కొందరు వ్యక్తులు గట్టులు వేసి స్వంత భూమిగా చేసుకున్నారు. చెరువు మీద మట్టి వేసి, గడ్డలు వేసి, దున్ని పంటలు వేసుకుంటున్నారు. దీనివల్ల వర్షపు నీరు చెరువుకు రాకుండా బయటకు వెళ్తొంది. కొద్ది కాలంలో చెరువు పూర్తిగా లేకపోవడమే ప్రమాదమని మా భయం," అని వారు పేర్కొన్నారు. చెరువు ఆక్రమణ కారణంగా గ్రామంలో ఇతర కార్యక్రమాలకు కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు చెప్పారు. "మా గ్రామంలో ఎవరు చనిపోయిన, అంత్యక్రియల సమయంలో ఆ చెరువు దగ్గరే సాంప్రదాయ కార్యక్రమాలు చేస్తాం. కానీ ఇప్పుడు ఆ ప్రాంతమంతా ఆక్రమించబడటంతో విధులు నిర్వర్తించడానికి కూడా స్థలం లేదు" అని వారు వాపోయారు. అలాగే గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు చేసే సందర్భంలో కూడా ఒక పెద్ద సమస్య ఎదురవుతోందని చెప్పారు. "ఎవరి భూమికి ఎదురుగా చెరువు ఉంటే, వాళ్లే చెరువులో గట్టులు వేసి తమ పొలాలకు జోడించుకుంటున్నారు. నీరు వెళ్లే దారులు కూడా మూసేశారు. చెరువుకు వచ్చే వాననీరు నిల్వ కావడమే కాదు, చెరువు రూపం పూర్తిగా మారిపోతోంది. ఇలా కొనసాగితే మా గ్రామం దశాబ్దాలుగా ఆధారపడిన నీటి వనరును పూర్తిగా కోల్పోతాం" అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రామ ప్రజలు పలుమార్లు స్థానిక అధికారులు మరియు రాజకీయ నాయకులను కలసి పిర్యాదు చేశారనే సమాచారముంది. అయితే రాజకీయ కారణాలు, ఇతర ప్రలోభాల కారణంగా ఈ సమస్య ఇప్పటి వరకు పరిష్కారం కాలేదని వారు తెలిపారు. ఇప్పుడు అయినా రెవెన్యూ అధికారులు స్వయంగా సర్వే నిర్వహించి, ప్రభుత్వ రికార్డుల ప్రకారం చెరువు సరిహద్దులు గుర్తించి ఆక్రమణదారులపై చర్య తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్య పరిష్కారం కానట్లయితే గ్రామానికి పెద్ద నష్టం వాటిల్లుతుందనీ, పంట సాగు, నీటి నిల్వ, పర్యావరణం అన్నీ దెబ్బతింటాయని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. చెరువులు కేవలం నీటి వనరులు మాత్రమే కాకుండా గ్రామ జీవనాధారాలు అని వారు గుర్తుచేశారు.

## రెవెన్యూ వ్యవస్థకు సంస్కరణలు ప్రజల ఆస్తులకు భరోసా

### కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలతో రైతులకు సంపూర్ణ హక్కులు : కిడారి శ్రావణ్ కుమార్



హుకుంపేట, జనవరి 8 (మనసులో మాట)కూటమి ప్రభుత్వ పాలనలో రెవెన్యూ వ్యవస్థలో విస్తృత సంస్కరణలు తీసుకువచ్చి ప్రజలకు తమ భూములపై సంపూర్ణ భరోసా కల్పిస్తున్నామని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.హుకుంపేట మండలం సుకూరు పంచాయతీ బిరిసింగి గ్రామంలో నిర్వహించిన "మన భూమి మన హక్కు" కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న రెవెన్యూ సంస్కరణలు, రీ-సర్వే ప్రక్రియ, కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీపై విస్తృతంగా వివరించారు.ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్తో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను కూటమి ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. రీ-సర్వే పూర్తైన 7,200 గ్రామాల్లోని 23 లక్షల మందికి ఈ నెల 9వ తేదీ వరకు కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఈ చర్యతో రైతులు, భూస్వాములకు వారి ఆస్తులపై నమ్మకం మరింత బలపడింద న్నారు. గత ప్రభుత్వం ప్రజల ఆస్తులపై రాజకీయ నేతల ఫొటోలు ముద్రించిందని విమర్శించిన ఆయన, ప్రజల ఆస్తులపై రాజకీయ బొమ్మలు ఉండకూడదనే ఉద్దేశ్యంతోనే కొత్త పాస్ పుస్తకాలు రూపొందించామని స్పష్టం చేశారు. ఇది ప్రజల ఆస్తి హక్కులను గౌరవించే ప్రభుత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.రీ-సర్వే1.0 వల్ల ఏర్పడిన భూ వివాదాలను పరిష్కరించేందుకు గ్రామ సభల ద్వారా 6,688 గ్రామాల్లో 2,79,712 అర్జీలను 100 శాతం పరిష్కరించామని, రైతులకు భారం కాకుండా జాయింట్ ఎల్పీఎమ్ సబ్ డివిజన్ ఫీజును కూడా మాఫీ చేశామని తెలిపారు.భవిష్యత్తులో భూ సమస్యలు తలెత్తకుండా రైతులను భాగస్వాములు గా చేసుకుని రీ-సర్వే2.0ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని, ఇప్పటికే రెండు దశల్లో 1,376 గ్రామాల్లో రీ-సర్వే పూర్తయిందని చెప్పారు. 2027 నాటికి భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం అని వెల్లడించారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ను రద్దు చేసి ప్రజల్లో నమ్మకాన్ని పెంచిన కూటమి ప్రభుత్వం, కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల జారీతో మరింత భరోసా కల్పించిందన్నారు. అలాగే 22ఏ భూముల సమస్యలు, మాజీ సైనికోద్యోగులు, స్వాతంత్ర్య సమర యోధులు, రాజకీయ బాధితుల భూములపై కూడా న్యాయం చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ చొరవతోనే ఈ సంస్కరణ లు సాధ్యమయ్యాయని, ప్రజల భూ హక్కులకు భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కిడారి శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హుకుంపేట డిప్యూటీ తహసీల్దార్, సుకూరు సర్పంచ్ సత్యవతి, బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు, అందిబా సర్పంచ్ సత్యనారాయణ, దారేలా సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, బొడ్డ పుట్టు సర్పంచ్ బాలన్న, ఎంపీటీసీ కొమ్మ రమ, ఎస్టీ సెల్ నాయకులు, టీడీపీ నాయకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

### స్వర్గీయ గొంతిన ముసలి నాయుడు జ్ఞాపకార్థం

## పరవాడపాలెంలో 15 సోలార్ లైట్లు

- తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్... గొంతిన శివ
- బాబుసోలార్ విద్యుత్ దీపాల ప్రారంభకులు... ఎంపీపీ లక్ష్మీ గున్నయ్య నాయుడు



**కశింకోట, జనవరి 8 మనసులో మాట..** స్వర్గీయ గొంతిన ముసలి నాయుడు జ్ఞాపకార్థం ఆయన తనయుడు శివ బాబు పరవాడ పాలెం గ్రామంలో సోలార్ విద్యుద్దీపాలు ఏర్పాటు చేశారు.మండల ఎంపీపీ కలగ లక్ష్మీ గున్నయ్య నాయుడు ఈ కార్యక్రమాన్ని పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా గున్నయ్య నాయుడు. మాట్లాడుతూపరవాడ పాలెం వైసిపి నాయకులు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివబాబు తన తండ్రి స్వర్గీయ గొంతిన ముసలి నాయుడు జ్ఞాపకార్థం 1,95,000 తన సొంత నిధులతో 15 సోలార్ విద్యుద్దీపాలు గ్రామంలో వైఎస్సార్ కాలనీ, మార్గంలో రైతులకు,అక్కడ స్థానికులకు ఉపయోగ పడేవిధంగా ఏర్పాటు చేయడం చాలా ఆనందకర విషయం అన్నారు..పెద్దల జ్ఞాపకార్థం ఇలాంటి కార్యక్రమం చేయడంతో వారి దీవెనలు ఎల్లప్పుడూ మీ మీద ఉంటాయని అన్నారు. గ్రామ సేవలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని అలాంటి కార్యక్రమాలకి తమ వంతు కూడా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. శివబాబు మాట్లాడుతూ తన తండ్రి పేరు మీద సేవా సంఘం ఏర్పాటు చేస్తున్నామని దాని ద్వారా అనేక కార్యక్రమాలు చేపడతామని అన్నారు . ప్రజల సేవ కోసం తన తండ్రి ఎప్పుడూ చెబుతూ ఉండేవారని మనం వెలుగులో ఉండటం కాదు పదిమందిని వెలుగులోకి తీసుకురావాలని చెప్పేవారు అన్నారు. వారి మాటలు నాకు ఆదర్శం అన్నారు. మనం ఉన్నా లేకపోయినా మనం చేసిన పనులే ప్రజల గుండెల్లో ఉంటాయని నా శక్తి మేరకు నా తండ్రి సేవా సంస్థ పేరు మీద అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సరిపిల్లి అచ్చియమ్మ,పందిరి కొండ బాబు,పరవాడ కామేశ్వర రావు , బర్నికాన రమణ గొంతిన కొండయ్య, ముసలి నాయుడు కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు,గ్రామస్థులు పాల్గొన్నారు.



## మూల పేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కాండ్రేగుల సతీష్

**మునగపాక, జనవరి 8, మనసులో మాట..** మూలపేట గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి గ్రామ శాఖ అధ్యక్షుడిగా కాండ్రేగుల సతీష్ ని మరియు కార్యదర్శిగా బొడ్డేడ ఆదికుమార్ మిగతా కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సర్పంచ్ బి సెట్టి గంగా అప్పలనాయుడు మరియు గ్రామ పెద్దలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి గ్రామ శాఖ అధ్యక్షునికి సాలువాతో సన్మానించడం జరిగింది. రానున్న రోజులలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయశీ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కష్టపడి పని చేసే వారికి పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందని సర్పంచ్ తెలిపారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి గ్రామాల్లో అధికారులు తీసి రావడానికి ప్రతి ఒక్కరు కూడా చేయాలని సర్పంచ్ గంగప్పల నాయుడు పిలుపునిచ్చారు

## వాడ్రాపల్లిలో ధనుర్మాస ఆధ్యాత్మిక సేవలు

### దేవాలయాల్లో దేవుని మేలుకొలుపుతున్న భక్తులు



**మునగపాక, జనవరి 8, మనసులో మాట..** మండలంలో గల పలు గ్రామాల్లో ధనుర్మాసం మొదలుకొని ప్రతిరోజు భక్తులు వేకుజామునే లేసి స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి దేవుని విగ్రహాన్ని మోసుకుంటూ భజనలు చేస్తూ అన్ని దేవాలయాల్లోనూ ఉన్న దేవుళ్లను మేలుకొలుపుతారు. మండలంలో గల తిమ్మరాజుపేట, వాడ్రాపల్లి, చూచుకొండ, గణపతి, మునగపాక, నాగులపల్లి, అరబుపాలెం వంటి గ్రామాల్లో ధనుర్మాస పూజలు పోటాపోటీగా నిర్వహిస్తున్నారు. గ్రామంలోని ప్రధాన ఆలయాల్లోని దేవుళ్లను మేల్కొల్పే కార్యక్రమం పోటాపోటీగా జరుగుతున్నాయి. ఎంతో భక్తి భావంతో భక్తులంతా ఈ ధనుర్మాస పూజల్లో నెలరోజుల పాటు పాల్గొంటున్నారు.

### ప్రభుత్వ లోగో తో పట్టాదారు

## పాస్ పుస్తకాలు పంపిణీ

### పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్న క్లస్టర్ ఇంచార్జ్ ఆడారి జగన్నాధ రావు



మునగపాక, జనవరి 8, మనసులో మాట ప్రభుత్వా లోగోతో పాస్ పుస్తకాలు అందజేయడం కూటమి ప్రభుత్వం రైతులకు చేసిన పెద్ద ప్రయోజనమని పాటి పల్లి టిడిపి క్లస్టర్ ఇన్చార్జ్ ఆడారి జగన్నాథరావు, మంగళవరపుపేట పాల సంఘం మాజీ అధ్యక్షులు ఆడారి అబ్బాయి నాయుడు అన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో సర్వేల పేరుతో ఇష్టానుసారంగా ఇబ్బిడిముబిడిగా అప్పటి ముఖ్యమంత్రి ఫోటో పెట్టి రైతులకు పాసుపుస్తకాలు అందజేశారని, దాంతో రైతుల్లో ఆందోళన కలిగిందని, నేడు ప్రభుత్వ రాజముద్రలతో కూడిన పాస్ పుస్తకాలు రైతులకు సర్వహక్కులు కలిగే విధంగా ముద్రించి పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వానికి రైతులంతా రాబోయే స్థానిక ఎన్నికల్లో అండగా నిలవాలని వారు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం సత్యనారాయణ, వీఆర్వో నూకసుర అప్పారావు పలు రేకులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా మోర్చా కార్యదర్శిగా దేవి



**రాంబిల్లి జనవరి 8 (మనస్సులో మాట)** జిల్లా మహిళా మోర్చా కార్యదర్శిగా రాంబిల్లి మండలం దిమిలి గ్రామానికి చెందిన కొట్టారు దల్లమ్మ దేవి ని నియమిస్తూ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి వి మాధవ్, అధిష్టానం నుండి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గురువారం అనకాపల్లిలో దేవిని జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు పరమేశ్వరరావు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగమణి నియామక పత్రం అందజేసి ఘనంగా సత్కరించారు. దేవి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలిగా పనిచేశారు. జిల్లా మహిళా మోర్చా సెక్రెటరీ పదోన్నతను సిపార్సు చేసిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్, ఎంపీ సీఎం రమేష్ కి జిల్లా నాయకులకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకంతో పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. పిఎం నరేంద్ర మోడీ ఆశయాలను ప్రజల్లో కి తీసుకెళ్తానని దేవి అన్నారు.

## మాక్ అసెంబ్లీ విద్యార్థులకు స్పీకర్ అయ్యన్న న్యూ ఇయర్ కానుకలు



నర్సీపట్నం, జనవరి 8 (మనసులో మాట)గత నవంబర్ నెలలో అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో ప్రతిభకనబరిచిన 175 మంది విద్యార్థులను రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు ప్రత్యేక కానుకలను వారి పాఠశాలలకు పంపించారు. ఈ మేరకు స్పీకర్ కార్యాలయం నుండి గ్రీటింగ్ కార్డులు, అసెంబ్లీ వాల్ క్యాలెండర్లు, టేబుల్ క్యాలెండర్లను విద్యార్థులకు అందజేశారు. తమకు అసెంబ్లీ క్యాలెండర్లు, గ్రీటింగ్ కార్డులు పంపించి ప్రోత్సహించినందుకు గాను విద్యార్థులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాను మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్ చింతకాయల రాజేష్

**నర్సీపట్నం రూరల్, జనవరి 8, (మనసులో మాట) :** నర్సీపట్నం సబ్ డివిజన్లోని పోలీస్ స్టేషన్లను తనిఖీ చేయడానికి విచ్చేసిన అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా (ఏపీఎస్) ను, నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ బుధవారం సాయంత్రం డి ఎస్ పి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీని ఘనంగా సత్కరించారు. నర్సీపట్నం పట్టణంలోని శాంతి భద్రతల పరిరక్షణ ఇతర అంశాల పట్ల ఎస్పీ చూపుతున్న చొరవను ఈ సందర్భంగా రాజేష్ కొనియాడారు.

## సబ్బవరం పి.ఆర్.టి.యు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులుగా భాస్కరరావు, ఆనంద్ ఏకగ్రీవం



**సబ్బవరం , జనవరి 8, మనసులో మాట:** సబ్బవరం పి.ఆర్.టి.యు మండల కమిటీ ఎన్నికలుసబ్బవరం పి.ఆర్.టి.యు మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులుగావనం భాస్కర్ రావు , పిల్లల వెంకట ఆనంద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ రోజు సబ్బవరం లో నిర్వహించిన ఈ ఎన్నికల్లోపి.ఆర్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. పెద్ది నాయుడు ,రాష్ట్ర కార్యదర్శి అడిగర్ల సత్యం నాయుడు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. మండల కమిటీ సభ్యులుగౌరవ అధ్యక్షులు :బి. గంగాధర్ మండల పరిషత్ పాఠశాల బంగారమ్మ పాలెంఅధ్యక్షులు :వనం భాస్కర్ రావు జిల్లా పరిషత్ హైస్కూల్, రావులమ్మ పాలెంప్రధాన కార్యదర్శి : పిల్లల వెంకట ఆనంద్మండల పరిషత్ పాఠశాల,గోటివాడఅసోసియేట్ అధ్యక్షులు :పి. సుధాకర్ మండల పరిషత్ పాఠశాల, మొగలిపురంవై. రాజేంద్ర ప్రసాద్ జిల్లా పరిషత్ హైస్కూల్, సబ్బవరంఉపాధ్యక్షులు :ఎ. గోవిందం మండల పరిషత్ పాఠశాల, గంగవరంటి. రాజ కిరణ్ మండల పరిషత్ పాఠశాల, అరిపాకమహిళా ఉపాధ్యక్షులు :పి. అమలావతి జిల్లా పరిషత్ హైస్కూల్, , నంగినారపాడుఆర్గనైజింగ్ సెక్రటరీ పి. దేముడు మండల పరిషత్ పాఠశాల, ఒమ్మివానిపాలెం సెక్రటరీలుగాకె. అశోక్ కుమార్ మండల పరిషత్ పాఠశాల, జాగరపు వానిపాలెంఎం. ఉమామహేశ్వరరావు మండల పరిషత్ పాఠశాల, మర్రిపాలెంమహిళా సెక్రటరీలు :టి. ప్రశాంతి మండల పరిషత్ పాఠశాల, ఎరుకు నాయుడు పాలెంసిహెచ్ సి. హెచ్. సరిత జిల్లా పరిషత్ హైస్కూల్,, రావులమ్మ పాలెంట్రెజరర్ :పి. అప్పారావు ,మండల పరిషత్ పాఠశాల, టెక్కలి పాలెం జిల్లా కార్యదర్శులుఎన్. అప్పలనాయుడు , మండల పరిషత్ పాఠశాల, వెదుళ్ల నరవ, కోటాన కనకం , మండల పరిషత్ పాఠశాల, సబ్బవరం అగ్రహారం , ఆర్. కృష్ణ , జిల్లా పరిషత్ హైస్కూల్, , తవ్వ వానిపాలెంవై. గోవింద్ ,. జిల్లా పరిషత్ హైస్కూల్,, మల్లు నాయుడు పాలెంకె.ఫణీంద్ర , జిల్లా పరిషత్ హైస్కూల్, నంగినారపాడుపై ఎన్నికైన సభ్యులతోజిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ పెద్ది నాయుడు ,ఎన్నికల అధికారి శ్రీ సత్యం నాయుడు ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూమండల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## కశింకోట మండలం లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

### జనసేన పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ



కశింకోట, జనవరి 8, మనసులో మాట మాజీ మంత్రి , శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ ఏపీయూఎఫ్డిఐసి చైర్మన్ పీలా గోవింద్ సత్య నారాయణ ఆదేశాలు తో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్స్ పంపిణీ లో భాగంగా గురువారం కశింకోట మండలం లో మధ్యాహ్నం 3 గంటల నుంచి జనసేన పార్టీ ఇంచార్జి భీమరశెట్టి రాంకీలి చేతులమీదగా చెక్కులు పంపిణీ చేశారు ఎంఎం ముందుగా ఎన్జీ పాలెం, నర్సింగిబిల్లి, తాళ్లపాలెం, జమాధుల పాలెం, బయ్యవరం, కశింకోట, వెదురు పర్తి గ్రామాల లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్స్ పంపిణీ చేసారు. కార్యక్రమం లో మండల టీడీపీ అధ్యక్షులు గొంతిన శ్రీను వాసు రావు మండలం కూటమి నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతమైన లక్ష్యాలతో ఉన్నత శిఖరాల అధిరోహించాలి

### - మాజీ ఐఏఎస్ అధికారి చక్రపాణి



**మునగపాక, జనవరి 8, మనసులో మాట..** మండలంలో గల తిమ్మరాజుపేట డావిన్సీ అంతర్జాతీయ పాఠశాలలందు 21వ శతాబ్దపు విద్యా ప్రమాణాలు పై తల్లిదండ్రుల విద్యార్థుల అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కర్రి సుందరయ్య , డైరెక్టర్ జే రమణజి , ప్రిన్సిపల్ శ్రీమతి మీనామిశ్రా మాజీ ఐఏఎస్ ఆఫీసర్ చక్రపాణి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన కావించారు. అనంతరం చంద్రమౌళి అనకాపల్లి చిల్డ్రన్స్ డాక్టర్ మాట్లాడుతూ ఈరోజు విద్యార్థులలో ఒత్తిడి తగ్గించుకొని ఆహారపు అలవాట్లను సక్రమంగా పాటించ గలిగితే మంచి ఆలోచన, విద్యా ప్రమాణాలతో క్రీడా వాతావరణంలో ఉండే పాఠశాలలో చదివితే ఎటువంటి ఒత్తిడి లేకుండా ఆరోగ్యంతో పాటు సరైన విద్యను కూడా అభ్యసించవచ్చని సెలవిచ్చారు. అనంతరం ప్రముఖ సైకాలజిస్ట్ కృష్ణాజి మాట్లాడుతూ విద్యార్థులలో అధిక ఒత్తిడి కారణంగా పిల్లలు అనేక ఆలోచనలు చెడుదారులు పడుతున్నారని దీనికి తల్లిదండ్రులు నిరంతర పర్యవేక్షణ పిల్లలపై ఉండాలని పిల్లల మానసిక స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారిని నొప్పించకుండగా వ్యవహరించాలని సెలవిచ్చారు. మాజీ ఐఏఎస్ చక్రపాణి మాట్లాడుతూ రేపటి తరానికి ఈనాటి 21వ శతాబ్దపు విద్యా ప్రమాణాలు ఎంతగానో ఉపయోగపడతాయని దేశ భవిష్యత్తుకు వీరి ఆలోచనలు చాలా ముఖ్యమని , నేటి విద్యార్థులు రేపటి తరానికి మార్గదర్శకాలని వీరిపై రేపటి తరం ఆధారపడి ఉందని ,తల్లిదండ్రులు, విద్యార్థులు ఒకరిని ఒకరు సరైన అవగాహనతో సఖ్యతగా స్నేహంగా మెలుగుతూ వారి అవసరాలను గుర్తించి వారి ఉన్నత ఆశయాల కోసమే పాటుపడాల్సిన బాధ్యత తల్లిదండ్రులకు ఎంతైనా ఉందని చెప్పారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కర్రి సుందరయ్య మాట్లాడుతూ 21వ శతాబ్దపు స్కిల్స్ గత 10 సంవత్సరాల నుంచి ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లలు విద్య మాత్రమే కాకుండా అన్ని రంగాలలో రాణించాలనే ఉద్దేశంతో స్థాపించబడిన ఈ పాఠశాల అదే మార్గాన్ని అనుసరిస్తూ పది సంవత్సరాలు పూర్తి చేసుకుంటూ ఇటు విద్యార్థుల ప్రగతిని అటు తల్లిదండ్రుల ఆనందాన్ని వారి ఆలోచనలను సాధించగలుగుతూ ముందుకు సాగుతున్నందుకు చాలా ఆనందంగా ఉందని, విద్యార్థులు క్రీడల్లో జిల్లా, రాష్ట్ర ,అంతర్రాష్ట్ర స్థాయిలో కూడా అనేక మెడల్స్ సాధించిన ఘనత డావిన్సీ కి మాత్రమే ఉందని గర్వంగా ఉందన్నారు. అనంతరం తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సంక్రాంతి వేడుకలను దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రమణాజీ, పాఠశాల ప్రధానాచార్యులు మీనా మిశ్రా, శ్రీకాంత్ తదితరులు ప్రసంగించారు.





## జాతీయ స్థాయి హాకీ పోటీలకు నక్కపల్లి క్రీడాకారులు ఎంపిక



**నక్కపల్లి జనవరి 8 మనసులో మాట..** జాతీయ స్థాయి 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, జిల్లా డిస్టిక్ స్పోర్ట్స్ అదారిటీ ఆధ్వర్యంలో అండర్ 19 బాలురు విభాగంలో గత నెలలో 22 నుండి 24వరకు నక్కపల్లి లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 19 హాకీ పోటీలలో ప్రతిభ చూపిన పట్టణానికి చెందిన కె. సాయిరామ్, ఎం. మణికంఠ, ఎస్. ప్రణిత్ ఈశ్వర్ నారాయణ,కె.రిషి, కె. గణేష్ తో పాటు రాష్ట్ర నలుమూలల నుండి ఎంపిక అయిన జట్టు ఈనెల 12 నుండి, 17 వరకు అండర్ 19 బాలురు విభాగంలో రాజస్థాన్ రాష్ట్రశీ ఉదయపూర్ లో జరగబోయే జాతీయ హాకీ పోటీలలో పాల్గొంటారని డి.ఎస్.డి.ఓ పూజారి శైలజ ఎస్.జి.ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎ. పుష్ప లత తెలిపారు. జాతీయ స్థాయిలో పాల్గొనే క్రీడాకారులు మంచి ప్రతిభ చూపించి విజయం సాదించాలన్నారు.ఈ మేరకు విశాఖపట్నం లో జాతీయ జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బియస్ హాకీ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు,జాతీయ సీనియర్ క్రీడాకారులు జి. రామచంద్ర రావు,అధ్యక్షులు కాశిందేవుల చిన్న అప్పారావు, కార్యదర్శి కొల్నాటి తాతాజీ,కోచ్ రాంబాబు, నానాజీ, రజిత్ శుభాకాంక్షలు తెలిపారు.

## నాతవరంలో పల్లె పండుగ 2.0

### సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జనసేనటీడీపీ నాయకులు




**నాతవరం జనవరి 7(మనసులో మాట)..** నాతవరంలో బుధవారం పల్లె పండుగ 2.0 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ ఎం.ఎస్. శ్రీనివాస్, ఏపిఒ కొండాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర, మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు సారథ్యంలో నర్సీపట్నం నియోజకవర్గంలో ప్రతి పల్లెకు అభివృద్ధి దిశగా కొత్త ఊపొచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామీణ ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని గ్రామాలు మౌలిక వసతులతో మరింతగా అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాతవరం పీఏసీఎస్ అధ్యక్షులు అపిరెడ్డి మాణిక్యం, తాండవ డీసీ మెంబర్ పారుపల్లి వరహాలబాబు, తాండవ ప్రాజెక్టు మాజీ ఛైర్మన్ పారుపల్లి కొండబాబు, దాసు, మాజీ ఎంపీపీ నేతలు విజయ్ కుమార్, మాజీ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ శెట్టి సత్యనారాయణ, మాజీ టీడీపీ యువజన అధ్యక్షులు శెట్టి లోవ, ఇటంశెట్టి సీతామ్మూర్తి, శెట్టి నానాజీ, బంగారు రాఘవ, సుర్ల నాగబాబు, గ్రామ టీడీపీ అధ్యక్షులు సూరిబాబు, ఇటంశెట్టి సీతారామ్, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

### అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

## అట్టహాసంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



**పాడేరు జనవరి 8(మనసులో మాట):** అల్లూరి సీతారామరాజు జిల్లా, కొత్తగా ఏర్పాటు అయిన పోలవరం జిల్లాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంగా ఉన్న స్థానిక తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల మైదానం , నూతనంగా ఏర్పాటైన పోలవరం జిల్లా కేంద్రంగా ఉన్న రంపచోడవరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గణతంత్ర దినోత్సవం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని చెప్పారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు గిరిజన ప్రాంత సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఉండాలన్నారు. కార్యక్రమ నిర్వహణలో ఎటువంటి అవాంతరాలు జరగకుండా అధికారులు విధిగా ప్రోటోకాల్ పాటించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై శకటాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. అదేవిధంగా ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేస్తున్న స్టాల్స్ లో ఈ ప్రాంతంలో లభ్యం అవుతున్న ఆహార పంటల ఉత్పత్తుల తయారీ విధానాలు ప్రతిబింబించే విధంగా ఉండాలన్నారు. వేడుకలలో ఏర్పాటుచేసిన శకటాలు, స్టాల్స్ ప్రజలు ఆలోజింప చేసే విధంగా డ్రోన్ల ద్వారా అత్యవసర సమయాల్లో ఉపయోగపడే మందులు సరఫరా, డోలి మోతల నుండి విముక్తికి రహదారుల నిర్మాణం మొదలగు విషయాలను పొందుపరచాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వారసులను, జిల్లాలో ఉన్న ప్రతి శాఖ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన గిరిజన ప్రాంత సంస్థలను , పౌరులను ప్రత్యేక ఆహ్వానితులుగా గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించి గౌరవించాలన్నారు. వేడుకలకు హాజరైన అతిథులు, ప్రజలు, విద్యార్థులకు, అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, స్నాక్స్ కల్పించాలన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముందు , తరువాత మైదానాన్ని పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. అంతరాయం లేని విద్యుత్తు సరఫరా చేయాలని ట్రాన్స్కో అధికారులకు సూచించారు.ఈ సమావేశం లో ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, పాడేరు ఇంచార్జ్ ఆర్డిఓ ఎమ్ వి ఎస్ లోకేశ్వరరావు, డి.ఆర్.డి. ఏ. పి.డి. వి.మురళి, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎన్. నంద్, జిల్లా ఉద్యానవన అధికారి బాలకర్ణ , తదితరులు పాల్గొన్నారు.



## రథసప్తమి మహోత్సవ గోడ పత్రికను ఆవిష్కరించిన కొణతాల

**అనకాపల్లి రూరల్, జనవరి 8 (మనసులో మాట):** ఉమ్మడి జిల్లాలలో పేరొందిన శ్రీశ్రీశ్రీ సూర్యనారాయణమూర్తి దేవస్థానంలో రథసప్తమి వేడుకల గోడ పత్రికను మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆవిష్కరించారు. ఈనెల 25 ఆదివారం రాజుపాలెం సూర్యనారాయణమూర్తి రథసప్తమి మహోత్సవం ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ వస్తుంది. కమిటీ సభ్యులు, గ్రామస్తులను ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. ఎటువంటి సహాయమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నానని, అందరం కలిసి గతం కంటే వైభవంగా చేద్దామని పిలుపునిచ్చారు. కార్పొరేటర్లు కొణతాల నీలిమ భాస్కర్, మాధశీశెట్టి చినతల్లి నీలబాబు, కమిటీ సభ్యులు, కూటమి నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎరువులు దుకాణాలు లో వ్యవసాయాధికారులు తనిఖీలు



**ఎస్. రాయవరం, జనవరి 8,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలంలో పలుగ్రామాల్లోని ఎరువుల దుకాణాలును వ్యవసాయ తనిఖీఅధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. మండలంలో అడ్డురోడ్డు జంక్షన్ లోని గ్రోమోర్ సెంటర్, వీరభద్ర ఫెర్టిలైజర్స్, శ్రీనివాస్ సీడ్స్ తోపాటు కోరుప్రోలు పిఎసి ఎస్, రైతు సేవకేంద్రాలు తిమ్మాపురం, ఒమ్మవరంలో ఎరువుల నిల్వలను పరిశీలించారు.ఈ తనిఖీబృందంలో నర్సీపట్నం వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు టి. శ్రీదేవి, ఎస్. రాయవరం వ్యవసాయాధికారి సౌజన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణాలు లైసెన్సు, స్టాక్ వివరాలు పరిశీలించారు. దుకాణ యాజమానులు ఎరువులును నిర్దేశించిన ధరలుకు మాత్రమే విక్రయించాలని సూచించారు. ఈ సందర్భంగా యూరియా అధిక మోతాదులో వినియోగిస్తే వచ్చే అనర్థాలను రైతులుకు అవగాహన కల్పించారు.

## ఏయూ సెంటినరీ క్రికెట్ టోర్నమెంట్ విజేత ఏఎంఏఎల్ కళాశాల



**అనకాపల్లి రూరల్, జనవరి 8 (మనసులో మాట):** ఆంధ్ర యూనివర్సిటీ సెంటినరీ క్రికెట్ కప్ టోర్నమెంట్ లో ఏఎంఏఎల్ కళాశాల విజేతగా నిలిచింది.స్థానిక ఏ.ఎం.ఏ.ఎల్. కళాశాలలో ఆంధ్ర విశ్వవిద్యాలయ సెంటినరీ క్రికెట్ కప్ టోర్నమెంట్ లో జిల్లాలో ఉన్న డిగ్రీ కళాశాల క్రికెట్ జట్లు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్ లో డి జోన్ మొదటి సెమీఫైనల్స్ లో స్పేస్ డిగ్రీ కళాశాలపై పాడేరు జట్టు గెలిచారు. రెండవ సెమీఫైనల్స్ లో డాక్టర్ హిమశేఖర్ డిగ్రీ కళాశాలపై ఏ.ఎం.ఏ.ఎల్ కళాశాల జట్టు గెలిచింది. మధ్యాహ్నం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో జి.డి.సి. పాడేరు అలాగే ఏ.ఎం.ఏ.ఎల్. కళాశాలల మధ్య హోరాహోరీగా సాగింది. ఈ పోటీలో ఏ.ఎం.ఏ.ఎల్. కళాశాల ఘనవిజయం సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. జయబాబు తెలియజేశారు. గెలిచిన వారికి కళాశాల అధ్యక్షులు శ్రీధరాల కృష్ణ పేర్రాజు, కరస్పాండెంట్ పెంటకోట వెంకటరామారావు, వైస్ ప్రిన్సిపాల్ టీ. నిరంజన్ కుమార్, జీబీ మెంబర్ వాసిరెడ్డి బాలకృష్ణ, సూపరింటెండెంట్ పి.అనురాధ, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కె.వి.ఎస్.నాయుడు, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ కె.శత్రుఘ్న, స్పోర్ట్స్ కమిటీ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

### గంజాయి అక్రమ రవాణాదారునిపై

## చట్టం పిడి ఎన్‌డిపిఎస్ ప్రయోగం

### - విశాఖ సెంట్రల్ జైలు రిమాండ్ కు తరలింపు




**చీడికాడ, జనవరి 8, (మనసులో మాట)..** జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా, గంజాయి అక్రమ రవాణా నేరాలకు పాల్పడుతున్న నిందితుడిపై పిట్ ఎన్ డి పి ఎస్ కింద ఉత్తర్వులు జారీ అయ్యాయి. అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీమతి ఎం.శ్రావణి పర్యవేక్షణలో, కె.కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు, చీడికాడ ఎస్సై బి.సతీష్ సిబ్బంది కలిసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుని వివరాలు గోకాడ చెల్లుబాబు (45), తండ్రి కుల్లు బాబు, బైలపూడి గ్రామానికినిందితుడిపై గతంలో చీడికాడ మరియు కశింకోట పోలీస్ స్టేషన్లలో 2015, 2016, 2022 మరియు 2023 సంవత్సరాల్లో మొత్తం నాలుగు గంజాయి అక్రమ రవాణా కేసులు నమోదై ఉన్నాయి.నిందితుడు నిరంతరం అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుండటంతో, ఎస్పీ గారి సిఫార్సు మేరకు ప్రభుత్వం ఆదేశాల మేరకు నిందితుడిని ఏడాది పాటు నిర్బంధించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం, పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, జిల్లాలో గంజాయి వ్యాపారం చేసే వారు లేదా రవాణా చేసే వారిపై నిఘా కొనసాగుతుందని, పునరావృత నేరాలకు పాల్పడే వారిపై ఇలాంటి కఠిన చట్టాలను ప్రయోగిస్తామని హెచ్చరించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## అనారోగ్యానికి గురైన పేదలకు సిఎం సహాయ నిధితో భరోసా

**- రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి వైపు దూసుకెళ్తున్న ఘనత కూటమిదే**
**- అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జి భీమరశెట్టి రాంకీ**

**అనకాపల్లి, జనవరి 8 (మనసు లో మాట):** రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి సమపాలలో దూసుకుపోతున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి భీమరశెట్టి రాంకీ అన్నారు. గురువారం స్థానిక గవరపాలెం లో జీవీఎంసీ అనకాపల్లి జోనల్ 80 అవార్డు కి చెందిన దాడి త్రినాథ్ అకాల మరణం చెందడం తో వారి కుటుంబ సభ్యులకు 1,25,000 రూపాయల సీఎం సహాయ నిధి చెక్కును జనసేన పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ అందజేశారు. ఈ సందర్భంగా రాంకీ మాట్లాడుతూ ఎంతో మంది అనారోగ్యం తో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదలను ఆదుకోవడం కోసమే సీఎం సహాయ నిధి అని అన్నారు. ఈ 16 నెలల కాలంలో అనకాపల్లి నియోజకవర్గంలో వందల మందికి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేచినట్టు తెలియజేశారు. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అదేశాల మేరకు లబ్ధిదారుని ఇంటికి వెళ్లి స్వయంగా సిఎం సహాయనిధి చెక్కు ను అందజేయడం జరిగిందన్నారు. కాగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, భీమరశెట్టి రాంకీ లు అందించిన సహకారానికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి పట్టణ నాయకులు బుద్ధ శ్రీనివాసరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైయస్సార్సీపి పార్టీ లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీగా గొర్లి రాజేష్



**సబ్బవరం, జనవరి 8, మనసులో మాట:** మండలంలోని గాలి భీమవరం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచ్ గొర్లి రాజేష్ ను రాష్ట్ర వైఎస్ఆర్సిపి పార్టీ లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీగా నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు పార్టీ బలోపేతానికి ఆయన కృషి చేస్తున్న కృషి చేస్తానని తెలిపారు. అలాగే న్యాయపరమైన సమస్యలు కు కృషి చేస్తానని తెలిపారు. అలాగే తనకు ఈ పదవి దక్కించినందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నమరెడ్డి అదిప్ రాజ్ కు, అనకాపల్లి జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ కు, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి గండి రవికుమార్ కు, రాష్ట్ర వైసీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి,ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు పాలశెట్టి సురేష్ రాజ్ కు,మండల వైసీపీ పార్టీ నాయకులకు,ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## చోరీ కేసును సాంకేతిక పరిజ్ఞానంతో 24 గంటలలో చేదించిన కొత్తకోట పోలీసులు

**- బైక్ నెంబర్ ప్లేట్ ఆధారంగా పట్టు బడిన దొంగ**
**- ఎస్పీ తుహిన్ సిన్హా అభినందనలు - ఈ విచారణను మోడల్ గా తీసుకోవాలని ఆదేశాలు**



**రావికమతం జనవరి 8 (మనసులో మాట)..** ఆటోలో చోరీకి గురైన ఐదు లక్షల రూపాయలు విలువైన బంగారు ఆభరణాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో 24 గంటల లోపల దొంగను అదుపులోకి తీసుకున్న కొత్తకోట పోలీసులను అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా, సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు అభినందించారు. మండలంలో జెడ్ కొత్తపట్నం గ్రామానికి చెందిన పైలా వెంకటలక్ష్మి నర్సీపట్నం స్టేట్ బ్యాంకులో కుదవ పెట్టిన బంగారు ఆభరణాన్నిమంగళవారం విడిపించారు. ఈ ఆభరణం తో సహా కొత్తకోటకు ఆటోలో తిరుగు ప్రయాణం కట్టారు. ఆటో దిగిన తర్వాత ఆభరణం ఉన్న బ్యాగ్ కత్తిరించినట్టు ఉంది దీనిలో ఆభరణం కనబడలేదు. దీంతో ఆభరణం చోరీకి గురైన విషయాన్ని కొత్తకోట ఎస్సై శ్రీనివాస్ కు ఫిర్యాదు చేశారు. ఈ కేసును చాలెంజిగా తీసుకున్న ఎస్సై నర్సీపట్నం నుంచి కొత్తకోట వచ్చేవరకు మార్గమధ్యంలో ఉన్న సీసీ కెమెరాలను తనిఖీ చేశారు. దీనిలో భాగంగా ఇద్దరు వ్యక్తులు బొడ్డేపల్లి వరకు బైక్ పై వచ్చి వెంకటలక్ష్మి ప్రయాణిస్తున్న ఆటో లో ఒక వ్యక్తి ఎక్కారు. ఇతను చెట్టుపల్లి లో ఆటో నుంచి దిగిపోయారు. ఇతని పై అనుమానం తో బొడ్డుపల్లి వరకు ఈ వ్యక్తి ప్రయాణించిన .ద్విచక్ర వాహనం ను సీసీ కెమెరాలో నిశితంగా. పరిశీలించారు దీనిలో భాగంగా బొడ్డుపల్లి లో ఏర్పాటుచేసిన ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నేషన్ కెమెరా లో ద్విచక్ర వాహనం నెంబర్ ప్లేట్ క్లియర్ గా రికార్డు అయింది. దీని ద్వారా వాహన యజమాని పేరు సేకరించి వా బొడ్డుపల్లి లో బైక్ ఎక్కి చెట్టుపల్లి లో దిగిన వ్యక్తి వివరాలు తెలుసుకొని అదుపులోకి తీసుకున్నారు. ఇతను అభరణం చోరీ చేసినట్టు అంగీకరించి చోరీ చేసిన ఆభరణం కూడా పోలీసులకు స్వాధీనం చేశారు. బైక్ నెంబర్ ప్లేట్ ఆధారంగా చోరిని చేదించిన కొత్తకోట ఎస్ఐ బృందాన్ని అనకాపల్లి ఎస్పీ, కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ అభినందించారు.

## పాడేరు మెడికల్ కాలేజీలో ఘనంగా 'ఆరోహణ్' 2026 వేడుకలు

**వైద్య వృత్తి అత్యున్నతమైనది మానవత్వంతో రోగులను రక్షించాలి - జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**




**పాడేరు, జనవరి 8 (మనసులో మాట)** : వైద్య వృత్తి కేవలం జీవనోపాధి మాత్రమే కాదని, అది ప్రాణాలను కాపాడే అత్యంత పవిత్రమైన బాధ్యత అని, కాబోయే వైద్యులు మానవీయ విలువలతో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ హితవుపలికారు. పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఏకైక హిల్ స్టేషన్ అయిన పాడేరులో వైద్య విద్యను అభ్యసించే అవకాశం రావడం విద్యార్థుల అదృష్టం. కలెక్టర్లు, మంత్రులు చేయలేని పనిని, అంటే పోతున్న ప్రాణాన్ని నిలబెట్టే శక్తి ఒక్క డాక్టర్లకే ఉంటుంది. అందుకే వైద్య వృత్తిని దైవంతో సమానంగా భావిస్తారు. 'ఆపరేషన్ సక్సెస్ - పేషెంట్ డెడ్' అనే నానుడిని తుడిచిపెట్టి, ప్రతి రోగి ప్రాణాన్ని కాపాడేందుకు కృషి చేయాలి" అని హితబోధ చేశారు. ఒకప్పుడు మారుమూల గిరిజన ప్రాంతమైన పాడేరులో మెడికల్ కాలేజీ వస్తుందని ఎవరూ ఊహించలేదని, ప్రభుత్వ దూరదృష్టి వల్ల నేడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యసిస్తున్నారని కొనియాడారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులు సెకండ్ ఇయర్ నుండి కమ్యూనిటీ మెడిసిన్ ద్వారా నిరుపేద గిరిజనులకు సేవ చేసే గొప్ప అవకాశం పొందుతారని, ఇది కార్పొరేట్ ఆసుపత్రుల్లో దొరకని గొప్ప అనుభవాన్ని ఇస్తుందని తెలిపారు. కళాశాల ఏర్పాటులో ప్రిన్సిపాల్ మరియు జీజీహెచ్ సూపరింటెండెంట్ చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ప్రారంభంలో ఒక చిన్న గదిలో కార్యకలాపాలు మొదలుపెట్టి, నేడు కొండల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో అద్భుతమైన భవన సముదాయాన్ని నిర్మించుకోవడం వెనుక అధికారుల నిరంతర శ్రమ ఉందని అభినందించారు. ప్రారంభంలో ఇక్కడి వాతావరణం పట్ల భయపడిన విద్యార్థులు, తల్లిదండ్రులకు నేడు ఈ క్యాంపస్ ఒక భరోసాగా నిలిచిందన్నారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొని, జూనియర్లకు ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, అడిషనల్ డి.ఎం.ఇ డాక్టర్ హేమలత దేవి 'ఆరోహణ్' అంటే అభివృద్ధి మరియు ఉన్నత శిఖరాలను అధిరోహించడం అని అర్థమని పేర్కొన్నారు. విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచి నేటి వరకు జ్ఞానంలో, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంలో అద్భుతమైన ప్రగతిని సాధించారని కొనియాడారు. కేవలం చదువులోనే కాకుండా, సాంస్కృతిక, క్రీడా రంగాల్లో విద్యార్థులు చూపుతున్న ప్రతిభ అభినందనీయమని అన్నారు. జిల్లా కలెక్టర్ వారి ప్రత్యేక చొరవతో కళాశాలలో విద్యార్థుల కోసం ప్లేగ్రౌండ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీనివల్ల విద్యార్థులు క్రీడల్లో చురుగ్గా పాల్గొనే అవకాశం కలిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు. చివరగా, విద్యార్థులు బాధ్యతాయుతమైన వైద్యులుగా ఎదిగి, సమాజానికి, ముఖ్యంగా గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్స్ డా. లక్ష్మీ కుమారి, డా. పావరత్నం, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. నరసింహారావు, వివిధ విభాగాల అధిపతులు డా. సురేశ్వర రెడ్డి (జనరల్ మెడిసిన్), డా. వెంకటేశ్వర్లు (మైక్రోబయోలజీ), డా. శ్రీనివాస్ (జనరల్ సర్జరీ), డా. బి. శ్రీనివాస్ (ఆర్థోపెడిక్స్) మరియు ఎపిఎంఎస్ఐడిసి ఈఈ అచ్చం నాయుడు ఈ వేడుకల్లో భాగస్వాములయ్యారు.

## సిడిపిఓ, అకౌంటెంట్ సిబ్బందితో సహా సమయపాలన ఎక్కడ?

**అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నలు - ఐసిడిఎస్ కార్యాలయంలో 'ఖాళీ కుర్చీల' దిష్టి బొమ్మల దర్శనమిస్తున్న దృశ్యం. అకౌంటెంట్ కుర్చీలు. సిడిపిఓ కుర్చీలు...**



**పాడేరు రూరల్ (హుకుంపేట) జనవరి 8(మనసులో మాట)..** హుకుంపేట ఐసిడిఎస్ కార్యాలయంలో సిబ్బందికి బాధ్యతను గుర్తు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. గురువారం ఉదయం 11 గంటలు దాటినా కార్యాలయంలో అధికారులు, సిబ్బంది కనిపించకపోవడం, కేవలం ఖాళీ కుర్చీలే దర్శనమివ్వడం గమనార్హం. ప్రభుత్వ యంత్రాంగంలో సమయపాలన అనేది కేవలం నిబంధన మాత్రమే కాకుండా, ప్రజల పట్ల అధికారులకు ఉన్న ప్రాథమిక బాధ్యత. ఐసిడిఎస్ వంటి కీలక శాఖలో ప్రతి నిమిషం విలువైనదని, నిర్ణీత సమయానికి విధులకు హాజరైనప్పుడే కార్యాలయ కార్యకలాపాలు సజావుగా సాగుతాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఐసిడిఎస్ ఆఫీసులోని తోటి సిబ్బంది లు కూడా లేకుండా తమ కోసం కేటాయించిన సీట్లలో అధికారులు అందుబాటులో లేకపోవడం వల్ల పాలనాపరమైన పనులు మందగించే అవకాశం ఉందని, ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సంబంధించిన సేవలు ఆలస్యం కావచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది. అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలో ఉన్నారా లేదా ఇతర విధుల్లో ఉన్నారా అన్నది పక్కన పెడితే, కార్యాలయం తెరచి ఉన్న సమయంలో బాధ్యతాయుతమైన సిబ్బంది అందుబాటులో ఉండటం కనీస ధర్మమని పలువురు పేర్కొంటున్నారు. ఈ విషయమై సిడిపిఓను వివరణ కోరగా, తాను మీటింగ్ నిమిత్తం విశాఖపట్నంలో ఉన్నానని, సమయపాలన పాటించని సిబ్బందిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికైనా హుకుంపేట ఐసిడిఎస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది సమయపాలనపై స్వయం నియంత్రణ పాటించి విధులకు జవాబుదారీగా వ్యవహరించాలని, ఉన్నతాధికారులు కూడా ఈ అంశంపై దృష్టి సారించి కార్యాలయ పనితీరును మెరుగుపర్చాలని ప్రజలు కోరుతున్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఎంఈవో

**- రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం రూ.40 వేలు డిమాండ్**




**పాడేరు రూరల్, జనవరి 08 (మనసులో మాట)..** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో విద్యాశాఖకు చెందిన మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కి పట్టుబడ్డ ఘటన కలకలం రేపింది. విశాఖపట్నం ఏసీబీ డీఎస్పీ బీ.వి.ఎస్.ఎస్. రమణమూర్తి పాడేరులో మీడియాకు వెల్లడించిన వివరాల ప్రకారం, శ్రీరామమూర్తి అనే ఉద్యోగికి సంబంధించిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ మంజూరు చేయకుండా ఎంఈవో మోరీ జాన్ లంచం డిమాండ్ చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో బాధితుడి ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు గురువారం ఉచ్చుపోత పథకం అమలు చేశారు. ఈ క్రమంలో ఎంఈవో మోరీ జాన్ రూ.40 వేల లంచం స్వీకరిస్తుండగా రెడ్హ్యాండెడ్‌గా అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ ఘటనతో విద్యాశాఖలో అవినీతి వ్యవహారాలు మరోసారి బహిర్గతమయ్యాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. అరెస్ట్ అయిన ఎంఈవోపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.



## గాజువాక సమత రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎలిప్టికల్ ఫిట్నెస్ మిషన్ అందజేత

**గాజువాక (మనసులోమాట)జనవరి 8..** ఈరోజు 72వ వార్డు లో గల గాజువాక సమత రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గాజువాక నడిపూరు జిల్లా ప్రాథమిక పాఠశాలకు ఎలిప్టికల్ ఫిట్నెస్ మిషన్ అందజేయడం జరిగింది. రోటరీ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ సిరట్ల శ్రీనివాస్ (వాసు) మాట్లాడుతూ ఈ ఫిట్నెస్ మిషన్ ఖరీదు 25 వేల రూపాయలని ఇది గర్ల్స్ అండ్ బాయ్స్ ఇద్దరూ యూస్ చేయడానికి పనిచేస్తుందని ఒకేసారి ముగ్గురు దీన్ని ఉపయోగించ వచ్చని దీనివలన ఆరోగ్యరిత్యా 11 రకాల ఉపయోగాలు ఉంటాయని చదువుతోపాటు ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమని చెప్పారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పులి రమణా రెడ్డి మరియు స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పరికరం మా పిల్లలకు చాలా ఉపయోగపడు తుందని రోటరీ క్లబ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు లక్ష్మణరావు, హిమంత్, సూర్యనారాయణ, కృష్ణవేణి, వెంకట్రావు, టీచర్స్ పాల్గొన్నారు.

## గోవాడ సుగర్ ఫ్యాక్టరీ వద్ద కళ్లకు గంతలతో ఆందోళన



**బుచ్చయ్యపేట , జనవరి 8 (మనసులో మాట ) :** గోవాడ సుగర్ ఫ్యాక్టరీ వద్ద రైతులు, కార్మికులు చేపట్టిన నిరసన దీక్షలు గురువారం ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఈ రోజు నిరసనకారులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన చేపట్టారు. గత రెండు సీజన్లలోనూ ఫ్యాక్టరీకి చెరకు సరఫరా చేసిన రైతులకు, పనిచేసిన కార్మికులకు వెంటనే బకాయిలు చెల్లించి ఫ్యాక్టరీని ఆధునీకరించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనకు సీఐటియు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా సీఐటియు జిల్లా అధ్యక్షులు వి.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సీజన్ల బకాయిలు చెల్లించకపోవడంతో రైతులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆధునీకరణ హామీలను కూటమి ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేసి, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ ఆధునీకరణకు నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయనబాబు, రైతులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న షుగరు వాహనాన్ని పట్టుకొని వదిలేసిన అధికారులు




**చీడికాడ, జనవరి8, (మనసులో మాట)..** షుగర్ పేషెంట్లు సైతం బెల్లాన్ని వినియోగించాలని వైద్యులు సూచించడంతో బెల్లం పై దృష్టి పెడుతున్నారు. దీంతో కిరణా దుకాణాల్లో బెల్లం విక్రయాలు జోరందుకున్నాయి. తెల్లగా ఉన్న బెల్లానికి గిరాకీ ఉండడంతో తయారీదారులు రసాయనాలు పంచదార కల్తీ ఇచ్చేసి బెల్లాన్ని తయారుచేసి విక్రయాలు చేస్తున్నారు. వీటిని నిరోధించాల్సిన అధికార యంత్రాంగం కొంతమంది మామూళ్ల మత్తులో మునిగిపోతే, మరి కొంతమంది చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో క్రషర్ యజమానులు తెల్ల బెల్లం తయారీకి అధిక ప్రాధాన్యత ఇస్తూ తెల్ల బెల్లం గా మారిచ్చేందుకు అనేక రసాయనాలు వాడుతున్నారు. ఈ రసాయనాల వాడకం వల్ల బెల్లం తెలుపుదనం ఏమో కానీ ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఈ రసాయనాలతో తయారుచేసిన బెల్లం వాడకం వల్ల అనేక రకాలుగా రోగాలు వస్తాయని కిడ్నీలకు గుండెకు అధిక ఇబ్బంది కలుగుతుందని నరాల బలహీనత కలుగుతుందని శాస్త్రవేత్తలు, వైద్యులు సూచిస్తున్నారు. అయినప్పటికీ ఈ కల్తీ జోరు ఆగడం లేదు అన్నది జగమెరిగిన సత్యం. చోడవరం షుగర్ ఫ్యాక్టరీ మూతపడడంతో చెరుకు పండించిన రైతులు చెరుకును ఇతర ప్రాంతాలకు తరలించలేక ఇతర ప్రాంతాల నుండి ఈ ప్రాంతానికి వచ్చి క్రసర్లు ఏర్పాటు చేసుకున్న వారికి చెరుకును విక్రయిస్తున్నారు. వీరు కొనుగోలు చేసిన చెరుకు తో బెల్లం తయారు చేసేందుకు నాణ్యత తగ్గుతుందని దిగుబడి లేదని భావించి పంచదార కలిపి వాటికి అనేక రకాల రసాయనాలు జోడిస్తూ తెల్లబెల్లాన్ని తయారుచేసి మార్కెట్కు తరలిస్తున్నారు. ఇటువంటి బెల్లాన్ని నిరోధించాల్సిన అధికారులు ఏదో చిన్న క్రషర్లు కదా అని ఊరుకుంటున్నారే కానీ అదే క్రసర్లో లక్షలాది రూపాయల వ్యాపారం జరుగుతుందని గమనించడం లేదు. ఆహార భద్రత అధికారులు దాడులు చేయకపోవడం ఒకవేళ దాడులు చేసిన వారిచ్చే మామూళ్లతో వెనుతిరిగి పోతున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఒక క్రసర్ యజమాని ఫుడ్ ఇన్స్పెక్టర్లకు డబ్బులు ఇస్తున్నామని చెప్పడం గమనార్హం. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అధికారులే రాజకీయ ఒత్తిళ్లకు మామూళ్ల మత్తులకు లొంగిపోతుండడంతో ప్రజారోగ్యం ఆస్పత్రుల్లో చేరే పరిస్థితి నెలకొంది. బుధవారం సాయంత్రం ఎటువంటి అనుమతులు లేకుండా చీడికాడ సమీపనగల జి కొత్తపల్లి పొలాల్లో ఏర్పాటు చేసిన క్రసర్ కు ఐచర్ వ్యానులో పంచదార బస్తాలు అధికంగా రావడం వాటిని అన్లోడ్ చేసే సమయంలో పాత్రికేయులు చూసి పోలీసులకు రెవెన్యూ అధికారులకు తెలపడం తీరా రెవెన్యూ అధికారి ఆదేశాలతో పోలీసులు ఆ వాహనాన్ని స్టేషన్కు తరలించారు. తీరా గురువారం పంచదార తరలించేవారు బిల్లులు చూపించారని విడిచిపెట్టారు. ఇదే విషయమై తహసిల్దార్ వద్ద ప్రస్తావించగా అది ఫుడ్ ఇన్స్పెక్టర్ కి సంబంధించిన విషయం మీరు ఫుడ్ ఇన్స్పెక్టర్ కి తెలియజేయలని తెలిపారు. ఇదే విషయాన్ని అనకాపల్లి ఫుడ్ ఇన్స్పెక్టర్ రవికుమార్ వద్ద ప్రస్తావించగా మాకు తెలిపారు కదా మేము వచ్చే శాంపిల్స్ తీసి ల్యాబ్ కు పంపుతాము నివేదిక వచ్చిన అనంతరం అవసరమైతే కేసు నమోదు చేస్తాం అని చెబుతున్నారు. కసర్ల ముసుగులో రసాయనాలతో తయారు చేసే బెల్లాన్ని ఏ అధికారి పట్టించుకోకపోవడంతో యజమానులు అడ్డు అదుపు లేకుండా ఇష్టానుసారం బెల్లాన్ని తయారుచేసి మార్కెట్ కు తరలించి దర్జాగా విక్రయిస్తున్నారంటే వీరికి అధికారులు ప్రజాప్రతినిధులు ఏ విధంగా సహకరిస్తున్నారు ఇట్టే అర్థమవుతుంది.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



# కొన్ని నెలలు మాత్రమే విద్యుత్ ట్రూ అప్ చార్జీలు ఉండవచ్చు

**- రానున్న రోజుల్లో ట్రూ డౌన్ చార్జీలకు అవకాశం**

**- విద్యుత్ డి ఈ ఈ త్రినాధ రావు**

**నర్సీపట్నం రూరల్, జనవరి 8, ( మనసులో మాట) :** ట్రూ అప్ చార్జీల మోతతో విద్యుత్ వినియోగదారులు గగ్గోలు పెడుతున్న నేపథ్యంలో నర్సీపట్నం విద్యుత్ డివిజన్ కార్యాలయం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే త్రినాధ రావు గురువారం వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏపీ ఈ ఆర్ సి సంస్థ సర్వాధికారాలు ఉన్న సంస్థ అని, సెక్షన్ 65 ప్రకారం ట్రూ అప్ చార్జీలు ఆ సంస్థ నిర్ణయిస్తుందని తెలిపారు. ప్రస్తుతం ప్రజలపై వేస్తున్న ట్రూ అప్ చార్జీలు 2022- 23, 2023-24 సంవత్సరాలకు సంబంధించినవన్నారు. 2024-25కు సంబంధించిన ట్రూ అప్ చార్జీలు ముఖ్యమంత్రి పూర్తిగా రద్దు చేశారన్నారు. డిస్కం లు 12,632 కోట్ల సబ్సిడీ అడిగారని, 4,932 కోట్లు మన జిల్లాకు ప్రభుత్వం సబ్సిడీగా అందించిందని, రాష్ట్రవ్యాప్తంగా 12,632 కోట్లు ప్రభుత్వం భరించి, కొత్త ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించిందన్నారు. ఉత్పత్తి వినియోగం మధ్య తేడాలే ట్రూ అప్ చార్జీలుగా పడుతాయన్నారు. అయితే ఇప్పటివరకు ట్రూ ఆఫ్ చార్జీలు వసూలు చేస్తున్నారని , ఇవి మరో కొన్ని నెలలు మాత్రమే వసూలు చేసే అవకాశం ఉందన్నారు. రానున్న రోజుల్లో ట్రూ డౌన్ చార్జీలు అమల్లోకి వచ్చే అవకాశం ఉందని, విద్యుత్ వినియోగదారులకు ఇది శుభవార్త అని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ త్రినాధరావు తెలిపారు.

### నేడు మునగపాక మండల

# టిడిపి సమావేశం

**మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్**



**మునగపాక, జనవరి 8 , మనసులో మాట..** మునగపాక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 10 గంటల నుంచి 11 గంటల వరకు గ్రీవియన్సీ 11 గంటల నుంచి 12:30 వరకు మండల సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పప్పల చలపతిరావు రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు, ఎక్స్ జడ్పీ చైర్మన్ శ్రీ లాలం భవాని భాస్కర్, నియోజకవర్గ పరిశీలకులు శ్రీ బొండ జగన్ విచ్చేస్తున్నారు. కావున రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ హాజరు కావలసిందిగా పెంటకోట విజయ్ కోరారు.

# ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా...

**సిలేరు జెన్కో ఎఫెక్టెడ్ గ్రామాల పరిశీలించిన ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజా**



పాడేరు, జనవరి 8 ( మనసులో మాట) : అల్లూరి జిల్లా,జీకే వీధి మండలం సీలేరులో జెన్కో ఎఫెక్టెడ్ గ్రామాలు పరిశీలించిన ఇన్చార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ.ఈ పర్యటనలోభాగంగా సీలేరు జెన్కో ప్రాజెక్టు వల్ల ప్రభావితమైన గ్రామాల్లో జాయింట్ కలెక్టర్ స్వయంగా పర్యటించి, అక్కడి పరిస్థితులను సమీక్షించి ప్రజలతో ముఖాముఖి గ్రామస్థులతో నేరుగా మాట్లాడి, ప్రాజెక్టు వల్ల వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీటి వల్ల నష్టపోయే ప్రభుత్వ ఆదుకుంటుందన్నారు.జెన్కో వల్ల నష్టపోయిన లేదా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆమె తెలిపారు. పునరావాసం మరియు సహాయం, ప్రభావిత గ్రామస్తులకు నియమ నిబంధనల ప్రకారం అందాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ పర్యటన వల్ల స్థానిక ప్రజల్లో ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికారులు తదుపరి చర్యలుగా నష్టపరిహారం లేదా పునరావాస పనులను వేగవంతం చేసే చర్యలు చేపడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెన్కో అధికారులు,మండల తాసిల్దార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యా శాఖలో గుబులు

**గొలుగొండలో 'రోడ్డెక్కిన ఉపాధ్యాయులు' కథనంపై విద్యాశాఖ చర్యలుకు అదేశం**

**గొలుగొండ, జనవరి 8,(మనసులో మాట):** ఉపాధ్యాయులు,సీఆర్పి నుకరాజు ఘర్షణ పడిన సంఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయుల పై క్రమశిక్షణ చర్యలకు సిద్ధమయ్యారు.పాఠశాలలో పిల్లలకు పాఠాలు చెప్పే సమయంలో నర్సీపట్నం నుంచి వచ్చి గొలుగొండ లో రోడ్డు పై ఘర్షణకు దిగిన ఉపాధ్యాయు సంఘం, పీ ఆర్ టి యు నాయకులు,గోపీనాథ్,కురస వెంకట రమణ పై చర్యలకు సిద్ధమయ్యారు విద్యాశాఖ అధికారులు.గొలుగొండ మండలంలో జనవరి 6న చోటుచేసుకున్న "రోడ్డెక్కిన ఉపాధ్యాయులు" ఘటనపై విద్యాశాఖ అధికారులు స్పందించారు... పీ ఆర్ టీ యు నాయకులు,సభ్యుల ప్రవర్తనపై స్థానిక ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో గొలుగొండ మండల విద్యాశాఖ అధికారిసత్యనారాయణ చర్యలు చేపట్టారు.ఈ ఘటనకు సంబంధించి ఉపాధ్యాయులునల్లబెల్లి చిట్టితల్లి, ఏ. రమణమూర్తి, గండేపల్లి శ్రీరామమూర్తి, జి. దాసు, కె. బాలకృష్ణ, శ్రీపాద లక్ష్మీ నరసింహంమరియు సీఆర్ పి, పి. నూకరాజు నుండి వివరణలు కోరుతూ షోకాజ్ నోటీసులు,మెమోలు జారీ చేసినట్లు తెలిపారు.సంబంధిత ఉపాధ్యాయులు వివరణలు సమర్పించిన అనంతరం, వాటిపై నివేదికలు జిల్లా ఉన్నతాధికారులకు పంపించి, అవసరమైతే తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని గొలుగొండ ఎం ఇ ఓ స్పష్టం చేశారు.చర్యలు ఏ విధంగా ఉంటాయోనని ఉపాధ్యాయ వర్గాల్లో చర్చ జరుగు తొంది.

# పెదబయలు కేజీబీవీ బాలికల జూనియర్ కాలేజ్ & స్కూల్లో సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ..




**పెదబయలు జనవరి 08 మనసులో మాట:** అల్లూరి సీతారామరాజు జిల్లా, పెదబయలు మండలంలోని కేజీబీవీ బాలికల జూనియర్ కాలేజ్ మరియు స్కూల్లో ఈరోజు సుమారు 300 మంది విద్యార్థినులకు ఆత్మరక్షణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పెదబయలు ఎస్సై టి. వెంకటేష్ ఆధ్వర్యంలో, రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ జిల్లా ఇన్చార్జ్ రాజేష్ సహకారంతో ఈ సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ అందించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు నేర్పించారు. అనుకోని పరిస్థితుల్లో లేదా వివిధ రకాల ఆత్మరక్షణ పద్ధతులను ప్రాక్టికల్గా ఎవరిదైనా దాడి ఎదురైతే తమను తాము ఎలా రక్షించుకోవాలో స్పష్టంగా వివరించారు. స్థానిక ఎస్సై టీ. వెంకటేష్ మాట్లాడుతూ.ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలి. ఇలాంటి సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణలు వారి భద్రతకు ఎంతో ఉపయోగపడతాయి. అవసరమైన సందర్భాల్లో ఇవి ప్రాణ రక్షణకూ దోహదపడతాయి అని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ ఓ.సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**ముంచంగిపుట్టులో 53 యూనిట్ల రక్త సేకరణ**

**పాడేరు రూరల్ (ముంచంగిపుట్టు), జనవరి 8(మనసులో మాట)..** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో రక్తదాన శిబిరాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో గురువారం ముంచంగిపుట్టు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారుల సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి మండలంలోని వివిధ శాఖల ఉద్యోగులు స్వచ్ఛందంగా హాజరై రక్తదానం చేశారు.మండల అధికారులు కే. ధర్మారావు (ఎంపీడీవో), ఎం.బి. అప్పారావు (ఎంఆర్వో), శ్రావణ్ కుమార్ (సీఆర్పీఎఫ్ ఎస్ఐ), ఏటిడబ్ల్యుజే జగత్ రాయ్ నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ గంగరాజు, కోశాధికారి సూర్యారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం, సంజీవ్, ప్రసాద్ నాయకుడు, లోహితస్, మణి, డాక్టర్ రాఘవేంద్ర తదితరులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు, ప్రజలు అవగాహన పెంచుకునిఎ రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఒకరి రక్తదానం వల్ల ఒక ప్రాణం నిలబడుతుందని, రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తారని అన్నారు. ఉద్యోగులు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 53 యూనిట్ల రక్తం సేకరించబడింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

### అక్రమంగా ఆవులను తరలిస్తున్న

# వాహనం స్వాధీనం... కేసు నమోదు



**ఎస్.రాయవరం, జనవరి 8,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం అడ్డురోడ్డు జంక్షన్ వద్ద గురువారం అక్రమంగా గోవులును తరలిస్తున్న బోలోరో వాహనం ను పట్టుకుని కేసునమోదు చేసినట్లు సి ఐ రామకృష్ణ తెలిపారు. ముందుగా అందిన సమాచారంమేరకు అడ్డురోడ్డు జాతీయ రహదారీపై వాహనాలు తనిఖీ చేస్తుండగాఎనిమిది ఆవులను తరలిస్తున్న వాహనంను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పాడేరు నుండి రాజమండ్రి ఆవులను తరలిస్తున్నారని, ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సి ఐ తెలిపారు.

# ఘనంగా జనసేన పార్టీ నేత వెన్నెల నరసింహారావు జన్మదిన వేడుకలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల**



పరవాడ జనవరి 8: (మనసులో మాట) జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు వెన్నెల నరసింహారావు జన్మదిన వేడుకలు బుధవారం ఫార్మాసిటీ ప్రాంతంలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా జరిగాయి. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని నరసింహారావు చేత జన్మదిన కేకు కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. సాలువ సత్కరించి మిఠాయిలు తినిపించి ఆశీర్వదించారు. అదే విధంగా రియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు జనసేన పార్టీ నేతకు జ్ఞాపికను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేరువేరు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఉమ్మడి కూటమి నాయకులు సిరిపురపు అప్పలనాయుడు, బుగిడి రామ గోవిందరావు, బొద్దపు శ్రీను కాసులు,వర్రీ పరదేశి నాయుడు, సుందర్పు శ్రీను, మోటూరు సన్యాసినాయుడు, పావని, జ్యోతి, జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు ఎండి రాజు, సిహెచ్ లోకేష్, పి శ్రీను, ఆర్ గోపి, ప్రేమ్, రాధాకృష్ణ, సోమేశ్ ,నాగేశ్వరరావు, సుధాకర్, వివిధ గ్రామాలకు చెందిన కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైజాగ్ ఫార్మా ఎక్స్పో ను ప్రారంభించిన శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు

పరవాడ జనవరి 08,( మనసులో మాట) అనకాపల్లి జిల్లా పరవాడ మండలం జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ క్రీడా మైదానంలో నిర్వహించిన వైజాగ్ ఫార్మా ఎక్స్పో ను ప్రారంభించి ఫార్మా ల్యాబ్ ఎక్స్పోలో పరవాడ మండలం ఫార్మసిటీ, అచ్యుతాపురం, పైడి భీమవరం, నక్కపల్లి ప్రాంతాల నుండి ప్రముఖ ఫార్మ కంపెనీ ప్రతినిధులు ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి అదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గ శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు ఫార్మా పరిశ్రమల నిర్వహణలో కొత్త టెక్నాలజీ ద్వారా ప్రమాదాలు నివారించవచ్చు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పరిశ్రమల నిర్వహణలో కొత్త టెక్నాలజీల ద్వారా నిర్వహణ పెంచడం మరియు ప్రమాదాల నివారణ చేయడం శుభ పరిణామం అని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు. రాంకీ ఫార్మసిటీ క్రీడా మైదానంలో మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న




వైజాగ్ ఫార్మా ల్యాబ్ ఎక్స్పో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక విధానంలో కొత్త కొత్త మార్పులు తెచ్చి, రాష్ట్రంలో పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. మూడు రోజులు ఈ ఫార్మా ల్యాబ్ ఎక్స్పోలో రాష్ట్రంలోని అన్ని ఫార్మా కంపెనీల ప్రతినిధులు, ఎగ్జిబిటర్లు పాల్గొనడమే కాకుండా విద్యార్థులకు కూడా వీటిపై అవగాహన పెంచడం సంతోషమన్నారు. ముందుగానే ఫార్మా పరిశ్రమలు స్థానిక యువతకు ఈ ఫార్మా పరిశ్రమల్లో పనిచేయడానికి కావలసిన శిక్షణను ఇచ్చి వారిని తయారు చేయడం మంచిదన్నారు. పరిశ్రమలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అదేవిధంగా పరిశ్రమల యాజమాన్యాలు స్థానిక గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్టాలని కోరారు. ఎప్పుడు, ఏ క్షణంలోనైనా ఫార్మా యాజమాన్యాలకు ఏ అవసరం వచ్చిన తాను అందుబాటులో ఉంటానని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లారస్ ఫార్మా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ నరసింహారావు ,జవహర్లాల్ నెహ్రూ ఫార్మా కంపెనీలు మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సూర్య ప్రకాష్ ,ప్రధాన కార్యదర్శి జెట్టి సుబ్బారావు , ప్రోగ్రాం ఆర్గనైజింగ్ ఆఫీసర్ అజిత్ కుమార్ సురేష్ సుక్లా , రక్షిత్ ఫార్మా జనరల్ మేనేజర్ దొరబాబు ,శివరాం మొదలగు పరవాడ మండలం ఉమ్మడి ఎం డి ఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు ఫార్మా కంపెనీ యజమానులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దక్షిణాది రాష్ట్రాలకు పొంచి ఉన్న

# 'వాయు'గండం

## ఏపీలోని నాలుగు జిల్లాలపై ప్రభావం



**కాకినాడ మనసులో మాట జనవరి 9..** దక్షిణాది రాష్ట్రాలకు వాయుగుండం ముప్పు పొంచి ఉంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో భూమధ్యరేఖ సమీపంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం బుధవారం నాటికి వాయుగుండంగా బలపడినట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ప్రస్తుతం ఈ వాయుగుండం శ్రీలంకలోని పొట్టువిల్‌కు 570 కిలోమీటర్లు, బట్టికోలోవాకు 620 కిలోమీటర్లు, తమిళనాడులోని కరైకల్‌కు 990 కిలోమీటర్లు, చెన్నైకి 1,140 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ వాయుగుండం గురువారం నాటికి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. అనంతరం వచ్చే 48 గంటల్లో ఇది పశ్చిమవాయవ్య దిశగా కదిలే సూచనలు ఉన్నాయని పేర్కొంది. దీని ప్రభావంతో శుక్రవారం నుంచి ఆదివారం వరకు శ్రీలంకతో పాటు తమిళనాడు రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాయుగుండం ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పైనా కనిపించనుంది. ముఖ్యంగా శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో శని, ఆదివారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం లేని ప్రయాణాలను నివారించాలని అధికారులు సూచించారు. ఇదే సమయంలో వాయుగుండం ప్రభావం నేపథ్యంలో విశాఖపట్నం, మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణపట్నం, గంగవరం, కాకినాడ పోర్టులకు తుపాను హెచ్చరికల కేంద్రం ఒకటో నంబరు హెచ్చరికలు జారీ చేసింది. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



## నేడు బ్లో ఔట్ సంఘటనపై సీఎం చంద్రబాబు

# ఏరియల్ సర్వే

అమలాపురం (మనసులోమాట) జనవరి 9కోనసీమ జిల్లా మలికి పురం మండలం ఇరుసుమండలో గ్యాస్ లీకేజీ ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. నేడు మండపేటలో రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాల పంపిణీలో పాల్గొనబోతున్న సీఎం చంద్రబాబు నాయుడు ముందుగా కోనసీమ బ్లో ఔట్ ప్రాంతాన్ని సందర్శించి ఏరియల్ సర్వే చేస్తామని ప్రకటించినట్లుఎంపీ హరీశ్ బాలయోగి తెలిపారు.పోలవరం పర్యటన ముగించుకుని ఢిల్లీ వెళుతున్న సీఎం చంద్రబాబుని మధురపూడి విమానాశ్రయంలో ఎంపీ హరీశ్ బాలయోగి కలిశారు. ప్రమాద ఘటనకు సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఈనేపథ్యంలోపూర్తి వివరాలు తెలుసుకున్న చంద్రబాబు బాధితులకు అండగా ప్రభుత్వం ఉంటుందని హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్య పడొద్దని ఏరియల్ సర్వేతో నష్టాన్ని అంఛనా వేసి అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని చంద్రబాబు చెప్పారు.

## రాష్ట్రంలో అశాంతి నెలకొల్పడానికి జగన్ చేస్తున్న ప్రయత్నాలను

# ఖండించాలి

## - గన్ని కృష్ణ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 8:** అధికారంలో వుండగా అడ్డగోలు ప్రజావ్యతిరేక పరిపాలన చేసి ప్రజాగ్రహాన్ని కూడగట్టుకుని ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయి కేవలం పదకొండు సీట్లకే పరిమితమైన వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నిరాశా నిస్పృహలతో రాష్ట్రంలో అశాంతిని రేపడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ ఖండించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. జగన్ రెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా రప్పా రప్పా అంటూ పబ్లిక్ గా మేకపోతులను బలిచ్చి ప్రజలని భయభ్రాంతులను చేసిన తన అరాచక కార్యకర్తలను పిలిపించుకుని వాళ్లను మరింతగా ప్రోత్సహించే దిగజారుడు చర్యలకు ప్రతిపక్ష పార్టీ అధినేత పాల్పడటం సిగ్గుచేటన్నారు. అంతే కాకుండా హిందువులకు పరమపవిత్రమైన ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి సన్నిధి తిరుమలలో ఖాళీ మద్యం సీసాలను పడేసి తిరుమల ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా తన వార్తా పత్రికలో అసత్యాలను ప్రచారం చేయడంతో తన హిందూ వ్యతిరేకతను బయటపెట్టడమే కాకుండా ఏదో విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయాలన్న వైసీపీ దుర్మార్గాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. ఈ దైవ ద్రోహానికి పాల్పడ్డ దుర్మార్గులను వాళ్ల వెనుకవున్న దౌర్భాగ్య నాయకులను కఠినంగా శిక్షించాలని గన్ని కృష్ణ డిమాండు చేశారు.

## సంక్రాంతి సంబరాలకు

# సర్వం సిద్ధం



- పిఠాపురం వేదికగా మూడు రోజులపాటు 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు'
- పీఠికాపుర సంక్రాంతి ఉత్సవాలను ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- నియోజకవర్గంలో సుమారు రూ.212 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

పిఠాపురం, (మనసులో మాట) జనవరి 8: ఉప ముఖ్యమంత్రి శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే ప్రతిష్టాత్మకంగా సంక్రాంతి సంబరాలు ఈరోజు నుండి ఘనంగా ప్రారంభం అవునన్నాయి. స్థానిక ఆర్‌ఆర్బీ హెచ్ ఆర్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించే సంక్రాంతి వేడుకలకు 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాల ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుక్రవారం ఉదయం పీఠికాపుర సంక్రాంతి మహోత్సవం పేరిట నిర్వహించనున్న ముందస్తు సంక్రాంతి సంబరాలను ఆర్‌ఆర్‌బీహెచ్‌ఆర్ కళాశాల మైదానంలో ప్రారంభిస్తారు. అనంతరం నియోజకవర్గ పరిధిలో చేపట్టనున్న రూ.186 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు,రూ.26 కోట్లతో పూర్తి చేసిన పలు పనుల ప్రారంభోత్సవాలు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేయనున్నారు.అనంతరం సంక్రాంతి మహోత్సవంలో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాళ్లను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తిలకిస్తారు. సాయంత్రం పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల ముంపునకు గురైన ఇందిరానగర్ కాలనీ, రైల్వే స్టేషన్ సమీపంలోని మోహన్‌నగర్‌లను డిప్యూటీ సీఎం సందర్శిస్తారు. శనివారం ఉదయం గొల్లప్రోలు ప్రాంతంలోని ఇళ్ల స్థలాలను పరిశీలించిన అనంతరం కాకినాడలోని జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకుని శాంతి భద్రతలపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. కాకినాడలోని రంగరాయ మెడికల్ కళాశాలకు చేరుకుని రూ.10.11 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. సంక్రాంతి మహోత్సవాలు పిఠాపురంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలు భారీ స్థాయిలో జరగనున్నాయి. మొదటి రోజు సంక్రాంతి పేరు చెప్పగానే గుర్తుకు వచ్చే హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, జానపదగీతాలాపనలు, వీర నాట్యాలు, ఉరుముల నృత్యాలు, తప్పెట గుళ్లు, గరగు నృత్యాలు, లంబాడ నృత్యం, డప్పులు, గిరిజన సంప్రదాయ నృత్యరీతి థింసా, కూచిపూడి, భరతనాట్యం తదితర శాస్త్రీయ నాట్య ప్రదర్శనలు, కోలాటాలు ఏర్పాటు చేశారు. రెండో రోజు జనవరి 10వ తేదీన కేరళ సంప్రదాయ మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శనలు ఉంటాయి. చివరి రోజు జనవరి 11న గ్రామీణ జానపదుల పాటలు, సినీ మ్యూజికల్ నైట్ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు. జిల్లా నలుమూలల నుండి ప్రజలంతా ఈ ఉత్సవాలకు విచ్చేసి సంక్రాంతి వేడుకలను జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.




# విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట

## ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్-ఎస్ కేవీటీలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన

## -రూ. 5 కోట్లు మంజూరు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 8:** విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఎస్కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ. 5 కోట్లతో చేపట్టనున్న 12 నూతన తరగతి గదుల నిర్మాణానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి కూడా ఈ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు సామాన్య విద్యార్థుల ఉన్నతికి దోహదపడతాయన్నారు. ఈ నూతన తరగతి గదులు విద్యార్థుల చదువుకు అనుకూల వాతావరణాన్ని కల్పించడమే కాకుండా, వారి కలలకు బలమైన పునాదిగా నిలుస్తాయన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువులో ముందుకు సాగాలని, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను, విద్యా వ్యవస్థ పట్ల ప్రభుత్వానికి అంకిత భావాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఎప్పటినుంచో పెండింగ్ ఉన్న రూ.13 లక్షలు, అధ్యాపకుల జీత భత్యాలను కూడా వెంటనే చెల్లించాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఉన్నత అధికారులను, ట్రస్టు బోర్డ్ వారికి సూచించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ నూతన విద్యా విధానం ద్వారా విద్యలో మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. విద్యపై పెట్టుబడి పెట్టడం అంటే సమాజ భవిష్యత్తుపై పెట్టుబడి పెట్టడమే అని అన్నారు. నాణ్యమైన విద్యే దేశ అభివృద్ధికి అసలైన ఇంధనం అన్నారు. అధ్యాపకులు విద్యార్థుల్లో విలువలు, సామాజిక బాధ్యత పెంపొందించేలా బోధన చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఎంపీ దగ్గుపాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ మహిళలు, పేద, గ్రామీణ నేపథ్య విద్యార్థులకు ప్రభుత్వ కళాశాలలే పెద్ద ఆధారం అన్నారు. మౌలిక వసతులు, నాణ్యమైన బోధన, సమాన అవకాశాలు కలిసినప్పుడే విద్యా వ్యవస్థ బలపడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీవీ తిరుపణ్యం, జీ శరత్, డాక్టర్ డీవీ రమణమూర్తి, డాక్టర్ వై స్వర్ణ శ్రీ, డాక్టర్ పీవీబీ సంజీవరావు, బీహెచ్వీవీ మూర్తి, అధ్యాపక బృందం, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## రాజమండ్రి ప్రెస్ క్లబ్ కు వెంటనే

# ఎన్నికలు నిర్వహించాలి

- డిమాండ్ల సాధన కోసం రిలే నిరాహార దీక్షలకు ఉపక్రమించిన జేఏసీ
- సంఘీభావం తెలిపిన పలువురు ప్రముఖులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 8:** మొత్తంపై తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాజమహేంద్రవరం నగర పాత్రికేయులు సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. రోడ్డెక్కి గొంతెత్తితే కానీ అధికారులు స్పందించరు..పాలకులలో కదలిక రాదని గ్రహించిన వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ ఆధ్వర్యంలో గురువారం 'రిలే దీక్ష'లకు శ్రీకారం చుట్టారు. స్థానిక దేవీ చౌక్ సమీపంలో గల గణేష్ చౌక్ ఎదురుగా ఉన్న ప్రెస్ క్లబ్ ముఖ ద్వారం ఎదుట ఈ ఆందోళనా కార్యక్రమాన్ని శాంతియుతంగా న్యాయబద్ధంగా చేపట్టారు. తొలి రోజు స్థానిక 32వ వార్డు మాజీ కార్పొరేటర్ ద్వారా పార్వతీ సుందరి జేఏసీ ఆందోళనకు పూర్తి మద్దతు తెలిపారు. దీక్షా శిబిరంలో కూర్చున్న జర్నలిస్టులకు పూలదండలు వేసి..పాత్రికేయుల డిమాండ్లు సఫలీకృతం కావాలని ఆకాంక్షించారు. పాత్రికేయుల రిలే దీక్షలకు అధికార్లు సత్వరమే స్పందించి న్యాయం చేయాలన్నారు.

**ఇది పూర్తిగా ద్రోహమే..**

2018లో ఎటువంటి సభ్యత్వాలు నమోదు చెయ్యకుండా.. ఎన్నికలు నిర్వహించకుండా.. సహచర జర్నలిస్టులకు తెలియకుండా.. దొడ్డిదారిలో పాలకవర్గం ఏర్పాటు చేసుకుని 7 ఏళ్ల పాటు సాటి జర్నలిస్టులకు అన్యాయం చేశారనే అపవాదు మూటకట్టుకున్నారు. ఇందుకు సాక్ష్యంగా గడచిన ఏడేళ్ల కాలంలో ఆ పాలకవర్గం పాలనలో స్వలాభం కోసం ఆర్థిక వనరులు దారి మళ్లించారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ప్రెస్ క్లబ్ కింద ఉన్న నాలుగు షాపులు నెలవారీ అద్దెలు ఏమయ్యాయి. ప్రజా ప్రతినిధులు జర్నలిస్టుల సంక్షేమం కోసం ఇచ్చిన నిధులు ఏమయ్యాయి. ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీ నాయకులు మొదలగువారు ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ప్రెస్ మీట్స్ నుండి వచ్చే నిర్వహణా ఖర్చులు ఏమయ్యాయో సర్వసభ్య సమావేశం నిర్వహించి ప్రతి జర్నలిస్టుకి తెలిసే విధంగా చేయాలి. కానీ ఈ ఏడేళ్ల కాలంలో ఎటువంటి సర్వసభ్య సమావేశం నిర్వహించకుండా ఆదాయం చూపించకుండా జర్నలిస్టులను మోసం చేస్తూ ఏకపక్ష ధోరణిలో పాలకవర్గం వ్యవహరిస్తున్న తీరుకు నిదర్శనంగా కొందరు పాత్రికేయులు జేఏసీగా ఏర్పడి ఈ రిలే నిరాహార దీక్షలకు సిద్ధపడ్డారు.

**జేఏసీ ప్రధాన డిమాండ్లు..**

'ది రాజమండ్రి ప్రెస్ క్లబ్' పరిధిలో పనిచేస్తున్న అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు సభ్యత్వం కల్పించి ప్రెస్ క్లబ్ ఎన్నికలను ప్రభుత్వం యంత్రాంగం చేపట్టాలని, ఏడేళ్ల నుండి ఆర్థిక వ్యవహారాలపై విచారణ చేపట్టాలని వారు డిమాండు చేస్తున్నారు. అలాగే గత ఏడేళ్ళుగా ఎన్నికలు జరపకుండా..ప్రెస్ క్లబ్ ను తమ అడ్డాగా మార్చుకుని అనేక అక్రమాలకు, అవినీతికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. బైలా ప్రకారం ఏటా ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా జేఏసీ డిమాండు చేసింది. ఎన్నికలు నిర్వహించే వరకూ ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో ప్రెస్ క్లబ్ కార్యకలాపాలు కొనసాగాలని, జిల్లా కలెక్టర్ తగిన నిర్ణయం తీసుకునే వరకూ ప్రెస్ క్లబ్ ను సీజ్ చేసి, పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని జేఏసీ ఈ సందర్భంగా డిమాండు చేసింది. పాలకవర్గమే లేనప్పుడు ప్రెస్ క్లబ్ సభ్యులను తొలగించే అధికారం ఎవరికుందని సూటిగా ప్రశ్నిస్తోంది. ఏ అధికారంతో, ఏ కుట్రతో, ఏ దుర్బుద్ధితో సభ్యులను తొలగించారని ప్రశ్నించారు.

**మద్దతు తెలిపిన ప్రముఖులు..**

ఈ రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ సందర్శించి జర్నలిస్టుల జేఏసీకి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అలాగే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డి సంఘీభావం తెలిపారు. ఉద్యమానికైనా, సయోధ్యకైనా తాను సిద్ధమే అన్నారు. జర్నలిస్టుల ఆందోళనకు అర్థం ఉందన్నారు. జాతీయ బీసీ సంక్షేమ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు లద్దిక మల్లేష్, రిపబ్లికన్ పార్టీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనాల లాజర్, కాపునాడు జిల్లా అధ్యక్షుడు గుదే రఘు నరేష్, మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు, హెల్పింగ్ హ్యాండ్స్ కావూరి విజయలక్ష్మి, ప్రెస్ క్లబ్ మాజీ కార్యదర్శి నామాబత్తుల రాంబాబు మద్దతు తెలిపారు. కాగా తొలి రోజు గురువారం రిలే దీక్షలో జేఏసీ చైర్మన్ చేబోలు రాజు, కన్వీనర్ డీఏ లింకన్, వైస్ చైర్మన్ ఎం సోమరాజు, పీ రామమూర్తి, వీ రవికుమార్, డీ విశాలాక్షి, పీ వెంకటేష్, ఎస్ఎస్ రాఘవేంద్ర, ఎన్ సాయిరామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ మెంబర్ రాఘవేంద్రరావు, రమేష్, గిరీష్, సాయిరాం, పీ మహేష్, నాగరాజు, యాకోబు, మై టీవీ సాయి, వీరబాబు, నజీర్, యార్లగడ్డ నరేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొని సహాయ సహకారాలు అందించారు.



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# మీడియాపై ఆంక్షల 'సంక్రాంతి'!



- పిఠాపురం వేడుకల్లో కెమెరాలకు నో ఎంట్రీ.. ఇది పత్రికా స్వేచ్ఛను హరించడమేనా?
- జిల్లా సమాచార శాఖ ఆంక్షలపై జర్నలిస్టుల ఆగ్రహం సంప్రదాయ వేడుకల ప్రచారానికి అడ్డుకట్ట వేస్తున్న వైనం

**పిఠాపురం (మనసులో మాట) జనవరి 8:** పిఠాపురంలో నేటి నుండి నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలకు రంగం సిద్ధమైంది. అయితే, ఈ వేడుకల కవరేజీ విషయంలో జిల్లా సమాచార శాఖ జారీ చేసిన తాజా నిబంధనలు చర్చనీయాంశంగా మారాయి. వేడుకల కవరేజీకి వచ్చే మీడియా ప్రతినిధులు కెమెరాలు, వీడియో కెమెరాలు తీసుకురాకూడదంటూ ఆంక్షలు విధించడం చర్చనీయాంశంగా మారింది.

**నిబంధనల వెనుక అంతర్యమేమిటి ?**

ప్రభుత్వ కార్యక్రమాలు లేదా సంప్రదాయ వేడుకలు జరిగినప్పుడు వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుంది. కానీ, పిఠాపురం వేడుకల్లో కెమెరాలను అనుమతించకపోవడం అంటే వార్తా సేకరణను అడ్డుకోవడమేనని స్థానిక జర్నలిస్టులు




మండిపడుతున్నారు. విజువల్ మీడియా యుగంలో కెమెరాలు లేకుండా వేడుకలను ఎలా కవర్ చేయాలని వారు ప్రశ్నిస్తున్నారు.

**స్వేచ్ఛను హరిస్తున్నారా?**

సమాచార శాఖ తీరు పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పత్రికా స్వేచ్ఛను గౌరవించాల్సిన విభాగమే, ఈ విధంగా ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్య విలువలకే విఘాతమని మీడియా సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. సమాచార శాఖ ద్వారా ఇచ్చే ఫోటోలు వీడియోలు మాత్రమే ప్రచురించాలనడం విడ్డూరంగా ఉందంటూ పలువురు జర్నలిస్టులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఫోటోలు, వీడియోలు లేకుండా సంక్రాంతి వైభవాన్ని ప్రజలకు ఎలా చూపించగలమని, ఇది పరోక్షంగా మీడియా గొంతు నొక్కడమేనని జర్నలిస్టులు వాదిస్తున్నారు.

కేవలం అధికారిక సమాచారాన్ని మాత్రమే ప్రసారం చేయాలనే ఉద్దేశంతోనే ఈ ఆంక్షలు విధించారా? లేక మరేదైనా కారణం ఉందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి, మీడియా స్వేచ్ఛగా పనిచేసేలా ఆంక్షలను సడలించాలని కోరుతున్నారు.

# నగరంలో ముందస్తు సంక్రాంతి శోభ

- గత వారం రోజులుగా అన్ని డివిజన్లలో రంగవల్లుల పోటీలు
- ప్రతీ డివిజన్లో వేసిన రంగవల్లులను తిలకించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 8:**గత ఏడు రోజులుగా నగరంలో నిర్వహిస్తున్న రంగవల్లుల పోటీలతో నగరంలో పది రోజులు ముందుగానే సంక్రాంతి శోభ సంతరించుకుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భవానీ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి ముగ్గుల పోటీలు 7వ రోజు గురువారంతో ఉత్సాహంగా ముగిశాయి. స్థానిక 3, 4, 5, 6, 7, 8 డివిజన్లలో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలకు అధిక సంఖ్యలో మహిళలు వచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయా డివిజన్లలోని ముగ్గులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తిలకించి, పోటీలలో పాల్గొన్న మహిళలను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ నగరం సంక్రాంతి ఉత్సవాలతో కళకళలాడుతోందన్నారు. వివిధ ప్రాంతాల నుంచి పాల్గొన్న మహిళలు సృజనాత్మకతను ప్రదర్శిస్తూ రంగురంగుల ముగ్గులతో వేడుకలకు మరింత అందం చేకూర్చారన్నారు. సంక్రాంతి పండుగ మన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని అన్నారు. ఇలాంటి పోటీలు సాంప్రదాయ కళలను ప్రోత్సహిస్తాయి అన్నారు. వచ్చే ఏడాది నుంచి మరింత వైభవంగా ముగ్గుల ఉత్సవాన్ని నిర్వహించేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఈ సంవత్సరం బహుమతులను మరింత ఆకర్షణీయంగా ఇవ్వడం జరుగుతోందన్నారు. మొదటి బహుమతి డబుల్ కాట్ మంచం (పరుపు, దిండ్లుతో కలిపి), రెండవ బహుమతి త్రీ సీటర్ సోఫా సెట్, మూడవ బహుమతి వార్డ్ రోబ్ (బట్టల బీరువా), 4వ బహుమతి డ్రెస్సింగ్ టేబుల్, 5వ బహుమతిగా రెండు చెయిర్లు ఇస్తున్నట్టు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రకటించారు. నగరంలోని 42 డివిజన్లలో ఎంపిక చేసిన విజేతలకు బహుమతులను జనవరి 10న పుష్కర్ ఘాట్లో సంక్రాంతి సంబరాల నడుమ ఘనంగా అందజేస్తామన్నారు. నగర అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలతో పనులు జరుగుతున్నాయని, బ్లేడ్, గంజాయిపై కఠిన చర్యలు తీసుకుని నియంత్రించినట్లు తెలిపారు. ప్రజల భద్రత తమ బాధ్యతగా తీసుకున్నామని, అవసరమైతే రౌడీ షీట్లు కూడా ఓపెన్ చేస్తున్నామని చెప్పారు. నగరంలో మహిళల రక్షణార్థం ప్రారంభించిన 'మీ భద్రత మా బాధ్యత', 'మహిళ రక్షక్' కార్యక్రమం రాష్ట్రంలో ప్రత్యేకమైనదని, ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు స్పందించి రక్షణ కల్పిస్తారని వివరించారు. నగరంలోని ప్రతి డివిజన్లో విద్యుత్తు సమస్యలతో పాటు స్థానికంగా ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు. పార్కులను అందంగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కాగా ఆయా డివిజన్లలో సంక్రాంతి సంబరాలు అంబరానంటాయి. కోడి పందాలు, గొబ్బెమ్మలు, హరిదాసులు, భోగి మంటలతో సంక్రాంతి శోభను ముందే తీసుకువచ్చారు. ఆయా కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## జిల్లా ప్రధాన కార్యదర్శి కాశి నవీన్‌కు మంత్రి నారా లోకేష్ దిశా నిర్దేశం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 8:** తూర్పు గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ– మానవ వనరుల శాఖల మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ కార్యకలాపాలపై విస్తృతంగా చర్చించారు. ఈ భేటీలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ఇన్‌చార్జి మంత్రులతో కలిసి పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని కాశి నవీన్ కుమార్‌కు దిశా నిర్దేశం చేశారు. ప్రతి నియోజకవర్గంలో పార్టీ కార్యాలయాల్లో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ కార్యకర్తల మధ్య ఐక్యతను పెంపొందించాలని, అంతర్గత విభేదాలు, మనస్పర్ధలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో సాధించిన విజయాలను ప్రజలకు విస్తృతంగా వివరించాలని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు నేరుగా ప్రజలకు చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని మంత్రి లోకేష్ తెలిపారు. ముఖ్యంగా గ్రామ స్థాయి నుంచి మండల, నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని, అట్టడుగు స్థాయి కార్యకర్తకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజలతో నిరంతరం అనుసంధానంలో ఉండి వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కార దిశగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా కాశి నవీన్ కుమార్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ సూచనలను అమలు చేస్తూ, జిల్లాలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.

# బ్లో అవుట్ తీవ్రత తగ్గింది

## మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయి



**అమలాపురం (మనసులో మాట) జనవరి 8..** మల్కిపురం మండలం ఇరుసుమండ వద్ద ఓఎన్జిసి చమురు బావి నుండి వెలువడిన అగ్ని మంటలు తీవ్రత ఎట్టకేలకు తగ్గుముఖం పట్టాయి. నాలుగు రోజుల నుండి భావి నుండి భారీగా ఎగసి పడిన అగ్ని జ్వాలలను ఓఎన్జిసి నిపుణులు అదుపు చేశారు .గురువారం నాటికి పెద్ద భోగిమంట మాదిరిగా భావి వద్ద గ్యాస్ మంటలు వస్తున్నాయి, పూర్తిగా రెండు మూడు రోజుల్లో మంటలను కంట్రోల్ చేసే పరిస్థితిలు ఉంటాయని ఓఎన్జిసి నిపుణులు బృందం తెలిపింది. నాలుగు రోజులనుండి కంటిమీద కనుకు లేకుండా గడిపిన స్థానిక గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఇరుసుమండ గుబ్బలపాలెం మా కన్నపాలెం గ్రామ ప్రజలకు సంతోషం పోయి ఓఎన్జిసి విస్ఫోటం వలన ఆందోళన ఏర్పడింది.కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఎస్పీ రాహుల్ మీనా స్థానిక ఎంపీ హరీష్ బాలయోగి వారి చొరవతో ఢిల్లీ నుండి ఓఎన్జిసి నిపుణులను ఓఎన్జీసి బృందాలను రప్పించి మంటలను అదుపు చేసారు.

## ఎంఎస్ఎంఈ ల పారిశ్రామికవేత్తలకు పారిశ్రామిక స్థలాలు అందేలా

# చర్యలు తీసుకోవాలి - కలెక్టర్





**అమలాపురం (మనసులో మాట) జనవరి 8:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఎంఎస్ఎం ఈ ప్లాటిడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ప్రాజెక్టు పురోగతి, భూసేకరణ స్థితి, ఎం ఓ యు తుది రూపం అనుమ తుల పొందిక పై నెలనెలా జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమీక్షలు తరచు గా నిర్వహించి, ఎం ఎస్ ఎం ఈ ల పారిశ్రామిక వేత్తలకు వేగంగా పారిశ్రామిక స్థలాలు అందేలా సమన్వయం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద అమరావతి నుండి వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాల వారీగా ఎంఎస్ఎ మ్ఈ ఫ్లాట్ ఫ్యాక్టరీ కాంప్లె క్స్ ఏర్పాటుకు భూసేకరణ స్థితిగతులు ప్రోత్సాహక మండలి సమీక్షల ద్వారా సాధించిన పురోగతి, ప్రాజెక్టుఫ్రెక్షన్, భూముల కేటాయింపు స్థితిగతులు భూముల గుర్తింపు పెండింగ్ భూసేకరణ అంశాలపై జిల్లాల వారీగా సమీక్షిం చారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రామచంద్రపురం నియోజ కవర్గం ద్రాక్షారామంలో రెండు ఎకరాలు, అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలంలో 6.83 ఎకరాలు ప్రభుత్వ భూమి, కొత్తపేట నియోజక వర్గంలో దేవరపల్లిలో 5 ఎకరాలు ప్రభుత్వ భూములు అరటి సాగుకు సంబంధించి ఇంక్యుబేషన్ సెంటర్కు గాను గుర్తిం చామన్నారు. రాజోలు నియోజకవర్గం లో రెండు ఎకరాలు గుర్తించి సంప్రదింపులు జరుపుతు న్నామన్నారు పి గన్నవరం నియోజకవర్గంలో రైతుల తో భూసేకరణకై సంప్రదిం పులు జరుపుతున్నట్లు తెలిపారు.ప్రతిపాదించబడుతున్న ఎంఎస్ఎమ్ఈ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ స్థాపనకు సంబంధించి భూసేకరణ చేసి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో ఎంఓయులు కుదుర్చాల న్నారు ఫ్లాట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ కోసం గుర్తించిన స్థలం నిర్దేశిత విస్తీర్ణంలో ఉండే విధంగా ఉండేలా చర్యలు తీసుకోవా లన్నారు. రైతులు భూ యజమానులతో సంప్రదిం పులు, పరిహారం చెల్లింపు, ఆర్ అండ్ ఆర్ నిబంధనలు పాటించడం, రెవిన్యూ రికార్డుల వంటి అంశాలపై సంబంధిత అధికారులకు నిర్దిష్ట కార్యాచ రణ గడువులు ఇవ్వడం జ రి గి ం ద ి న్నా ర ు ఇండస్ట్రియల్ పార్క్ పాలసీకి అనుగుణంగా రూ పకల్పన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ అరుణ, జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్, జల వనరుల శాఖ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, డిపిఓ శాంతిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## పంచ లోహధారా పాత్ర బహుకరణ

**ఐ. పోలవరం, ( మనసులో మాట) డిసెంబర్ 8..** మురమళ్లలో నిత్య కల్యాణం పచ్చతోరణం గా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారికి భక్తుడు పంచలోహ ధారా పాత్ర బహుకరించారు. హైదరాబాద్ కి చెందిన శ్రీ కప్పగంతుల వినయ్ దంపతులు సుమారు 80 వేలు విలువ చేసే 10 కేజీల పంచ లోహ ధారా పాత్ర ని ఆలయ అధికారులకు, అర్చకులకు బుధవారం అందజేశారు. ఈసందర్భంగా దాతను ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ అభినందించి స్వామి వారి శేష వస్త్రం, చిత్ర పటం, ప్రసాదం అందించి సత్కరించారు.

## సంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకోవాలి - బాబి



తాళ్ళరేవు (మనసులో మాట), జనవరి 08: మండల పరిధిలోని సుంకరపాలెం శ్రీ రవీ డిగ్రీ కళాశాల లో సంక్రాతి సంబరాలు సందర్భంగా రంగవల్లీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సామాజిక కార్యకర్త లయన్ ధూళిపూడి బాబి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేటి యువత పోటి ప్రపంచం లో చదువులతో పాటు మన భారతదేశం లో ఉన్న సంస్కృతి,సంప్రదాయాలు తెలుసుకుని వాటి ప్రాముఖ్యతను కాపాడాలన్నారు. ఈ సందర్భంగా ముగ్గులు పోటీలలో విజేతలకు మజా కంపెనీ వారు స్పాన్సర్ చేసిన కిట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి రవికుమార్, గుంటముక్కల సూరిబాబు, పంపన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వాగు రాముకు శిరిడి సాయి బృందం ఘన సన్మానం



**ఏలేశ్వరం (మనసులో మాట) జనవరి 9..** ఏలేశ్వరం పట్టణం లోని లింగవరం కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయ బృందం ఆలయ ఆవరణలో వాగు రామును గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ బృందం వారు మాట్లాడుతూ శిరిడి సాయిబాబా ఆలయం అభివృద్ధి కోసం రాము ఎంతగానో కృషి చేశారని,తన వంతు సహాయ సహకారాలు అందించి మహోన్నత వ్యక్తి అని ఆయన సేవలను గుర్తించి ఘనంగా సత్కరించడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చల్ల గణేశ్వరరావు,నీలి అబ్బులు,వానపల్లి పార్వతి, కళ్యాణి, తేలు పద్మ,కే పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

## అధిక చార్జీలు వసూలు చేసే డీలర్ల పై

# చర్యలు తీసుకుంటాం



**ఏలూరు, జనవరి, 8(మనసులో మాట)** వాహనాల తాత్కాలిక నమోదు కు అధిక చార్జీలు వసూలు చేసే డీలర్లపై చర్యలు తీసుకుంటామని ఉప రవాణా కమీషనర్ కె . ఎస్.ఎం.వి. కృష్ణారావు హెచ్చరించారు. ఏలూరు జిల్లా ఉప రవాణా కమీషనర్ కార్యాలయంలో గురువారం ఛార్జీలపై డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ వాహనాల తాత్కాలిక నమోదు సమయంలో ప్రభుత్వం నిర్ణయించిన ఛార్జీలను మాత్రమే వినియోగదారుల నుంచి వసూలు చేయాలని, అదనపు లేదా అనదికార వసూళ్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావివ్వరాదని హెచ్చరించారు. అలాగే, ప్రతి వాహన షోరూంలో ౧= ఛార్జీలు మరియు రుసుముల వివరాలను స్పష్టంగా చూపించే బోర్డులను తప్పనిసరిగా ప్రదర్శించాలనీ, రవాణా కమీషనర్ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలనీ సూచించారు. ఈ మేరకు ఛార్జీల జాబితాను డీలర్లకు అందజేశారు. అదేవిధముగా తాత్కాలిక నమోదు సమయంలో అధిక వసూళ్లపై వినియోగదారుల నుంచి వస్తున్న ఫిర్యాదులను గణనీయంగా తగ్గించే దిశగా ప్రతి డీలర్ బాధ్యతతో వ్యవహరించాలని డీటీసీ కోరారు. అన్ని షోరూంలలో ఫీజు వివరములతో బోర్డు పెట్టని ల్, అధిక ఫీజుల వసూలు వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిటిసి హెచ్చరించారు.సమావేశంలో ఆర్టీవో (ఇంచార్జ్ ) ఎస్ బి శేఖర్, మోటార్ వాహన ఇన్స్పెక్టర్స్ బి.భీమారావు, జి.ప్రసాదరావు, పి.రమేష్ బాబు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం.రాము, ఎం. ఆనంద కుమార్ తో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న 18 మంది వాహన డీలర్లు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# మున్సిపాలిటీ అప్ గ్రేడ్ పై ఎమ్మెల్యే పనితీరుపై ప్రశంసపు జల్లు

**అమలాపురం (మనసులోమాట) జనవరి 8..** అమలాపురం మునిసిపాలిటీ ఫస్ట్ గ్రేడ్ మున్సిపాలిటీ నుండి సెలక్షన్ గ్రేడ్ గా అప్ గ్రేడ్ చేయించి ప్రభుత్వ నుండి వెంటనే ఉత్తర్వులు వచ్చేలా కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు కు నియోజకవర్గంలోని నాయకులు ప్రజల నుండి ప్రశంసలు జల్లు కురుస్తోంది. ఈ సందర్భంగా గురువారం అమలాపురం పట్టణ కమిటీ మరియు అనుబంధ కమిటీలు సభ్యులు అభినందనలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్, తెలుగుదేశం యువత అధ్యక్షులు నల్లా మల్లిబాబు, వాణిజ్య విభాగం ఒంటెద్దు స్వామినాయుడు (బాబు), మహిళా అధ్యక్షురాలు దంగేటి విజయ గౌరీ, రైతు విభాగం నాయకులు యాళ్ల రాజేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏడుకొండలు,బీసీ సెల్ అధ్యక్షులు పలివెల శ్రీను, ఎస్టీ సెల్ అధ్యక్షులు మొగలి శ్రీను,మైనార్టీ సెల్ అధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, మొహమ్మద్ బషీర్లు ఎమ్మెల్యే ఆనందరావుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చెప్పిన నట్లే అభివృద్ధికి పాటుపడుతూ కోనసీమ జిల్లాకే వన్నెతెస్తున్న అమలాపురం శాసనసభ్యులు ఆనందరావు కు అమలాపురం నియోజకవర్గం ప్రజలు రుణపడి ఉంటారని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా ఆనందరావు అమలాపురంలో చేస్తున్న అభివృద్ధి పట్ల నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత వైఎస్ఆర్సీపి పాలనలో ఇక్కడ ఎమ్మెల్యే గా గెలిచి రవాణాశాఖ మంత్రి గా ఉన్నా కనీసం అమలాపురం ఆర్టీసీ బస్ స్టాండు ను కూడా అభివృద్ధి చేయలేదని ఎమ్మెల్యే స్థానంలో ఉన్న అయితాబత్తుల ఆనందరావు చేస్తున్న అభివృద్ధి పట్ల అందరి ప్రశంసపు ఆయనకు ప్రశంసపు జల్లు కురిపిస్తున్నారు.

# పచ్చదనానికి ప్రాణం పోసిన ఉమర్ అలీషా ట్రస్ట్

## పాఠశాల ఆవరణలో 112 మొక్కల నాటే కార్యక్రమానికి శ్రీకారం



పిఠాపురం, ( మనసులో మాట) జనవరి 8: పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో సుమారు 112 మొక్కలను నాటారు.కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యతను కూడా ట్రస్ట్ సభ్యులు తీసుకున్నారు. ఈ క్రమంలో మొక్కలకు క్రమం తప్పకుండా నీరు పోయడానికి వీలుగా పాఠశాల యాజమాన్యానికి 400 మీటర్ల పొడవు గల వాటర్ పైపును అందజేశారు. అనంతరం విద్యార్థులకు మొక్కల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ మొక్కలను ఏ విధంగా సంరక్షించాలో అనే అంశాలపై అవగాహన కల్పించారు.పాఠశాలలో ఆహ్లాదకరమైన పచ్చదనం పెంపొందించడానికి ముందుకు వచ్చిన ఉమర్ ఆలీషా ట్రస్ట్ సభ్యులకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం. వసంత కుమారి, సిబ్బంది ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మొక్కలు భవిష్యత్తులో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తాయని వారు పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ దేశిరెడ్డి సతీష్, క్రాఫ్ట్ ఉపాధ్యాయిని బి. వరలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ తరపున సభ్యులు అల్లవరపు నగేష్, సానబోయిన కృష్ణ కుమార్ ఇతర కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# రెండు కోట్ల రూపాయలతో డిజిటల్ లైబ్రరీ ఏర్పాట్లు





**ఏలూరు, జనవరి, 8(మనసులో మాట)..** ఏలూరు జిల్లాలోని 7 కళాశాలలు, 4 పాఠశాలల్లో ఓఎన్జిసి 2. 50 కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటుచేసిన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత కంప్యూటర్ ల్యాబ్ లను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)లతో కలిసి ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ గురువారం ఏలూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏలూరులో 2 కోట్ల రూపాయలతో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుచేయనున్నట్లు చెప్పారు.డిజిటల్ లైబ్రరీ వినియోగించుకుని ఉద్యోగ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకుని ఉద్యోగ అవకాశాలు సాధించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు.అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పించి విద్యా రంగాన్ని బలోపేతం చేస్తున్నామన్నారు. ప్రస్తుతం సమాచార సాంకేతిక వ్యవస్థలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్ కోర్సులకు ఎంతో డిమాండ్ ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కూడా కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దే క్రమంలో పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ ల ద్వారా సమాచార సాంకేతిక రంగంలో శిక్షణ అందిస్తున్నారన్నారు. ప్రస్తుత భవిష్యత్తు సమాచార సాంకేతిక వ్యవస్థదేనని, ముఖ్యంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సు లో ప్రతిభ కనపరచిన వారికి ఉన్నతస్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమాచార సాంకేతిక వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని , రాష్ట్రంలో క్వాంటం కంప్యూటర్ కేంద్రం ఏర్పాటు ద్వారా యువతకు సాఫ్ట్ వేర్ రంగంలో పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు కలుగుతాయన్నారు.ఏలూరు డిగ్రీ కళాశాలకు అవసరమైన భవనాలు, తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకునేందుకు విద్య ప్రధాన మార్గమన్నారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాదించేందుకు ఇష్టంతో చదవాలన్నారు.ప్రస్తుత రోజులలో సమాచార సాంకేతిక వ్యవస్థదే రోజులని, పాఠశాల స్థాయి నుండే కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరిగా పొంది ఉండాలన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ విద్యావంతుడు, పారిశ్రామికవేత్త పుట్టా మహేష్ కుమార్ ఏలూరు పార్లమెంట్ సభ్యులు కావడం నియోజకవర్గం అదృష్టమని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర రాజధానికి దగ్గరగా రైల్వే, రోడ్డు, విమాన రవాణా సౌకర్యాలకు కలిగి ఉన్న ఏలూరు నియోజకవర్గాన్ని సాఫ్ట్ వేర్ హబ్ గా తీర్చిదిద్దెందుకు ఏలూరు పరిసరాలలో సాఫ్ట్ వేర్ కంపెనీలు ఏర్పాటుకు చొరవ చూపాలని ఎంపీని ఎమ్మెల్యే కోరారు.కార్యక్రమంలో ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ఇడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఓఎన్ జి సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్యప్రసాద్, ఓఆర్సిసి పీడీ బండారు నిహా, తహసీల్దార్ గాయత్రి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గిరిబాబు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజ్ కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫణింద్ర, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, పూజారి నిరంజన్, అవినాష్, శ్యాం, రంజిత్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు



**తణుకు జనవరి 8(మనసులో మాట).** శ్రీ తారకపురి లైన్స్ క్లబ్, తణుకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గెట్ మెంబర్ వావిలాల సరళాదేవి సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు సంక్రాంతి సంబరాలు తణుకు లైన్స్ క్లబ్ ఆవరణ నందు హాలు నందు అంగ రంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి లైన్స్ఇంటర్నేషనల్ రాష్ట్ర చైర్మన్ మేకా శ్రీరామ్ సురేష్ ఇంటర్నేషనల్ డైరెక్టర్స్ ఎ మ్. ఉపేంద్ర మరో డైరెక్టర్ పర్వతనేని సుభాష్ బాబు జిల్లా గవర్నర్ అయిన ఎన్. వి. వి.ఎస్.పాపారావు నాయుడు సెకండ్ వైస్ గవర్నర్ సెకండ్ వైస్ గవర్నర్ డాక్టర్ డి.సుబ్బారావు అత్యధిక మంది జిల్లా నాయకులు తణుకులోని లైన్ మెంబర్స్ అధిక సంఖ్యలో మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరళ దేవి మాట్లాడుతూ గత 18 సంవత్సరముల నుండి సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు అందించాలని ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం చేస్తున్నట్లు, పిల్లలకి అవగాహన కల్పించడానికి సంక్రాంతి సమయంలో చేసే సాంస్కృతి కార్యక్రమాల్ని అన్ని నిర్వహిస్తూ సాంప్రదాయ వస్తు వేషధారణలు వివిధ రకాల సంక్రాంతికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు పోటీలు నిర్వహించి వారికి బహుమతులు ఇస్తూ ప్రోత్సహిస్తున్నట్లు ఆమె తెలిపారు. భోగి సంక్రాంతి విలువలను సంస్కృతిలోని అర్థాలను నేటి యువత తెలుసుకోవాలని పెద్దల ఆచరిస్తూ పిల్లలకి ఈ విషయాలను తెలియజేయాలని కోరారు. ముగ్గులు పోటీలు,వంటలు పోటీలు చిన్నారులకు, విద్యార్థులకు విద్యార్థిని విద్యార్థులకు సాంప్రదాయ వేషధారణలు, గొబ్బెమ్మలు మంట పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. గాలిపటాలు మెహందీ చిన్నారులకు భోగి పళ్ళు గొబ్బెమ్మల పాటలు భోగిమంటలు విచిత్ర వేషధారణలు కోడిపుంజులతో ఆటలు గంగిరెద్దుల విన్యాసాలు వంటి కార్యక్రమాలతో ఎంతో కన్నుల పండగగా ఈ సంబరాలు నిర్వహించారని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ నాయకులు జిల్లా గవర్నర్ అనేక విధములుగా వావిలాల సరళ దేవిని రమేష్ దంపతులను పలువురు అభినందనలు తెలియజేశారు. తారకపురి క్లబ్ ప్రెసిడెంట్ పవన్ కుమార ను, సెక్రటరీ రామకుమార్ ని తణుకు ప్రెసిడెంట్ కోడూరు సత్యనారాయణ, కోరిపల్లి సత్యనారాయణ , చీకటి సత్యనారాయణ , కడియాలు సూర్యనారాయణ, చోడే గోపిని బెజవాడ సూరిబాబు అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పూర్వపు గవర్నర్ దామర రంగారావు ,మాదిరెడ్డి బాబుజీ రావు, గట్టిమ్ మాణిక్యాలరావు ,ఎం. మురళీమోహన్ , సిహెచ్. సత్యనారాయణ , వేమ కోటేశ్వరరావు ,డాక్టర్ రామ్ బ్రహ్మం, పుట్ట విజయ శ్రీ,వంక రాజకుమారి, కే. ఎన్.పద్మావతి, చిట్టూరిసుజాత ,సజిని కే.శ్యామల బి. శ్రీ సత్య అన్నపూర్ణాదేవి ఎ. అన్నపూర్ణ పాల్గొన్నారు.

# గన్నవరంలో సిపిఐ శత జయంతి సభ

- ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ
- తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు
- నిర్వాసితుల త్యాగ ఫలితమే పోలవరం
- పోలవరం నిర్వాశితులకు న్యాయం జరిగే వరకు పోరాటం
- నెల 18 న జరిగే సీపీఐ శత జయంతి ముగింపు సభకు తరలి రావాలి





**ఎటపాక( మనసులో మాట), జనవరి 8:** నిర్వాసితుల త్యాగ ఫలితమే పోలవరమనీ సీపీఐ జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ అన్నారు. గురువారం ఎటపాక మండలంలోని గన్నవరం లో సీపీఐ శత వార్షిక జయంతి సభ కందుకూరి స్వర్ణ, వాసం రాము అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా స్థానిక మెయిన్ రోడ్ నుండి సభ ప్రాంగణ వరకు ర్యాలీ గా వచ్చారూ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రాంతాన్ని సస్య శ్యామలం చేసేందుకు సర్వం త్యాగం చేస్తున్న పోలవరం నిర్వాసితులకు పరిహారం ఇచ్చేంతవరకు సీపీఐ పోరాటం చేస్తుందన్నారు. అందుకు నిర్వాదితులందరూ సిద్ధం కావాలన్నారు. వందేళ్ళు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. బ్రతికుంటే సీపీఐ జెండా భుజం మీద చచ్చిపోతే సమాధి మీద అని అన్నారు. నిజమైన కమ్యూనిస్టు చచ్చిపోయినా తన ఆదర్శాలు మిగులుతాయని తద్వారా కమ్యూనిజం అజరామరం అవుతుందని ఉద్ఘటించారు. ఈనెల 18 న ఖమ్మం లో జరిగే సీపీఐ శత వార్షిక ముగింపు సభకు కార్యకర్తలు, అభిమానులు అందరూ కదలి రావాలని పిలుపునిచ్చారు. ముగింపు సభను జయప్రదం చేయాలని అన్నారు.మానవ హక్కుల సాధన కోసం సమ సమాజ నిర్మాణం కోసం పుట్టిన భారత కమ్యూనిస్టు పార్టీకి మరణం లేదని, భూమిపై మనిషి ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ సజీవంగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు అన్నారు. పోరాటాల త్యాగ ఫలితమే సీపీఐ వందేళ్ల చరిత్ర అని జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ అన్నారు. జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత్ రావు గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, రాష్ట్ర సమితి సభ్యులు మునీర్ సమావేశం,అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, ఏలూరి జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య , చింతూరు డివిజన్ కార్యదర్శి గుజ్జ మోహన్ రావు, సహాయ కార్యదర్శి వాసం రాము, ఎస్కే రంజన్, గన్నవరం ఎంపీటీసీ కంటే రాజు, సర్పంచ్ గడ్డం భద్రమ్మ, కూనవరం మండల కార్యదర్శి లంబు శ్రీను, వి ఆర్ పురం మండల కార్యదర్శి, కర్నాటి ఏసు, నాగరాజు, తూర్రం మురళి, సీనియర్ నాయకులు సూర్య చంద్రరావు, వరద బ్రహ్మం, వేలేరు పాడు మండల కార్యదర్శి బాదిశా రాము, వెంకట చారి, లక్ష్మయ్య, సురేష్ బాబు, శ్యామల, డివిజన్ జుట్టుక కుమార్, దుర్గా తదితరులు పాల్గొన్నారు.



# సమతుల ఆహారంతో ఆరోగ్యం

**- పోషకాహార నిపుణులు పి పార్థసారథి**

**కాకినాడ (మనసులో మాట) జనవరి 8..** మనం తీసుకునే ఆహారంలో ఎల్లప్పుడూ సమతుల్యత పాటిస్తే ఆరోగ్యంగా జీవించవచ్చని పోషకాహార నిపుణులు పి. పార్థసారథి పేర్కొన్నారు .స్థానిక రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మనం తీసుకునే ఆహారంలో సమతుల్యత దెబ్బతింటే మధుమేహం, అధిక రక్తపోటు, స్థూలకాయం వంటి దీర్ఘకాలిక రోగాలకు బలవుతామని అన్నారు. మనం తీసుకునే ఆహారంలో ప్రోటీన్లు, పీచు పదార్థాలు, విటమిన్లు, ఖనిజాలు, కొవ్వు పదార్థాలు ,పిండి పదార్థాలు అవసరమన్నారు. దీనికి గాను ముడి బియ్యం, రాగులు ,సజ్జలు, పాలు ,చేపలు, ఆకుకూరలు, పండ్లు, తృణ ధాన్యాలు ,మాంసాహారం, పప్పు ధాన్యాలు వంటివి తీసుకుంటూ క్రమబద్ధంగా వ్యాయామం చేయాలని పార్థసారథి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సేవలతో అందిస్తే

# ఎంతో సంతృప్తి లభిస్తుంది..

**నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట అధ్యక్షుడు మండపాక సుబ్బు**



**కాకినాడ (మనసులో మాట) జనవరి 8..** శుభకార్యాలు పుట్టినరోజు వేడుకల సమయంలో పేదలకు సేవలు అందిస్తే అనంతమైన సంతృప్తి లభిస్తుందని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు అన్నారు. ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి గూడెం అప్పారావు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్య ప్రసాద్ కాలాడి వెంకటేష్ అబ్బాస్ కేక్ కట్ చేసి పేదలకు మిఠాయిలు, డ్రింక్ బాటిల్ పంపిణీ చేసి అనంతరం అన్న ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీ ద్వారా పేదలకు భోజనం చలి తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల వృద్ధులకు దుప్పల పంపిణీ చేశారు. సుబ్బు మాట్లాడుతూ ఫౌండేషన్ సభ్యులు ఆర్భాటాలు లేకుండా పుట్టినరోజున పేదవారికి అండగా ఉండడం ఆదర్శనీయమని అన్నారు. గూడెం అప్పారావు విశాఖ జిల్లాలో తెలుగుదేశం పార్టీ, ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు బత్తుల సూర్యప్రసాద్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

# ఆత్రేయపురం సంక్రాంతి సంబరాలు

## డ్రాగన్ పడవల పోటీల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట (మనసులో మాట) జనవరి 8..** ఆత్రేయపురంలో జనవరి 11, 12, 13వ తేదీల్లో జరగనున్న సంక్రాంతి సంబరాలు డ్రాగన్ పడవల పోటీల ఏర్పాట్లను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గురువారం ఆర్డీవో పి శ్రీకర్, ఆకుల రామకృష్ణ, ఎంపీడీవో రామన్ ,టూరిజం అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా లొల్ల లాకుల వద్ద ఏర్పాటు చేయనున్న ఫుడ్ ఫెస్టివల్ ప్రాంతాన్ని పరిశీలించారు, అనంతరం పడవల పోటీలు నిర్వహించనున్న ప్రదేశాని తదితర ప్రాంతాలను పరిశీలించారు. ప్రఖ్యాత సింగర్స్ తో మ్యూజికల్ ప్రోగ్రామ్ నిర్వహించనున్న ఆత్రేయపురం మహాత్మా గాంధీ కళాశాల గ్రౌండ్స్ లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కోసంపూడి రామకృష్ణ రాజు.

## చెలంపాలెం లో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు



**ఎటపాక( మనసులో మాట), జనవరి 8:** పోలవరం జిల్లా ఎటపాక మండలం చలం పాలెం గ్రామం నందు మండల స్థాయిలో తెలుగుదేశం సీనియర్ నాయకులు( అరకు పార్లమెంట్ కార్యదర్శి) పెనుబల్లి సాయిబాబు తండ్రి కీర్తిశేషులు పెనుబల్లి సుబ్బయ్య మరియు ఎడ్లపల్లి ప్రసాద్ తండ్రి కీర్తిశేషులు ఎడ్లపల్లి సోమయ్య జ్ఞాపకార్థంగా మండల స్థాయి క్రికెట్ టోర్నమెంటు ను గురువారం ఎటపాక వైస్ ఎంపీపీ దొంతుమంగేశ్వరరావు ప్రారంభించారు. పెనుబల్లి సాయిబాబు క్రికెట్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి 20,016 రూపాయలు అలాగే ఎడ్లపల్లి ప్రసాద్ 12,016 రూపాయలు రెండో బహుమతిగా ప్రకటించారు. మండల స్థాయిలో జరిగే ఈ పోటీల ప్రారంభంలో పాల్గొన్న తెలుగుదేశం మండల కమిటీ అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య, పి ఎ సిఎస్ చైర్మన్ మాచినేని రాజేష్,తెలుగుదేశం సీనియర్ నాయకులు, సంద్ర రఘు, క్రీడాకారులు యువకులు , పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక





## ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే జ్యోతులలను కలిసిన కంబాల

గోకవరం (మనసులో మాట), జనవరి 8 :రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరిని రాజమహేంద్రవరంలోని ఆమె కార్యాలయంలోను, జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూని ఇర్రిపాక గ్రామంలో ఆయన స్వగృహంలోను గురువారం విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పురందేశ్వరి, జ్యోతుల నెహ్రూ కు కంబాల శ్రీనివాసరావు పుష్ప గుచ్చం అందజేసి, సాలువాతో సత్కరించి, రామసేన 2026 డైరీ, క్యాలెండర్, స్వీట్ బాక్స్ అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు

## రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు ముందస్తు చర్యలు చేపట్టిన ఎస్సై పి.గోపి



పల్నాడు, జనవరి 8 (మనసులో మాట): రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు బెల్లంకొండ ఎస్సై పి.గోపి తెలిపారు. పెదకూరపాడు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్ ఆదేశాలతో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు టీడీపి నాయకులు గ్రామస్తులు సహకారం తో బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెం గ్రామం నుండి వన్నాయపాలెం వెళ్లే రహదారి మూలమలుపులలో దట్టంగా పెరిగిన పిచ్చి కంపను ప్రోక్లైన్లో తో తొలగించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమావలి పాటించాలని, వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలని, తల్లిదండ్రులు విద్యార్థులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు, అదేవిధంగా మూలమలుపులలో అతివేగంగా వెళ్లి ప్రమాదాలు కొని తెచ్చుకోరాదని, ప్రతి ఒక్క వాహనదారుడు గమ్యం చేరేందుకు సురక్షిత ప్రయాణం అవసరమన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు వాహన తనిఖీలలో సరైన ఆధార పత్రాలు చూపించి పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓర్చు , నితీష్, మణికంత, తమ్మిశెట్టి వెంకటగిరి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఆదిత్య విశ్వవిద్యాలయంలో
# ఉత్సాహంగా ప్రో కార్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలు



గండేపల్లి (మనసులో మాట) జనవరి 8.. ఆదిత్య విశ్వవిద్యాలయం లో ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ "ఛాంపియన్ షిప్ 2026 సీజన్-6" ఓవర్ అల్ విజేత గా మహారాష్ట్ర రాష్ట్రం కు చెందిన పి.వి.పి ఐ.టి. టీమ్ విజయం సాధించింది.విజేత టీంకు ట్రోఫీ తో పాటు రూ 80,000/- నగదు బహుమతి అందించారు. రన్నర్ అప్ గా వైజాగ్ రఘు ఇంజనీరింగ్ కాలేజ్ టీమ్ నిలిచింది. రన్నర్ అప్ టీమ్ కు ట్రోఫీ తో పాటుగా రూ 50000/-నగదు బహుమతి అందజేశారు. మన రాష్ట్రంలో గల ఇంజనీరింగ్ కళాశాలల నుండి మరియు మహారాష్ట్ర రాష్ట్రం నుంచి ఈ ఛాంపియన్ షిప్ పోటీల్లో 14 టీమ్ లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా జండా ఊపి పోటీలను ప్రారంభించిన డా. ఎం. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పోటీలో పాల్గొన్న టీమ్ లకు శు భాకాంక్షలు తెలిపారు. ఆదిత్య ఆధ్వర్యంలో విజయవంతంగా 6 సీజన్ లను నిర్వహించడానికి కృషిచేసిన మెకానికల్ విభాగాధిపతి డాక్టర్,ఎస్ డి వి వి .యస్ .భీమేశ్వర రెడ్డి, కి ఉపాధ్యాయ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. కార్యక్రమానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించిన ప్రో.ఛాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒక్కొక్క టీమ్ కు 25 మంది సభ్యులు రెండు నెలలపాటు కష్టపడి తాము తరగతిలో నేర్చుకున్న పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రాక్టికల్ గా ఆచరణలో పెట్టడం తద్వారా టీమ్ వర్క్ తదితర అంశాల్లో వారికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వైస్ ఛాన్సలర్ డా. ఎం.బి. శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు టీమ్ స్పిరిట్ లభిస్తుందని ఒకరి అభిప్రాయాలను ఒకరు గౌరవించడం నేర్చుకోవడం జరుగుతుంది అన్నారు. మెకానికల్ విభాగం అధిపతి డా. భీమేష్ రెడ్డి మాట్లాడుతూ ఇది ఆదిత్య నిర్వహిస్తున్న ప్రో కార్టింగ్ ఎండురన్స్ ఛాంపియన్ సీజన్ 6 అని ఈ పోటీలలో పాల్గొన్న కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోటీలో బ్రేక్ టెస్ట్, ఇంజన్ టెస్ట్, డిజైన్ స్పీడ్ టెస్ట్ తదితర విభాగాలు నిష్ణాతులైన న్యాయనిర్ణేతలు పరీక్షించి విజేతలను నిర్ణయిస్తారని విజేతలకు 4 లక్షల నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థులకు వసతి, భోజన సదుపాయాలు సమకూర్చడం జరిగింది. ఎటువంటి అసౌకర్యం జరగకుండా పూర్తి పారదర్శకంగా పోటీలు నిర్వహించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు డా. సతీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సలర్ అకడమిక్స్ డాక్టర్ యస్ రమాశ్రీ, ప్రో వైస్ ఛాన్సలర్ (ఈ అండ్ ఎస్) డాక్టర్ ఎ.రమేష్, డాక్టర్ డి. కిషోర్ , స్టూడెంట్స్ అఫ్జైర్స్, వివిధ విభాగాల డీన్లు, కోఆర్డినేటర్స్. ఎం రాహుల్ భారతి బి , యం .శంకర్ సాయి రామ్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.





# సంక్రాంతి పండగ జరుపుకుంటాం బకాయి జీతాలు చెల్లించండి మహాప్రభో

### పార్కుల వేతనాల బిల్లులు తక్షణమే చెల్లించండి - ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్



కాకినాడ (మనసులో మాట )జనవరి 8.. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న పార్కుల కూలీలకు, కాకినాడ స్పెషల్ సానిటేషన్,టాయిలెట్ కార్మికులకు బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్ చేశారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కుళాయి చెరువు పార్కు, గాంధీనగర్ పార్కుల్లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ కార్మికులకు సంక్రాంతి పండగ జరుపుకుంటాం బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని ప్రసాద్ అన్నారు. పార్కు కూలీలకు రెండు నెలలుగా జీతాలు మంజూరు చేయడం లేదని, చాలీచాలని జీతాలతో అర్థ ఆకలితో పనిచేస్తున్నారని సంక్రాంతి పండగ పూట వస్తువులు ఉండే పరిస్థితి వస్తుందని,బకాయి జీతాలు తక్షణమే చెల్లించి కార్మికుల సంక్రాంతి పండగలు జరుపుకునేందుకు సహకరించాలని ఆయన అన్నారు. కాంట్రాక్టర్ 9 నెలల బకాయి వేతనాల బిల్లులను కార్పొరేషన్ అధికారులు తక్షణమే చెల్లించాలని, బిల్లులు సకాలంలో చెల్లిస్తే కార్మికులకు జీతాలు మంజూరు అవుతాయని సంక్రాంతి లోపు చెల్లించాలని ఆయన అన్నారు. కాకినాడ స్పెషల్ సానిటేషన్, టాయిలెట్ కార్మికుల 3 నెలల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని, సంక్రాంతి లోపు బకాయి వేతనాలు చెల్లించి స్వీట్ కబురు అందించాలని, సంక్రాంతి పండుగ జరుపుకునేందుకు సహకరించాలని ఆయన అన్నారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి సంవత్సరం రెండు జతలు కాకి యూనిఫామ్ లు,మహిళలకు రెండు చీరలు, జాకెట్ ముక్కలు, చెప్పులు, కొబ్బరి నూనెలు, టవల్స్, సబ్బులు ప్రతీ సంవత్సరం సంక్రాంతిలో పండక్కి అందజేస్తారని కానీ ఈ ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇప్పటివరకు ఏ ఒక్కటి మంజూరు చేయలేదని, సంక్రాంతి పండగలంటూ విధుల్లో ముగ్గులు వేస్తూ కొట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగిస్తున్నారని, కార్మికులకు రావాల్సిన రాయితీలో బకాయి జీతాలు చెల్లించడం లేదని వారు ఉసురు తగులుతుందని ఆయన అన్నారు. ఈ పండగకు చంద్రన్న కానుకలు అందజేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయి జీతాలు తక్షణ చెల్లించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, రామలక్ష్మి, కుమారి, లతా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన అనపర్తి త్యాగరాజ ఆరాధన ఉత్సవాల్లో ఏడవ రోజు



అనపర్తి (మనసులో మాట) జనవరి 8: శారదా సంగీత కళా సమితి అనపర్తి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, 27వ శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలు, స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ఈరోజు కార్యక్రమంగా కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, ఆకాశవాణి విజయవాడ కేంద్ర విద్వాంసులు కళారత్న విద్వాన్ మల్లాది సూరిబాబు బృందం గాత్ర సంగీత కచేరి చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కర్ణాటక సంగీత కృతులను ఆలాపించి ఆహూతులను అలరింపచేసారు. వినసొంపైన లలితసంగీత గీతాలతో, ప్రేక్షకులకు రేడియో జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చారు. ధూళిపాళ సాయి దీక్షితులు, ఎస్.ఆర్. వినయ్ సహకార గానం అందించగా విద్వాన్ మావుడూరి సత్యనారాయణ శర్మ వాయులీనంపై, విద్వాన్ మండపాక రవి మృదంగంపై విద్వాన్ సరస్వతుల హనుమంత రావు ఘటంపై వాయిద్య సహకారం అందించారు. ఈ కార్యక్రమం కీవశేవ జి. శ్రీనివాసరావు సతీమణి లక్ష్మీదేవి సౌజన్యంతో నిర్వహించుకోవడం జరిగింది. లక్ష్మీదేవి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ సత్తి తాతారెడ్డి (తాతన్న) జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో నేటి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానంతరం విద్వాన్ శ్రీ మల్లాది సూరిబాబు, బృందాన్ని లక్ష్మీదేవి, ముఖ్య అతిథి సత్తి తాతారెడ్డి(తాతన్న) సత్కరించారు. ఈ కార్యక్రమానికి సంగీత ప్రియులు విశేషంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తమలంపూడి చిన ఆదిరెడ్డి, ఉపాధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి ఇతర సమితి సభ్యులు పాల్గొన్నారు.



# పోలీసుల గ్రామ, వార్డుల సందర్శన

### - నేర నివారణాత్మక పోలీసింగ్ లో భాగంగా..

రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 8: తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు నేర నివారణాత్మక పోలీసింగ్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో "గ్రామ, వార్డుల సందర్శన" కార్యక్రమం నిర్వహించారు. రానున్న సంక్రాంతి పండగ నేపథ్యంలో జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా పోలీసు శాఖ అధికారులు ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని గ్రామ, వార్డులలో నిర్వహిస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు గ్రామ, వార్డు సందర్శనలు చేసి ప్రజలతో మమేకమై వారి సమస్యలను, అక్కడి పరిస్థితులను గురించి తెలుసుకుని, నేరాల నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలను జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, వార్డులలో ఏవైనా సమస్యలు ఉంటే పోలీసు అధికారుల దృష్టికి తీసుకుని రావాలన్నారు. ఆ సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలు, నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. రానున్న సంక్రాంతి పండుగ నేపథ్యంలో జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు పూనుకుంటున్నటు వంటి వారి పట్ల కఠినమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిలో భాగంగా డ్రోన్ కెమెరాలతో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా అంతటా వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో కోడి పందాలకు ఏర్పాటు చేసిన బరులను ధ్వంసం చేయడం, కోడి కత్తుల తయారు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయడం, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం, అవగాహనా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, ఆటోలలో పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టం ద్వారా కాన్వాసింగ్ చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

## పలు బాధిత కుటుంబాలకు పొన్నాడ పరామర్శ



తాళ్ళరేవు (మనసులో మాట), జనవరి 8: మండల పరిధిలోని పలు గ్రామాలలో బాధిత కుటుంబాలను ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పరామర్శించారు. పి.మల్లవరం పెదపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బళ్ళ అప్పాయమ్మ మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆమె కుమారుడు బళ్ళ దుర్గా ప్రసాద్ ను పరామర్శించి ఓదార్చరు. అదేవిధంగా గోవలంక పంచాయతీలో ఇటీవల మృతి చెందిన కొట్నాల అనీల్ కుటుంబ సభ్యులను పొన్నాడ పరామర్శించి ఓదార్చరు. అదేవిధంగా కోరంగి పంచాయతీ చినబోడ్డు వెంకటయ్యపాలెం, పాత కోరంగి గ్రామాలలో పలువురిని పరామర్శించారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర నాయకులు దొరబాబు, మండల అధ్యక్షుడు కాదా గోవింద్ కుమార్, జిల్లా పరిషత్ సభ్యుడు దొమ్మేటి సామ్యూల్ సాగర్, వైస్ ఎంపీపీ ధూళిపూడి నాగేంద్రప్రసాద్, పి. మల్లవరం సర్పంచ్ పంపన రామకృష్ణ, పోలేకుర్రు సర్పంచ్ వెంటపల్లి నూకరాజు, కొపనాతి నాగరాజు, పేర్ని ఆదినారాయణమూర్తి, నరాల హేమ సుందర్, మల్లాడి భైరవ మూర్తి, కూరాటి వాసు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



అనపర్తి (మనసులో మాట) జనవరి 8: అనపర్తి నియోజక వర్గం రంగంపేట మండలం చంద్రేడులో 26 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్ ను ప్రారంభించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు, రంగంపేట మండల కూటమి నాయకులు, పెదరాయవరం గ్రామ కూటమి నాయకులు పాల్గొన్న రంగంపేట మండలం చంద్రేడులో సబ్సిడీ ద్వారా 2 లక్షల రూపాయలతో నిర్మించబోయే, గోశాల షెడ్ కు శంకుస్థాపన చేసిన అనపర్తి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అధికారులు, అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు, రంగంపేట మండల కూటమి నాయకులు, చంద్రేడు గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థినికి అండగా వర్మ

## జిల్లా కలెక్టర్ సౌజన్యంతో 74 వేల రూపాయలు చెక్కు అందజేత



పిఠాపురం, (మనసులో మాట) జనవరి 8: ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో పిఠాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ ఒక వైద్య విద్యార్థినికి అండగా నిలిచారు. పిఠాపురం పట్టణం ఇందిరానగర్ కాలనీకి చెందిన వై. మౌనిక అనే విద్యార్థిని రాజమండ్రి జి.ఎస్.ఎల్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ మూడవ సంవత్సరం చదువుతోంది. బి.సి – నాయీ బ్రాహ్మణ వర్గానికి చెందిన మౌనిక కుటుంబం ఆర్థిక ఇబ్బందుల వల్ల ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్న విషయాన్ని వర్మ దృష్టికి తీసుకెళ్లారు.విద్యార్థిని పరిస్థితిపై వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్యే వర్మ, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) ఫండ్స్ నుండి రూ. 74,000 మంజూరు చేశారు. ఈ మేరకు మంజూరైన చెక్కును గురువారం పిఠాపురం పార్టీ కార్యాలయంలో మౌనిక కుటుంబ సభ్యులకు వర్మ స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ.. కష్టపడి చదువుకునే విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మౌనిక చదువుకు భవిష్యత్తులో కూడా ఎలాంటి సాయం కావాలన్నా పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు,బొజ్జా సతీష్, కార్యదర్శి కోరుప్రోలు శ్రీను, ఏఎంసీ వైస్ చైర్మన్ గాది రాజుబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి చిన్న, కౌన్సిలర్లు అల్లవరపు నగేష్, రాయుడు శ్రీను, తెలుగు యువత ప్రెసిడెంట్ ఓరుగంటి రమేష్, మహిళా ప్రెసిడెంట్ పొన్నాడ భవాని, నాయకులు కర్నాసుల రాజా, వియ్యపు రమణరాజు, గొడుగుల సూరిబాబు, వరద సత్తిబాబు తదితర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## డయాలసిస్ పేషెంట్లకు కిరాణా సరుకులు అందజేత



తాళ్ళరేవు (మనసులో మాట), జనవరి 8: లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ పిలుపుమేరకు ఈ నెల 3 నుంచి 11 వరకు నిర్వహిస్తున్న ఫీడ్ ది హంగర్ సర్వీస్ వీక్" సందర్భంగా డయాలసిస్ పేషెంట్లకు కిరాణా కిట్లను అందజేశారు. తాళ్లరేవు గ్రామ పంచాయతీలో తాళ్ళరేవు లయన్స్ క్లబ్, గొల్లపాలెం లయన్స్ క్లబ్, కోరంగి కురంగేశ్వర లయన్స్ క్లబ్స్ మంచి సేవా దృక్పథంతో కిరణా సామానులు బాక్సులను క్లబ్ ప్రెసిడెంట్స్ లయన్స్ పొన్నాడ పేరయ్య రాజు, సాగి సూర్యనారాయణరాజు, చిట్టూరి చలపతి, లయన్స్ వినోద్, శ్రీనివాసరెడ్డి, సతీష్, దత్తు, శ్రీధర్ ల చేతుల మీదుగా అందజేశారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



### విద్యార్థి దశలో అమ్మాయిలు విద్య పైనే

# దృష్టి కేంద్రీకరించాలి

### జూనియర్ సివిల్ జడ్జి గోపీనాథ్

**ప్రత్తిపాడు (మనసులోమాట) జనవరి 8..** ప్రత్తిపాడు మండకేంద్రం లోని నైపుణ్య డిగ్రీ కళాశాలలో జాతీయ యువ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా గురువారం న్యాయ అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో పాల్గొన్న ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జ్ ఎల్ గోపీనాథ్ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా అమూల్యమైనది అన్నారు. ఈ దశ నుండే క్రమశిక్షణ అలవర్చుకుంటూ ఇతర విషయాలపై దృష్టి కేంద్రీకరించకుండా తమను తాము సక్రమ మార్గంలో మరల్చుకునే విధంగా నడచుకోవాలని జడ్జి అన్నారు. విద్యార్థుల ధైర్యసహసాలతో మెలగాలని భవిష్యత్తుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న ఎస్ఐ లక్ష్మీకాంతం మాట్లాడుతూ విద్యను అభ్యసించే రోజుల్లో ప్రేమ పెళ్లి అనే విషయాలపై దృష్టి పెట్టకుండా కేవలం కళాశాలలకు విద్యను నేర్చుకోవడం కోసమే వచ్చే మని భావంతో ఉండాలన్నారు. ప్రేమ పెళ్లి విషయాల వల్ల జరిగే అనర్థాలను ఎస్సై విద్యార్థులకు వివరించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ప్యానల్ అడ్వకేట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్యానల్ అడ్వకేట్స్ మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు బాల్యవివాహాల గురించి పలు చట్టాలను వివరించారు.

# ప్రతిపక్షంలో ఎన్నో పోరాటాలు చేసిన టిడిపి కార్యకర్తలు

- కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేపే తెలుగు దేశం పార్టీ
- తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి
- ఉత్తమ కార్యకర్త సర్టిఫికెట్లు అందించిన ఎమ్మెల్యే

**తణుకు జనవరి 8(మనసులో మాట)..** ప్రతిపక్షంలో ఉన్న సమయంలో సైతం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాయకులు ఎన్నో పోరాటాలు చేశారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి దురాగతాలను, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను, ప్రజా ప్రతినిధుల దుర్మార్గాలను ఐదు ఏళ్లపాటు చేసిన పోరాటం మరువలేనిదని అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఇంటింటికి నిర్వహించిన కార్యక్రమంలో బూత్ ఇన్చార్జిలుగా తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన కృషిని అభినందిస్తూ వారికి ఉత్తమ కార్యకర్తల సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా తణుకు కూటమి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ కష్టపడి పని చేసే కార్యకర్తలకు పార్టీలో ఎప్పుడు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని సంస్థాగత వ్యవస్థ కేవలం తెలుగుదేశం పార్టీకే సొంతం అని అన్నారు తణుకు నియోజవర్గంలో సుమారు మూడు వేలకు పైగా సంస్థాగత నిర్మాణంలో భాగస్వాములైన కార్యకర్తలు ఉన్నారని చెప్పారు. కుటుంబ సాధికార కార్యకర్తల నుంచి బూత్ ఇన్చార్జీలు, యూనిట్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జిలు, గ్రామ కమిటీలు, వార్డు కమిటీలు, మండల కమిటీలతో పాటు నియోజకవర్గంలోని వివిధ అనుబంధ విభాగాలు జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి కమిటీల్లో వివిధ దశల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరికీ అవకాశాలు కల్పించారని అన్నారు. తెలుగుదేశం పార్టీలో పార్టీ పదవి అనేది ఒక గర్వకారణం అని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా పార్టీ సంస్థాగత నిర్మాణంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ మరోవైపు రాజకీయపరంగా రాజకీయాల్లో పార్టీను ముందుకు నడిపిస్తున్నట్లు గుర్తు చేశారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా బడుగు బలహీన వర్గాల ప్రాధాన్యత ఇచ్చి అనేక మందికి రాజకీయ అవకాశాలు కల్పించారని తెలిపారు. అదే బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ముందుకు వెళుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో కేటాయించిన పదవులు ఎస్సీ, ఎస్టీల్లో 50 శాతం కేటాయించినట్లు తెలిపారు తెలుగుదేశం పార్టీ అన్ని సామాజిక వర్గాలకు చెందిన పార్టీ అని గుర్తుంచుకోవాలని అన్నారు. భవిష్యత్తులో పార్టీను మరింత అభివృద్ధి చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు 2029లో జరిగే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం సాధించే విధంగా మరింత కృషి చేయాలని ఎమ్మెల్యే రాధాకృష్ణ కోరారు. అధికారంలోకి వచ్చామని స్తబ్దుగా ఉండకుండా అభివృద్ధి, సంక్షేమంతో పాటు రాజకీయాలలో సైతం చురుగ్గా పనిచేయాలని కోరారు. తల్లి లాంటి పార్టీని కాపాడుకుంటూ భవిష్యత్తులో మరోసారి తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉత్తమ కార్యకర్తల సర్టిఫికెట్లను అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్ జగన్‌ని తాడేపల్లి లో కలిసిన వైస్సార్ సీపీ నాయకులు

# భవిష్యత్ మనదే అని ఉత్తేజపరచిన జగన్



**గోకవరం (మనసులో మాట), జనవరి 8:** వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని కేంద్రకార్యాలయం తాడేపల్లి లో గోకవరం మండల జడ్పీటీసీ, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గుల్లా ఏడుకొండలు, పెద్దాపురం జిల్లా కోర్టు ఎ.పి.పి రాగం కామేశ్వరరావు, గాదెలపాలెం మాజీ సర్పంచ్ గునిపే ఏడుకొండలు, రంగంపేట వైస్సార్ సీపీ నాయకుడు కొండేపూడి శ్రీనివాసరావు కలిసి వారికి పుష్పగుచ్ఛాలు ఇచ్చి నూతన సమత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వైఎస్ జగన్ ఆప్యాయతగా పలకరించి జగ్గంపేట నియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్చ్ తోట నరసింహంని, రాంజీ గురించి వారు ఎలాగున్నారు అని అడిగినట్టుగా తెలిపారు. పార్టీకోసం కష్టపడి పనిచేయండి భవిష్యత్ అంతా మనదే అని ఉత్తేజపరచియున్నారని తెలిపారు. సోషల్మీడియా కేసులు జాగ్రత్తగా చూడమని కార్యకర్తలకు లీగల్ గా చూసి వారికి ఏ ఇబ్బంది కలగ కుండా చూడమని న్యాయవాది గుల్లా ఏడుకొండలు ను ఆదేశించినట్టు తెలిపారు. జగన్ బరోషా పార్టీకోసం మరింత శ్రమించాలని అనిపించినట్టు నాయకులు తెలిపారు.

### జూదానికి ఉన్న పర్మిషన్..

# పేదవాడి 'గూడు' గోడుకు లేదా?

### పిఠాపురంలో ఇళ్ల స్థలాల బాధితుల ఆవేదన - పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధం



**పిఠాపురం, (మనసులో మాట) జనవరి 08:** ప్రతి సంవత్సరం "కోడి పందాలకు పర్మిషన్ ఉంది.. గుంట ఆటలకు పర్మిషన్ ఉంది.. పేకాట క్లబ్బులకు పర్మిషన్ ఉంది.. కానీ కట్టుకోవడానికి నీడ లేక, అద్దెలు కట్టలేక అల్లాడుతున్న పేదవాడి గోడు వినిపించుకోవడానికి పర్మిషన్ లేదా?" అంటూ పిఠాపురం ఇందిరా నగర్ ఇళ్ల స్థలాల బాధితులతో కలిసి సిపిఐ పిఠాపురం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ప్రభుత్వాన్ని నిలదీశారు. గురువారం మీడియాతో మాట్లాడిన బాధితులు, తమ ఇళ్ల స్థలాల సమస్యపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ, శుక్రవారం సంక్రాంతి సంబరాల కోసం పిఠాపురం వస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు తమ సమస్యను మానవత్వంతో వినాలని కోరారు. "మేము సంబరాలు చూడటానికి రావడం లేదు, మా బతుకు భారమై వస్తున్నాం. పట్టణ పరిసరాల్లో సేకరించిన భూమిని ఒక్కొక్కరికి రెండు సెంట్లు కేటాయించాలి. లేనిపక్షంలో మాకు నిలువ నీడ కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. ప్రజలకు కావాల్సింది సంబరాలా? అభివృద్ధియా? ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారా లేక కేవలం పండుగ హడావుడిని కోరుకుంటున్నారా అని వారు ప్రశ్నించారు. స్టార్ హోదా, సెలబ్రిటీ గుర్తింపుతో ఓట్లు వేయించుకుని, ఐదేళ్లు ప్రజలను విస్మరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. "ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించడమే మా లక్ష్యం. ఐదేళ్ల పాటు దాచుకోవాలనే బుద్ధి ఉంటే ప్రజలు బుద్ధి చెప్తారు. ఇప్పటికైనా ప్రజల మధ్యకు వచ్చి సమస్యలు తెలుసుకోండి. మాకు ఇళ్ల స్థలాలు చూపించకపోతే, ప్రజలే మీకు ఇంటి దారి చూపిస్తారు" అని బాధితులు ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కిలాడి రాజేశ్వరి, గౌరి, పద్మావతి, ధోరణి పెద్ద సంఖ్యలో ఇళ్ల స్థలాల బాధితులు పాల్గొన్నారు.

### గ్రామపంచాయతీ సమావేశంలో

# రెండు వర్గాలు కొట్లాట

### - సర్పంచ్ భర్తకు తీవ్ర గాయాలు





**అమలాపురం (మనసులో మాట) జనవరి 8..** గ్రామ పంచాయతీ వద్ద జరిగిన సమావేశంలో రెండు వర్గాలు వారు మధ్య చెలరేగిన వివాదం తారస్థాయికి చేరి జరిగిన కొట్లాటలో సర్పంచ్ భర్త తలకు తీవ్ర గాయం కావడంతో అమలాపురం కిమ్స్ ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి అమలాపురం రూరల్ కామనగరువు గ్రామపంచాయతీ వద్ద గురువారం సర్పంచ్ నక్కా అరుణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం కామగరువు పంచాయతీ లో సగభాగం మున్సిపాలిటీలో కలిపే నిమిత్తం ఇప్పటికే మున్సిపాలిటీలో మూడు మేజర్ పంచాయతీలను కలిపే క్రమంలో రెండు పంచాయతీలు ఆమోదం తెలుపుతూ తీర్మానం ఇవ్వగా కామనగరవు పంచాయతీ ఒక్కటే తీర్మానం చేయవలసి ఉంది . ఈ నేపథ్యంలో గురువారం జరిగిన సమావేశంలో రెండు వర్గాల వారి మధ్య చెలరేగిన వివాదం తారస్తాయికి చేరింది. పంచాయతీ నిధులు ఒక వర్గం వారి గ్రామాల్లో మాత్రమే అభివృద్ధికి పెట్టారని మిగిలిన వర్గం వారు ఆరోపించగా ఇరువురు కలబడి కేకలు వేసుకుని ఒకరి నొకరు తోచుకోగా ఆ ప్రాంతంలో తీవ్ర గందరగోల పరిస్థితి నెలకొన్నాయి. దీంతో ఒకరినొకరు కొట్టుకునే ప్రయత్నంలో అక్కడే ఉన్న కుర్చీలను పగలగొట్టి విసురుకుంటూ ఒకరొ నొకరు కొట్టుకునే ప్రయత్నాలు చేయగా సర్పంచ్ భర్త చంద్రశేఖర్ ఇరువురికి నచ్చ చెప్పడానికి వారి వద్దకు వెళ్లగా కొంతమంది కుర్చీతో చంద్రశేఖర్ తలపై కొట్టగా తలకు తీవ్ర గాయం అయింది. వెంటనే అక్కడ ఉన్నవారు అమలాపురం కిమ్స్ ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు. ఇదిలా ఉండగా రాత్రి 7 గంటల సమయంలో కిమ్స్ ఆస్పత్రి ప్రధాన రోడ్డు వద్ద సర్పంచ్ భర్త చంద్రశేఖర్ ను గాయపరిచిన వారిని వెంటనే అరెస్టు చేయాలని సర్పంచ్ వర్గీయులు రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు నిర్లక్ష్య వైఖరి నిశించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అలాగే సర్పంచ్ భర్తను గాయపరిచిన వారిని మంత్రి కొమ్ముకాస్తున్నారని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సర్పంచ్ ను గాయపరిచిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేయాలని లేని పక్షంలో ఆందోళన కొనసాగిస్తామని పెద్ద ఎత్తున నినాదాలు చేయగా రోడ్డుపై ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. అనంతరం పోలీసులు రంగ ప్రవేశం చేసి గాయపరిచిన వారిపై కేసులు నమోదు చేస్తామని చెప్పడంతో వారు ఆందోళన విరమించారు.

# పాస్‌బుక్‌ల పేరుతో 700 కోట్ల రూపాయల వృథా

### ప్రజాధనంపై గత ప్రభుత్వ నిర్లక్ష్యం - మండల తెదేపా అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి



**కాజులూరు మనసులో మాట జనవరి 8..** గత ప్రభుత్వ పాలనలో ప్రజాధనం ఎలా వృథా అవుతోందనే దానికి పాస్‌బుక్‌ల వ్యవహారమే నిదర్శనమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి తీవ్రంగా విమర్శించారు. గురువారం మండలంలోని కుయ్యేరు గ్రామంలో రాజముద్రలతో ముద్రించిన పాసు బుక్కులను తాహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ తెదేపా మండలం అధ్యక్షుడు నారాయణమూర్తి సంయుక్తంగా రైతులకు అందించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి తెదేపా మండల అధ్యక్షుడు నారాయణమూర్తి మాట్లాడుతూ రైతులు, పేదల అభివృద్ధి పేరుతో గత ప్రభుత్వం చేపట్టిన ఈ పాస్‌బుక్‌ల ప్రాజెక్టు చివరకు ప్రజలకే భారంగా మారిందని ఆయన ఆరోపించారు. పాస్‌బుక్‌ల ముద్రణ, పంపిణీ పేరుతో దాదాపు 700 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం ప్రజాధన దుర్వినియోగమే అని నారాయణమూర్తి అన్నారు. ఇప్పటికే ఉన్న వ్యవస్థలను మెరుగుపరచకుండా, అవసరం లేని మార్పులు చేస్తూ కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం వెనుక గత ప్రభుత్వ అసమర్థత స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. రైతులకు, లబ్ధిదారులకు నిజంగా ఉపయోగపడే విధంగా పథకాలు అమలు చేయాల్సిన గత ప్రభుత్వం, కేవలం ప్రచార ఆర్భాటం కోసమే పాస్‌బుక్‌లను మళ్లీ మళ్లీ మార్చుతూ ప్రజాధనాన్ని వృథా చేస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ డబ్బుతో గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, సాగునీటి సౌకర్యాలు కల్పించవచ్చని, కానీ అలాంటి ప్రాధాన్య అంశాలను గత ప్రభుత్వం పక్కన పెట్టిందని పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాల్సిన సమయంలో, నిరుపయోగ ఖర్చులతో ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం దెబ్బతింటోందని నారాయణమూర్తి అన్నారు. ఇలాంటి నిర్ణయాల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరింత చినిగించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారుల్లోకి వచ్చాక ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సూపర్ సిక్స్ అమలు చేసిందన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తూ రాష్ట్రంలోకి లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకువచ్చింది అన్నారు. ప్రస్తుతం మండలంలోని 15 కోట్ల రూపాయలతో లింకు రోడ్లను అభివృద్ధి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిల్లి కృష్ణమూర్తి ఎంపీటీసీ చీకట్ల సత్యనారాయణ రామచంద్రపురం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెడ్డి శేషారావు గ్రామ తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు నందికోళ్ల గ్రామం నందికోళ్ల అన్నవరం పిల్లి సుబ్రహ్మణ్యం చోడిశెట్టి వీరభద్రరావు నిమ్మల రాజేష్ నందిగోళ్ళ పోతయ్య నాయుడు రైతులు పాల్గొన్నారు.



### తంటికొండ స్వామి వారి

# హుండీ లెక్కింపు

- 5 నెలల 2 రోజులులకు రూ. 807656 లక్షలు
- దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్నదొర

**గోకవరం (మనసులో మాట), జనవరి 8:** గోకవరం మండలం తంటికొండ గ్రామంలో కలియుగ దైవంగా వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో గురువారం దేవదాయ ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో శ్రీ స్వామి వారి సన్నిధిలోని హుండీ లెక్కింపు నిర్వహించారు. హుండీలు లెక్కించగా 5 నెలల 2 రోజులు లకు రూ 8,07,656 లక్షలు ఆదాయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి జిల్లా దేవదాయ శాఖ కార్యాలయం నుండి అధికారులు, దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్నదొర, కార్యనిర్వాహణాధికారి చల్లా ఉదయ బాబు నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు చింతల నాగేశ్వరరావు, సుంకర వీరమణి (చంటి), వల్లూరి ప్రసాద్, మడకం పద్మ పాల్గొన్నారు.

# కంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ప్రత్తిపాడు. ( మనసులో మాట) జనవరి 8..** కంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎం.సీ.ఆర్ . ఫౌండేషన్ చైర్మన్ మిద్దిఎమ్ చిన్నారావ్ అన్నారు. ప్రత్తిపాడు లోని డిఎన్టి స్కూల్ సమీపంలో పెయిత్ హోమ్ చర్చి వద్ద ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురువారం మిద్దెం చెన్నారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారావు మాట్లాడుతూ కంటి వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే శాశ్వత అంధత్వానికి గురయ్యే ప్రమాదం ఉందని ముందు గా కంటి పరీక్షల ద్వారా భవిష్యత్తులో కంటికి వచ్చే వ్యాధులు గుర్తించవచ్చు అన్నారు. అగర్వాల్ కంటి ఆసుపత్రి, సత్య ఐ కేర్ కంటి ఆసుపత్రి వైద్యా నిపుణులు రాము, సిబ్బంది కే ప్రసాద్, ఎస్ సరిత, డి కుమారి 120 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి రోగులకు ఎం సి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎం చిన్నారావు, మందులు పంపిణీ చేశారు. ఫెయిత్ హోమ్ చర్చ్ సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శిబిరం నిర్వాహక కమిటీ సభ్యులు వీరబాబు,పద్మ,రాంబాబు గిరేష్, దావీద్,భవాని,సకినా, తదితరు పాల్గొన్నారు.

### నన్నయ యూనివర్సిటీ

# పురుషుల క్రికెట్ జట్టు ఎంపిక

### ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎన్.పి అబ్బాయి రెడ్డి




**అనపర్తి (మనసులో మాట) జనవరి 8:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ పురుషుల క్రికెట్ జట్టు ఎంపికలు, అనపర్తి లోని జీబీఆర్ డిగ్రీ కళాశాలలో ఈనెల 7,8 తేదీల్లో జరిగాయి. ఈ ఎంపీకలకు ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు సుమారు 80 మంది హాజరయ్యారు. ఈ ఎంపికలకు యూనివర్సిటీ అబ్జర్వర్గా డాక్టర్ బి. రామగోపాల్ అసిస్టెంట్ డైరెక్టర్, సెలెక్షన్ కమిటీ మెంబర్లుగా డాక్టర్ వై పోలిరెడ్డి గోపన్న పాలెం కళాశాల ప్రిన్సిపల్, యూనివర్సిటీ కోచ్ సిహెచ్ వి సుబ్రహ్మణ్యం హాజరయ్యారు . క్రీడాకారులకు పరీక్షలు నిర్వహించగా, ప్రతిభగల 16 మంది సభ్యులతో కూడిన క్రికెట్ జట్టును గురువారం ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎన్.పి అబ్బాయి రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి

### వాడపల్లి ఆలయ చైర్మన్ ముదునూరు వెంకటరాజు



**కొత్తపేట (మనసులో మాట )జనవరి 8..** వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలన మండలి మొదటి సమావేశం. కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయ పాలకమండలి సభ్యులతో మొదటి సమావేశం ఉపకమీషనర్, కార్యనిర్వాహణాధికారి కార్యాలయం లో మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భోగి రోజున జరుగు గోదా కళ్యాణం మునుపటికంటే ఈసారి బాగా నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఆలయంలో పలు అభివృద్ధి పనుల గూర్చి చర్చించడం జరిగింది. ఈ సమావేశం లో ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమీషనర్ నల్లం సూర్య చక్రధరరావు పాలకమండలి సభ్యులు చలుమూరి రాంబాబు, గంగవరపు పద్మావతి కాసా చాముండేశ్వరి, కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, పెండెం కుమారి, పెండ్యాల భవాని, సలాది నాగేశ్వరరావు, సరేళ్ల సరిత, ఏపుగంటి విజయకుమారి, చింతపల్లి సత్యనారాయణ, తమ్మన సాయి ప్రసాద్, యల్లమిల్లి సీగంద్ర కుమారి, శిష్టా సూర్య కుటుంబరావు, దాలిపర్తి శ్రీలక్ష్మి, గోశాల అప్పలనరస, వాడపల్లి సుందర శేషావతారం పాల్గొన్నారు.



## నేడు రాజమహేంద్రవరం మోడల్ కెరీర్ సెంటర్లో జాబ్ మేళా

**- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు**

**- జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్**

రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 8:తూర్పు గోదావరి జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజమండ్రి అర్బన్ నియోజకవర్గంలోని మోడల్ కెరీర్ సెంటర్ ప్రాంగణంలో నేటి ( శుక్రవారం) ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కే హరీష్ చంద్ర ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో కిసాన్ మార్ట్, అద్విత ఆగ్రోస్, అపోలో ఫార్మసీ, నవతా, పేటిఎం కంపెనీలోని పలు రకాల పోస్టుల భర్తీ కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఐటీఐ, డిప్లొమా, నుండి ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన, అనుభవం ఉన్న లేదా ఆసక్తి గల 19 నుండి 35 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని వివరించారు. ఎంపికైన వారికి తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా హ్జాూం:ౕ/అఎబతీశ్రీ.ఏశీవ/యట1ఘఎ25 లింక్ ద్వారా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయి, రెజ్యూమ్, ఆధార్, సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో సిద్ధంగా మేళాకు హాజరుకావాలని సూచించారు.మరిన్ని వివరాలకు 9533221189 నెంబర్‌ను సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ తెలిపారు.

## ఏలేశ్వరం స్టేషన్ పరిధిలో క్రైమ్ రేట్ బాగా తగ్గింది

**పెద్దాపురం డి ఎస్ పి డి. శ్రీహరి రాజు**



**ఏలేశ్వరం (మనసులో మాట) జనవరి 8..** ఏలేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ రేట్ బాగా తగ్గిందని పెద్దాపురం డి.ఎస్.పి. డి శ్రీహరి రాజు అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా డీఎస్పీ ఏలేశ్వరం పోలీస్ స్టేషన్ కు విచ్చేశారు. తొలుత స్టేషన్లో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పిశ్రీ హరి రాజు మాట్లాడుతూ ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు, ఏలేశ్వరం ఎస్సై ఎన్. రామలింగేశ్వరరావు, సిబ్బంది పనితీరు బాగా ఉందన్నారు. స్థానికంగా 2025 సంవత్సరంలో జరిగిన బట్టల షాప్, నగల దుకాణంలో జరిగిన చోరీలను టెక్నాలజీ సహాయంతో వేగవంతంగా కేసులను ఛేదించి, బంగారం రికవరీ చేశారని తెలిపారు. అలాగే స్పెషల్ డ్రైవ్ల నిర్వహించి దొంగతనాలకు గురైన మోటర్ బైకులు, సెల్ ఫోన్లు దొంగలను గుర్తించి పట్టుకోవడం జరిగిందని, బైకుల యజమానులకు వారి సొత్తు అప్పజెప్పడం జరిగిందన్నారు. పోలీస్ యంత్రాంగం అప్రమత్తతో మెలిగి నేరాలను శీఘ్రంగా అరికట్టారని, వీరేందర్నీ అభినందిస్తున్నాను అన్నారు.హైవే బస్ స్టాండ్ ల వద్ద, బస్ స్టేషన్లలో చైన్ స్నేకర్స్, జేబుదొంగలను అరికట్టేందుకు, ప్రయాణికుల భద్రత దృష్ట్యా పోలీస్ నిఘా పెంచామని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో నేరాల సంఖ్య తగ్గడంతో పాటు, ప్రశాంత వాతావరణం నెలకొంది అన్నారు. రానున్న సంక్రాంతి ఉత్సవాలను ప్రజలు శాంతియుత వాతావరణం లో బంధుమిత్రులతో ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. సంక్రాంతి పేరు చెప్పి నిబంధనకు విరుద్ధంగా ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినా, కోడిపందాలు, జూధాలు నిర్వహించినా, ప్రోత్సహించిన చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రత్తిపాడు సిఐ బి సూర్య అప్పారావు, ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామలింగేశ్వర రావు సిబ్బంది పాల్గొన్నారు.

## వీఆర్వో ఉమామహేశ్వరరావుకు పదోన్నతి



**కపిలేశ్వర పురం (మనసులో మాట) జనవరి 8..** కపిలేశ్వరపురం మండలం వాకతిప్ప గ్రామంలో వీఆర్వో గా పనిచేస్తున్న గన్నవరపు ఉమామహేశ్వరరావుకు రాజమండ్రి పోలవరం ప్రాజెక్ట్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా తాహశీల్దార్ జి శ్రీనివాస్ ను వీఆర్వోలు , వాకతిప్ప టీడీపీ సీనియర్ నాయకులు అల్లూరి రామకృష్ణ చౌదరి, వాక తిప్ప సర్పంచ్ కోరిపెల్ల నాగ స్రవంతి, జే ఏ సి నాయకులు జుత్తుగ మల్లికార్జును , కపిలేశ్వరపు రం సర్పంచ్ సాకా శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

# హామీల అమలు చేయాలని ప్రశ్నిస్తే కేసులా..?

**ప్రభుత్వ తీరుపై నేడు కలెక్టరేట్ వద్ద నిరసన - వైఎస్ఆర్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు సూర్యప్రకాశ్**



**రామచంద్రపురం(మనసులో మాట) జనవరి 08..** గడచిన ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తున్న విద్యార్థి యువజన విభాగాల నాయకులు, ప్రజా సంఘాల కార్యకర్తల పైనా చంద్రబాబునాయుడు ప్రభుత్వం కేసులు పెట్టడం దుర్మార్గమని, వైఎస్ఆర్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు, రామచంద్రపురం నియోజకవర్గ సమన్వయకర్త పిల్లి సూర్యప్రకాశ్ ధ్వజమెత్తారు. పట్టణంలోని గాంధీపేటలో గల పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ నాయకులతోకలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా 20 నెలలు గడుస్తున్నా నిరుద్యోగ యువతకు ఇస్తానని హామీనిచ్చిన నిరుద్యోగ భృతిని ఇవ్వాలని విద్యార్థి సంఘాలు ప్రభుత్వాన్ని నిలదీస్తే తట్టుకోలేని చంద్రబాబు ప్రభుత్వం విద్యార్థులపై రౌడీషీట్లు ఓపెన్ చేయటం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. అమలు సాధ్యం కాని హామీలను ఇచ్చి గద్దెనెక్కిన చంద్రబాబు ప్రభుత్వం అధికారం వచ్చిన తరువాత యువతను, ప్రజలను అన్ని విధాలుగా వెన్నుపోటు పొడుస్తున్నారన్నారు. జాబ్ కేలండర్ విడుదల చేయాలని విజయనరగం జిల్లాలో నరసన కార్యక్రమం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నేతలపై పోలీసులు కేసులు బనాయించి అణగదొక్కాలనే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తుందన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నేడు(శుక్రవారం) ఉదయం 10 గంటలకు వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం, విద్యార్థి విభాగాల నేతృత్వంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ సంఘాల సహకారంతో అమలాపురంలోని కలెక్టర్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సూర్యప్రకాశ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థులు, పార్టీ కార్యకర్తలు, ప్రజాసంఘాల నేతలు పాల్గొని విజయవంతం చేయాలని సూర్యప్రకాశ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, పార్టీ, యువజన విభాగం, విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతో రైతులకు మేలు - ధూళిపూడి



**తాళ్ళరేవు (మనసులో మాట), జనవరి 8:** కూటమి ప్రభుత్వంలో రైతులకు అన్ని విధాల మేలు కలుగుతుందని మండల టిడిపి అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ అన్నారు. గురువారం పి. మల్లవరం పంచాయతీ రైతుసేవా కేంద్రం-2 లో రైతులు కి యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధూళిపూడి వెంకటరమణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రైతులు కి అన్ని రకాలుగా మేలు చేశారన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు సహకారం తో నీటి సంఘాలు పని తీరు వలన రైతులు సాగునీరు కోసం ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేశారన్నారు. రైతుసేవా కేంద్రంలో రైతులకు కావలసిన అన్నిరకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయిని రైతులు అందరు యూనిటీగా ఉండి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సూరంపూడి సూరిబాబు, భైరవమూర్తి, కాకర్లపూడి రాజులు, వర్మ, వీరబాబు, సుధాకర్, శ్రీను, వెంకటపతిరాజు, వ్యవసాయ సిబ్బంది తేజేశ్వరి, ప్రియాంక, కాద దుర్గ, ముమ్మిడివరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెచ్చెట్టి శ్రీలక్ష్మి శ్రీనివాస్, గౌతం, పంపన పాండురంగ, మొగలతుర్తి శ్రీను పాల్గొన్నారు.

# అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు



**రామచంద్రపురం (మనసులో మాట) జనవరి 08:** పట్టణంలోని సన్‌షైన్ స్కూల్లో సంక్రాంతి సంబరాలను పాఠశాల డైరెక్టర్ సురేష్ నేతృత్వంలో గురువారం అట్టహాసంగా నిర్వహించారు. హరిదాసులు సంకీర్తనలు, గంగిరెద్దుల ఆట పాటలు, విద్యార్థులు సాంప్రదాయ వస్త్రా అలంకరణలతో ముందుగానే పాఠశాలలో సంక్రాంతి వచ్చింది. పాఠశాల వరణంలో భోగి మంటలు వేసి భోగి విశిష్టతను విద్యార్థులు ఉపాధ్యాయులు తెలిపారు. చిన్నారులతో గొబ్బెలు, హరిదాసుల సంకీర్తల నేపథ్యం వివరిస్తూ సంక్రాంతి పండుగను జరుపుకొనే విధానాన్ని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సురేష్ మాట్లాడుతూ ముందు తరాల వారికి నేటి ఆదునికి యుగంలో తెలుగు సాంప్రదాయాలను అందిచాల్సిన అవశ్యకత ఉందన్నారు. అచ్చ తెలుగు వస్త్రాధారణ, సాంప్రదయాలు చిన్నారులకు తెలియజేయాలనే సంకల్పంతో పాఠశాలలో ముందుగానే సంక్రాంతి పండుగను నిర్వహించి విద్యార్థులకు చిన్నారులకు తెలియజేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు



సంబరాల సంతోషాల క్రాంతి సంక్రాంతి-డీఐ బీ దిలీప్ కుమార్- జైల్ వార్డర్ లేన్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలురాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 8: మన రాష్ట్రంలో అతి పెద్ద పండుగ సంక్రాంతి అని, సంతోషాల సంబరాలను ఈ పండుగ రెట్టింపు చేస్తుందని అర్బన్ రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ బీ దిలీప్ కుమార్ అన్నారు. స్థానిక 44వ వార్డులో జైల్ వార్డర్ లేన్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఐ బీ దిలీప్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు అన్ని రకాల పండుగలు సంప్రదాయాలను గూర్చి అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ప్రధానోపాధ్యాయులు మొండ్రేటి నరేష్ మాట్లాడుతూ తాను ఈ పాఠశాలకు వచ్చే సరికి అతి తక్కువగా ఉన్న రోలు, ఇప్పుడు బాగా పెరిగిందని, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల్లో జాయిన్ అవుతున్నారని అన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో తమ వార్డులో అధిక శాతం పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్చే విధంగా వార్డు పెద్దలతో మాట్లాడాను అన్నారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయిని బీవీవీఆర్ పద్మావతి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, సకుటుంబ సపరివార సమేతంగా అందరూ ఉత్సాహంగా ఈ పండుగ మూడు రోజులు వేడుకలు చేసుకుంటారని అన్నారు. పల్లెల్లో ఇళ్లు బంధుమిత్రులతో కళకలాడుతాయన్నారు. పద్మావతి చేతుల మీదుగా చిన్నారులకు భోగిపళ్ళు పోశారు. విద్యార్థులు పేర్చిన గొబ్బెమ్మలు, రంగవల్లులు బొమ్మలకొలువు ఆహుతులను అలరించాయి. దిలీప్ కుమార్ చేతుల మీదుగా భోగి మంటను వెలిగించారు. వార్డు పెద్దలు జే విజయలక్ష్మి, పీ వీరభద్రం, వీ శంకర్, పవన్ నాయుడు, శ్యామ్, సీఆర్ఎంటీ ప్రసాద్, ఉపాధ్యాయులు నారాయణ,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రేలంగిలో అమరజీవి జలధార వాటర్ ట్యాంకులు శంకుస్థాపన



**తణుకు జనవరి 8 (మనసులో మాట).** తణుకు నియోజకవర్గ శాసనసభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆదేశాల మేరకు ఇరగవరం మండలం లోని రేలంగి గ్రామంలో కేతవారిపాలెం, అంతన్నవారిపాలెం, చుక్కా వారితోట గ్రామాలలో అమరజీవి జలధార వాటర్ ట్యాంకులు శంకుస్థాపన కార్యక్రమాలు కూటమి నాయకులతో జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చుక్కా సాయిబాబు మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు కల్పించడంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక వ్యక్తి విజనరీ నాయకుడు రాధాకృష్ణ అని అన్నారు .కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమాన్ని అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరగవరం మండలం టిడిపి అధ్యక్షులు గూడూరి నాగరాజు, గ్రామ సర్పంచ్ చేబ్రోలు స్వరాజ్యం, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు కామన రాంబాబు, జనసేన అధ్యక్షులు పసుపులేటి అబ్బులు బిజెపి నాయకులు సిరిగినీడి గాంధీ, సెక్రటరీలు జట్టిబోయిన నాగేశ్వరరావు, మంగిన శ్రీనివాస్, పసుపులేటి గణేష్, మార్కెట్ డైరెక్టర్ కాశగాని రామకృష్ణ, ఎక్స్ ఎంపీటీసీ కామన ఏడుకొండలు నాయకులు మంగిన శ్రీను, చిలిఅశోక్, యడ్లపల్లి ఆనందరావు, పామర్తి సుబ్రమణ్యం, భాస్కర్ రావు, శివ, కనకయ్య వెంకట్రావు మరియు పంచాయతీ సిబ్బంది సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ




**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 8:** యూటీఎఫ్ తూర్పు గోదావరి జిల్లా క్యాలెండర్ ను పీడీఎఫ్ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి ఆవిష్కరించారు. గురువారం రాజమండ్రి యూటీఎఫ్ హోమ్ లో నూతనంగా తయారు చేసిన జిల్లా క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులకు బోధ నేతర కార్యక్రమాలు పెరిగిపోతున్నాయని, భవిష్యత్తులో ఇది ప్రభుత్వ విద్యా రంగానికి ఎంతో నష్టం చేకూరుస్తుందన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్ అరుణకుమారి, గౌరవ అధ్యక్షుడు వీవీ రమణ, యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈవీఎస్ ఆర్ ప్రసాద్, ఏ షరీఫ్, కోశాధికారి పీ శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర కౌన్సిలర్ పీ జయకర్, ఉపాధ్యక్షులు జే రూపస్ రావు, ఎం విజయ గౌరీ, జిల్లా కార్యదర్శులు ఈ శ్రీమణి, ఎం దయానిధి, కే రమేష్ బాబు, ఎం శ్రీనివాస్, కెవిఎస్ ప్రకాష్, ఎం నరేష్, రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు, మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఎంతోమంది ఆకలి తీర్చిన మహోన్నతురాలు డొక్కా సీతమ్మ

**డొక్కా సీతమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ**

**తణుకు జనవరి 8(మనసులో మాట)..** ఏ సౌకర్యం లేని రోజుల్లో ఆకలితో వచ్చిన ప్రతి ఒక్కరి ఆకలిని తీర్చిన మహోన్నతురాలు డొక్కా సీతమ్మ అని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. గురువారం తణుకు మండలం పైడిపర్రు జడ్పీ హైస్కూల్ ఆవరణలో డొక్కా సీతమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతోమంది మహనీయులను గుర్తించుకునే విధంగా వారి పేర్లను వివిధ పథకాలకు పెడుతూ భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆలోచనల మేరకు డొక్కా సీతమ్మ పేరును మధ్యాహ్న భోజన పథకానికి పెట్టడం అభినందనీయమని అన్నారు. ఎంతోమందికి ఆదర్శంగా నిలిచిన మహోన్నతుల ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు వారి బాటలో నడవాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేసి ప్రతి గ్రామానికి మోడల్ స్కూల్ ఏర్పాటు చేసి విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చారని గుర్తు చేశారు. తల్లికి వందనం పేరుతో కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ డబ్బులు వేసే విధంగా కూటమి చర్యలు తీసుకుందని చెప్పారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యార్థులకు కిట్లు అందజేయడంతో పాటు నాణ్యమైన బియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో డొక్కా సీతమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కోటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎ.పి.ఆర్.ఎస్.ఎ. నూతన కార్యవర్గం ఎన్నిక




**అమలాపురం (మనసులో మాట) జనవరి:** 8డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏపీఆర్ఎస్ఏ లో ఎన్నికలకు సంబంధించి గురువారం ఏపీ ఆర్ ఎస్ ఏ రాష్ట్ర సహాయ అధ్యక్షులు కాకినాడ జిల్లా అధ్యక్షులు పితాని త్రినాధరావు,ఎన్నికల అధికారి వారి సమక్షంలో మొత్తం 16 పోస్టులకు గాను 16 నామినేషన్లు రాగా, ఇతర రెవిన్యూ ఉద్యోగులునుండి ఏవిధమైన నామినేషన్లు వెయ్యని కారణంగా, నామినేషను వేసిన 16 మందిని ఇనానమస్ గా ఎన్నుకోవడం జరిగిందని త్రినాధ రావు పేర్కొన్నారు. జిల్లా ప్రెసిడెంట్ గా వి.ఎస్. దివాకర్, బి.మృత్యుంజయరావులు, అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎ.సుబ్రమన్యేశ్వరరావు, వైస్ ప్రేసేడెంటు-1 గా, వై.రాంబాబు, ప్రేసేడెంటు-2 గా ఆర్.డి.ఆర్,సిహెచ్. మూర్తి, వైస్ ప్రేసేడెంటు-3, జి.లలిత., వైస్ ప్రేసేడెంటు-4, డి.శ్రీనువాసరావు,సెక్రటరీ, గా ఎం.డి. ఇబ్రహీం,ఆర్గనైజింగ్ సెక్రటరీ గా, పి.బి.వి.ఎస్.కిషోర్ బి.గోపాల కృష్ణ, జాయింట్ సెక్రటరీ-1, కే.రత్నాకర బాబు, - జాయింట్ సెక్రటరీ-2, ఎం. హరి చంద్ర వర ప్రసాద్, జాయింట్ సెక్రటరీ-3, సి హెచ్. వెంకట నారాయణ ఓ.ఎస్. జాయింట్ సెక్రటరీ-4, సి.హెచ్. భాస్కర్, ట్రేజరర్ గా, కే. మురళీకృష్ణ ఇసి.మెంబర్-1, జి.ఎస్.వి. బాల, ఇసి.మెంబర్-1 గా ఎన్నుకోవడం జరిగినది. ఈ ఎన్నికలు ప్రశాంతవాతావరణం లో జరిగాయని ఎన్నికల అధికారి తెలియచేసారు.

## సంజీవరెడ్డిని కలిసిన ఐఎన్‌టీయూసీ నాయకుల బృందం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 8:** ఐఎన్‌టీయూసీ అఖిల భారత అధ్యక్షుడు జీ సంజీవరెడ్డి, కార్యనిర్వాహణ అధ్యక్షుడు జీ సత్యజిత్ రెడ్డి ఏపీఎస్ఎస్ఈఈ 327 యూనియన్ డెవరీ ఆవిష్కరణకు విజయవాడ విచ్చేశారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు వాసంశెట్టి గంగాధరరావు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి (ఓఎన్‌జిసి) టీ నారాయణరావు, ఇటీవల రాజమండ్రి అర్బన్ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడిగా నియమితులైన ఎం శివకుమార్ గౌడ్, కోస్టల్ పేపర్స్ యూనియన్ అధ్యక్షుడు జీ సాయిబాబా, ఐటీసీ యూనియన్ చిక్కాల శ్రీనివాస్, క్వారీ లారీ యూనియన్ అధ్యక్షుడు తిరగటి రమణ, ప్రధాన కార్యదర్శి పోడి పాపారావు, ఉపాధ్యక్షుడు ఏసుబాబు, న్యాయ సలహాదారులు చిలక డివి ప్రసాద్, సురేష్ తదితరులు వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆల్ ఇండియా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు జీ సంజీవరెడ్డి చేతుల మీదుగా కోస్టల్ పేపర్స్ యూనియన్ ఐ ఎన్ టీయూసీ కి రిజిస్టర్డ్ అనుబంధ పత్రం అందజేశారు. ఐఎన్‌టియుసి బలోపేతంతో పాటు కార్మికుల సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన కార్యాచరణపై పలు అంశాలపై చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, ఆంధ్ర, తెలంగాణ ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి ఆర్డీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# నేడు వెదురుపాక రానున్న సీఎం చంద్రబాబు

## - ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్



**తూర్పు గోదావరి జిల్లా (మనసులో మాట), జనవరి 8:** పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నేడు (శుక్రవారం) మండపేట నియోజక వర్గం మండల కేంద్రం రాయవరం గ్రామంలో నిర్వహించనున్న కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరు కానున్న నేపథ్యంలో ఏర్పాట్లను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హోదాలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయ కర్త పెందుర్తి వెంకటేష్ ఉదయం నుంచి వెదురుపాక గ్రామంలో క్షేత్ర స్థాయి పరిశీలన నిర్వహించి ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, మండపేట, అనపర్తి ఎమ్మెల్యేలు వేగుళ్ల జోగేశ్వర రావు, నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వీఐపీ -సామాన్య ప్రజల రాకపోకల మార్గాలు, వాహనాల పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు తదితర అంశాలను క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించారు. సీఎం పర్యటనను దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూడాలని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. గురువారం రాయవరం మండలం వెదురుపాక గ్రామంలో సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్, సీఎం ప్రయాణించే రూట్ మ్యాప్ తదితర అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భద్రతా చర్యల దృష్ట్యా ముందస్తు ప్రణాళికల అమలుపై సమీక్ష జరిపారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్తు సరఫరా, మెడికల్ క్యాంపులు, రహదారి మరమ్మతులు తదితర ఏర్పాట్లను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, డిజిటల్ స్క్రీన్, ప్రత్యక్ష ప్రసారం, మీడియా గ్యాలరీ, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.



ఇదే సందర్భంగా పట్టాదారు పాసు పుస్తకాల (పీపీబీ) డిస్ట్రిబ్యూటర్ల ఈ కేవైసీ ప్రక్రియలో జిల్లా వ్యాప్తంగా పురోగతిని సమీక్షించారు. దేవరపల్లిలో 1275 ఖాతాలకు గాను 799, కడియంలో 4555 ఖాతాలకు 2709, సీతానగరంలో 662 ఖాతాలకు 384, మండపేట మండలంలో 8926 ఖాతాలకు 4228, ఉండ్రాజవరం మండలంలో 4003 ఖాతాలకు 1879, కోరుకొండలో 2435 ఖాతాలకు 1118, నల్లజర్లలో 2101 ఖాతాలకు 952, కపిలేశ్వరపురంలో 15298 ఖాతాలకు 6593, బిక్కవోలులో 14121 ఖాతాలకు 5672, రాజమహేంద్రవరం రూరల్‌లో 970 ఖాతాలకు 387, నిడదవోలులో 7033 ఖాతాలకు 2754, చాగల్లులో 2593 ఖాతాలకు 1014, గోకవరంలో 1882 ఖాతాలకు 696, కొవ్వూరులో 3944 ఖాతాలకు 1441, గోపాలపురంలో 2120 ఖాతాలకు 759, తాళ్లపూడిలో 2983 ఖాతాలకు 1032, పెరవలిలో 2856 ఖాతాలకు 889, రంగంపేటలో 12185 ఖాతాలకు 3251, అనపర్తిలో 9051 ఖాతాలకు 2258, రాయవరంలో 17687 ఖాతాలకు 2750, రాజానగరం మండలంలో 1,28,488 ఖాతాలకు గాను 3087 ఈ కేవైసీలు పూర్తయ్యాయి. మిగిలిన ఖాతాల ఈ కేవైసీ ప్రక్రియను వేగవంతం చేయాలని క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచించారు. ఈ పరిశీలనలో జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు, పోలీసు, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, రవాణా, సర్వే, ఆర్‌డబ్ల్యుఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఎస్కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అభివృద్ధి పనులకు ఎంపీ శంకుస్థాపన



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 8:** స్థానిక ఎస్కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ. 5 కోట్లతో నిర్మించబోయే అదనపు తరగతి గదులకు రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, తూర్పు గోదావరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర శంకుస్థాపన చేశారు. తూర్పు గోదావరి జిల్లా కూటమి నాయకులు, కార్యకర్తలు, ఎస్కేవీటీ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## పిఠాపురం నియోజకవర్గ పరిధిలో రూ. 212 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ప్రారంభోత్సవాలు చేయనున్న డిప్యూటీ సిఎం కె.పవన్ కళ్యాణ్.

**కాకినాడ (మనసులో మాట) జనవరి 8..** పిఠాపురం సంక్రాంతి మహోత్సవాల సందర్భంగా పిఠాపురం నియోజకవర్గంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 212 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఇందులో భాగంగా పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో 4.03 కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులను, గొల్లప్రోలు పరిధిలో 80.02 లక్షల రూపాయల విలువైన అభివృద్ధి పనులను డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించనున్నారు. అదేవిధంగా పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో 12.46 కోట్లరూపాయలతో నిర్మించిన 41 ఎన్ఆర్జిఎస్ పీఆర్ రోడ్లను, 2.95 కోట్ల రూపాయలతో నిర్మించిన పిఠాపురం 33/11 విద్యుత్ సబ్ స్టేషన్,1.35 కోట్ల రూపాయలతో పిఠాపురంలో నిర్మించిన పశువుల సంతను, 3.05 కోట్ల రూపాయల తో గొల్లప్రోలు హౌసింగ్ కాలనీ వద్ద నిర్మించిన సుద్దగడ్డ బ్రిడ్జిని, 27 లక్షలరూపాయల తో గొల్లప్రోలు వద్ద నిర్మించిన సూరంపేట బ్రిడ్జిని, 1.16 కోట్ల రూపాయలతో గొల్లప్రోలు జడ్పీ హైస్కూల్ మరియు పిఠాపురం లోని ఎస్బిఎంఆర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పీఎంశ్రీ ల్యాబ్ లను ఆయన ప్రారంభిస్తారు. అదేవిధంగా రూ.9.60 కోట్లరూపాయలతో చేపట్టే ఎపిఐఐసి ప్లాటేడ్ ప్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణానికి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేస్తారు. 2 కోట్లరూపాయలతో కోనపాపుపేట వద్ద నిర్మించే కోస్టల్ రీ సైలెన్స్ పథకానికి శంకుస్థాపన చేస్తారు. పిఠాపురం నియోజకవర్గంలో ఉపాధి హామీ పథకం క్రింద 31.22 కోట్ల రూపాయలు తో చేపట్టిన 178 పశువుల షెడ్లు, 12 హెల్త్ క్లినిక్ లకు, రెండు గ్రామ పంచాయాతీ భవనాలకు శంకుస్థాపన చేస్తారు. పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో 6.05 కోట్లరూపాయలతో చేపట్టే సీసీ డ్రైన్లు, మోడల్ రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు. గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో 3 కోట్లరూపాయలతో చేపట్టే సీసీ డ్రైన్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు. పిఠాపురం నియోజకవర్గ పరిధిలో సిజిఎఫ్ గ్రాంటు క్రింద 14.05 కోట్ల రూపాయలతో వివిధ ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. అదే విధంగా 92.34 కోట్ల రూపాయల తో పంచాయతీ రాజ్, డ్వామా ఆధ్వర్యంలో ఎపీఆర్ఆర్ఎస్పి గ్రాంటు క్రింద చేపట్టే గ్రామీణ రోడ్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

# సంక్రాంతి సంబరాలకు సర్వం సిద్ధం



**పిఠాపురం,( మనసులో మాట) జనవరి 8:** సంక్రాంతి సంబరాల్లో భాగంగా పిఠాపురంలో ఈ నెల 9 నుంచి మూడు రోజుల పాటు జరగనున్న పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరుకానున్న నేపథ్యంలో గురువారం ఉదయం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్.. అధికారులతో కలిసి ఆయా శాఖల అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత ఆయన పిఠాపురం రోడ్డు భవనాల అతిథి గృహం నుంచి కుక్కుటేశ్వర స్వామి దేవాలయం, సామాజిక ఆరోగ్య కేంద్రం మీదుగా రోడ్డు మార్గంలో కాలి నడకన సంక్రాంతి సంబరాలు జరగనున్న ఆర్ .ఆర్.బి.హెచ్ఆర్ కళాశాల గ్రౌండ్ కు ట్రైల్ వాక్ నిర్వహించారు. అక్కడ జరుగుతున్న సభా వేదిక, స్టాల్స్, సాధరణ ప్రజలు, వీఐపీ ప్రవేశించే మార్గం, పీఏ సిస్టం ఇతర ప్రదేశాలను పరిశీలించారు. అక్కడ నుంచి పాడా కార్యాలయానికి చేరుకుని, రానున్న మూడు రోజులు పాటు అధికారులు నిర్వర్తించాల్సిన విధులపై ఆయా శాఖల అధికారులకు ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిఠాపురంలో శుక్రవారం నుంచి మూడు రోజులు పాటు జరుగునున్న పీఠికాపురసంక్రాంతి మహోత్సవాలు విజయవంతం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం పర్యటనలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన అధికారులకు సూచించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నుంచి ఆర్ఆర్బీహెచ్ఆర్ కళాశాల మైదానానికి చేరుకుని పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు లాంచనంగా ప్రారంభిచడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమం నిర్వహణ కు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు, ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి, హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణ, ఆర్ అండ్ బీ ఎస్ఈ జీ.కాంతు, పాడా పీడీ ఎ.శ్రీనివాసరావు, సమాచార పౌర సంబంధాల శాఖ ఏఈఐఈ సీ.బాబురావు, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.










మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
శుక్రవారం 9 జనవరి 2026


## మీకు సీమ పౌరుషం వుంటే చంద్రబాబు ను నిలదీయండి

# కూటమి నేతలపై కేతిరెడ్డి ఫైర్



**ధర్మవరం జనవరి 8 (మనసులో మాట)..** రాయలసీమ కు ఏదైనా చేశారు అంటే అది ఒక వైఎస్సార్ ఫ్యామిలీ మాత్రమే నని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూనేను మాట్లాడిన మాటకు కట్టుబడి వున్నా అని,మాకు రాయలసీమ పౌరుసం వుంది, మీకు పౌరుషం వుంటే ఇక్కడ నుండి వెళ్లిన నిధులు తిరిగి తీసుకొని రాండి మనీ తాడిపత్రి ఎమ్మెల్యే వై ఫైర్ అయ్యారు.ప్రభాకర్ రెడ్డి ని అడుగుతున్న నీకు చేతనైతే అనంతపురం నుండి పోయిన ఎయిమ్స్ ను కర్నూల్ నుండి హైకోర్టును వెనక్కు తీసుకురండి అని సవాల్ విసిరారు. కడప లో స్టీల్ ప్లాంట్ ను కట్టించండి.నేను కాదు చెప్పింది, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీలో మాట్లాడిన మాటలు, చంద్రబాబు తో నాలుగు గోడల మధ్య మాట్లాడి లిఫ్ట్ ఇరిగేషన్ ఆపినాను అని.ఆపడం తప్పుకాదా? రాయలసీమ కు మీరు చేసింది అన్యాయం కాదా అని కేతిరెడ్డి ప్రశ్నించారు.చంద్రబాబు తో మాట్లాడు ఎందుకు ఇలా చేసావు అని, లేదంటే మీరు రాయలసీమ ద్రోహులు గా మిగిలిపోతారు అని తెలిపారు.ఇలాంటి విషయం లో మాట్లాడండి, ఏ విషయం లో మాట్లాడుతారు.గెలుపు ఓటములు మామూలే,ఎవరెలా గెలిచి నారాన్నది అందరికి తెలుసునన్నారు.మన ప్రాంతానికి వచ్చిన వాటిని తిరిగి ఎలా వెళ్తాయ్ అని మండిపడ్డారు.నేను జిల్లేడు బండ ప్రాజెక్ట్ మా జగన్ రెడ్డి తో మాట్లాడి 7వందల 50 కోట్లు తీసుకోచ్చా, ఇప్పుడు వచ్చిన వారు ఎదో చేస్తామని అలాగే ఉంచారు ఎందుకు? అని నిలదీశారు. మేము తెచ్చిన వాటిని చేయలేరు.రాయలసీమ కు అన్యాయం జరుగింది అని ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

## జగన్ కు మంత్రి సత్యకుమార్ కౌంటర్

# 'సీమ ప్రజలు ఛీ కొట్టినా'



**ధర్మవరం జనవరి 8 (మనసులో మాట)..**మాజీ ముఖ్యమంత్రి జగన్ పై తీవ్ర విమర్శలు చేశారు ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్. గత ఎన్నికల్లో 11 అసెంబ్లీ స్థానాలకు పతనమై.. వారానికోసారి బెంగళూరు నుంచి తాడేపల్లి ప్యాలెస్ కు చుట్టపు చూపుగా వస్తున్నారని ఆరోపించారు. గంటల తరబడి ప్రసంగాలు చేస్తూ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి జగన్ నానా అగచాట్లు పడుతున్నారని మంత్రి ఎద్దేవా చేశారు.రాయలసీమ ప్రజలపట్ల మొసలి కన్నీరు కారుస్తున్న జగన్ మోహన్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాభవాన్ని గుర్తుచేసుకుని, దానికి గల కారణాలు తెలుసుకోవాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ హితవు పలికారు. 2019 ఎన్నికల్లో జగన్ పార్టీకి మొత్తం 52 స్థానాల్లో 49 సీట్లను కట్టబెట్టిన సీమ ప్రజలు 2024 ఎన్నికల్లో టీడీపీకి 45 స్థానాలతో ఎందుకు అందలం ఎక్కించారో గుర్తెరిగి, ఇప్పటికైనా జగన్ తన మోసపూరిత వైఖరిని మార్చుకోవాలని మంత్రి అన్నారు. గత ఎన్నికల్లో తన ఓటమి రాయలసీమ ప్రజల దురదృష్టమంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు పెత్తందారి, ఆహంకార, అప్రజాస్వామిక వైఖరికి మరోసారి అద్దంపట్టిందని పేర్కొన్నారు. జగన్ ఐదేళ్ల పాలన సీమ ప్రజలు అసహ్యించుకునేలా ఉన్నాయన్నారు. దోపిడి కోసం అనుమతి లేని పనులు రాయలసీమ ఎత్తిపోతల పథకం పేరుతో తగిన అనుమతులు లేకుండా భారీ వ్యయంతో పనులు చేపట్టిన జగన్ ఎన్జీటీ ఆదేశాలతో వాటిని అర్ధాంతరంగా నిలిపివేసిన వాస్తవాన్ని విస్మరించి, నేటి కూటమి ప్రభుత్వంపై బురుదజల్లడం తనకు అంటిన మకిలిని తొలగించుకోవడానికేనని అన్నారు. ఐదేళ్లపాలనలో పంచ భూతాలను దోచుకున్న జగన్ రెడ్డికి అభివృద్ధి, సంక్షేమాల సమన్వయ వారధిగా ఖ్యాతిగాంచిన ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడును విమర్శించే అర్హత లేదని మంత్రి స్పష్టంచేశారు. సీఎం చంద్రబాబు స్థాయికి జగన్ రెడ్డి ఏ మాత్రం సరిపోరని, వారివురి మధ్య నక్కకు నాగ లోకానికి ఉన్నంత వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. గతాన్ని మరచి తాను మళ్లీ అధికారంలోనికి వస్తానని జగన్ రెడ్డి పగటికలలు కంటున్నారని, కళ్లు తెరిచి రాష్ట్ర ప్రజలు తిరిగి ఎన్నటికీ తనను అంగీకరించరన్న కఠోర వాస్తవాన్ని జగన్ రెడ్డి తెలుసుకోవాలని మంత్రి హితవు పలికారు.

**డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ- వాస్తవాలు**

2024లో జగన్ సీఎంగా దిగిపోయే నాటికి రూ.2,400 కోట్ల మేరకు ఆరోగ్యశ్రీ బకాయిలు పెండింగ్ పెట్టారని విమర్శించారు. ఈ బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించిందన్నారు. రాజకీయ ఉనికి కోసం వైద్య సేవల అమలుపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారని మండిపడ్డారు. గత 13 నెలల కూటమి పాలనలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంకు జగన్ హయాంలో కంటే 80% పెరుగుదల నమోదైందని, లబ్ధిదారుల సంఖ్య 21% పెరిగిందని, దీని అర్ధమేంటని ప్రశ్నించారు. పదే పదే జగన్ అసత్యాలు పలుకడం ఆయనలోని నెలకొన్న నైరాశ్యాన్ని తెలియచేస్తుందన్నారు. తన నిర్వాకాలతో రాజకీయ సమాధికి చేరువగా ఉన్న మాజీ సీఎం నిరంతర అసత్యాలతో అధికార సౌధాలు నిర్మించలేరని మంత్రి ఎద్దేవా చేశారు. వైద్యం వంటి ముఖ్యమైన రంగాల్లో పీపీపీ విధానం అనుసరణీయమని దేశ విదేశాల్లో స్పష్టమవుతుండగా ప్రైవేటీకరణగా జగన్ పేర్కొనడం ఆయన అవివేకం. అహంకారానికి నిదర్శనమని మంత్రి దుయ్యబట్టారు.



## సాయి మందిరంలో అన్నదానం చేసిన ఎమ్మెల్యే సతీమణి

**పలమనేరు జనవరి 8 ( మనసులో మాట):** గంగవరం మండలంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి సతీమణి రేణుక రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ కుమారుడు ప్రసేన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆమె ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సాయి బాబా ఆశీస్సులు పొందారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఆమె స్వయంగా పాల్గొని భక్తులకు వడ్డించారు. సమాజ సేవలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ



**పెనుమూరు, జనవరి 8 (మనసులో మాట):** మండలంలోని పులికల్లు యానాధ కాలనీ రైతులకు ప్రకృతి వ్యవసాయంపై గురువారం శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగినది. సేంద్రీయ ఎరువులు, కాషాయాల, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న పిఎండిఎస్ కిట్ గురించి.చిత్తూరు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని డాక్టర్ వి లక్ష్మీ ప్రసన్న శిక్షణ ఇవ్వడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి సుహార్లత, ప్రక్రుతి వ్యవసాయ సిబ్బంది, బీహెచ్ఏలు వనజ మరియు రైతులు పాల్గొనారు.

## శ్రీ పులిగుంటేశ్వర స్వామి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**పెనుమూరు, జనవరి 8 (మనసులో మాట):** సంక్రాంతి పండుగ సందర్భంగా పెనుమూరు మండలంలోని పర్యాటక కేంద్రమైన శ్రీ పులిగుంటేశ్వర స్వామి ఆలయం వద్ద గురువారం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. మహాసముద్రం ఫౌండేషన్ మరియు మహాసముద్రం దినేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించు ఈ టోర్నమెంట్ విజేత జట్టుకు రూ. 30 వేలు, రన్నర్ జట్టుకు రూ. 15 వేలు సంక్రాంతి పండుగ రోజున చిత్తూరు మాజీ ఎంపీ మహాసముద్రం జ్ఞానేంద్ర రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహాసముద్రం దయాసాగర రెడ్డి, శ్రీ పులి గుంటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ మహాసముద్రం ప్రతాప రెడ్డి, ఎంపీపీ మహాసముద్రం హేమలత సురేష్ రెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం జరుగుతుందని నిర్వాహకులు మహాసముద్రం దీపు రెడ్డి, వి. హేమచంద్ర, జి. శ్రీధర్ తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంటులో మొత్తం 37 టీంలు తలపడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటిపల్లె సర్పంచ్ మునిరత్నం రెడ్డి, మాజీ సర్పంచ్ గోవింద రెడ్డి ,టి ఆనందం రెడ్డి, ప్రసాద్, సి వెంకటేసులు, దుర్గ ప్రసాద్, టీ. నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అనాధ ఆశ్రమం లో అన్నదానం

**ధర్మవరం జనవరి 8 (మనసులో మాట)..** పట్టణంలోన నేసే పేట టీడీపీ నాయకులు, చేనేత ప్రముఖులు, పల్లెం కృష్ణ తల్లి పల్లెం కనకవల్లి కి ఘనంగా నివాళులు అర్పించారు. వీరి సహకారం తో గొట్లూరు అనాధ ఆశ్రమం లో అన్నదానం చేసినట్లు ఆశ్రమం ఫౌండర్ ఎల్. పి. చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమం లో దాత పల్లెం కృష్ణ కు ఆశ్రమం లోని వారు కృతజ్ఞతలు తెలియజేసారు. ఇటువంటి కార్యక్రమాలు చేయడం పట్ల దాతలు కూడా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## రోగులకు సేవ చేయడం ఎంతో సంతృప్తిని ఇస్తుంది. శ్రీ సత్య సాయి సేవ సమితి -2.



**ధర్మవరం జనవరి 8 (మనసులో మాట)** రోగులకు సేవ చేయడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని శ్రీ సత్య సాయి సేవాసమితి-2 నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని 150 మంది రోగులకు ఉదయం పాలు, బ్రెడ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతగా వై. సత్యనారాయణ, రాధా రాణి వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. దాతల సహాయ సహకారముతోనే ప్రతి గురువారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం మాకెంతో సంతోషాన్ని ఇస్తోందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తీపేంద్ర నాయక్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి సేవా సమితి -2 నిర్వాహకులు చేస్తున్న ఈ సేవలు ఎంతోమందికి స్ఫూర్తినిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## కాకతీయ విద్యానికేతన్ నందు ముందస్తు

# సంక్రాంతి సంబరాలు




**ధర్మవరం జనవరి 8 (మనసులో మాట)** స్థానిక కాకతీయ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు కన్నుల పండుగగా జరిగాయి. పాఠశాల ఆవరణమంతా రంగురంగుల ముగ్గులతో, రక రకాల పూలతో, గొబ్బెమ్మలు, భోగి మంటలు పాల పొంగులతో అందంగా అలంకరించారు.. విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో అందంగా మెరిసిపోయారు.. చిన్నపిల్లలకు భోగి పళ్ళు పోశారు. విద్యార్థులకు రంగవల్లుల పోటీ నిర్వహించారు. సంక్రాంతి విశిష్టతను పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి నిర్మలా దేవి విద్యార్థులందరికీ చక్కగా వివరించారు. రంగవల్లుల మధ్య విద్యార్థుల నృత్యాలు హరిదాసు వేషధారణ అందరిని ఆకర్షింప చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నిర్మలాదేవి, డైరెక్టర్లు ఒ.సూర్య ప్రకాష్.రెడ్డి ,.పద్మ, ఉపాధ్యాయులు , విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**పలమనేరు జనవరి 8( మనసులో మాట ) :** పలమనేరు పట్టణంలో యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ రెడ్డి సంఘం క్యాలెండర్ ను శ్రీనివాసులు రెడ్డి, కృష్ణమూర్తి రెడ్డి, సోమచంద్రారెడ్డి, గోవింద రెడ్డి, లను సన్మానించి న యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు చెంగారెడ్డి, బాలాజీ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, కృష్ణమూర్తి రెడ్డి, కొండారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి తదితరులు చేతుల మీదుగా రెడ్డి, సంఘం క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్డప్ప రెడ్డి, బాలాజీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ధర్మవరం లో ట్రాఫిక్ చర్యలు కట్టుదిట్టం !

**ధర్మవరం జనవరి 8 (మనసులో మాట)** జిల్లా ఎస్ పి సతీష్ కుమార్ ఆదేశాలు మేరకు ధర్మవరం డి ఎస్పీ హేమంత్ కుమార్, సీఐ నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణం లో ట్రాఫిక్ చర్యలు కట్టు దిట్టం చేశామని ధర్మవరం ట్రాఫిక్ ఎస్. ఐ.బి. సూర్య నారాయణ, గురువారం సాయంత్రం పేర్కొన్నారు. ఈ మేరకు పట్టణం లో అన్ని ప్రధాన రహదారులు,కూడలి వద్ద అటోలు, ద్వి చక్ర వాహనాలు ఇతర వాహనాలు రోడ్డు నిబంధనలు పాటించి నడపాలని రోడ్డుసైడ్ స్థలం ఆక్రమణ చేయరాదని ఇతరులకు ఇబ్బంది కలిగించక ఈరోడ్డు నిబంధనలు పాటించాలని అన్నారు. వాహనాలు కల వారికి అవగాహన కల్పించామన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
శుక్రవారం 09 జనవరి 2026


# చెట్టును ఢీకొన్న స్పోర్ట్స్ కారు

**నలుగురు విద్యార్థులు మృతి.. మోకిల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం**



**రంగారెడ్డి, జనవరి 8:** రంగారెడ్డి జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టి బోల్తాపడటంతో నలుగురు విద్యార్థులు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. హైదరాబాద్ ఇక్ఫాయి యూనివర్సిటీ విద్యార్థులు శ్రీ నిఖిల్, సూర్యతేజ, సుమిత్, రోహిత్, నక్షత్ర కలిసి కోకాపేటలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఓ స్నేహితుడిని డ్రాప్ చేసి తిరిగి మోకిల నుండి హైదరాబాద్ నగరానికి వస్తుండగా గురువారం తెల్లవారుజామున రంగారెడ్డి జిల్లా మోకిల పరిధిలోని మిర్జాగూడ వద్ద కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను స్థలానికి చేరుకున్నారు. ఢీకొట్టింది.. కారు వేగం ఎక్కువగా ఉండటంతో అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టింది. దీంతో వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. నక్షత్ర అనే యువతికి తీవ్రగాయాలయ్యాయి. అప్రమత్తమైన స్థానికులు వెంటనే యువతిని అత్యవసర చికిత్స ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘోర ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం

- చిన్నారులను ప్రీ ప్రైమరీ పాఠశాలలకు రవాణా సౌకర్యం
- తెలంగాణలో విద్యా విధానంపై సీఎం రేవంత్ వివరణ
- హిమాచల్ విద్యామంత్రి రోహిత్ కుమార్ భేటీలో వివరాలు వెల్లడి



**హైదరాబాద్, జనవరి 8:** ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే ప్రీ ప్రైమరీ విద్యా విధానాన్ని త్వరలో తెలంగాణలో అమలు చేయనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హిమాచల్‌ప్రదేశ్ విద్యా శాఖ మంత్రి రోహిత్ కుమార్‌క గురువారం సిఎం రేవంత్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఇక్కడి విద్యావిధానంపై వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులను ప్రీ ప్రైమరీ పాఠశాలలకు తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యాన్ని సైతం కల్పించే యోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయనకు రేవంత్ రెడ్డి వివరించారు. తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని హిమాచల్‌ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ కుమార్‌తో కూడిన ఉన్నతాధికారుల బృందం కలిసింది. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న విద్యా విధానాన్ని సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి రోహిత్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దుతున్నట్లు ఈ సందర్భంగా సీఎం రేవంత్ వివరించారు. ప్రతి నియోజకవర్గంలో ఏటీసీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మ్లలెపల్లిలోని ఐటీఐని సందర్శించాలని మంత్రి రోహిత్ కుమార్‌కు ముఖ్యమంత్రి సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణలో అమలు కానున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంపై రోహిత్ కుమార్ ఆసక్తి కనబరిచారు. స్కూళ్ల ఏర్పాటుకు సంబంధించి.. సమగ్ర నివేదికను తమకు అందించాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌ను హిమాచల్ ప్రదేశ్ మంత్రి కోరారు. అలాగే ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్ట పరిచేందుకు రేవంత్ రెడ్డి విజన్‌ను రోహిత్ కుమార్ అభినందనలతో ముంచెత్తారు. ఊాష్ట్ర విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న సంస్కరణలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు వివరాలను హిమాచల్‌ప్రదేశ్ మంత్రికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ వివరించారు. 25 ఎకరాల సువిశాల స్థలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఒకే చోట మినీ యూనివర్సిటీ తరహాలో రూ200 కోట్లతో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు సోదాహరణతో రోహిత్ కుమార్‌కు ముఖ్యమంత్రి వివరించారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ తరహాలో త్వరలో తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకురానున్నట్లు ఆయనకు సీఎం రేవంత్ వివరించారు. అందుకు సంబంధించి ఒక కమిటీని నియమించామని.. త్వరలోనే పాలసీని తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ విద్యాశాఖ కమిషనర్ యోగితా రాణా, పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డితోపాటు హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ సన్నద్ధం

**హైదరాబాద్, జనవరి 8:**

మూడు దశల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ సత్తా చాటింది. మరికొన్ని రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం ప్రభంజనం సృష్టించాలని కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టే లక్ష్యంతో అధికార కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని 9 ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనుంది. ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకు ఈ బహిరంగ సభలు నిర్వహించాలని తేదీలను ఖరారు చేసింది. ఈ బహిరంగ సభల సమన్వయ బాధ్యతను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించింది. కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో మున్సిపల్ ఎన్నికలపైనా చర్చించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ పరిధిలో గెలుపు బాధ్యతలు తీసుకునేలా దిశానిర్దేశం చేశారు. వీటిని పర్యవేక్షించే బాధ్యతను రాష్ట్ర పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కట్టబెట్టింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు వేదికగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. మండలాల్లో సైతం ఈ సభలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఒక మండలం బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదంటూ ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు ఆరోపిస్తున్నాయి. అలాగే ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి ప్రాజెక్ట్‌లు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోందని.. ఈ వ్యవహారంలో రేవంత్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు వరుసగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విమర్శలు తిప్పికొట్టేందుకు ఈ భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అంతేకాకుండా ఈ సభల వేదిక మీద నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత.. ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహాలక్ష్మీ తదితర పథకాలు అమలును వివరించడం ద్వారా ప్రతిపక్ష విమర్శలు తిప్పికొట్ట వచ్చనే లక్ష్యంలో ఈ కీలక నిర్ణయాన్ని ఆ పార్టీ తీసుకుంది. అంతేకాకుండా.. ఆయా జిల్లాల్లోని స్థానిక సమస్యలతోపాటు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసే దిశగా తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందంటూ ఈ సందర్భంగా ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇంకోవైపు రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వ తీరును ఎండగడతామంటూ బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఇందుకోసం భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామంటూ ఆయన ఇప్పటికే మీడియా వేదికగా స్పష్టమైన ప్రకటన చేశారు. అలాంటి వేళ బీఆర్ఎస్ పార్టీ కంటే ముందే భారీ బహిరంగ సభలు నిర్వహించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఆ దిశగా ఆ పార్టీ అగ్రనాయకత్వం వడివడిగా అడుగులు వేస్తోంది.



# ఉపాధి పథకం రద్దు దుర్మార్గ చర్య

**పేదల పొట్టకొట్టే యత్నం చేసిన మోదీ**

**అధికారం ఉందని మోదీ ఇష్టారీతి నిర్ణయాలు**

## పంచాయతీ ఎన్నికల మాదిరే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం

### ఉపాధితో పేదరిక నిర్మూలనకు అడుగులు - కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

> పేదలపై కక్షతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్నే మారుస్తారాా అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే అంగీకరించం అని అన్నారు.

**హైదరాబాద్, జనవరి 8:**

మెజారిటీ ఉందని చట్టసభలను వినియోగించి పేదలను అణచివేస్తామంటే కుదరదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నిబంధనల మార్పు ముసుగులో పథకా న్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశం లో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. అధికారం ఉందని మోదీ ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే అంగీకరించమన్నారు. ఉపాధి హామీని నిర్వీర్యం చేసే కుట్రను అడ్డుకోవాల్సిన సమయమిద న్నారు. ఈ పథకంతో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. 2024 ఎన్నికల్లో 400 సీట్లు ఇవ్వాలని భాజపా నేతలు ప్రచారం చేశారు. అన్ని సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్నే మార్చేసేవారు. తద్వారా పేదల హక్కులను కాలరాయాలని చూశారు. కార్పొరేట్లకు దేశాన్ని అప్పగించే ప్రయత్నం చేశారు. ప్రజలను కాంగ్రెస్ అప్రమత్తం చేయడంతో భాజపా 240 సీట్ల వద్ద ఆగిపోయింది. దీంతో రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన వాయిదా పడింది. ఓట్లను తొలగించేందుకు ఎస్ఐఆర్ తీసుకొచ్చారు. దీని వెనుక పెద్ద కుట్ర ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉపాధి హామీ పథకం వల్ల వెట్టిచాకిరి ఆగిపోయిందని, గ్రామాల నుంచి వలసలు తగ్గాయన్నారు. అలాగే పనికితగ్గ వేతనం డిమాండ్ చేసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దేశంలో 80 శాతం మంది ఈ ఉపాధి హామీపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. పథకం పేరు మార్పు వెనుక ప్రధాని మోదీ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. ఎస్ఐఆర్ వెనుక పెద్ద కుట్ర ఉందని.. వీబీ జీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్) చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. ఉపాధి హామీని రద్దు చేస్తే మళ్లీ వలసలు ప్రారంభ మవుతాయని హెచ్చరించారు. కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకు, అదానీ-అంబానీలకు ప్రజలను కూలీలుగా మార్చేందుకు ఉపాధి హామీని రద్దు చేస్తున్నారని విమర్శించారు. వికసిత్ భారత్ కాదు.. సంక్షోభ భారత్‌ను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. నల్ల చట్టాల విషయంలో క్షమాపణ చెప్పే వరకు వదల్లేదని.. ఇప్పుడు ఉపాధి హామీ విషయంలోనూ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తల పాత్రను ముఖ్యమంత్రి రేవంత్ కొనియాడారు. కార్యకర్తల కష్టం, త్యాగాలతోనే అధికారంలో ఉన్నామని.. వచ్చిన పదవులన్నీ కార్యకర్తలు ఇచ్చినవేనని చెప్పారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో 66 శాతంపైగా కాంగ్రెస్ గెలిచిందని, మున్సిపల్ ఎన్నికల్లోనూ గెలవాలని ధీమా వ్యక్తం చేశారు. కష్టపడినవాడు ఎప్పుడూ నష్టపోడని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులంతా కష్టపడి పైకొచ్చినవారేనని, పార్టీ అవకాశం ఇస్తే తనతోపాటు ఎవరికైనా గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు.

# హెచ్‌టీ పత్తి విత్తనాలను అడ్డుకోండి

**హైదరాబాద్, జనవరి 8:**



రాష్ట్రంలో అనధికారకంగా, అనుమతిలేని పత్తి విత్తనాల ప్యాకెట్ల అమ్మకాలను అరికట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. పత్తి విత్తనాల ప్యాకేట్లపై వ్యవసాయశాఖ సంచాలకులతో సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ అనుమతిలేని హెచ్‌టి పత్తి విత్తనాలను రాష్ట్రంలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పత్తి రకాన్ని అమెరికాకు చెందిన మోన్సాంటో కంపెనీ కనుగొన్నప్పటికి, ఫీల్డ్ ట్రయల్స్ లో ఫెయిల్ అవడం మరియు దీనివలన పర్యావరణానికి కలిగే అనర్థాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఈ పత్తి రకానికి అనుమతులు ఇవ్వలేదని మంత్రిగారు తెలిపారు. అయినప్పటికి కొందరు దళారులు తమ ప్రయోజనాల కోసం రైతులకు ఊ÷ు పత్తి విత్తనాలను అనధికారకంగా రైతులకు అంటగడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 20 అధీకృత పత్తి విత్తన కంపెనీలు విత్తనోత్పత్తి చేస్తుండగా, ప్రభుత్వం సర్టి÷డ్ చేసిన మరో 40 వివిధ కంపెనీలు రాష్ట్రానికి పత్తి విత్తన ప్యాకెట్లను సరఫరా చేస్తున్నాయన్నారు. గత సంవత్సరం ఈ కంపెనీల ద్వారా సరఫరా అయిన 1.10 కోట్ల పత్తి విత్తన ప్యాకెట్లను రైతుల కొనుగోలు చేశారన్నారు. కొందరు దళారులు కేంద్ర ప్రభుత్వం బ్యాన్ చేసిన హెచ్‌టి విత్తనాలతో పాటు కల్తీ విత్తనాలను మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలోని రైతులకు అమ్ముతున్నట్టు గుర్తించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 52 లక్షల ఎకరాలలో పత్తి సాగయ్యే అవకాశం ఉందని, దీనిని ఆసరా చేసుకొని దళారులు ఊ÷ు విత్తనాలు మరియు కల్తీ విత్తనాలను రాష్ట్రంలోకి తెచ్చే అవకాశం ఉన్నందున, ఈ నెల నుంచే సరిహద్దు ప్రాంతాలలో టాస్క్ ఫోర్స్ టీంలను ఏర్పాటు చేసిన పత్తి విత్తనాల అక్రమ రవాణాలను అరికట్టే విధంగా నిఘా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా కో-మార్కెటింగ్ కు సంబంధించి విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ రకం పత్తి విత్తనాలను రైతులు కొనకుండా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా కలుపును తట్టుకుంటుందని, అధిక దిగుబడి వస్తుందని పత్తి విత్తనాలను కొనవద్దని ఈ సందర్భంగా మంత్రి రైతులను కోరారు. ఈ విత్తనాలను వాడటం వలన అధికంగా కలుపు మందు వాడాల్సి వస్తుందని, దీంతో పర్యావరణానికి హాని కలగడంతోపాటు జీవ వైవిధ్యం దెబ్బతిని, ఇతర పత్తి హైబ్రిడ్ లు కూడా కలుషితం అవుతాయని వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సంచాలకులు డా. గోపితో పాటు వ్యవసాయశాఖ అధికారులు మరియు విత్తన కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కృష్ణా జలాలపై పదేపదే రాజకీయాలు



- పాలమూరు-రంగారెడ్డికి విభజన చట్టంలో ప్రతిపాదన ఏదీ
- 229 టీఎంసీలు చాలని కేసీఆర్ సంతకం పెట్టలేదా?
- బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు

**కరీంనగర్, జనవరి 8:** కృష్ణా జలాల అంశంలో ప్రజలను కేసీఆర్ పదేపదే మోసం చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 571 టీఎంసీలు రావాల్సి ఉంటే.. 299 టీఎంసీలకే ఆయన ఎందుకు అంగీకారం తెలిపారని ప్రశ్నించారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించినప్పుడు ఎవరూ స్పందించ లేదన్నారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నదీ జలాల అంశాన్ని తెరపైకి తెచ్చాయని మండిపడ్డారు.. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను పూర్తిగా వాడుకోలేదు. అవసరం ఉన్నప్పటికీ వినియోగించుకోలేదు. అప్పటికే నిర్మాణంలో ఉన్నవాటికి అభ్యంతరం చెప్పొద్దని ఏపీ పునర్విభజన చట్టంలో ఉంది. ఆ చట్టంలో పాలమూరు-రంగారెడ్డికి పేరే లేదు. పోతిరెడ్డిపాడు ద్వారా 4 టీఎంసీల నీటిని ఏపీకి తరలించారు. దీన్ని గతంలో అడ్డుకోలేదు. కాంగ్రెస్, కేసీఆర్ చేసిన మోసాలు చూస్తే నాకు ఆశ్చర్యం వేసిందని బండి సంజయ్ అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి, కృష్ణా జలాల విషయంలో రెండు రాష్ట్రాల్లో చర్చ జరుగుతుంది.. ప్రజల దృష్టి మరల్చడానికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామా ఆడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ముఖ్యమంత్రి ఇరిగేషన్ విషయంలో అసెంబ్లీ వేదికగా పచ్చి అబద్దాలు మాట్లాడారన్నారు. మేము నదీజలాలపై కొట్లాడినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఫీల్డ్ లో లేదు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అండగా ఉందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ తామే ప్రారంభించామని కాంగ్రెస్ అంటోంది.. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పాలమూరు రంగారెడ్డి పేరు ఎందుకు లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి ఇది మరణశాసనం. వాళ్లే జాతీయ హోదా ఇవ్వలేదు అని లొల్లి చేస్తున్నారన్నారు. రీ ఆర్గనైజ్ యాక్ట్ లో 6 ప్రాజెక్ట్ లు మాత్రమే ఉన్నాయి.. పునర్విభజన చట్టంలో లేని పాలమూరు ప్రాజెక్ట్ కు జాతీయ హోదా ఎలా ఇస్తారు..? అని నిలదీశారు. కృష్ణా జలాల విషయంలో అన్యాయం జరిగిందన్నారు.. పోతిరెడ్డిపాడు విషయంలో ఆ రెండు పార్టీలు నోరు మెదపలేదు. కేసీఆర్ ప్రకటనలకు పరిమితం అయ్యారని బండి సంజయ్ అన్నారు.. కృష్ణా నది మీ జాగీరా? అణు బాంబు అయితా అన్నాడు కేసీఆర్.. అణుబాంబు కాదు తోక పటాక్ కూడా కాలేదు. ఉమాభారతి సమక్షంలో జరిగిన మీటింగ్ లో 299 టిఎంసిలు కృష్ణా నదిలో వాటా చాలు అన్నారు. దానికి కేసీఆర్ వద్ద సమాచారం లేదు. తెలంగాణకు కృష్ణా జలాల్లో అన్యాయం చేసింది కేసీఆర్? ఈ విషయాన్ని నేనే బయట పెట్టాను.. వెంటనే నేను అన్నది తప్పు అన్నారు కేసీఆర్. ఆంధ్ర వాళ్ళతో కమిట్ అయ్యి.. ఇక్కడ ఉల్టా డైలాగులు కొట్టారు. కాళేశ్వరం అని రూ. లక్ష కోట్లు మింగి కూలేశ్వరం కట్టారు. రెండవ దఫాలో కృష్ణా మీద కన్నేసి.. పాలమూరు రంగారెడ్డి కి సిద్ధమయ్యారు. జగన్ ప్రగతి భవన్ కి వచ్చారు.. ఇద్దరూ కలిసిన విషయం ఫార్మాలిటీ అన్నారు.. ఆనాడు నేను ప్రశ్నిస్తే నన్ను విమర్శించారు. వెంటనే బేసిన్లు లేవు భేషజాలు లేవు అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల జరుగుతుంటే ఆపలేదు. రోజా ఇంటికి పోయి రొయ్యల కూర చేపల పులుసు తిని వచ్చారు. రాయలసీమను రత్నాల సీమ చేస్తా అని చెప్పి.. పెద్దన్న పాత్ర పోషిస్తా అన్నారు. కవిత కూడా ఆ రోజు పట్టుబట్టలు పెట్టారు. ఆరోజు జరిగిన సమావేశంలో ఏమి జరిగిందో కవిత బయటపెట్టాలని బండి డిమాండ్ చేశారు. బీజేపీ అండ ఉంది. కవిత దావత్ వద్దన్నదని నాకు సమాచారం ఉంది. ఇప్పుడు చెప్పాలి? రోజా ఇంట్లో నాన్ వెజ్ తిని తిరుమల యాత్ర రద్దు చేసుకున్నారు. రాయలసీమ ఎత్తిపోతల విషయంలో అన్యాయాన్ని నిరసిస్తూ మేము ఇళ్లపై నల్లజెండాలు ఎగరవేశాం.. అని సంజయ్ వెల్లడించారు.

# రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది?

## మరోమారు రేంవత్‌పై కేటీఆర్ ధ్వజం

**హైదరాబాద్, జనవరి 8:** కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో శేరిలింగపల్లి నియోకవర్గానికి చెందిన పలువురు నాయకులు వివిధ పార్టీల నుంచి వచ్చి బీఆర్ఎస్‌లో చేరారు. కేటీఆర్ వారికి స్వయంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సర్కారు ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఒక్క హామీని కూడా ఈ రేవంత్ సర్కారు నెరవేర్చలేదని కేటీఆర్ విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఉద్యోగాల ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడి పోయినయని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి ఇయ్యకుండా నిరుద్యోగులను మోసం చేసింద్రని ఆరోపించారు. కాంగ్రెస్ మోసాలను



ఎండగట్టేందుకు విద్యార్థులు రోడ్లపైకి వస్తున్నారని కేటీఆర్ చెప్పారు. నిన్న దిల్‌సుఖ్‌నగర్‌లో, ఇవాళ అశోక్‌నగర్‌లో విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని అన్నారు. జాబ్ నోటిఫికేషన్‌లు ఎక్కడ రాహుల్‌గాంధీ అని ప్రశ్నిస్తున్నారని తెలిపారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల సెమీ÷ఫైనల్ లాంటివని, ఈ ఎన్నికల్లో చాకుల్లాంటి కుర్రోళ్లను అభ్యర్థులుగా నిలబెడుతామని, గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

# నిరుద్యోగులపై దమనకాండ దారుణం

## ఆందోళన చేస్తున్న వారిపై పోలీసుల దాష్టీకం
## జాబ్ క్యాలెండర్ పేరుతో మోసం చేసిన రేవంత్
## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్, జనవరి 8:** నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లపై రేవంత్ సర్కారు సాగిస్తున్న దమన కాండపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా మండిపడ్డారు. నిన్న దిల్‌సుఖ్‌నగర్, నేడు అశోక్ నగర్‌లో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నిరుద్యోగులపై పోలీసులు క్రూరంగా విరుచుకుపడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికలకు ముందు అశోక్ నగర్ లైబ్రరీ చుట్టూ చక్కర్లు కొట్టి పొర్లుదండాలు పెట్టి నిరుద్యోగులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకున్నారు. వారి ఉద్యోగ కాంక్షను ఆసరా చేసుకొని, వారిని కాంగ్రెస్ కార్యకర్తలుగా మార్చుకొని ఇంటింటికి తిప్పి ప్రచారానికి వాడుకుని.. అధికార పీఠం ఎక్కగానే అదే నిరుద్యోగ గొంతులపై ఉక్కు పాదం మోపి తొక్కుతున్నారని హరీష్ రావు ఆరోపించారు. ఇవాళ తెలంగాణలో నిరంకుశత్వం రాజ్యమేలుతున్నది. పోలీసు రాజ్యం నడుస్తున్నది. ఓడ దాటే దాకా ఓడ మల్లన్న, ఓడ దాటినాక బోడ మల్లన్న



అన్నట్లు ఇప్పుడు నిరుద్యోగులకు లాఠీ చార్జీలు, అరెస్టులు, సంకెళ్లను బహుమతిగా ఇస్తున్నారని హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేశారు. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేశారని మండిపడ్డారు. రెండేళ్లలో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నవు..నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నవు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నవని సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రంథాలయాల్లో పోలీసులు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిది. ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఈ రోజు గాయపడిన ప్రతి నిరుద్యోగికి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పి తీరాలి. దాడికి బాధ్యులైన పోలీసు అధికారులపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. నిర్బంధాలను ఆపి నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. నిరుద్యోగులను లాకప్ హింసకు గురిచేసినా, బెదిరింపులకు పాల్పడినా బిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. అరెస్టు చేసిన నిరుద్యోగ సోదరులను భేషరతుగా తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.



# మహిళా మంత్రులకు కేసీఆర్ ఆత్మీయ స్వాగతం

## చీరసారెతో దంపతుల సత్కారం
## యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న కెసిఆర్
## మేడారం ఆహ్వాన పత్రిక అందచేసిన మంత్రులు

**గజ్వేల్, జనవరి 8 :** ఎర్రవెల్లిలోని తన నివాసానికి వచ్చిన మహిళా మంత్రులను భారత రాష్ట్రసమితి అధినేత కేసీఆర్ ఆత్మీయంగా పలకరించారు. అతిథి మర్యాదలతో పసుపు, కుంకుమ, చీర, తాంబూలాలతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ గురువారం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి.. మేడారం జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. మేడారం ప్రసాదం అందజేసి.. మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న జాతరను సందర్శించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా.. తన ఇంటికి వచ్చిన ఆడబిడ్డలను ఆత్మీయంగా పలకరించి.. సాదరంగా ఆహ్వానించిన కేసీఆర్ దంపతులు సాంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. కేసీఆర్ దంపతులు ఇచ్చిన తేనీటి విందు స్వీకరించిన మంత్రులు.. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత, ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న మహిళా మంత్రులకు మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ ఆహ్వానం పలికారు. తన ఇంటికి వచ్చిన రాష్ట్ర మహిళా మంత్రులను 'బాగున్నరా అమ్మ' అంటూ ఆత్మీయంగా పలకరించారు. వారికి సాదర స్వాగతం పలికారు. కేసీఆర్, ఆయన సతీమణి శోభమ్మ వారికి అతిథి మర్యాదలు చేశారు. సంప్రదాయం ప్రకారం పసుపు కుంకుమలు, చీర, తాంబూలాలతో ఆ ఆడబిడ్డలను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా మేడారం ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ దంపతులు అందించిన తేనీటి విందును మహిళా మంత్రులు స్వీకరించారు. కాసేపు పరస్పర యోగక్షేమాల గురించి వారు మాట్లాడుకున్నారు. ఇష్టాగోష్టి అనంతరం మహిళా మంత్రులు తిరుగు ప్రయాణం అయ్యారు. అంతకుముందు మహిళా మంత్రులు ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసం దగ్గర వాహనాలు దిగగానే మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ వారికి పుష్పగుచ్ఛాలు అందించి సాదరంగా ఆహ్వానించారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో సిట్ దూకుడు

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విచారణ

**హైదరాబాద్,జనవరి 8:** తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తు మరింత ఊపందుకుంది. ఫోన్లు ట్యాప్ చేసిన ఆరోపణలపై సిట్ దూకుడుగా విచారణ చేపడుతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసిన సిట్.. వారిని విచారిస్తోంది. ఇందులో భాగంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గురువారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. గతేడాది నవంబర్ 17న కూడా ఆయన సిట్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. తాజాగా మరోసారి నోటీసు అందడంతో జైపాల్ యాదవ్ విచారణకు రాగా.. సిట్ అధికారులు ఈ కేసుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఈ కేసులో నిందితుడైన అడిషనల్ ఎస్పీ తిరుపతన్న, జైపాల్ యాదవ్ మధ్య ఫోన్ సంభాషణలు జరిగినట్లు సిట్ గుర్తించింది. దర్యాప్తులో భాగంగా.. ఒక కేసులో భార్యాభర్తల మధ్య తలెత్తిన సమస్యపై తిరుపతన్నతో మాట్లాడినట్లు జైపాల్ యాదవ్ వాంగ్మూలం ఇచ్చారు. అయితే సిట్ అధికారులు ఎన్నికల సమయంలో జరిగిన ఈ కాల్స్, సంభాషణలపై లోతుగా విచారించారు. జైపాల్ యాదవ్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసినట్లు సమాచారం.అలాగే ఈ కేసులో మరో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యనూ సిట్ విచారించనుంది. ఇటీవల సిట్ జారీ చేసిన నోటీసుల్లో భాగంగా ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలతోపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి కూడా విచారణకు హాజరు కానున్నారు. బీఆర్ఎస్ హయాంలో కొండల్ రెడ్డి ఫోన్ ట్యాప్ అయినట్లు దర్యాప్తులో తేలడంతో ఆయనను సాక్షిగా పిలిచినట్లు తెలుస్తోంది.



# సీపీఐ వందేళ్ల ప్రస్థానంపై ఖమ్మంలో సభలు

## జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ వెల్లడి

**ఖమ్మం, జనవరి 8:** సిపిఐ వందేళ్ల ప్రస్థానం పురస్కరించుకుని ఖమ్మం నగరంలో ఈ నెల 18వ తేదీన సీపీఐ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ తెలిపారు. సీపీఐ జాతీయ నాయకులంతా ఈ బహిరంగ సభలో పాల్గొంటారని పేర్కొన్నారు. 18వ తేదీన నగరంలో భారీ ర్యాలీ నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సంఘీభావంగా ఈ ర్యాలీలో పాల్గొంటారని పేర్కొన్నారు. గురువారం ఖమ్మం జిల్లాలో రామకృష్ణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌కు వెళ్లారు. అక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ..సీపీఐ ఆవిర్భావం నుంచి పోరాటాల పంథా కొనసాగించిందని తెలిపారు. పేదలు, కార్మికుల హక్కుల కోసం ఎంతోమంది జైలుకు వెళ్లారని అన్నారు. దేశం కోసం సీపీఐ ఎన్నో త్యాగాలు చేసిందని ప్రస్తావించారు. వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పోరాటాల గడ్డ ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ నెల 19, 20, 21 తేదీల్లో ఖమ్మంలో జాతీయ కౌన్సిల్ సమావేశం ఉంటుందని తెలిపారు. 20వ తేదీ వామపక్ష పార్టీల జాతీయ నాయకులు ఆహ్వానించి సెమినార్ ఏర్పాటు చేశామని అన్నారు. 18వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరిగే ఈ సెమినార్‌కు ఎనలేని ప్రాధాన్యత ఉందని వివరించారు. ఈ సెమినార్‌లో వామపక్ష పార్టీలు పాల్గొంటాయని వెల్లడించారు. వామపక్ష పార్టీలు దేశంలో ఇతర పార్టీలను కలుపుకొని పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు రామకృష్ణ. ప్రపంచాన్ని బెదిరించాలనే దుస్సాహసానికి ట్రంప్ పాల్పడ్డారని ,ఇంత జరుగుతున్నా.. ప్రధాని నరేంద్రమోదీ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తనను సంతృప్తిపరచాల్సిన బాధ్యత మోదీపై ఉందని డొనాల్డ్ ట్రంప్ ఇటీవల అన్నారని ప్రస్తావించారు. ఒకప్పుడు ప్రపంచ దేశాలకు నాయకత్వం ఇచ్చిన ఇండియా.. ఇప్పుడు మాట్లాడలేని పరిస్థితికి ఎందుకు దిగజారిందని నిలదీశారు. మోదీ పాలనలో ప్రపంచ దేశాల్లో భారతదేశానికి విలువ లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ పిచ్చోడి చేతిలో రాయిలాగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఒక దేశ అధ్యక్షుడి ఇంటిపై దాడి చేసి కిడ్నాప్ చేసే నీచ స్థితికి ట్రంప్ దిగజారారని షాకింగ్ కామెంట్స్ చేశారు. పోలవరం ముంపు ప్రాంతాల మండలాల్లో ఈరోజు(గురువారం) సమావేశం ఉందని రామకృష్ణ తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రి 2027 మార్చి నాటికి పోలవరం పూర్తిచేసి జాతికి అందిస్తామని అంటున్నారని అన్నారు. పోలవరం పూర్తిచేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పోలవరం ఏర్పాటుకు త్యాగాలు చేసిన భూ నిర్వాసితుల పరిస్థితి గురించి మాట్లాడటం లేదని అన్నారు. ఆగస్టు నెల వస్తే ఆ మండలాల్లోనే గ్రామాలు మునిగిపోతున్నాయని చెప్పుకొచ్చారు. 135 అడుగుల వరకు మాత్రమే సాయం చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెబుతోందని అన్నారు.

# కస్తూర్బా విద్యార్థులతో సహపంక్తి భోజనం

**సర్పంచ్ నీరజ ఆకస్మిక తనిఖీ**

**నాణ్యతను పరిశీలించిన గొల్లపెల్లి సర్పంచ్**

**రుచికరమైన భోజనం పెట్టాలని సిబ్బందికి సూచన**

**విద్యార్థుల యోగక్షేమాలపై ఆరా**





**గొల్లపెల్లి, జనవరి 08 (మనసులో మాట):**

ప్రజాప్రతినిధులు ప్రజలతో మమేకమైనప్పుడే క్షేత్రస్థాయి సమస్యలు తెలుస్తాయని జగిత్యాల జిల్లా గొల్లపెల్లి గ్రామ సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి నిరూపించారు. గురువారం ఆమె మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలకు వెళ్లిన సర్పంచ్ విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడి వారి మంచి చెడుల గురించి చర్చించారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో కలిసి కూర్చొని భోజనం చేశారు. వారికి వడ్డిస్తున్న ఆహారం రుచి, నాణ్యతను ఆమె స్వయంగా తిని పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, పాఠశాల సిబ్బంది వంటల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎల్లప్పుడూ పరిశుభ్రమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం 'సీఎంఆర్ఎఫ్'

**తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్**

**దుద్దెడలో బాధితులకు చెక్కుల పంపిణీ**



**గజ్వేల్, జనవరి 08 (మనసులో మాట):**

ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ అన్నారు. గురువారం కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో గడ్డమిది నరసింహులుకు రూ.32,000, రోడ్డ నరసయ్యకు రూ.15,000, సలేంద్ర వర్షినికు రూ.18,000 విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూనె కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాకముందు ఈ నిధి వివక్షకు గురయ్యేదని, కేసీఆర్ నాయకత్వంలోనే అర్హులందరికీ న్యాయం జరిగిందన్నారు. తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. చెక్కులు రావడానికి సహకరించిన కేసీఆర్, హరీష్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, వంటేరు ప్రతాపరెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చిలుముల రామ్మోహన్ ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, యూత్ అధ్యక్షులు చిక్కుడు భాను ముదిరాజ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, నాయకులు ఎండి. మగ్దూమ్, జగపతి ఎల్లం, బ్రహ్మచారి, చిక్కుడు సాయికిరణ్, పబ్భోజు వినయ్, భరత్, గాధగోని రాకేష్, కెమ్మసారం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్ - పోతంగల్ రహదారికి మరమ్మతులు

**గుంతలు పూడ్చిన యువ సర్పంచ్ గజానంద్ పటేల్**

**ప్రమాదాల నివారణ కోసమేనని వెల్లడి**

**హర్షం వ్యక్తం చేసిన వాహనదారులు, గ్రామస్తులు**



**జుక్కల్, జనవరి 08 (మనసులో మాట):**

కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం సిర్పూర్ గ్రామ పంచాయతీ యువ సర్పంచ్ గజానంద్ పటేల్ తన బాధ్యతను చాటుకున్నారు. సిర్పూర్ నుండి పోతంగల్ వెళ్లే రహదారి గుంతలమయంగా మారి ప్రమాదకరంగా తయారైంది. దీంతో గ్రామ ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు రాకపోకల సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను గుర్తించిన సర్పంచ్ గజానంద్ పటేల్ గురువారం ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ప్రమాదాలు జరగకుండా, ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు వెంటనే స్పందించి రహదారిలో ఉన్న గుంతలను పూడ్చివేయించారు. సర్పంచ్ చేసిన పని పట్ల వాహనదారులు, గ్రామస్తులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. రహదారి బాగుపడటంతో ప్రయాణం సాఫీగా సాగుతుందని, సత్వరమే స్పందించిన సర్పంచ్ గజానంద్ పటేల్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మత్స్యకారుల బతుకుల్లో వెలుగులు

- జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు
- నిజాంసాగర్ రిజర్వాయర్‌లో ఉచిత చేప పిల్లల విడుదల
- ఫిషరీస్ యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే హామీ
- మొత్తం 48.18 లక్షల చేప పిల్లల పంపిణీ



**జుక్కల్, జనవరి 08 (మనసులో మాట):**

మత్స్యకారుల బతుకుల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. గురువారం నిజాంసాగర్ మండలం పెద్ద ఆరేపల్లి గ్రామంలోని రిజర్వాయర్ వద్ద 100 శాతం సబ్సిడీపై ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. చేపల పెంపకం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచడంతో పాటు, వారి ఆదాయం పెరిగేలా ప్రణాళికలు రచిస్తున్నామని తెలిపారు. మత్స్యకారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంతంలో 'ఫిషరీస్ యూనివర్సిటీ' ఏర్పాటు చేసే దిశగా తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. చేపల పెంపకం యూనిట్లను ఏర్పాటు చేసి, నియంత్రిత వాతావరణంలో వాణిజ్య అవసరాలకు తగ్గట్టుగా ఉత్పత్తిని పెంచుతామన్నారు. నిజాంసాగర్ రిజర్వాయర్‌లో ఈ విడతలో మొత్తం 48.18 లక్షల చేప పిల్లలను విడుదల చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు, స్థానిక మండల నాయకులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబాలను కూల్చేస్తున్న రోడ్డు ప్రమాదాలు

- అమ్మానాన్నలకు విద్యార్థులే చెప్పాలి
- హెల్మెట్ లేకుంటే ముప్పు తప్పదు: కలెక్టర్ ఆశీష్ సాంగ్వన్
- కామారెడ్డిలో రోడ్డు భద్రతా మాసోత్సవాల ర్యాలీ
- తగ్గిన ప్రమాదాలు.. అయినా అప్రమత్తత అవసరం



**జుక్కల్, జనవరి 08 (మనసులో మాట):**

రోడ్డు ప్రమాదాలు ఎంతోమంది కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని, దీనిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వన్ హితవు పలికారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం కామారెడ్డి పట్టణంలో విద్యార్థులతో కలిసి నిజాంసాగర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాల దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలన్నారు. అంతేకాకుండా తమ తల్లిదండ్రులకు హెల్మెట్ ప్రాముఖ్యత గురించి వివరించి, వారు తప్పనిసరిగా వాడేలా చూడాలన్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది జిల్లాలో 20 శాతం ప్రమాదాలు తగ్గాయని, ఈ సంఖ్య ఇంకా తగ్గాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ.. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్, కారు నడిపే వారు సీట్‌బెల్ట్ ధరిస్తేనే ప్రాణ రక్షణ సాధ్యమన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను సైతం ప్రమాదంలో పడేసిన వారవుతారని హెచ్చరించారు. అనంతరం వాహనదారులు, విద్యార్థులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి, పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఎగరేస్తే అక్రమ కేసులా?

- కోర్టుకు హాజరైన బీజేపీ నేతలు
- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నమోదైన కేసుపై విచారణ
- నాడు సీఎం క్యాంపు కార్యాలయంపై జెండా ఆవిష్కరణ
- గజ్వేల్ కోర్టుకు వచ్చిన బండారి మహేష్, అశోక్ గౌడ్



**గజ్వేల్, జనవరి 08 (మనసులో మాట):**

గత ప్రభుత్వ హయాంలో తమపై బనాయించిన అక్రమ కేసుల విచారణ నిమిత్తం బీజేపీ నాయకులు గురువారం గజ్వేల్ కోర్టుకు హాజరయ్యారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సెప్టెంబర్ 17న (తెలంగాణ విమోచన దినోత్సవం) గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే, అప్పటి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంపై బీజేపీ నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ ఘటనను నిరసిస్తూ అప్పటి ప్రభుత్వం పోలీసుల ద్వారా తమపై అక్రమ కేసులు పెట్టించిందని నాయకులు తెలిపారు. జాతీయ పండుగ రోజున జెండాను ఆవిష్కరించడం నేరమా అని వారు ప్రశ్నించారు. కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే కేసులు పెట్టారని మండిపడ్డారు. ఈ కేసు విచారణలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గ నాయకులు బండారి మహేష్, మండల పార్టీ అధ్యక్షులు పంచల అశోక్ గౌడ్, బీజేపీ యువ నాయకుడు బెండ సతీష్ కోర్టుకు హాజరయ్యారు. వీరి వెంట న్యాయవాదులు నరసింహ చారి, శ్రీనివాస్ ఉన్నారు.

# గంగదేవిపల్లిలో ఇందిరమ్మ చీరల పంపిణీ



**గొల్లపెల్లి, జనవరి 08 (మనసులో మాట):**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం గంగదేవిపల్లి గ్రామంలో గురువారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కోలాకాని జలందర్ హాజరై లబ్ధిదారులైన మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామంలోని ప్రతి పేద కుటుంబానికి అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ ఫలాలు దక్కేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓరుగంటి మను సాయి, వార్డు సభ్యులు, పంచాయతీ సెక్రటరీ, వివో వూట్కూరి నీరజ, ఆశ కార్యకర్త బోయపోతు హరిమల, మహిళలు పాల్గొన్నారు.




# విద్యార్థులకు ఆరోగ్యం ముఖ్యం

**గజ్వేల్, జనవరి 08 (మనసులో మాట):**

గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో గిరిపల్లి, ధర్మారెడ్డిపల్లి గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఆరో రోజు ఉత్సాహంగా సాగింది. గురువారం వాలంటీర్లు యోగా, మొక్కలు నాటడం, గ్రామ సర్వే వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ లాలచంద్రమ్ ఆర్థిక పొదుపుపైన, డాక్టర్ నరేష్ బాబు పోషకాహారం, మానసిక ఆరోగ్యంపైన విద్యార్థులకు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు సమాజాభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు సౌజన్య, సరోజ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గుట్టల్లో కోర్టు వద్దు.. పట్టణమే ముద్దు

- రాఘవాపూర్‌లో భవన నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ న్యాయవాదుల ధర్నా
- కక్షిదారుల కోసమే మా పోరాటం: న్యాయవాదుల స్పష్టీకరణ
- సమస్య పరిష్కరించకపోతే ఆమరణ నిరాహార దీక్ష తప్పదని హెచ్చరిక



**పెద్దపల్లి, జనవరి 08 (మనసులో మాట):**

జిల్లా కోర్టు భవన నిర్మాణ స్థలం విషయంలో ప్రభుత్వ వైఖరిని పెద్దపల్లి న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రాఘవాపూర్ గుట్టల్లో కాకుండా, పెద్దపల్లి పట్టణంలోనే జిల్లా కోర్టును నిర్మించాలనే ఏకైక డిమాండ్‌తో గురువారం న్యాయవాదులు కోర్టు ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు చింతలఫణి సత్యనారాయణ రెడ్డి, మల్లారెడ్డి రామిరెడ్డి, జూనియర్ న్యాయవాదులు అజయ్ క్రాంతి సింగ్, కోటగిరి శ్రీనివాస్ మాట్లాడారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లో కోర్టు కోసం కేటాయించిన స్థలం గుట్ట ప్రాంతంలో ఉందని, అక్కడ అడవి జంతువుల సంచారం వల్ల రక్షణ ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. కక్షిదారులకు, న్యాయమూర్తుల సిబ్బందికి, న్యాయవాదులకు ఆ ప్రాంతం తీవ్ర అసౌకర్యంగా ఉంటుందని వివరించారు. కోర్టు నిర్మాణం అనేది వంద ఏళ్ల భవిష్యత్తుకు సంబంధించినదని, కాబట్టి స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉందని, అక్కడే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. బార్ కౌన్సిల్ సభ్యులు, మెజారిటీ న్యాయవాదుల అభిప్రాయం కూడా ఇదేనని స్పష్టం చేశారు. తమ డిమాండ్ నెరవేరే వరకు పోరాటం ఆపేది లేదని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు డివి. రమణారెడ్డి, తిరుపతిరావు, ఎస్ వి. రమాదేవి, శ్రీపతి సత్తయ్య, ఠాకూర్ హనుమాన్ సింగ్, నవీన్ ఉద్దండ, రెడ్డి శంకర్, కొండ బత్తుల ఆంజనేయులు, ఇమ్రాన్, వి. రమేష్, ఎస్. వెంకటేష్, బాబ్జీ, మౌటం శ్రీనివాస్, అసరి రమేష్, కావేటి సాయి, పి. శివ కుమార్, కే. శ్రవణ్ కుమార్, ఎస్. అశోక్, బి. గణేష్, నవీన్ సింగ్, టి. హరీష్, లవన్, బండి సురేష్, పొలవేని సతీష్, పుట్ట శ్రీకాంత్, కరుణాకర్, సాయి, శ్యాంబాబు, శ్రీనాధరెడ్డి, ఝాన్సీ, మమత, సుష్మ రెడ్డి, నర్సింగం తదితరులు పాల్గొన్నారు. ఈ దీక్షకు నిమ్మనపల్లి సర్పంచ్ వేల్పుల రమేష్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ సంఘీభావం తెలిపారు.

# తల్లిదండ్రులను చూడకపోతే ఆస్తి వెనక్కి..

- పోషణ భారం పిల్లలదే.. విస్మరిస్తే చర్యలు తప్పవు
- కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి, జనవరి 08 (మనసులో మాట):**

పెద్దపల్లి జిల్లాలో వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపుతోంది. పిల్లల ఆదరణ కరువైన వృద్ధుల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు తమ పిల్లలు తమను పట్టించుకోవడం లేదని, పోషణ భారం చూడటం లేదని 152 మంది వయోవృద్ధులు ఫిర్యాదు చేశారు. వీటిని పరిశీలించిన అధికారులు ఇప్పటివరకు 123 కేసులను విజయవంతంగా పరిష్కరించారు. మరో 29 ఫిర్యాదులు పరిష్కార దశలో ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు. ట్రిబ్యునల్ విచారణ అనంతరం.. సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టం ప్రకారం తల్లిదండ్రుల పోషణ కోసం ప్రతి నెలా కొంత మొత్తం చెల్లించాలని పిల్లలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. వృద్ధులైన తల్లిదండ్రులను పోషించే బాధ్యత కచ్చితంగా పిల్లలదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను పాటించని పక్షంలో.. పిల్లలకు వారసత్వంగా సంక్రమించిన ఆస్తిని తిరిగి తల్లిదండ్రుల పేరుపైకి మారుస్తామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వయోవృద్ధులు తమ సమస్యలపై నేరుగా కలెక్టర్ వద్దకు రాకూడదని ఆయన సూచించారు. ముందుగా సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారి (ఆర్డీవో) కార్యాలయంలో ఫిర్యాదు నమోదు చేసుకోవాలి. అక్కడ సమస్య పరిష్కారం కాని పక్షంలో మాత్రమే జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించాలని, ఈ విషయాన్ని వృద్ధులు గమనించాలని కోరారు.

# కామల్ల రామయ్య కుటుంబానికి వంటేరు పరామర్శ

- అండగా ఉంటామని భరోసా
- తిగుల్ గ్రామంలో విషాదం.. మాజీ డైరెక్టర్ సోదరుడి అకాల మరణం
- భార్య, పిల్లలకు ధైర్యం చెప్పిన గజ్వేల్ ఇన్చార్జి ప్రతాపరెడ్డి



**జగదేవపూర్, జనవరి 08 (మనసులో మాట):**

జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పీఏసీఎస్ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ సీనియర్ నేత కామల్ల భూమయ్య సోదరుడు కామల్ల రామయ్య (31) గురువారం మధ్యాహ్నం అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్, గజ్వేల్ బీఆర్ఎస్ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి వెంటనే తిగుల్ గ్రామానికి చేరుకున్నారు. మృతుడి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రామయ్య అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. రామయ్యకు భార్య, ముగ్గురు కూతుర్లు ఉండగా.. వారిని ఓదార్చి మనోధైర్యం కల్పించారు. పార్టీ పరంగా, వ్యక్తిగతంగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని ప్రతాపరెడ్డి హామీ ఇచ్చారు. అలాగే మాజీ డైరెక్టర్ భూమయ్యను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గుండా రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీలు కిరణ్ గౌడ్, కోటయ్య, బస్వాపూర్ సర్పంచ్ లోలోకర్ రెడ్డి, తిగుల్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు మల్లేశం, శ్రీరామ్ రెడ్డి, అశోక్, బీఆర్ఎస్ నాయకులు ఐలం, మహేష్, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవే మాధవ సేవ.. గజ్వేల్‌లో కొత్త సేవా సంస్థ

- ఘనంగా 'తోట కిష్టమ్మ - భూమలింగం చారిటబుల్ ట్రస్ట్' ప్రారంభం



**గజ్వేల్, జనవరి 08 (మనసులో మాట):**

సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో స్వర్గీయ తోట భూమలింగం ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుటుంబ సభ్యులు సేవా మార్గంలో పయనించారు. గురువారం పట్టణంలో వారి ఆధ్వర్యంలో 'తోట కిష్టమ్మ – భూమలింగం చారిటబుల్ ట్రస్ట్'ను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పురోహితులు దేశపతి రాజశేఖర శర్మ, నంద బాల శర్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ.. మానవ సేవే మాధవ సేవ అని, ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలన్నారు. తండ్రి జ్ఞాపకార్థం కుమారులు బిక్షపతి, వెంకటేశం ఇలా ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదలకు సేవ చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు తోట బిక్షపతి మాట్లాడుతూ.. తమ నాన్న గారి జ్ఞాపకార్థం ఈ సంస్థను స్థాపించామన్నారు. తొలి సేవా కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు దుప్పట్లు, స్టీల్ ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశామన్నారు. రాబోయే కాలంలో నిరుపేదలకు ఆర్థికంగా, సామాజికంగా అండగా నిలిచేలా ట్రస్ట్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డిపల్లి ఉప సర్పంచ్, తోట శ్రీనివాస్, డాక్టర్ నరేష్ బాబు, మనోహర్ యాదవ్, ఆర్యవైశ్య నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# టాలెంట్ సెర్చ్ పరీక్షలో గాయత్రి విద్యార్థుల ప్రతిభ

**సాత్వికకు 43, శ్రీమాన్‌కు 48వ ర్యాంకులు**

**విజేతలకు సర్టిఫికెట్లు, పతకాల ప్రదానం**

**అభినందించిన విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస్**

**పెద్దపల్లి, జనవరి 08 (మనసులో మాట):**

విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు నిర్వహించిన 'ఇండియన్ స్కూల్ టాలెంట్ సెర్చ్ (బెంగళూరు)' పరీక్షలో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు సత్తా చాటారు. వేసవిలో నిర్వహించిన ఈ పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గురువారం పాఠశాలలో సర్టిఫికెట్లు, పతకాలు అందజేశారు. ఈ పరీక్షలో పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని జంగంపల్లి సాత్విక అంతర్జాతీయ స్థాయిలో 43వ ర్యాంకు కైవసం చేసుకోగా, 8వ తరగతి విద్యార్థి చాట్ల శ్రీమాన్ 48వ ర్యాంకు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సూచించారు. విద్యార్థుల ఈ విజయాలు తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల సరైన మార్గనిర్దేశం వల్లే సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. విజయం సాధించిన విద్యార్థులను సంస్థ నిర్వాహకులు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు హృదయపూర్వకంగా అభినందించారు.

# భార్య, ప్రియుడి వేధింపులు.. భర్త ఆవేదన

**అక్రమ కేసులు పెట్టి రూ.15 లక్షల కోసం డిమాండ్**

**రాత్రి వేళ ఇంటిపై బీర్ సీసాలతో దాడి**

**ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించండి: బాధితుడు రాజ్ కుమార్**



**పెద్దపల్లి, జనవరి 08 (మనసులో మాట):**

కట్టుకున్న భార్య, ఆమె ప్రియుడితో కలిసి తనను, తన కుటుంబాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఓ భర్త మీడియా ముందు తన గోడు వెళ్ళబోసుకున్నారు. గోదావరిఖని విఠల్ నగర్‌కు చెందిన బాధితుడు సుఖాసి రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజ్ కుమార్‌కు 2021లో సొటాల శ్వేతతో వివాహం జరిగింది. అయితే పెళ్లయిన కొద్ది రోజులకే ఆమె తన మాజీ ప్రియుడు శ్రీరాముల సందీప్ కుమార్‌తో ప్రేమ వ్యవహారం కొనసాగిస్తోందని తెలిసి రాజ్ కుమార్ తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ప్రస్తుతం తన నుంచి దూరంగా ఉంటున్న భార్య శ్వేత, ఆమె ప్రియుడితో కలిసి తనపై, తన కుటుంబ సభ్యులపై అక్రమ కేసులు బనాయించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసుల పేరుతో భయపెట్టి రూ.15 లక్షల నగదు, ఆభరణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మానసికంగా వేధిస్తున్నారని వాపోయారు. వీరి ఆగడాలు అంతటితో ఆగలేదని, గత ఏడాది (2025) నవంబర్ 10వ తేదీ అర్ధరాత్రి దాటాక సుమారు 2:30 గంటల సమయంలో 'ఏపీ 24 ఏవి 4642' నంబర్ గల ద్విచక్ర వాహనంపై వచ్చి బీర్ సీసాలతో తమ ఇంటిపై పాశవికంగా దాడి చేయించారని రాజ్ కుమార్ ఆరోపించారు. వీరి వేధింపులు భరించలేక పోలీసులను ఆశ్రయించానని, వారు సానుకూలంగా స్పందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. భార్య, ఆమె ప్రియుడి నుంచి తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని పోలీసులను వేడుకున్నారు. తనలాగా మరెవరూ మోసపోకూడదని, న్యాయం జరిగే వరకు పోలీసులు, మీడియా తనకు అండగా నిలవాలని రాజ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# క్షేత్రస్థాయిలోనే విద్యుత్ సమస్యలకు పరిష్కారం

**ఏఈ గోపికృష్ణ- మద్నూర్ మండలంలో 'ప్రజా బాట'**

**చిన్న షక్కర్గా గ్రామంలో అవగాహన కార్యక్రమం**




**జుక్కల్, జనవరి 08 (మనసులో మాట):**

ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేందుకు గ్రామాల్లో 'ప్రజా బాట' కార్యక్రమాలు చేపడుతున్నట్లు మద్నూర్ ట్రాన్స్‌కో ఏఈ గోపికృష్ణ తెలిపారు. గురువారం మద్నూర్ మండలంలోని చిన్న షక్కర్గా గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు విద్యుత్ సమస్యలపై అవగాహన కల్పించారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి శాఖాపరంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దిగంబర్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ కార్యదర్శి, గ్రామస్తులు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు

**యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ**

**చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి: బీఆర్ఎస్ నాయకులు**

**హేటిగూడలో క్రీడా సామగ్రి అందజేత**



**మనసులో మాట - సిర్పూర్**

యువత క్రీడల్లో రాణించి గ్రామానికి, దేశానికి పేరు తేవాలని బీఆర్ఎస్ నాయకులు అబ్దుల్ హకీం, తొర్రెం జలపతి పిలుపునిచ్చారు. గురువారం బెజ్జూర్ మండల కేంద్రంలోని హేటిగూడ గ్రామంలో యువకులకు వాలీబాల్ కిట్‌ను అందజేశారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు, వార్డు సభ్యులు సడమేక రాకేష్‌తో కలిసి ఈ క్రీడా సామగ్రిని పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడాలపై మక్కువ పెంచుకోవాలన్నారు. క్రీడలు శారీరక దారుఢ్యాన్నే కాకుండా, మానసిక ఉల్లాసాన్ని, మనోధైర్యాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు శ్రీకాంత్, సందీప్, తుమ్మల మహేష్, సాయి, స్వామి, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిచ్కుంద ఠాణాలో డీఎస్పీ విఠల్ రెడ్డి తనిఖీలు




**జుక్కల్, జనవరి 08 (మనసులో మాట):**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని బిచ్కుంద పోలీస్ స్టేషన్‌ను గురువారం బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి సందర్శించారు. స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించి సిబ్బంది హాజరు పట్టికను, విధుల్లో సమయపాలనను పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో సమావేశమైన డీఎస్పీ పలు సూచనలు చేశారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా మెలగాలని, విధి నిర్వహణలో బాధ్యతగా ఉండాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. డయల్ 100 (వంద) కాల్స్ పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, సమాచారం రాగానే తక్షణమే స్పందించాలని సూచించారు. నేరాలను అరికట్టేందుకు రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేయాలని స్థానిక ఎస్సై మోహన్ రెడ్డిని ఆదేశించారు.

# ఘనంగా ఆదివాసీ కొలవార్ ఆత్మగౌరవ దినోత్సవం

**'పీవీటీజీ'గా గుర్తించి ఆదుకోవాలి: పోశన్న**

**ఐటీడీఏ ద్వారా వంద శాతం రాయితీ రుణాలు ఇవ్వాలి**

**కౌటాల మండలంలో భీమన్న దేవర జెండా ఆవిష్కరణ**




**మనసులో మాట - సిర్పూర్**

కొమురం భీం జిల్లా కౌటాల మండలంలోని గురుడుపేట, ఎదులగూడ, బోధంపల్లి గ్రామాల్లో గురువారం 'ఆదివాసీ కొలవార్ ఆత్మగౌరవ దినోత్సవం' వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా 24వ భీమన్న దేవర జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోశన్న మాట్లాడుతూ.. కొలవార్ సమాజం ఐక్యంగా ఉండి ముందుకు సాగాలన్నారు. మన్నేర్వార్‌గా ఉన్న కొలవార్ సామాజిక వర్గాన్ని 'పీవీటీజీ' (అంతరించిపోతున్న ఆదివాసీ తెగ)గా గుర్తించాలని, రాజ్యాంగంలోని ఆర్టికల్ మూడును సవరించి తమకు హక్కులు కల్పించాలన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తక్కువ సంఖ్యలో ఉన్న తమ వారు అత్యంత దుర్భర పేదరికాన్ని అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం 'ఐటీడీఏ' ద్వారా వంద శాతం రాయితీపై రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. గతంలో సాంకేతిక కారణాల వల్ల నిలిచిపోయిన రుణాలను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గురుడుపేట, ఎదులగూడ, బోధంపల్లి గ్రామస్తులు, పరిపల్లి పోశం, మరిపల్లి బ్రహ్మయ్య, సదాశివ్, నారాయణ, బీమయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఏ నగర్‌లో ముగ్గుల సందడి

**అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పోటీలు**




- **విజేతలకు ఎస్సై సవిత చేతుల మీదుగా బహుమతులు**
- **సంక్రాంతి వేళ సామాజిక చైతన్యం**

**శేరిలింగంపల్లి, జనవరి 08 (మనసులో మాట):**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మియాపూర్‌లోని ముజాఫర్ అహ్మద్ నగర్ (ఎంఏ నగర్)లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. కేవలం పండుగ సంబరమే కాకుండా, ఒక మంచి సామాజిక ఆశయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. "ఆరోగ్యకరమైన, నేర రహిత సమాజం కోసం మద్యపానం, మత్తు పదార్థాలను నిర్మూలించాలి" అనే నినాదంతో మియాపూర్ 108 డివిజన్ పరిధిలో ఈ నెల 8 నుంచి 13 వరకు ప్రతి వాడలో ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పిస్తామని మహిళా సమాఖ్య సభ్యులు తెలిపారు. గురువారం ముజాఫర్ అహ్మద్ నగర్‌లో జరిగిన పోటీల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. అనంతరం మియాపూర్ సెక్టర్ ఎస్సై సవిత, శిరీష రెడ్డి చేతుల మీదుగా విజేతలకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు తాండ్ర కళావతి, అంగడి పుష్ప, వల్లేపు అనిత, శివాని, సుల్తానా బేగం, రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.




# జీవనశైలి మార్పులతోనే ఆరోగ్యం

- **తిమ్మాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం..**
- **'ఆశ్రయం హాండ్స్ ఆఫ్ హోప్' వైద్య సేవలు**
- **సర్పంచ్ పోసానిపల్లి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు**
- **ఆరోగ్యమే మహాభాగ్యం: వంటేరు ప్రతాప్ రెడ్డి**



**జగదేవపూర్, జనవరి 08 (మనసులో మాట):**

జగదేవపూర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. 'ఆశ్రయం హాండ్స్ ఆఫ్ హోప్' సంస్థ సహకారంతో, గ్రామ సర్పంచ్ పోసానిపల్లి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యమని, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని అన్నారు. ప్రజలు వంట నూనెల వాడకం తగ్గించుకోవాలని, బయట దొరికే ఆహార పదార్థాలకు, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతిరోజూ కనీసం గంట సేపు వాకింగ్ లేదా వ్యాయామం చేయడం ద్వారా అనారోగ్య సమస్యలను దరిచేరనివ్వకుండా చూసుకోవచ్చన్నారు. ప్రజల కోసం ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన సర్పంచ్ రాజును, వైద్య సేవలు అందించిన 'ఆశ్రయం' బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, పీర్లపల్లి మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీశైలం, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఇక్బాల్, వైద్య బృందం సభ్యులు డాక్టర్ అభిషేక్, డాక్టర్ స్వాతి, డాక్టర్ నందిని, డాక్టర్ మనోజ్ఞ, డాక్టర్ జయరాజు, మెడికల్ టీమ్ లీడర్ స్వామి, ఫార్మసీ సిబ్బంది ఇమ్మానుయేల్, ల్యాబ్ టెక్నీషియన్లు, పారామెడికల్ సిబ్బంది, తిమ్మాపూర్ ఉపసర్పంచ్ నాగరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు మహేందర్, వార్డు సభ్యులు రామచంద్రం, భార్గవి, అనూజ, సుదర్శన్, ప్రశాంత్, కవిత, సీనియర్ నాయకులు రాజయ్య, కనకయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# 'జాగృతి' విద్యార్థుల సంక్రాంతి సందడి..

- **పొలాల బాటలో పిల్లల కేరింతలు**
- **సంస్కృతీ సంప్రదాయాలను చాటిచెప్పేలా 'పొలం బడిబాట'**
- **సంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్న చిన్నారులు**
- **జాబితాపూర్‌లో అంబరాన్నంటిన వేడుకలు**

**గొల్లపెల్లి, జనవరి 08 (మనసులో మాట):**

సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలోని 'జాగృతి విద్యా విహార్' ఉన్నత పాఠశాల విద్యార్థులు సందడి చేశారు. గురువారం పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన 'పొలం బడిబాట' కార్యక్రమం కనువిందుగా సాగింది. మన సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో యజమాన్యం ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ జంగిలి రాజిరెడ్డి ప్రారంభించారు. ముందుగా గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని పురవీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన భోగి మంటల కార్యక్రమంలో అందరూ పాల్గొని, పాత జ్ఞాపకాలను వీడి కొత్త వెలుగుల వైపు సాగాలని ఆకాంక్షించారు. మాజీ జెడ్పీటీసీ జంగిలి సత్తమ్మ, పాఠశాల ప్రిన్సిపాల్ జంగిలి తిరుపతి నేతృత్వంలో విద్యార్థులు పొలాల్లోకి వెళ్లి ప్రకృతితో మమేకమయ్యారు. వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ఈ 'పొలం బడిబాట' పిల్లలకు కొత్త అనుభూతిని అందించింది. సంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు చేసిన సందడి గ్రామంలో పండుగ వాతావరణాన్ని ముందే తీసుకొచ్చింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జంగిలి తిరుపతి మాట్లాడుతూ.. విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు మన మూలమైన వ్యవసాయం, పంటలు పండించే విధానం, రైతు కష్టం, ప్రకృతి ప్రాముఖ్యత, పండుగ విశిష్టతలను తెలియజేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోనుశెట్టి మహేష్, ఉప సర్పంచ్ మారిశెట్టి లక్ష్మణ్, వార్డు సభ్యురాలు గర్వందుల కళ్యాణి జలంధర్, పాల్గొన్నారు.



# గజ్వేల్ మున్సిపాలిటీలో కొత్త వార్డులు ఏర్పాటు చేయాలి

**ముంపు గ్రామాల బాధితులకు న్యాయం చేయాలని దేవి రవీందర్ డిమాండ్**

**జనాభా పెరిగినా పాత వార్డుల్లోనే కలపడం సరికాదు**

**కలెక్టరేట్‌లో పరిపాలన అధికారికి వినతి పత్రం అందజేత**



**మనసులో మాట -సిద్దిపేట**

గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ముంపు గ్రామాల 'ఆర్ అండ్ ఆర్' కాలనీ ప్రజల కోరిక మేరకు కొత్తగా మున్సిపల్ వార్డులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో పలువురు ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి (ఏవో) రాజేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవి రవీందర్ మాట్లాడుతూ.. గజ్వేల్ మున్సిపాలిటీలో గతంలో సుమారు 33 వేల జనాభాకు గాను 20 వార్డులు ఉండేవని గుర్తు చేశారు. ఇప్పుడు అదనంగా 12,800 జనాభా కలిగిన ముంపు గ్రామాల ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజలను కూడా ఆ 20 వార్డుల్లోనే కలపడం అన్యాయమని మండిపడ్డారు. జనాభా ఇంత భారీగా పెరిగినప్పుడు కొత్త వార్డులు ఏర్పాటు చేయకుండా పాతవాటిలోనే కలపడం వల్ల.. బాధితులు రాజకీయంగా, పరిపాలనాపరంగా తమ హక్కులను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల కోసం భూములు, ఇళ్లు కోల్పోయి ఇప్పటికే నష్టపోయిన ముంపు గ్రామాల ప్రజలను.. ఇప్పుడు వార్డుల విషయంలో కూడా ఇబ్బంది పెట్టవద్దని కోరారు. ఈ విషయాన్ని జిల్లా యంత్రాంగం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఆర్ అండ్ ఆర్ కాలనీకి కొత్త వార్డులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కొలిచలమే స్వామి, నాగేష్, రాజిరెడ్డి, పరుశరాములు, రమేష్, రాము, నర్సింలు, దొమ్మాట చంద్రశేఖర్, ముంపు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# గాగిల్లాపూర్‌లో ఇసుక వేలం

**ఆర్తి పౌల్ట్రీ ఫాం వద్ద 35 ట్రాక్టర్ల ఇసుక నిల్వలు**

**శుక్రవారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం: తహసీల్దార్ శ్రీకాంత్**

**పాల్గొనేవారు రూ.2000 డిపాజిట్ చెల్లించాలి**

**బెజ్జంకి, జనవరి 08 (మనసులో మాట):**

మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకకు అధికారులు బహిరంగ వేలం నిర్వహించనున్నారు. గ్రామంలోని ఆర్తి పౌల్ట్రీ ఫాం సమీపంలో డంప్ చేసిన 35 ట్రాక్టర్ల ఇసుకను అధికారులు గుర్తించారు. దీనికి సంబంధించి శుక్రవారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం వేయనున్నట్లు తహసీల్దార్ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే ఆసక్తి గలవారు రూ.2000 ధరావతు (డిపాజిట్) చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. వేలంలో అధిక ధర పలికిన వారికి ఇసుకను కేటాయిస్తామన్నారు. పాట పాడిన వారు మొత్తం డబ్బును 24 గంటల్లోగా చెల్లించాలని, అప్పుడే ఇసుక 'రిలీజ్ ఆర్డర్' ఇస్తామని స్పష్టం చేశారు. ఒకవేళ గడువులోగా డబ్బు చెల్లించకపోతే డిపాజిట్ సొమ్మును తిరిగి ఇవ్వబోమని తహసీల్దార్ పేర్కొన్నారు.

# కేంద్ర పథకాలే అస్త్రాలు

**కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి: రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి**

**నస్పూర్ పట్టణంలో బీజేపీలో భారీగా చేరికలు**

**కాషాయ కండువా కప్పుకున్న బీఆర్ఎస్ నాయకులు**



**నస్పూర్, జనవరి 08 (మనసులో మాట):**

మంచిర్యాల జిల్లాలో రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పిలుపునిచ్చారు. గురువారం నస్పూర్ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ జోన్ ప్రశాంత్ నగర్‌కు చెందిన బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామ్రాజ్ రమేష్ ఆధ్వర్యంలో పలువురు ఇతర పార్టీల నాయకులు బీజేపీలో చేరారు. నస్పూర్ పట్టణ బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు బోంగోని శ్రీనివాస్, ఆయన సతీమణి శిరీష, బోంగోని మల్లయ్య తదితరులను రఘునాథ్ వెరబెల్లి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై, కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్‌పై బీజేపీ జెండా ఎగురవేయడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పబ్బతినేని కమలాకర్ రావు, మంచిర్యాల కార్పొరేషన్ జోన్ అధ్యక్షులు సత్రం రమేష్, కుర్ర చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి పొన్నవేణి సదయ్య, మద్ది సుమన్ యాదవ్, రేగళ్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.





# చైనా మాంజాను వీడుదాం.. వన్యప్రాణులను కాపాడుకుందాం!

- **పాఠశాలల్లో విద్యార్థులకు అటవీశాఖ అధికారుల అవగాహన**
- **నిషేధిత మాంజా అమ్మితే కఠిన చర్యలు.. దుకాణాల్లో తనిఖీలు**
- **వన్యప్రాణుల వేట, అక్రమ రవాణాపై సమాచారం ఇవ్వాలి: ఎఫ్ ఆర్ వో లక్ష్మీనారాయణ**

**జన్నారం, జనవరి 8 (మనసులో మాట):**

ప్రకృతి సంపదను, వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అటవీశాఖ అధికారులు స్పష్టం చేశారు. గురువారం జన్నారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో అటవీశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు, వ్యాపారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం కలమడుగు గ్రామంలోని వివేకానంద పాఠశాలలో, మధ్యాహ్నం ఇంధన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్ పీ ఎస్ ఎస్)లో విద్యార్థులకు సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రాణాంతకమైన చైనా మాంజా వాడకం వల్ల పక్షులతో పాటు మనుషులకు కూడా తీవ్ర ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. అలాగే అడవుల్లో మంటలు చెలరేగడం వల్ల అమూల్యమైన వన సంపదతో పాటు, వన్యప్రాణులు కాలిపోతున్నాయని, ఇది పర్యావరణానికి తీవ్ర నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు.

**దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు**

అవగాహన కార్యక్రమాల అనంతరం ఇంధన్‌పల్లిలోని పలు దుకాణాల్లో అటవీశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నిషేధిత చైనా మాంజాను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారులను హెచ్చరించారు. ఎవరైనా రహస్యంగా విక్రయించినా, నిల్వ ఉంచినా సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఇంధన్‌పల్లి ఎఫ్ ఆర్ వో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. అడవుల్లో అక్రమంగా మంటలు పెట్టే వారి గురించి, కలప, ఇసుక అక్రమ రవాణా చేసే వారి సమాచారాన్ని వెంటనే అటవీశాఖకు అందించాలని కోరారు. వన్యప్రాణుల వేటగాళ్ల సమాచారం ఇచ్చి అడవిని రక్షించడంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలమడుగు వివేకానంద పాఠశాల హెడ్ మాస్టర్ సతీష్, ఇంధన్‌పల్లి హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, ఎఫ్ ఆర్ వో లక్ష్మీనారాయణ, ఎఫ్ ఎస్ ఓలు రవి, తన్వీర్, రాజేశ్వర్, పోచయ్య మరియు ఎఫ్ బీ ఓలు పాల్గొన్నారు

# చూస్తే కోడి పిల్లలు.. దగ్గరగా చూస్తే 'ఫ్యాన్‌టెయిల్' పావురాలు!

- **సిద్దిపేటలో కనువిందు చేస్తున్న అరుదైన పక్షులు**
- **నెమలి పింఛంలా తోక, వెనక్కి వంచే తల వీటి ప్రత్యేకత**
- **అందం కోసమే పెంచే జాతి ఇది: జువాలజీ ప్రొఫెసర్ అయోధ్య రెడ్డి**

**మనసులో మాట -సిద్దిపేట ప్రతినిధి**

సిద్దిపేట పట్టణంలోని చాపల మార్కెట్ సమీపంలో ఓ ఆసక్తికర దృశ్యం స్థానికులను ఆకట్టుకుంటోంది. దూరం నుంచి చూస్తే తెల్లని కోడి పిల్లల్లా అనిపించే పక్షులు.. దగ్గరగా వెళ్లి చూస్తే అవి అరుదైన 'ఫ్యాన్‌టెయిల్' జాతి పావురాలని తెలిసి జనం ఆశ్చర్యపోతున్నారు. స్థానిక ఆయుర్వేద వైద్యుడు చంద్రశేఖర్ ఈ అందమైన పక్షులను ఎంతో ప్రేమగా పెంచుతున్నారు. నెమలి పింఛంలా పూర్తిగా విప్పిన ఫ్యాన్ ఆకారపు తోక, ముత్యంలా మెరిసే తెలుపు రంగు శరీరం, తోకకు దగ్గరగా తల వెనుకకు వంచే ప్రత్యేక భంగిమ ఈ పావురాల ప్రధాన ఆకర్షణ. ఇవి చూపరులను కట్టిపడేస్తున్నాయి. ఈ అరుదైన పక్షుల గురించి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, జువాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ అయోధ్య రెడ్డి వివరించారు. ఇవి అడవుల్లో సహజంగా కనిపించే జాతి కాదని, కృత్రిమ ఎంపిక ద్వారా అభివృద్ధి చేసిన గృహపాలిత పావురాల జాతి అని తెలిపారు. సాధారణ పావురాలతో పోలిస్తే ఇవి ఎగరడంలో కొంత బలహీనంగా ఉంటాయని, ప్రధానంగా ప్రదర్శనలు, ఇంటి అలంకరణ, శుభకార్యాల కోసం వీటిని పెంచుతారని ఆయన వెల్లడించారు. పక్షులు, పర్యావరణం పట్ల మక్కువ ఉన్న అయోధ్య రెడ్డి.. ఇలాంటి అరుదైన జీవరాశుల గురించి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.



# గిరిజనులకు అండగా సత్యం యోగాశ్రమం

- **ఉచిత మందులు, దుప్పట్ల పంపిణీ**
- **లక్ష్మీపూర్ గిరిజన గూడెంలో 'సేవాయజ్ఞం'**
- **చలికి వణుకుతున్న పేదలకు వెచ్చని సాయం**
- **నిరుపేదలకు ఉచిత వైద్యమే మా లక్ష్యం: డాక్టర్ రాపెల్లి సత్యం**




**నిర్మల్, జనవరి 8 (మనసులో మాట):**

మారుమూల ప్రాంతాల్లోని నిరుపేదలకు, వృద్ధులకు అండగా నిలవడమే లక్ష్యంగా నిర్మల్ జిల్లా కడెం మండలంలో సేవా కార్యక్రమాలు జరిగాయి. నవాబ్ పేట్ పంచాయతీ పరిధిలోని లక్ష్మీపూర్ గిరిజన గ్రామంలో గురువారం 'సత్యం ట్రెడిషనల్ యోగాశ్రమం (మెడిసినల్ ట్రస్ట్)' ఆధ్వర్యంలో భారీ ఉచిత వైద్య శిబిరం, దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున, ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ రాపెల్లి సత్యం స్వామి స్వయంగా గ్రామంలోని నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కేవలం వస్తురూపంలోనే కాకుండా, అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధులకు, దీర్ఘకాలిక రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆయుర్వేద మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యం మాట్లాడుతూ.. ఆర్థిక స్తోమత లేక వైద్యానికి దూరమవుతున్న వృద్ధులకు, పేదలకు ఉచితంగా వైద్యం అందించడమే తమ ఆశ్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఆపదలో ఉన్నవారు, పేదలు నవాబ్ పేట్‌లోని ఆశ్రమాన్ని సంప్రదిస్తే వారికి ఎల్లవేళలా ఉచిత వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నవాబ్ పేట్ గ్రామ సర్పంచ్ జుట్టు శంకరయ్య పాల్గొని మాట్లాడుతూ.. మారుమూల గిరిజన గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి డాక్టర్ సత్యం సేవ చేయడం తమ గ్రామానికి గర్వకారణమని కొనియాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సయ్య, మాజీ సర్పంచ్ రాజన్న, రాజలింగు, వార్డు సభ్యులు, ఆయుర్వేద వైద్యులు శైలేందర్ రెడ్డి, ప్రతినిధులు వేణుమాధవ్, నాగప్రసాద్, ట్రస్ట్ ట్రెజరర్ మేడి చంద్రశేఖర్, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.




# బిచ్కుంద ఠాణాలో డీఎస్పీ వార్షిక తనిఖీలు

**రికార్డులు పక్కాగా ఉండాలి.. నిర్లక్ష్యం వద్దు: డీఎస్పీ సత్యనారాయణ**

**జుక్కల్, జనవరి 08 (మనసులో మాట):**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలోని పోలీస్ స్టేషన్‌ను గురువారం బాన్సువాడ డీఎస్పీ సత్యనారాయణ సందర్శించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా స్టేషన్‌కు వచ్చిన ఆయనకు స్థానిక పోలీసులు గౌరవవందనం సమర్పించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీఎస్పీ స్టేషన్‌లోని వివిధ కేసులకు సంబంధించిన రికార్డులను స్వయంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, వాటి విచారణ ఏ దశలో ఉంది, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని, విధుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని సిబ్బందికి స్పష్టం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూడాలని డీఎస్పీ ఆదేశించారు.

## మహిళల ప్రీమియర్ లీగ్ 2026కు

# రంగం సిద్ధం

### నేటి నుంచే డబ్ల్యూపీఎల్ నాలుగవ సీజన్..




మహిళల క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న డబ్ల్యూపీఎల్ 2026 సీజన్ మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. గతేడాది ఆసియా కప్ విజయం తర్వాత భారత మహిళల జట్టు మీద అంచనాలు పెరగగా, ఈ లీగ్ ద్వారా మరింత మంది యువ క్రీడాకారిణులు వెలుగులోకి రానున్నారు. జనవరి 9న డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ మరియు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగే మ్యాచ్‌తో ఈ టోర్నీకి తెరలేవనుంది. వేదికలు: ఈసారి టోర్నీ రెండు ప్రధాన నగరాల్లో జరగనుంది. మొదటి 11 మ్యాచ్‌లు నవీ ముంబైలోని డి.వై.పాటిల్ స్టేడియంలో, మిగిలిన మ్యాచ్‌లు (ఎలిమినేటర్ మరియు ఫైనల్‌తో సహా) వడోదరలోని బి.సి.ఎ స్టేడియంలో నిర్వహించనున్నారు. ఇప్పటి వరకు జరిగిన మూడు సీజన్లలో ఒకసారి విజేతగా నిలిచిన ఆర్సీబీ.. మరో టైటిల్‌పై కన్నేసింది. అరంగేట్ర సీజన్‌తో పాటు గత సీజన్‌లో ఆర్సీబీ పేలవ ప్రదర్శనతో పాయింట్స్ టేబుల్‌లో నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ క్రమంలోనే నాలుగో సీజన్‌లో ఎలాగైనా టైటిల్ గెలవాలనే కసితో జట్టును ప్రక్షళన చేసిన ఆర్సీబీకి టోర్నీ ఆరంభానికి ముందే బిగ్ షాక్ తగిలింది. స్టార్ ప్లేయర్ ఎల్లీస్ పెర్రీ గాయంతో ఈ సీజన్‌కు దూరమైంది. ఆమె స్థానాన్ని సాయలీ సత్ఘరే అనే భారత ఆల్‌రౌండర్‌తో ఆర్సీబీ భర్తీ చేసింది. మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) సీజన్-4కు రంగం సిద్ధమైంది. డిఫెండింగ్ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్ హ్యాట్రిక్ టైటిల్‌పై గురిపెట్టగా ఆ జట్టుకు ఈసారి బెంగళూరు, గుజరాత్‌లనుంచి గట్టి పోటీ ఎదురు కానుంది. ఆడిన మూడు సీజన్‌లలో రెండుసార్లు సునాయాసంగా టైటిల్ చేజిక్కించుకున్న ముంబ యికి 2024లో తొలిసారి స్మృతి మంధాన సారథ్యంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) చెక్ పెట్టింది. దీంతో ఆ జట్టు తొలిసారి టైటిల్‌ను సాధించింది. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా 5జట్ల మధ్య డబ్ల్యుపిఎల్ సంగ్రామం జరగనుండగా..

టోర్నీలో మొత్తం 22మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈసారి నవీ ముంబయిలోని డివై పాటిల్ స్టేడియం, వడోదరలోని బరోడా క్రికెట్ అసోసియేషన్ స్టేడి యంలో మాత్రమే డబ్ల్యుపిఎల్ లీగ్ జరుగుతుంది. మహిళా క్రికెట్‌కు ఆదరణ పెరగాలన్న ఉద్దేశ్యంతో బిసిసిఐ టికెట్‌ను కేవలం 100 రూపాయల ప్రారంభ ధరగా నిర్ణయించింది. 9న డిఫెండింగ్ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య డివై పాటిల్ స్టేడియం, నవీ ముంబయిలో జరుగుతుంది. ఆ తర్వాత జనవరి 10న డబుల్ హెడర్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఆ రోజు తొలి మ్యాచ్‌లో యుపి వారియర్స్, గుజరాత్ జెయింట్స్ మధ్య, రెండో మ్యాచ్ ముంబయి ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగనున్నాయి. ఫిబ్రవరి 1తవరకు డబుల్ రౌండ్ రాబిన్ మ్యాచ్‌లు జరుగుతాయి. గుజరాత్ జెయింట్స్ ఫ్రాంచైజీ కొత్త ఫీల్డింగ్ కోచ్‌ను నియమించింది. అంతర్జాతీయ క్రిట్‌లో సుదీర్ఘ అనుభవమున్న ఇంగ్లండ్ వెటరన్ సారా టేలర్‌కు ఫీల్డింగ్ కోచ్ బాధ్యతలు అప్పగించింది. ఈ విషయాన్ని మంగళవారం ఎక్స్ వేదికగా ఫ్రాంచైజీ ప్రకటించింది. 13ఏళ్ల కెరీర్‌కు 2019లో వీడ్కోలు పలికింది. మూడు ఫార్మట్లలో 226 మ్యాచులు ఆడిన సారా 6,500 పరుగులు సాధించింది. మహిళా క్రిట్‌కు విశేష సేవలందించిన ఆమెకు 2025లో ఐసిసి హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కింది. అనంతరం కోచ్‌గా కౌంటీల్లో ఇంగ్లండ్ సీనియర్ జట్టుకు సేవలందించింది. జూనియర్ టీమ్ ఇంగ్లండ్ లయన్స్‌కు కోచింగ్ ఇచ్చిన సారా ఫీల్డింగ్ ప్రమాణాలు నెలకొల్పింది. దాంతో.. డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్ కోసం ఆమెను గుజరాత్ జెయింట్స్ యాజమాన్యం సంప్రదించింది. జనవరి 10న యూపీ వారియ-ర్స్‌తో గుజరాత్ తలపడనుంది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో మ్యాచ్ జరుగనుంది.

# భారత్‌కు భారీ ఎదురుదెబ్బ

**తిలక్ వర్మకు పొట్ట కింది భాగంలో గాయం**

**నాలుగు వారాలు ఆటకు దూరమయ్యే అవకాశం**



టీ20 వరల్డ్‌కప్ ముంగిట భారత్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. యంగ్ బ్యాటర్ తిలక్ వర్మకు పొట్ట కింది భాగంలో గాయమైంది. దీంతో అతడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్న తిలక్?కు ఇటీవల పొట్ట కింది భాగంలో నొప్పి వచ్చింది. వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లి స్కానింగ్ చేయించారు. డాక్టర్ల సూచన మేరకు అతడికి సర్జరీ చేయించారు. ప్రస్తుతానికి అతడి ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉంది. ఈ సర్జరీ కారణంగా తిలక్ వర్మ నాలుగు వారాలు ఆటకు దూరమయ్యే అవకాశం ఉంది. దీంతో ఇదే నెలలో న్యూజిలాండ్‌తో జరగాల్సిన టీ20 సిరీస్?కు అతడు దూరం కానున్నాడు. జనవరి 21 నుంచి న్యూజిలాండ్‌తో జరగాల్సిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌కు తిలక్? ఎంపికైయ్యాడు. కానీ సర్జరీ కావడంతో ఈ సిరీస్?కు తిలక్ అందుబాటులో ఉండడు. అతని స్థానంలో ఇంకో ప్లేయర్?ను ప్రకటించాల్సి ఉంది. అయితే తిలక్ లాంటి హిట్టింగ్ బ్యాటర్ వరల్డ్‌కప్‌కు ముందు గాయపడడం భారత్‌కు పెద్ద దెబ్బ! వచ్చే నెల 07న టోర్నమెంట్ ప్రారంభం కానుంది. అప్పటిలోగా అతడు పూర్తిగా కోలుకొని ఫిట్‌గా అవ్వాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. అయితే తిలక్ ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే వరల్డ్‌కప్‌లో అతడు ప్రారంభ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడాన్ని కచ్చితంగా చెప్పలేం! విజయ్ హాజారేలో హైదరాబాద్ జట్టుకు తిలక్ వర్మ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ టోర్నీలో తొలి నాలుగు మ్యాచ్‌ల్లో హైదరాబాద్ ఓడడంతో క్వాలిఫైయర్స్‌కు అర్హత సాధించలేదు. రీసెంట్‌గా చండీగఢ్, బంగాల్ జట్లతో జరిగిన మ్యాచ్‌ల్లో హైదరాబాద్ విజయం సాధించింది. దీంతో ఇప్పటిదాకా ఆరు మ్యాచ్‌ల్లో నాలుగు ఓడి, రెండింట నెగ్గింది. గతేడాది సెప్టెంబర్‌లో జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో తిలక్ వర్మ అద్భుతంగా పోరాడాడు. 150 పరుగుల ఛేదనలో 53 బంతుల్లో 69 పరుగులతో రాణించి టీమ్‌ఇండియాను గెలిపించాడు. పాకిస్థాన్‌పై ఒత్తిడితో కూడిన మ్యాచ్‌లో తిలక్ పోరాటం అందర్నీ ఆకట్టుకుంది. ఇప్పటిదాకా అతడి కెరీర్‌లో ఇదే అత్యుత్తమ ఇన్నింగ్స్ అనడంలో ఎలాంటి డౌట్ లేదు. కాగా, 2023లో తిలక్ అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. ఇప్పటిదాకా 40 మ్యాచ్‌ల్లో 49 యావరేజ్‌తో 1182 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. స్ట్రైక్ రేట్ 143.98గా ఉంది.

టీమ్‌ఇండియా వరల్డ్‌కప్ జట్టు : అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), సంజు శాంసన్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబె, అక్షర్ పటేల్ ( వైస్ కెప్టెన్), రింకు సింగ్, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, ఇషాన్ కిషన్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి

# 4- 1తేడాతో యాషెస్ ఆసీస్ కైవసం

**చివరి టెస్టులోనూ ఆస్ట్రేలియా విజయం**

**5 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్ పై విక్టరీ**



యాషెస్ చివరి టెస్టులోనూ ఆస్ట్రేలియా విజయం సాధించింది. సిడ్నీ వేదికగా జరిగిన ఐదో మ్యాచ్?లో ఇంగ్లాండ్?పై ఆసీస్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. 160 పరుగులు స్వల్ప ఛేదనలో ఆసీస్ 5 వికెట్లు కోల్పోయి లక్ష్యన్ని అందుకుంది. మార్నస్ లబుషేన్ (37), జేక్ వెదరాల్డ్ (34) రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో జోష్ టంగ్ 3, విల్ జాక్స్ 1 వికెట్ దక్కించుకున్నారు. దీంతో ఐదు టెస్టుల యాషెస్ సిరీస్?ను ఆస్ట్రేలియా 4-1 తేడాతో దక్కించుకుంది. అంతకుముందు ఓవర్ నైట్ స్కోరుతో ఐదో రోజు బ్యాటింగ్ కొనసాగించిన ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 342 పరుగులకు ఆలౌట్ అయ్యింది. జాకబ్ బెతెల్ (154 పరుగులు) భారీ సెంచరీతో ఆకట్టుకున్నాడు. హ్యారీ బ్రూక్ (42), బెన్ డకెట్ (42) ఫర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్, వెబ్?స్టర్ చెరో 3, బొలాండ్ 2, నెసర్ 1 వికెట్ తీశాడు. దీంతో ఆస్ట్రేలియా ముందు 160 పరుగుల స్వల్ప లక్ష్యం నిలిచింది. ఈ లక్ష్యన్ని ఆసీస్ 5 వికెట్లు కోల్పోయి 31.2 ఓవర్లలో ఛేదించింది. వికెట్ కీపర్ అలెక్స్ కేరీ (16) విన్నింగ్ షాట్ బాదాడు. కామెరూన్ గ్రీన్ 22 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. "మా జట్టు ప్రదర్శన అద్భుతం. అందరూ సమష్టిగా రాణించారు. ముఖ్యంగా స్టార్క్, హెడ్, క్యారీలు ఈ సిరీస్‌లో నిలిచిపోయే ప్రదర్శన చేశారు" అని ఆసీస్ కెప్టెన్ స్టీవ్ స్మిత్ అన్నాడు. ఇక "మేము ఇంతకంటే బాగా ఆడాల్సింది. కానీ ఆస్ట్రేలియా ఐదు టెస్టుల్లోనూ అద్భుతంగా ఆడింది" అని ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ప్రత్యర్థిని కొనియాడాడు. కాగా, ఈ సిరీస్?లో పాట్ కమిన్స్ గైర్హాజరీలో స్మిత్ 4 టెస్టులకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ సిరీస్?లో ఆసీస్ ప్లేయర్లు రికార్డులు సృష్టించారు. పేసర్ మిచెల్ స్టార్క్ ఈ సిరీస్‌లో 19.9 సగటుతో ఏకంగా 31 వికెట్లు పడగొట్టాడు. దీంతో అతడు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ణ గా ఎంపికైయ్యాడు. అటు బ్యాటింగ్?లో ట్రావిస్ హెడ్ మూడు భారీ సెంచరీలతో రెచ్చిపోయాడు. సిరీస్?లో ఏకంగా 629 పరుగులు సాధించాడు. వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ కూడా 28 డిస్మిసల్స్‌తో ఆకట్టుకున్నాడు. చివరి రోజు ఆటలో థర్డ్ అంపైర్ నిర్ణయం కాంట్రవర్సీ అయ్యింది. ఆసీస్ బ్యాటర్ జేక్ వెదరాల్డ్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు బంతి బ్యాట్‌కు తాకినట్లు అనిపించింది. ఇంగ్లాండ్ అప్పీల్ చేయగా అంపైర్ నాటౌట్ ఇచ్చారు. డీఆర్ఎస్?లో స్నికో మీటర్‌లో చిన్న కదలిక కనిపించింది. అయినా థర్డ్ అంపైర్ నాటౌట్‌గా ప్రకటించడంతో ఇంగ్లాండ్ ఆటగాళు షాక్ అయ్యారు. కెప్టెన్ స్టోక్స్ అంపైర్లతో వాగ్వాదానికి దిగినా ఫలితం లేకపోయింది. ఈ మ్యాచ్?తో ఆసీస్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా కెరీర్? ముగిసింది. అతడికి ఇదే చివరి టెస్టు కావడంతో మైదానంలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. లక్ష్య ఛేదనలో బ్యాటింగ్‌కు వచ్చిన ఖవాజాకు ఇంగ్లాండ్ ఆటగాళ్లు 'గార్డ్ ఆఫ్ హానర్ణ ఇచ్చి గౌరవించారు. అభిమానులు చప్పట్లతో స్టేడియాన్ని హోరెత్తించారు. ఖవాజా తన చివరి ఇన్నింగ్స్‌లో 4 పరుగులు చేసి ఔటయ్యాడు. పెవిలియన్‌కు వెళ్తూ మైదానంలో రాసిన "థంక్యూ ఉజీ" సందేశం వద్ద మోకాళ్లపై కూర్చుని పిచ్‌ను ముద్దాడాడు. ఈ మ్యాచ్‌ను తిలకించేందుకు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్?కు క్రికెట్ అభిమానులు పోటెత్తారు. ఐదు రోజుల్లో కలిపి మొత్తం 2,11,032 మంది ప్రేక్షకులు హాజరయ్యారు. సిడ్నీ మైదానంలో అత్యధిక మంది హాజరైన టెస్టుగా ఈ మ్యాచ్ రికార్డు సృష్టించింది.

# నిబంధనలను ఉల్లంఘించిన పాండ్యా

భారత స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా మళ్ళీ వార్తల్లో నిలిచారు. అయితే ఈసారి తన ఆటతోనే కాకుండా, బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణలతో చర్చనీయాంశమయ్యారు. విజయ్ హజారే ట్రోఫీలో బరోడా తరపున ఆడుతున్న పాండ్యా, చండీగఢ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టినప్పటికీ, బోర్డు పెట్టిన ఒక ముఖ్యమైన నిబంధనను పక్కన పెట్టడం ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. నిజానికి న్యూజిలాండ్ వన్డే సిరీస్ కోసం టీమిండియాను సెలక్ట్ చేసినప్పుడు హార్దిక్ పాండ్యా 10 ఓవర్ల బౌలింగ్ చేయడానికి ఇంకా పూర్తి స్థాయిలో ఫిట్ కాలేదని బీసీసీఐ స్పష్టం చేసింది. రాబోయే టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని పాండ్యాను జాగ్రత్తగా కాపాడుకోవాలని నేషనల్ క్రికెట్ అకాడమీ, సెలక్టర్లు భావించారు. కానీ విజయ్ హజారే ట్రోఫీలో చండీగఢ్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ ఏకంగా 10 ఓవర్ల కోటాను పూర్తి చేశారు. ఈ 10 ఓవర్లలో 66 పరుగులు ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టారు. బోర్డు వారించినా కూడా పాండ్యా ఇంత రిస్క్ తీసుకోవడం ఇప్పుడు చర్చకు దారితీసింది. బౌలింగ్‌లో నిబంధనలు పక్కన పెట్టిన పాండ్యా, బ్యాటింగ్‌లో మాత్రం తన విశ్వరూపం చూపించారు. కేవలం 31 బంతుల్లోనే 75 పరుగులు చేసి మైదానంలో పరుగుల వరద పారించారు. ఇతని ఇన్నింగ్స్‌లో 9 భారీ సిక్సర్లు, 2 ఫోర్లు ఉన్నాయి. 240కి పైగా స్ట్రైక్ రేట్‌తో ఆడిన పాండ్యా ప్రతాపానికి బరోడా జట్టు 391 పరుగుల భారీ స్కోరు సాధించింది. సమాధానంగా చండీగఢ్ 242 పరుగులకే కుప్పకూలడంతో బరోడా ఘనవిజయం సాధించింది. గత రెండు మ్యాచ్‌ల్లో పాండ్యా ఏకంగా 20 సిక్సర్లు బాదడం గమనార్హం. ఫిట్‌నెస్ విషయంలో బోర్డు ఆదేశాలను ధిక్కరించినందుకు పాండ్యాకు బీసీసీఐ నుంచి మొట్టికాయలు పడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే టీమ్ మేనేజ్‌మెంట్ లేదా ఎన్‌సీఏ నుంచి ముందస్తు అనుమతి తీసుకున్న తర్వాతే ఆయన బౌలింగ్ చేశారా అనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ అనుమతి లేకుండానే బౌలింగ్ చేసి ఉంటే, భవిష్యత్తులో గాయాల బారిన పడితే అది జట్టుకు పెద్ద లోటు అవుతుంది. ప్రస్తుతం హార్దిక్ పాండ్యా న్యూజిలాండ్‌తో జరగబోయే టీ20 సిరీస్‌కు సిద్ధమవుతున్నారు.

# 24 బంతుల్లోనే 10 భారీ సిక్సర్లు

**వైభవ్ సూర్యవంశీ ఊచకోత**



గతేడాది ఐపీఎల్‌లో కేవలం 35 బంతుల్లోనే సెంచరీ బాది వైభవ్ సూర్యవంశీ అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇప్పుడు 2026 ప్రారంభంలోనే సౌతాఫ్రికా పర్యటనలో తన విశ్వరూపాన్ని చూపించాడు. అక్కడ జరుగుతున్న అండర్-19 వన్డే సిరీస్‌లో భాగంగా రెండో మ్యాచ్‌లో కేవలం 24 బంతుల్లోనే 10 భారీ సిక్సర్లతో 68 పరుగులు చేసి ఊచకోత కోశాడు. విదేశీ గడ్డపై, ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్లకు అనుకూలించే సౌతాఫ్రికా పిచ్‌లపై ఈ రేంజ్ హిట్టింగ్ చూసి క్రికెట్ పండితులు నోరెళ్లబెడుతున్నారు. ఇది సౌతాఫ్రికాలో వైభవ్‌కు నమోదైన తొలి 50 స్కోరు కావడం విశేషం. వైభవ్ సూర్యవంశీ కేవలం పరుగులు సాధించడమే కాకుండా, తన దేశం కోసం ఒక భారీ కానుకను సిద్ధం చేస్తున్నాడు. మార్చి 27న వైభవ్ తన 15వ పుట్టినరోజు జరుపుకోనున్నాడు. అయితే ఆ పర్వదినం కంటే ముందే భారత్‌కు అండర్-19 వరల్డ్ కప్ ట్రోఫీని గిఫ్ట్‌గా ఇవ్వాలని కంకణం కట్టుకున్నాడు. జనవరి 15 నుంచి ఫిబ్రవరి 6 వరకు జింబాబ్వే, నమీబియా వేదికలుగా ఈ మెగా టోర్నీ జరగనుంది. ఈ టోర్నీలో వైభవ్ తన బ్యాట్‌తో గనుక భారత్‌ను విజేతగా నిలబెడితే, అతి చిన్న వయ-సులో అండర్-19 వరల్డ్ కప్ గెలిచిన ప్లేయర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. వైభవ్ ఆడుతున్న విధానం చూస్తుంటే టీమిండియాకు మరో విధ్వంసకర ఓపెనర్ దొరికాడనే భావన కలుగుతోంది. గతేడాది మొత్తం రికార్డుల మీద రికార్డులు కొల్లగొట్టిన వైభవ్, ఇప్పుడు అదే ఫామ్‌ను 2026కి కూడా మోసుకొచ్చాడు. అండర్-19 వరల్డ్ కప్‌లో భారత్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్న తరుణంలో, వైభవ్ సూర్యవంశీ కీలక పాత్ర పోషించనున్నాడు. తన 15వ ఏట అడుగుపెట్టకముందే ప్రపంచ క్రికెట్‌లో ఒక కొత్త శకాన్ని లిఖించడానికి ఈ బీహార్ కుర్రాడు సిద్ధమయ్యాడు.




# నేడు థియేటర్లలోకి రాజాసాబ్ మూవీ

### ప్రభాస్ అభిమానులకు సంక్రాంతి పండగ

మొదటి నుంచి యాక్షన్ ఫిల్మ్స్ చేస్తూ వచ్చానని మార్పు కోసమే 'ది రాజాసాబ్'లాంటి సినిమా చేశానని అన్నారు ప్రభాస్. ఆయన కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందిన ఫాంటసీ హారర్ థ్రిల్లర్ ఇది. మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ కీలక పాత్రలు పోషించారు. సంజయ్ దత్ ప్రతినాయకుడిగా నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. నేడు సినిమా విడుదల కానుండడంతో థియేటర్ల వద్ద ప్రభాస్ అభిమానుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా 'స్పిరిట్' డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగాతో ప్రభాస్, కథానాయికలు ముచ్చటించారు. సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఒక తరహా కథలకు అలవాటు పడిన హీరోలు అంత త్వరగా మార్పును కోరుకోరని, 'ది రాజాసాబ్'లాంటి సినిమా చేయడానికి కారణం ఏంటని ప్రభాస్‌ను సందీప్ అడిగారు. అందుకు ఆయన స్పందిస్తూ.. 'నా కెరీర్ మొదటి నుంచి యాక్షన్ ఫిల్మ్స్ ఎక్కువగా చేశా. ఒకే జానర్ ఫిల్మ్స్ చేసి బోర్ కొట్టేసింది. ఆ మార్పు కోసమే 15ఏళ్ల కిందట 'డార్లింగ్' చేశా. 'ఇది వర్కవుట్ అయ్యే సినిమా కాద'ని అందరూ అన్నారు. కానీ, బాగా ఆడింది. ఇప్పుడు భారతీయ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయాలి. అందుకే ఇది ప్రయత్నించా. ఇది బామ్మ-మనవడి కథ. ఇందులో బామ్మ భర్త విలన్. అనుకోని పరిస్థితుల్లో ఆ పాడుబడిన మహల్‌కు వెళ్లాల్సి వస్తుంది. అది ఎందుకనేది సినిమా చూడాలి. ఇందులో 'ది రాజాసాబ్'గా నటించేది నేనే. సినిమా ప్రారంభ సమయంలో రెండు, మూడు టైటిల్స్ అనుకున్నాం. చివరకు 'ది రాజాసాబ్' ఓకే చేశాం'అని ప్రభాస్ చెప్పారు. ఈ సందర్భంగా 'స్పిరిట్' మూవీ పోస్టర్ గురించి చర్చ జరిగింది. 'బాహుబలి' చేసిన ఒక హీరోను ఎలా ప్రజెంట్ చేయాలా? అని చాలా ఆలోచించి ఇప్పుడున్న లుక్‌ను విడుదల చేశాం. ప్రభాస్ చేతిలో ఉన్న గ్లాస్ గురించి సోషల్‌మీడియా బాగానే చర్చ జరిగింది. అది ఒక లీటర్ బాటిల్. ఆయన చేతిలో అది గ్లాస్‌లాగానే కనిపిస్తుంది. ఆ సీన్ చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంటుంది. పోస్టర్‌లో ఎక్కువగా తెలుపు మాత్రమే హైలైట్ అయింది. అందుకే మద్యం ఉన్న బాటిల్ అందరి దృష్టిలో పడిందని సందీప్‌రెడ్డి సమాధానం ఇచ్చారు.

# ఏపీలో పెరిగిన టికెట్ ధరలు

### తెలంగాణలో తొలగని ఉత్కంఠ

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ బ్జడెట్ మూవీ 'ది రాజా సాబ్' విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టిస్తోంది, మారుతి దర్శకత్వంలో హారర్-కామెడీ జోనర్‌లో వస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ వింటేజ్ లుక్ ఇప్పటికే సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ సినిమా టికెట్ ధరల పెంపు మరియు బెనిఫిట్ షోలకు సంబంధించి ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా బెనిఫిట్ షోలకు, తర్వాత పది రోజుల పాటు టికెట్ రేట్లను పెంచుతూ ఒక జీవో జారీ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. కానీ తెలంగాణలో మాత్రం ఆ జీవో ఇంకా రాలేదు. రాత్రికే బెనిఫిట్ షోలు, ప్రీమియర్స్ వేయాల్సి ఉండగా ఆ జీవో ఇంకా రాలేదు. అయితే కోర్టు సమయం ముగిశాక ఆ జీవో జారీ అయ్యే అవకాశం ఉందని అంటున్నారు. సాధారణంగా ఏదైనా పెద్ద సినిమాకు ప్రభుత్వం రేట్లు పెంచుతూ జీవో ఇచ్చిన వెంటనే, కొందరు కోర్టులో పిటిషన్లు దాఖలు చేసే అవకాశం ఉంటుంది. దీనివల్ల బుకింగ్స్ ఆగిపోవడం లేదా చివరి నిమిషంలో చిక్కులు ఎదురవడం వంటివి జరుగుతుంటాయి. ప్రభుత్వ జీవో వెలువడిన వెంటనే థియేటర్ యాజమాన్యాలు బుక్‌మైషో సహా ఇతర పోర్టల్స్‌లో బుకింగ్స్ జరిగేలా డేటాను అప్‌డేట్ చేస్తున్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం, నేడు సాయంత్రం 5:30 నుండి 6:00 గంటల మధ్య 'ది రాజా సాబ్' అడ్వాన్స్ బుకింగ్స్ పూర్తిస్థాయి-ంలో ఓపెన్ అయ్యే అవకాశం ఉంది. ప్రభాస్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న బెనిఫిట్ షోలకు (అర్ధరాత్రి లేదా తెల్లవారుజాము షోలు) కూడా లైన్ క్లియర్ అయింది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన కేంద్రాలలో ఈ షోల కోసం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రభుత్వం అనుమతి కూడా దాదాపు ఖాయం కావడంతో ఇప్పుడు రికార్డు స్థాయి వసూళ్లపై చిత్ర యూనిట్ ధీమాగా ఉంది.



# నా పేరుతో బతుకుతున్నారు!

### ఆయన ఎవరో నాకు తెలీదు

### అనసూయ అదిరిపోయే కౌంటర్

నటుడు శివాజీ ఒక వేదికపై మాట్లాడుతూ హీరోయిన్ల దుస్తుల గురించి కామెంట్ చేశారు. అవి సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో ఆయనకు కౌంటర్‌గా యాంకర్, నటి అనసూయ రంగంలోకి దిగారు. ఈ క్రమంలో ఆమె మాట్లాడుతూ.. మహిళలు ఎలాంటి దుస్తులు వేసుకోవాలో ఎవరూ చెప్పాల్సిన పనిలేదని క్లారిటీ ఇచ్చారు. తాము ఏమీ చిన్నపిల్లలం కాదని తెలిపారు. తమ పరిధితో పాటు హక్కులు కూడా తెలుసన్నారు. 'మా ఇష్టానికి మమ్మల్ని బతకనీయండి' అంటూ శివాజీ పేరు ఎత్తకుండానే కౌంటర్ ఇచ్చారు. దీంతో ఆమెపై నెట్టింటి భారీ ట్రోలింగ్ జరిగింది. బూతులతో విరుచుకుపడ్డారు. అయినప్పటికీ ఆమె ఎక్కడా తగ్గలేదు. తిరిగి అదే రేంజ్‌లో సమాధానం చెప్పారు.

కొద్దిరోజులుగా అనసూయ అభిమాన సంఘం పేరుతో కొందరు మీడియా వేదికగా డిబెట్‌లలో పాల్గొంటున్నారు. ఈ అంశంపై ఆమె వివరణ ఇచ్చారు. తాజాగా తన అభిమానులతో మాట్లాడేందుకు ఆమె లైవ్‌లోకి వచ్చారు. ఈ క్రమంలోనే అనసూయ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడినంటూ చెప్పుకునే వ్యక్తిపై కామెంట్ చేశారు. ఫ్యాన్స్ అనే పదం నన్ను చాలా ఇబ్బంది పెడుతుంది. నా పేరుతో కొన్ని సోషల్‌మీడియా పేజీలు, సంఘాలు



ఉన్నా.. వారు నన్ను కలిసినప్పుడు మంచిగానే మాట్లాడుతాను. నిజాయితీగా ఉన్నవారితో టచ్‌లో కూడా ఉంటాను.

నాపై కొందరు చాలా కష్టపడి రీల్స్ చేస్తారు.. వాటిని నేను షేర్ చేస్తూ ఉంటాను. ఇప్పుడు నాపేరు చెప్పుకుని తెరపైకి వచ్చిన వ్యక్తి ఎవరో నాకు తెలియదు. అతని మాటలను నేను ఏకీభవించను. అతను ఎలా వచ్చారో నాకు తెలియదు. ఈ చర్చలో పాల్గొన్న వారు ఎవరో కూడా నాకు తెలియదు. వాళ్లు ఎప్పుడూ కూడా నన్ను కలవలేదు. నా పేరు ఉపయోగించుకుని వారు బతుకుతున్నారు.. అంటూ అనసూయ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడినంటూ డిబేట్స్‌లలో పాల్గొంటున్న వ్యక్తిపై ఆమె కామెంట్ చేశారు.



# ఎన్టీఆర్‌తో కార్తికేయ సినిమా

మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఎప్పటినుండో ఓ కథ రెడీ చేస్తున్నారు. అదే లార్డ్ కార్తికేయ సుబ్రహ్మణ్య స్వామి కథ. ఈ సినిమాకు గాడ్ ఆఫ్ వార్ అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్టు వార్తలు ఎప్పటినుండో వినిపిస్తున్నాయి. అయితే ఈ సినిమాను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో చేస్తున్నట్టు లాంగ్ బ్యాక్ ఒక అనౌన్స్ మెంట్ కూడా ఇచ్చారు. హ్యాట్రిక్స్ హిట్స్ తర్వాత అల్లు అర్జున్- త్రివిక్రమ్ కాంబోలో ఒక భారీ మైథలాజికల్ చిత్రానికి శ్రీకారం చుట్టారు. కాని పుష్ప హిట్ తర్వాత త్రివిక్రమ్ సినిమా నుండి బన్నీ స్టెప్ అవుట్ అయ్యాడు. ఆ ప్లేస్ లోకి జూనియర్ ఎన్టీఆర్ వచ్చి చేరాడు. భారీ విజువల్స్, గ్రాండ్ సెట్స్, గ్లోబల్ స్టాండర్డ్స్‌తో రూ.1000 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమా ఉంటుందని ఇండస్ట్రీ సర్కిల్స్ లో వినిపించింది. . త్రివిక్రమ్ మార్క్ షార్ప్ డైలాగ్స్, మైథలాజికల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమాను ప్రపంచ స్థాయి ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందించనున్నారని టాక్ నడిచింది. అయితే ఇటీవల ఈ కథ మళ్లీ అల్లు అర్జున్ కాంపౌండ్ లోకి వచ్చిందని బాలీవుడ్ నుండి ఫీలర్లు వదిలారు. దాంతో ఈ సినిమాపై గందరగోళం నెలకొంది. తాజాగా సితార నాగవంశీ అనగనగ ఒక రాజు ట్రైలర్ ఈవెంట్ లో మాట్లాడుతూ ' కాలర్ లు ఎగరేయడం ఇప్పుడు ఎందుకులే. మే నెల నుండి కాలర్ ఎగరేద్దాం అని చెప్పాడు. దాంతో ఈ మూవీ జూనియర్ ఎన్టీఆర్ తోనే ఉంటుందని చెప్పకనే చెప్పేసాడు నాగవంశి. అన్ని అనుకున్నట్టు జరిగితే 2027 ఫిబ్రవరి లేదా మార్చిలో ఎన్టీఆర్ - త్రివిక్రమ్ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది.

## ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా

# అనగనగా ఒక రాజు




రాజుగారి పెళ్లి ఏడుతరాలు గుర్తుండిపోతుందంటూ నవ్వులు పూయిస్తున్నారు నవీన్ పొలిశెట్టి. ఆయన ప్రధానపాత్రలో మారి తెరకెక్కించిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అనగనగా ఒక రాజు' . మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా సందడి చేయనున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. అందులో నవీన్ తన మార్క్ కామెడీతో ఆకట్టుకుంటున్నారు. ఇప్పటికే పలు విజయవంతమైన చిత్రాలు అందించిన నవీన్ ఇప్పుడు అనగనగా ఒకరాజుతో వస్తున్నాడు.




# మన శంకర్ వరప్రసాద్ గారు నుంచి హుక్‌స్టెప్ సాంగ్

చిరంజీవి కథానాయకుడి అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు'. నయనతార కథానాయిక. వెంకటేశ్ కీలక పాత్ర పోషించారు. జనవరి 12న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రంలో 'హుక్ స్టెప్' సాంగ్‌ను విడుదల చేశారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఈ సాంగ్‌ను టెలికాస్ట్ చేయగా, అభిమానులే కాదు, వెంకటేశ్, అనిల్ రావిపూడి కూడా ఈ పాటకు డ్యాన్స్ వేశారు. భీమ్స్ సిసిరోలియో స్వరాలు సమకూర్చిన ఈపాటను బాబా సెహగల్ ఆలపించారు. ఇప్పటివరకూ ఈ చిత్రం నుంచి వచ్చిన పాటల్లో ఇదే హైలైట్ కావడం గమనార్హం. అంతేకాదు, సోషల్‌మీడియాను కూడా ఓ ఊపు ఊపేయడం ఖాయం.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861